# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, డిసెంబరు 15, 2005

**12 వ శా. స. V స. వాల్యూం -- IX నంబరు --4**

శక సంవత్సరము - 1927, అగ్రహాయణం - 24

## THURSDAY, THE 15th DECEMBER, 2005

**12 L.A. V S. VOL-- IX No. - 4**

24 **- Agrahayan , 1927 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>శ్రీమతి కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి. నరేంద్ర కుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. అశోక్‌రావు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( ఐదవ సమావేశము : పదవరోజు )

గురువారము, డిసెంబరు 15, 2005

సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

విషయ సూచిక


1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధము -1)

3. ఎన్నికైన సభ్యుని ప్రమాణ ము లేక ప్రతిజ్ఞాస్వీకారము

   మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీ చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఎన్నిక గురించి

4. కమిటీ నివేదికల సమర్పణ

   1. ప్రభుత్వ లెక్కల సమితి నివేదిక సమర్పణ

2. విశాఖ, చిత్తూరు మరియు ఒంగోలు పాడిపరిశ్రమ సంఘాలపై సభాసమితి నివేదిక సమర్పణ

5. ప్రకటన

శ్రీ పి.కేశవ్ మరియు శ్రీ ఎం.గోవిందరెడ్డి అరెస్టు, విడుదల గురించి

6. సభాసమయము

7. లఘుచర్చ

వెనుకబడిన తరగతులు మరియు గ్రామీణ చేతి వృత్తులవారి సంక్షేమం గురించి (కొనసాగింపు)

8. చట్టబద్ధ తీర్మానము

2005, ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య (ప్రజలు పాల్గొను) (సవరణ) ఆర్డినెన్సు (ఆర్డినెన్సు నెం.25/2005)ను నిరాకరిస్తూ

9. ప్రభుత్వ బిల్లులు

1. 2005, ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య (ప్రజలు పాల్గొను)(సవరణ)బిల్లు(ఎల్.ఎ.బిల్లు నెం.45/2005) (ప్రతిపాదన మరియు ఆమోదించబడినది)

2. 2005, ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగుల (ప్రస్తుతమున్న కేడర్ల రద్దు, నియామకం, సర్వీసు నిబంధనల క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు (2005/ ఎల్.ఎ.బిల్లు నెం.48) (ఆమోదించబడినది)

10. చట్టబద్ధ తీర్మానము

2. 2005, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (రెండవ సవరణ) ఆర్డినెన్సు (ఆర్డినెన్సు నెం.24/2005) నునిరాకరిస్తూ

11. ప్రభుత్వ బిల్లు లు

3. 2005, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (రెండవ సవరణ) బిల్లు (బిల్లు నెం.46/2005)ను (ఆమోదించబడినది)

4. 2005, ఆంధ్రప్రదేశ్ మౌళిక సదుపాయాల అభివృద్ధికి వీలు కలిగించు ( సవరణ) బిల్లు (బిల్లు నెం.47/2005) (ఆమోదించబడినది)

&&&&&&&&&&

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

Mr. SPEAKER: Let me read out the Adjournment Motions first. I have received six notices for Adjournment Motions.

1) An Adjournment motion given notice of by Sri K. Kala Venkata Rao Garu and others with regard to " Misappropriation of funds in urban housing scheme in Warangal city and other towns in the State."

2) An Adjournment Motion was given notice of by Dr. g. Vijaya Rama Rao Garu and others with regard to " Declaration of certain mandals as drought mandals and implementation of Food for Work Programme in Telangana Region."

3) An Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and other with regard to " Payment of meager salaries and harassment of Anganwadi Workers in the State."

4) An Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and other with regard to " Non-payment of salaries to women working in Anganwadi Centres and Regularisation of their services."

5) An Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu and other with regard to " Suicide of three farmers on 14-12-2005. The suicide deaths of farmers is continuing for the past several days in various districts of the State for non clearance of Agricultural Debts."

6) An Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu Garu and others with regard to " Increase of wages of Beedi Labourers and to improve their living conditions."

All the Adjournment Motions have been Disallowed.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): ఒక చిన్న సబ్‌మిషన్ సర్. అంగన్‌వాడీపైన ప్రభుత్వం స్వారీచేస్తోంది. రాజ్యహింస స్త్రీల మీద జరుగుతోంది.

శ్రీ ఇ. దయాకరరావు (వర్ధన్నపేట): సర్, పేదల పేరుమీద అధికారపార్టీ ఎమ్.ఎల్.ఎ.లు, కార్యకర్తలు దోపిడీ చేస్తున్నారు.

("పేదలపేరుతో అధికారపార్టీ పెద్దలు ఫలహారం, పట్టణ గృహనిర్మాణ పథకం నిధులు గోల్‌మాల్", "వరంగల్ పట్టణ గృహనిర్మాణ పథకంలో నిధుల గోల్‌మాల్‌పై విచారణ జరిపించాలి","పేదల నెత్తిన కాంగ్రెస్ హస్తంపెట్టి గృహనిర్మాణ నిధుల కైంకర్యం" అని వ్రాసి ఉన్న ప్లకార్డులను ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీ శాసనసభ్యులు సభలో ప్రదర్శించారు.)

డా. జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్): అధ్యక్షా, ……………..(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: 6 ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్స్ వచ్చాయి. ఈరోజు ఎజెండా చూడండి. క్వశ్చన్ అవర్ ఉన్నది. రూల్.74, రూల్.54, రూల్.304 and also Short Discussionలు లిస్ట్ అయి ఉన్నాయి. All the available options are being used today. సభ్యులకు ఉన్న ఆప్షన్స్ అన్నీ లిస్ట్ అయి ఉన్నాయి. సమయం కోల్పోతే రాదు. అందరూ సహకరించాలి.

(అంతరాయం)

ఈరోజు ఎజెండా చూసిన తరువాత కూడా మరలా ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్స్ అనుమతించాలంటే ఎట్లా? చాలా పెద్ద ఎజెండా ఉన్నది. Unless you cooperate, these items cannot be completed. ఈరోజు ఎజెండా పూర్తిచేసుకోవాలంటే మీరు కోఆపరేట్ చేయాలి.

SRI NOMULA NARSIMHAIAH: We are ready to cooperate.

Mr. SPEAKER: Everyday you are losing 10 minutes valuable time.

శ్రీ ఇ. దయాకరరావు: ఇంపార్టెంట్ ఇష్యూ సర్.

మిస్టర్ స్పీకర్: నిన్న, మొన్న లేవనెత్తిన ఇష్యూస్ అన్నీ ఈరోజు లిస్ట్ అయ్యాయి.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): ప్రభుత్వ స్పందన చెప్పమనండి.

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకరరావు: హౌసింగ్ లిస్ట్ పెట్టినా సభలో పెట్టినా చాలు.

Mr. SPEAKER: You meet me in my chambers, I will sort it out. మీరందరూ సహకరించండి.

డా. జి. విజయరామారావు: అధ్యక్షా,…………….. (అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీరు అడిగిన జి.ఓ.610 ఈరోజు ఎజెండాలో లిస్ అయి ఉన్నది. మరలా మీరు ఇంకో ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. మరొక ఎడ్‌జర్న్‌మోషన్ ఇచ్చి డిస్కస్ చేయాలని పట్టుబడుతూ జి.ఓ.610 రాలేదంటే ఎట్లా?

శ్రీ ఇ. దయాకరరావు: ఇదెంతో ప్రాధాన్యత కలిగిన అంశం. ఒక్క నిమిషం చెప్పేది వినండి సర్. అర్బన్ హౌసింగ్ లిస్ట్ మీ ఛేంబర్‌కు పంపించినా చాలు.

మిస్టర్ స్పీకర్: మీరు ఛేంబర్‌కు రండి, I will find a way out. మీరు లేవనెత్తిన అంశం ఏవిధంగా టేకప్ చేయాలో చూద్దాము. I am assuring you. I am not denying your demand. I will certainly find a way out. Kindly come to my chamber.

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకరరావు: ఛేంబర్‌లోకి వచ్చినప్పటికీ సభలో ప్రస్తావనకు రావటంలేదు సర్.

మిస్టర్ స్పీకర్: మీరు ఇక్కడే కనిపిస్తారు, ఛేంబర్‌లోకి రారు.

శ్రీమతి పి. అరుణ (గజపతినగరం ): స్టేట్‌మెంట్ ఇవ్వమనండి సర్.

శ్రీ ఇ. దయాకరరావు: కనీసం స్పెషల్ మెన్షన్‌కైనా అవకాశం ఇవ్వండి సర్.

Mr. SPEAKER: You have two options. Either you raise it in the Zero Hour or you meet me in my Chambers, I will sort it out. Now , Question No.(81)4311, Minister for Health.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## నెల్లూరు జిల్లా, కోవూరులో కమ్యూనిటీ హెల్త్ సెంటర్

**ప్రశ్న సంఖ్య.81(4311)**

**శ్రీ పి. శ్రీనివాసులురెడ్డి (కోవూరు)** – గౌరవనీయులైన ఆర్థిక, చిన్న మొత్తాల పొదుపు, లాటరీలు, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) నెల్లూరు జిల్లా కోవూరు మేజర్ పంచాయితీలోని 30 పడకల కమ్యూనిటి ఆరోగ్య కేంద్రాన్ని ఎ.పి.వి.వి.పి.తో కలిపిన విషయం వాస్తవమేనా?

ఆ)	పై 30 పడకల ఆసుపత్రి అభివృద్ధికి అధునాతన పరికరాల కొనుగోలుకు ప్రత్యేక నిధులు కేటాయించిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ)	అయితే, ఆ వివరాలేమిటి?

**ఆర్థిక, చిన్న మొత్తాల పొదుపు, లాటరీలు, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమశాఖామంత్రి (శ్రీ కె. రోశయ్య):**

అ)	లేదండీ.

ఆ)	లేదండీ.

ఇ)	ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ.8.40

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డిః అధ్యక్షా, మంత్రి గారు చెప్పిన జవాబు చాలా బాధాకరం. కోవూరు మేజర్ గ్రామ పంచాయతిలో 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వుంది. నా నియోజకవర్గంలో వున్న ఏకైక పెద్ద ఆసుపత్రి ఇదే. నాలుగు మండలాలకు సంబంధించిన పేద ప్రజలందరికీ ఇది వుపయోగపడుతున్నది. ఈ హాస్పిటల్ కోసం స్థలాన్ని 1985లో కాటమరెడ్డి రంగారెడ్డి అనే దాత ఆరు ఎకరాలు వుచితంగా ఇవ్వడం జరిగింది. దీనిని 2003లో రు. 20 లక్షల వ్యయంతో 30 పడకల ఆసుపత్రిగా చేయడం జరిగింది. 30 పడకల ఆసుపత్రిగా చేసినప్పటికీ ఎటువంటి సౌకర్యాలూ లేని పరిస్థితి వుంది. దాదాపు 200 మంది పేషంట్లు ప్రతి రోజూ వచ్చేటటువంటి ఈ ఆసుపత్రి డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఆధ్వర్యంలో వుండడం వల్ల సరియైన బడ్జెట్ కేటాయించడం లేదు. సంవత్సరానికి కేవలం రు. 1.96 లక్షలు మాత్రమే ఇవ్వడం వల్ల ఆ డబ్బుతో రోగులకు మందులు, పళ్లు, రొట్టెలు, ఆహారం కొరకు మరియు మెయింటెనెన్స్ కొరకు ఏమాత్రం సరిపోవడం లేదు. పైగా ఈ ఆసుపత్రి ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మళ్లీ సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు అనగా కేవలం రోజుకు ఐదు గంటలు చొప్పున మాత్రమే పని చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలకు సరియైన రీతిలో వైద్య సౌకర్యం అందడం లేదు. పైగా ఇక్కడ ఆపరేషన్ థియేటర్ కాని, అంబులెన్స్ కాని, మార్చ్యురీ కాని లేవు. ఎలాంటి స్పెషలైజేషన్స్ కూడా లేవు. ఆపరేషన్లు చేసే సమయంలో మత్తు ఇవ్వడానికి అనెస్తీషియన్ కూడా లేడు. అందువల్ల జనరల్ డాక్టర్లే అనస్తీషియా ఇవ్వడం వల్ల రోగులు భయపడే పరిస్థితి వుంది. అలాగే ఆసుపత్రి ఆవరణలో రోగులకు మంచినీటి సౌకర్యం కూడా కరవైంది. నాలుగు బోర్లుంటే ఒక్కటి కూడా పని చేయని పరిస్థితి వున్నా పట్టించుకునే నాథుడే లేడు.ఇటీవల మా జిల్లాలో వచ్చిన భారీ వర్షాలు, వరదలు, తుఫానుల వల్ల అతిసార వ్యాధి సోకడం వల్ల ప్రజలు సరియైన వైద్యం కరువై అనేక ఇబ్బందులు పడ్డారు.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర రెడ్డి గారినాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆసుపత్రులలో యూజర్ ఛార్జెస్ రద్దు చేయడం వల్ల ఈ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం కలిగింది. పెద్దలు రోశయ్య గారు హెల్త్‌కి, వెల్త్‌కి మినిస్టర్ గారు. అందువల్ల నేను మంత్రి గారిని కోరేదేమంటే డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కంట్రోల్‌లో వున్న ఈ ఆసుపత్రిని వైద్య విధాన పరిషత్తు పరిధిలోకి తీసుకురావడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు చెప్పిన ప్రతి మాట యథార్థమే. నేను దానితో ఏకీభవిస్తున్నాను. అధ్యక్షా, వున్నటువంటి పరిస్థితి ఏమంటే వారు ప్రశ్న అడిగింది whether it is a fact that 30 bedded community health centre in Kovur Major Pancyayati of Nellore District is merged into A.P.Vaidya Vidhana Parishad; అంటే దానికి సమాధానం లేదండీ అని చెప్పాను.

ఇక బి ప్రశ్నకు సంబంధించి whether it is also a fact that separate funds were allotted to the above 30 bedded Hospital for development and purchasing of latest equipments;and if so, the details అంటే ఇవ్వలేదు కాబట్టి లేదని చెప్పాను.

అధ్యక్షా, వాస్తవ పరిస్థితి ఏమంటే 1994 నుంచి దఫదఫాలుగా అక్కడ కాని ఇక్కడ కాని 30 బెడెడ్ హాస్పిటల్స్‌గానూ, 40 బెడెడ్ హాస్పిటల్స్ గానూ మారుస్తూ వుత్తర్వులిస్తూ వస్తున్నాము. ఆ వుత్తర్వుల్ని అనుసరించి తగిన అధిక మొత్తంలో నిధుల్ని కేటాయించడం కాని పిహెచ్‌సికి అయ్యే ఖర్చుని వైద్య విధాన పరిషత్తుకు ఇచ్చి వారిని చేయమని చెప్పడం కాని అలాంటి ఏర్పాటు జరగలేదు. 1994 నుండి 2004 మధ్యలో అప్‌గ్రేడ్ అయిన హాస్పిటల్స్‌కు భవనాలు మాత్రమే కట్టారు. కాని స్టాఫ్, ఎక్విప్‌మెంట్ ఇవ్వలేదు. ఇది విచారకరమైన పరిస్థితి. జి. ఒ.ఎమ్ఎస్. నెం.355, తేది 12.9.2001లో 171 పి హెచ్ సి లను అప్‌గ్రేడ్ చేస్తూ వాటిని వైద్య విధాన పరిషత్తుకు అప్పగిస్తూ వుత్తర్వులు ఇవ్వడం జరిగింది. జి ఒ జారీ చేయడం జరిగింది కాని ఇక్కడ కొంచెం ఇబ్బందికరమైన విషయమేమిటంటే నేను అప్పటి మంత్రి గారిని కానీ, అధికారిని కానీ పర్సనల్‌గా తప్పు పట్టటం లేదు. కాని ఈ జి ఒ జారీ చేసే ముందు ప్రాపర్‌గా ఎక్సర్‌సైజ్ జరిగినట్లు లేదు. ఈ 171 ఇన్‌స్టిట్యూషన్స్‌లో కూడా 56 P.H.Cs. were upgraded with 30 bedded hospitals and 40 P.H.Cs.లో సిక్స్ బెడెడ్‌గా వున్న వాటిని 30 బెడెడ్‌గా అప్ గ్రేడ్ చేశారు. ఈ 96 కూడా జనరల్‌గా అడ్మినిస్ట్రేటివ్‌గా ఆలోచన చేస్తే పి హెచ్ సిలను వైద్య విధాన పరిషత్తుకు ట్రాన్స్‌ఫర్ చేయటానికి అవకాశం లేదు. కారణమేమంటే వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులకుండే విధులు వేరు. పి హెచ్ సి లకుండే విధులు వేరు. పి హెచ్ సి అంటే సబ్ సెంటర్ సూపర్‌విజన్ వుంటుంది. గ్రామాలకు వెళ్లాల్సిన అవసరముంటుంది. వైద్య విధాన పరిషత్తు హాస్పిటల్స్ స్టాండ్ బై హాస్పిటల్స్‌గా వుంటాయే తప్ప ఔట్‌రీచ్ వుండదు. ఇటు నుంచి కాని, అటు నుంచి కాని చాలా మార్పులు 2001లో చేయడం జరిగింది. అలా జరిగినప్పుడు ప్రభుత్వం కూడా నిధుల పంపిణీ చేసి వుండాల్సింది. కాని జరగలేదు. మేము 1994 నుంచి ఇప్పటి వరకు కూడా ఎక్కడైనా అటు నుంచి ఇటు కాని, ఇటు నుంచి అటు కానీ జరిగిన వాటిని సమగ్రమైన పరిశీలన చేసి ......... నిన్న కూడా ఏదో సందర్భంలో చెప్పాను. నాబార్డు నుంచి కాని, హడ్కో నుంచి కాని వచ్చిన లోన్స్‌ను ఎలా ఖర్చు చేయాలని ఆలోచిస్తున్నాము. అలాగే, డి. ఎఫ్. ఐ.డి. నుంచి కూడా ...రుణం కాదు కాని టోటల్ గ్రాంట్‌గా వస్తున్న రు. 850 కోట్లతో ఈ అనామలీస్ చేయడానికి అడ్జస్ట్ చేయాలనే విషయాన్ని కూడా ఎక్సర్‌సైజ్ మొదలుపెట్టాము. It will take some time. అక్కడి నుంచి ఇక్కడికి, ఇక్కడి నుంచి అక్కడికి చేసినమార్పులన్నీ కూడా కేవలం కాగితాల మీదనే మిగిలిపోయాయి. కాగితాల మీద కాకుండా గ్రౌండ్ మీద వాస్తవంగా మార్పులు తీసుకురావాలనే ఎక్సర్‌సైజ్ చేస్తున్నాము. గౌరవ సభ్యులు ప్రస్తావించిన కోవూరు ఆసుపత్రి కి సంబంధించిన అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకొని తగు మార్పులు చేయడానికి ప్రయత్నం చేస్తామనే మాట మనవి చేస్తున్నాను.

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి ః అధ్యక్షా, గౌరవ మంత్రిగారు వాస్తవ స్థితిగతులను అర్థం చేసుకున్నందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లనే ప్రజలుసరియైన తీర్పునివ్వడం వల్ల వాళ్లు ఈ రోజు దుర్భరమైన పరిస్థితుల్లోకి నెట్టబడ్డారు. అయితే గౌరవ మంత్రి గారు మా కోవూరు ఆసుపత్రిని మిగిలిన ఆసుపత్రులతో కాకుండా అక్కడున్న ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని త్వరలో చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే అక్కడ ఆపరేషన్ థియేటర్ లేదు. అనెస్తీషియన్

లేడు. అంబులెన్స్ లేదు. మార్చ్యురీ లేదు. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని వీలైనంత తొందరలో మా విన్నపాన్ని నెరవేర్చాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

ఉ. 8.50

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నెల్లూరు జిల్లాలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌ని 30 బెడెడ్ హాస్పిటల్స్‌గా అప్‌గ్రేడ్ చేసిన లిస్ట్‌ని ఒకసారి చదివి వినిపిస్తాను. ఉదయగిరి యు.పి.హెచ్.సిని 30 బెడెడ్ హాస్పిటల్‌గా, కోవూరు, ఆత్మకూరు, రాపూరు, బుచ్చిరెడ్డిపాలెం, ఎల్.పి.హెచ్.సి కోట, వాకాడు, సూళ్ళూరుపేట, బొజ్జావారిపాలెంలలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌ని అన్నింటినీ 30 బెడెడ్ హాస్పిటల్స్‌గా, వెంకటగిరి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ని 22 బెడెడ్ హాస్పిటల్‌గా, ఇట్లా జిల్లాల వారీగా దాదాపు 23 జిల్లాలలో కూడా జిల్లాకి 5, 10, 15 చొప్పున కాగితం మీద అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. అప్‌గ్రేడేషన్ రిమైన్ ఓన్లీ ఆన్ పేపర్. ఫండ్స్ వాటికి తగ్గట్లుగా మార్చలేదు, వైద్య విధాన పరిషత్‌కి ఉన్న విధులలో కూడా మార్పు తీసుకురాలేదు. వీటన్నింటి మీద సమగ్రంగా ఆలోచన చేస్తున్నాము. నేను మరొక్క సారి చెబుతున్నాను. Kovur is very important town, important centre. దానిని కాదని ఎవరూ అనడం లేదు. దీనిని దృష్టిలో పెట్టుకొని, ఈ ఎక్సర్‌సైజ్‌లో అది కూడా ఒక భాగంగా పెట్టుకొని చేస్తామని సభ్యులకి మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సాంబశివరాజు (సత్తివాడ): అధ్యక్షా, 2004వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం నెల్లిమర్ల పి.హెచ్.సిని 30 బెడెడ్ హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేస్తూ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. 1998వ సంవత్సరంలో సుమారు కోటి రూపాయలు ఖర్చుపెట్టి బిల్డింగ్స్, ఎక్విప్‌మెంట్ ఏర్పాటు చేయడం జరిగింది. 2001వ సంవత్సరంలో వైద్య విధాన పరిషత్‌కు హ్యాండ్ ఓవర్ చేయడం జరిగింది. అయినా కూడా అక్కడ, సిబ్బందిని నియమించలేదు. త్వరలో సిబ్బందిని నియమిస్తారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీమతి ఎల్. లలితకుమారి (పలమనేరు): అధ్యక్షా, మా పలమనేరు నియోజకవర్గంలో రెండు మండలాలు మినహా నాలుగు మండలాలో నేషనల్ హైవే ఉంది. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ బంగారు పాలెంలో, పి.హెచ్.సి బారేడుపల్లిలో ఉన్నాయి. ఈ కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌లో ఉన్నటువంటి పరిస్థితులు ఒకసారి ఆలోచించాలి. చాలా దారుణంగా ఉన్నాయి. చాలా యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. ఈ వర్షాకాలంలో చాలా యాక్సిడెంట్స్ జరిగాయి. అక్కడ ఎం.ఎల్.ఏలు అధ్యక్షత వహించి కూర్చున్నప్పుడు డాక్టర్స్, స్టాఫ్ కొరత , పరికరాలు సరిగ్గా లేకపోవడం గమనించాము. ఎక్స్‌రే ప్లాంట్ అధ్వానంగా ఉంది. కాబట్టి ఆ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కి నిధులు కేటాయింపు, స్టాఫ్‌ని కేటాయించమని మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా ఇంకొక పిహెచ్.సిని పెంచమని మంత్రి గారిని అడుగుతున్నాను. నిధుల కేటాయింపు తొందరగా చేయాలని కోరుతున్నాను. అక్కడ యం.పి, రాజ్యసభ ఒక అంబులెన్స్ ఇచ్చారు. దానికి డ్రైవర్ లేరు. డాక్టర్స్ ట్రీట్‌మెంట్ ఇవ్వకుండా రిఫర్ చేసి డిస్ట్రిక్ట్స్‌కి పంపిస్తున్నారు. ఇది ఏ విధంగా సమంజసం?

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గౌరవనీయ సభ్యురాలు శ్రీమతి లలితకుమారి పలమనేరు హాస్పిటల్ గురించి మాట్లాడారు. వారు చెప్పినటువంటి మాటకు తోడుగా మరొక మాట చెబుతున్నాను. ఇదివరకే పలమనేరు, చంద్రగిరి నుండి మాజీ ముఖ్యమంత్రి అయినటువంటి చంద్రబాబు నాయుడు గారు కొంతకాలం రిప్రజెంట్ చేసారు. ఈ రెండు చోట్ల కూడా హాస్పిటల్స్‌కి బిల్డింగ్స్ కట్టారు. ప్రాపర్‌గా డబ్బు శాంక్షన్ చెయ్యకుండా, డబ్బు ఇవ్వకుండా వెళ్లిపోయారు. చంద్రగిరి, పలమనేరు కాబట్టి మనకెందుకు అని అనుకోలేదు. జరిగింది ఏదో జరిగిపోయింది. అవి వచ్చినతరువాత అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్స్ ఇచ్చి వాటికి బిల్స్ పే చెయ్యడం జరిగింది. హాస్పిటల్ ఎక్విప్‌మెంట్‌కి సంబంధించి ఇదివరకూ ఏవైనా ఏర్పాటు చేసి పరిశుభ్రంగా ఉండి, మేము వచ్చినతరువాత చెడిపోతే మమ్మల్ని కేకలు వెయ్యొచ్చు. కాని ఇదివరకటి నుండి ఆ విధంగానే కంటిన్యూ అవుతుంది. గతంలో

ఏదో తప్పు జరిగింది కాబట్టి దానినే కొనసాగిస్తామని కాదు. గతం మరచిపోకండి. ఏ విధంగా మెరుగుపరచాలో అందరం కలిసి ఆలోచిద్దాము, అనేక సోర్సెస్ ద్వారా ప్రయత్నం చేస్తున్నాము. వీటిని ఒక ఆర్డర్‌లో పెట్టుకొని రిఫార్మ్స్ తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాము. మెరుగైన వైద్య సేవలు అందించాలని వీటి లక్ష్యం. దీంట్లో అన్ని పార్టీలు కూడా కలిసి వచ్చాయి. డా. జనార్ధన రెడ్డి గారు కూడా చాలా వివరాణాత్మకంగా సలహాలు ఇచ్చారు. అయితే, వారికి కొన్ని రిస్ట్రిక్షన్స్ ఉన్నాయి. నేను డాక్టర్‌గా ఇవన్నీ చెబుతున్నాను. మీరు ఇవన్నీ చెయ్యాలి, మా పార్టీ తరపున వస్తే నేను మాట్లాడి చెపుతాను, ఇప్పుడు చెప్పను అంటున్నారు. సరే, వారికున్న అపారమైన అనుభవంతో చాలా సలహాలు ఇచ్చారు. ఈ సలహాలను దృష్టిలో పెట్టుకొని అందరితో తరుచూ మాట్లాడుతూ ఏ విధంగా మెరుగైన వైద్య సేవలను కల్పిద్దామని ఆలోచిస్తున్నాము తప్ప మరొకటి కాదు. పలమనేరు విషయం కూడా తప్పకుండా పరిగణనలోకి తీసుకొని, రాబోయే కాలంలో చెయ్యబోయే ఇతోధికమైన సహాయంలో ఆ హాస్పిటల్‌ని కూడా చేరుస్తాము.

MR. SPEAKER: Question No. -82(4293) has been postponed at the request of the Member.

## హైదరాబాద్‌లోని సింగరేణి కాలనీలో అగ్ని ప్రమాద బాధితులకు ఇళ్ల నిర్మాణం

ప్రశ్న నెం. 83(3964)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట)– గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. హైదరాబాదులోని సింగరేణి కాలనీలో అగ్ని ప్రమాద బాధితులకు అగ్ని ప్రమాద బాధితుల పథకం క్రింద ప్రభుత్వం ఇళ్లను నిర్మిస్తున్న విషయం వాస్తవమేనా,

ఆ. కాంట్రాక్టరు అవినీతి పద్ధతులకు పాల్పడుతూ లబ్ధిదారులకు నాసిరకపు ఇళ్లను నిర్మిస్తున్న విషయం వాస్తవమేనా,

ఇ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**హోం మినిస్టర్(ముఖ్యమంత్రి తరపున) (శ్రీ కె. జానారెడ్డి)ః**

అ. అవునండీ.

ఆ. లేదండీ.

ఇ. ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: సార్, నిరుపేదలైనటువంటి వారు అక్కడ గుడిసెలు వేసుకొని నివసిస్తుంటే ఫిబ్రవరి 9వతేదీన అగ్నిప్రమాదం జరిగి వందలాది కుటుంబాలు నష్టపోయాయి. అప్పుడు ముఖ్యమంత్రి గారు వచ్చి రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 22 కోట్లతో పేద వాళ్లకు వెంటనే గృహాలు నిర్మించాలని మరొక కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి గారు అప్పటికప్పుడు అనౌన్స్ చేయడం జరిగింది. కాని, అక్కడ జరుగుతున్నటువంటి పనులలో నాణ్యత లేకపోవడం వల్ల అక్కడున్నటువంటి పేద వాళ్లు పూర్తిగా చాలా సందర్భాలలో అధికారుల దృష్టికి తెచ్చినా వారు పట్టించుకోవడం లేదు. అక్కడ క్వాలిటీ కన్స్‌ట్రక్షన్ జరగడం లేదు. హైదరాబాదులో అత్యంత విలువైన స్థలంలో ఆ కాలనీ నిర్మాణం జరుగుతుంది. క్వాలిటీ కన్స్‌ట్రక్షన్ జరగడం లేదని అక్కడున్న పేదవాళ్లు ఒక రోజంతా కూర్చొని మాకు అన్యాయం జరుగుతుందని గగ్గోలుపెట్టారు. పత్రికలలో కూడా ఆ వార్త వచ్చింది. ఏదైనా భూకంపం లాంటి విపత్తు వస్తే ఆ బిల్డింగ్స్ నిలవడానికి కూడా వీలు ఉండదని వారు వ్యక్తం చేయడం జరిగింది. దీని మీద ఇప్పటివరకు ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? అక్కడ జరుగుతున్న కన్స్‌ట్రక్షన్‌లో ఏ విధమైన నాణ్యతలు పాటిస్తున్నారో మంత్రి గారు తెలియజెయ్యాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, సింగరేణీ కాలనీలో అగ్నిప్రమాద బాధితులకు ఇళ్లను నిర్మించడం జరుగుతుంది. నేను స్వయంగా వెళ్లి చూసి వచ్చాను. అక్కడ కాంట్రాక్టర్ అవినీతికి సంబంధించి మంత్రి గారు లేదండీ అని సమాధానమిచ్చారు. వాస్తవంగా, ఎన్. శంకర్‌రావు అనే కాంట్రాక్టర్, హౌసింగ్ గృహ నిర్మాణం వారు సరఫరా చేసిన స్టీలును లారీలో వేసుకొని వెళ్తుంటే మా కార్యకర్తలు అడ్డుకొని ఆపారు. దానిపైన పరిశీలన జరిగింది. ఆ కాంట్రాక్టర్‌ని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టారు. చర్యలు తీసుకున్నారు. ఒక మోడల్ కాలనీ హైదరాబాదులో ఏర్పడుతుంది. దాదాపు 1724 కుటుంబాలకు సరిపోయే ఇళ్లు అక్కడ చాలా వేగంగా ఏర్పడుతున్నాయి. కాంట్రాక్టర్ పైన అవినీతి జరిపిన వారిపైన చర్య తీసుకోవలసిన అవసరం ఉంది.
ఉ.9.00

ఇందులో ఎవరి భాగస్వామ్యం ఉన్నా విచారణ జరిపి చర్య తీసుకోవాలి. ఈ విషయంలో వెంటనే స్పందించాలని కోరుతున్నాను. అక్కడ జరిగే కన్‌స్ట్రక్షన్ పనులను నేను కూడా చూశాను. మొత్తం మీద మోడల్ కాలనీగా అవుతుంది. కాంట్రాక్టరు మీద చర్యలు తీసుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎమ్.ఎ.గఫూర్ (కర్నూలు)ః అధ్యక్షా, పూరి గుడిసెలు వేసుకున్నారు. అది అగ్ని ప్రమాదమని అంటున్నారు. కొందరు రియల్ ఎస్టేట్ వారు కాల్చారని అన్నారు. దాని గురించి హోమ్ మంత్రిగారు ఏమి చేశారో మాకు తెలియదు. ఇళ్లు కడుతున్నారు. అవినీతి జరుగుతుందని స్వయంగా చూసిన మా సభ్యులు కూడా చెప్పారు. పార్టిసిపేషన్ ఆఫ్ ది బెనిఫిషియర్స్ ఎందుకు పెట్టారు? అర్బన్ హౌసింగ్ కింద అయితే వాళ్లు కట్టుకోవాలి. రాజీవ్ గృహకల్ప క్రింద కడుతున్నారు. బెనిఫిషియర్స్ డబ్బుతో కాంట్రాక్టరుకు ఇచ్చి, కాంట్రాక్టరు బాగుపడేలా చేస్తే ఎలా? రాజీవ్ గృహ కల్ప క్రింద డబ్బును ముందుగా బ్యాంకర్స్ ఇస్తున్నారు.

శ్రీ కె. రోశయ్యః గవర్నమెంటుది ఏమి లేదనడం సరైంది కాదు. స్థలం చాలా వాల్యుబుల్. గవర్నమెంట్ సదుపాయం కల్పిస్తుంది. గవర్నమెంట్ ఏమి ఇవ్వలేదనడం న్యాయం కాదు.

శ్రీ ఎమ్. ఎ.గఫూర్ః ఆ స్థలం కొత్తగా ఏమీ ఈ గవర్నమెంట్ ఇవ్వలేదు. ఎన్ని సంవత్సరాల నుండో అక్కడ పేదవారు గుడిసెలు వేసుకొని ఉంటున్నారు. వాటిని ఎవరో కాలిస్తే , దాని ప్లేస్‌లో రాజీవ్ గృహకల్ప పేరుతో ఇళ్లు కడుతున్నారు. మీరు నీళ్లు, కరెంటు ఇవ్వవచ్చు. కన్‌స్ట్రక్షన్‌కు బ్యాంకర్స్ అడ్వాన్సు ఇస్తున్నారు తప్ప మిగతా డబ్బు అంతా రీపే చేయవలసింది బెనిఫిషయర్స్. బెనిఫిషయర్స్ డబ్బు అంతా కాంట్రాక్టరు చేతిలో పెట్టి బెనిఫిషియర్స్‌ను ఎందుకు అన్యాయం చేస్తున్నారు? బెనిఫిషియర్స్ ద్వారా ఒక కమిటీ వేసి ఎందుకు చేయకూడదు?

శ్రీ కె.జానారెడ్డిః అధ్యక్షా, ప్రభుత్వం ఏమి డబ్బు ఇవ్వడం లేదనేది , ప్రభుత్వం యొక్క వాటా ఏమి లేదనేది అవాస్తవము. ఈ స్కీములో రు.30 వేలు గవర్నమెంట్ సబ్సిడీ ఉంది. రు.24 వేల బ్యాంకు లోను, రు.6 వేలు బెనిఫిషియర్స్ యొక్క కంట్రిబ్యూషన్‌తో కట్టడం జరుగుతుంది.

శ్రీ ఎమ్.ఎ.గఫూర్ః రాష్ట్రానికి అంతా ఒకే పాలసీ. రాజీవ్ గృహకల్ప క్రింద గవర్నమెంట్ సబ్సిడీ లేదు. రోడ్స్, లైట్స్, నీరు ప్రొవైడ్ చేస్తారు తప్ప గవర్నమెంట్ సబ్సిడీ డైరెక్టుగా లేదు. అది కాకుండా వేరే స్పెషల్ స్కీమ్ ఉంటే చెప్పండి.

శ్రీ కె. జానారెడ్డిః ఇది స్పెషల్ స్కీమ్. వాంబే స్కీమ్‌లో రు.50 వేలు లేదా రు.60 వేలు కాని ఉంటుంది. కాని ఈ స్కీమ్‌లో సబ్సిడీ రు.10 వేలు పెంచి రు.70 వేలతో ఈ స్కీమ్‌ను నిర్మాణం చేయడం జరుగుతుంది. బాధితులకు న్యాయం చేయాలని , సబ్సిడీ ప్రతి దానిలో ఉందని సభ్యులు గుర్తు చేసుకోవాలి. నాణ్యత విషయంలో సక్రమంగా ఉందని చెప్పాము. కాని శంకర్‌రావు విషయంలో దొంగతనం జరిగింది. కాని నాణ్యత విషయం కాదు. దొంగతనం విషయంలో కేసు ఇన్‌వెస్టిగేషన్ జరుగుతుంది. అతనిని బ్లాక్‌లిస్టులో పెట్టాము. బెనిఫిషియర్సు ఐదు మందితో ఒక కమిటీ వేశాము. వాళ్ల సలహా మేరకు ఈ నిర్మాణం జరుగుతుంది. ఈ నిర్మాణంలో సభ్యుల దృష్టికి నాణ్యతా లోపం ఉందని అన్నా, డైరెక్టుగా అవినీతి చర్యలకు పాల్పడినా మరొకసారి ఎంక్వైరీ చేయిస్తాము. 3024 ఇళ్లు నిర్మాణం చేసి , పేదవారికి ఇవ్వాలని ఆదర్శంగా ఉండేలా చేస్తామని హామీ ఇస్తున్నాను.

శ్రీ పి. జనార్థన్ రెడ్డి (ఖైరతాబాద్)ః అధ్యక్షా, సింగరేణి కాలనీలో అగ్ని ప్రమాదం జరిగింది. ఇంతకుముందు ఎన్‌టిఆర్ నగర్‌లో 1999లో పెద్ద అగ్ని ప్రమాదం జరిగింది. సింగరేణి అగ్ని ప్రమాదంలో సుమారు 3,4 వేల ఇళ్లు తగులపడిపోయాయి. దీని మీద ఎంక్వైరీ చేస్తామని అన్నారు. ఆయన హోమ్‌కు, హౌసింగ్‌కు మినిస్టరు. కాబట్టి ఈ అగ్ని ప్రమాదం ఎలా జరిగింది? ఎవరు చేశారు? దాని మీద ఎంక్వైరీ జరుగుతుందా, లేదా? ఈ కాంట్రాక్టరు 3024 ఇళ్లు కడుతున్నారని చెబుతున్నారు. దానిలో సబ్సిడీ రు.30 వేలు ఇస్తున్నామని అంటున్నారు. లోను రు.24 వేలు అన్నారు. వీటికి టెండర్సు పిలిచారా? టెండర్సులో ఏ ఏ కాంట్రాక్టర్సు పార్టిసిపేటు చేశారు? ఎవరికి ఇచ్చారు? శంకర్‌రావు టెండర్సులో లెస్ అమౌంట్ ఇచ్చాడా? అందువల్లనే కట్టలేకపోయాడా? అటువంటి వారికి ఎందుకు ఇచ్చారు? అవి పేదల ఇళ్లు. కల్తీ సిమెంటుతో కడుతున్నారు. దీని మీద ఎంక్వైరీ చేయిస్తారా? కాంట్రాక్టు ఏ పద్ధతిలో ఇచ్చారు?

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డిః అధ్యక్షా, ఈ క్వశ్చన్ అంతా బైపాస్ అవుతుంది. ఇది కూడా మంచి ఉద్దేశ్యముతో గుడిసెలు తగులపడితే మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రిగారు కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలం వారికి ఇళ్లు కట్టించి ఇవ్వాలని ఉద్దేశ్యముతో ఇచ్చారు. అందులో వేరే అనుమానం లేదు. ప్రభుత్వ స్థలంలో అక్కడున్న పరిస్థితులలో అప్పటికప్పుడు వివాదాలలో ఉంటే కూడా రు.22 లక్షలతో ఆ కాలనీ నిర్మించడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. నాణ్యత లేదని మేము అడుగుతున్నాము. నాణ్యత గురించి మంత్రిగారు ఏమి చర్యలు తీసుకుంటున్నారు? అది మోడల్ కాలనీగా కావాలని మా అభిప్రాయం . నాణ్యత విషయంలో మంత్రిగారు తీసుకునే చర్యలు ఏమిటి? ఇప్పుడు కొన్ని బ్లాక్స్ మాత్రమే కట్టారు. ఇంకా కొన్ని బ్లాక్సు కడుతున్నారు. నాణ్యతను పాటించడానికి ఒక కమిటీ ఉంటే బాగుంటుంది. పేదవారు ఎంత సిమెంటు కలుపుతున్నారో తెలియదు. నాణ్యత ఉన్న ఇసుక వాడుతున్నారా? ఫిల్టర్ శాండ్ వాడుతున్నారా? కమిటీ వేసి ఆ కమిటీ ద్వారా నిర్మాణం జరిపితే బాగుంటుంది.

శ్రీ కె. జానారెడ్డిః లబ్దిదారులతో కూడిన ఒక కమిటీ ఉంది. అందులో ఇంకా సభ్యులను కావాలంటే చేరుస్తాము. ఆ కమిటీ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు అవకతవకలు జరిగితే కమిటీ వాళ్లు ఇచ్చే ఆధారాలతో చర్య తీసుకుంటాము.
ఉ. 9.10

ఉన్నటువంటి కమిటీతోబాటు ఇంకా కమిటీ సభ్యులు కావాలని చెబితే ఇంకా కొంతమందిని చేర్చి, నాణ్యతగా నిర్మాణం చేసుకునేటట్లు ఏర్పాటు చేస్తాము. ఏ విధమైన నాణ్యతను పాటిస్తున్నారంటే, 70 వేల రూపాయలకు అవసరమైన కొన్ని స్పెసిఫికేషన్స్ ఉన్నాయి, ఎంత సిమెంట్ వాడాలి, ఎంత స్టీల్ వాడాలి, ఎంత డిజైన్‌లో వాడాలి ఆ డిజైన్‌లో నిర్ణయించిన ప్రకారం స్టిప్యులేటెడ్ ధరల ప్రకారం వాడుతున్నారా లేదా అనేది బెనిఫిషరీస్ కమిటీ చూసుకోవాలి. బెనిఫిషరీ కమిటీని ఇంకా బాగా చైతన్యపరిచి, ఇంకా ఎక్కువ మందిని చేర్చి నాణ్యతగా ఉండేలా నిర్మాణం చేస్తాము. నాణ్యత లేకుండా ఎవరైనా చేసి ఉంటే వాళ్ల మీద యాక్షన్ తీసుకుంటాము. రెండవది, కాంట్రాక్టర్స్ ఎంతమందికి ఇచ్చారని అడిగారు. జిల్లా లెవల్‌లో కలెక్టర్, ఎస్.ఇ అండ్

అథర్స్‌తో కలిపి ఒక కమిటీ ఉంది. యాభై లక్షల రూపాయలవరకు వాళ్లే కాంట్రాక్ట్‌కి ఇవ్వొచ్చు. డెబ్బై వేల రూపాయల స్కీమ్‌లో ఎస్టిమేటెడ్ కాస్ట్‌కే వాళ్లకు అలాట్ చేసాము. అది కూడా ఒక్క కాంట్రాక్టర్‌కి కాదు, 46 మంది కాంట్రాక్టర్స్‌కి అప్పజెప్పాము. ఇది త్వరగా కావాలి. ఇది కాంపిటీటీవ్‌గా ఉండాలనే ఉద్దేశ్యంతో చేసాము. శంకర్ రావు అనే వ్యక్తిని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాము. అది నాణ్యతలో జరుగుతున్న లోపం కాదు. అక్కడ డంప్ అయిన సామాగ్రి దొంగతనం జరిగింది. ఆయన పరిధిలో ఉన్నటువంటి సామాగ్రి, ఆయనకు అందజేసినటువంటి సామాగ్రి దాని పైన కేసు పెట్టడం జరిగింది, బ్లాక్ లిస్ట్‌లో పెట్టడం జరిగింది, దాని మీద యాక్షన్ తీసుకుంటాము. ఈ కాలనీ తగలబడడం ఏ విధంగా జరిగింది అనేది ఇంకా పోలీస్ ఇన్వెస్టిగేషన్‌లో తెలియలేదు. ఆరోజు నేను స్వయంగా వెళ్లాను, ముఖ్యమంత్రి గారు కూడా వెళ్లారు. ఇప్పటి వరకు ఎలా జరిగింది, ఎవరు పెట్టారు అనే విషయాలు తేలలేదు. అందరూ ఆఫీసర్స్ చాలా సేపు ఎంక్వయిరీ చేసారు. ఏదో ఒక ఇంటి నుండి పొగ వచ్చింది, పిల్లలు ఉన్నారు, అంటుకుందని సమాచారం వచ్చింది. ప్రాథమికమైన సమాచారం వచ్చింది, ఇది ప్రమాదవశాత్తు జరిగిందని నిర్ధారణకు వచ్చాము. ఇంకా ఆధారాలు సభ్యులు అందజేస్తే ఫర్దర్ ఇన్వెస్టిగేషన్ చేసి కేసు పెట్టడానికి ఏర్పాటు చేస్తాము.

శ్రీ పి.జనార్ధనరెడ్డి: అధ్యక్షా, మంత్రి గారు 46 మంది కాంట్రాక్టర్లకిచ్చామని చెబుతున్నారు. వారిని ఏ బేసిస్ మీద ఎవరు పిలిచారు? ఇష్టం వచ్చినవారికి ఇచ్చారా? ఇందులో అవకతవకలు జరిగాయి. మెటీరియల్‌ను కల్తీ చేస్తున్నారు. ఈ విషయంలో కఠినమైన చర్య తీసుకోవాలి. ఒక సంవత్సరం అయిపోవస్తుంది. ఇంకా ఇన్వెస్టిగేషన్ జరుగుతుంది, మీరు ఎవరైనా ఆధారాలు చెప్పండి అంటే ఇంక వారెందుకు? ఇది చాలా సీరియస్ ఇష్యూ. ఇళ్లు తగలబడిపోయాయి. చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. ఇంకా ఎంక్వయిరీ అంటే ఎట్లా? కాంట్రాక్టర్స్ సరిగ్గా చెప్పలేకపోయాడు. యాక్షన్ తీసుకుంటున్నారో లేదో మంత్రి గారు స్పష్టంగా చెప్పాలి.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, ఎంక్వయిరీ చేస్తునే ఉన్నారు. ప్రమాదవశాత్తు ఆ విపత్తు జరిగిందని మేము నిర్ధారణకు వచ్చాము. ఏ ఒక్కరి మీద ఆరోపణ లేదు. మళ్లీ రుజువులతో ఏదైనా ఆధారాలు వచ్చినప్పుడు కేసు ఓపెన్ చేసి, ఇన్వెస్టిగేషన్ చేస్తాము. సభ్యులే కాదు, ఎక్కడనుండైనా ఆధారాలు వస్తే తప్పనిసరిగా కేసు ఓపెన్ చేసి, యాక్షన్ తీసుకుంటాము. ఇది ప్రమాదవశాత్తు కాలిపోయింది. కాంట్రాక్టర్స్‌ని ఏ విధంగా నిర్ణయించారని అడిగారు. హౌసింగ్ బోర్డ్‌లో హౌసింగ్ కార్పొరేషన్‌లో వివిధ కాంట్రాక్టర్స్ వాళ్లకున్న క్వాలిఫికేషన్స్‌తో రిజిస్టర్ చేస్తారు. ఆ విధంగా డెబ్బై, ఎనభై మంది కాంట్రాక్టర్స్ రిజిస్టర్ చేసుకున్నారు. ఆ రిజిస్టర్ చేసుకున్న కాంట్రాక్టర్స్ కాంట్రాక్ట్ చేస్తామని అప్లై చేసుకున్నారు. ఆ రేటుకు చెయ్యాలని చెప్పి అక్కడున్నటువంటి కమిటీ కోరింది. వాళ్లతో నెగోషియేషన్ చేసి కమిటీ అగ్రిమెంట్ చేయించుకుంది. అందరికీ ఒకే రేటు, డెబ్బై వేలు, డిజైన్ రేటు ఎక్కువ లేదు, తక్కువ లేదు. సభ్యులడిగినటువంటి విషయంలో, నాణ్యత లోపం ఉన్నా లేక ఇప్పుడు కట్టే దాంట్లో వారు అడిగిన విషయాన్ని బట్టి ఆఫీసర్స్‌ని గేరప్ చెసి నాణ్యతా లోపం ఉంటే యాక్షన్ తీసుకుంటాము, సక్రమంగా కట్టడానికి యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్): అధ్యక్షా, ఇలాంటి చాలా కాలనీలలో అవకతవకలు జరుగుతుంటాయి. పీపుల్ పార్టిసిపేషన్ అంటాము కాని ప్రాక్టికల్‌గా సాధ్యం కాదు. ఇబ్బందులు చాలా ఉంటాయి. ప్రతి కార్నర్‌లో బోర్డ్ పెట్టించమని మంత్రిగారిని కోరుతున్నాను. ప్రతి యూనిట్‌కు ఎన్ని బస్తాల సిమెంట్ వాడాలి, ఎంత ఇసుక వాడాలి, ఎంత స్టీల్ వాడాలి అనేది విజిబుల్‌గా ఒక బోర్డు పెట్టిస్తే కొంత చెక్ ఉంటుందని ప్రాక్టిగల్‌గా సజెషన్ ఇచ్చాము.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, బోర్డు పెట్టించే ఏర్పాటు చేస్తాము. సమావేశాలు పెట్టి సభ్యులందరికీ తెలియజేస్తాము. సభ్యులంటే లబ్ధిదారులు.

## కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా 5000 క్యూసెక్కుల నీటిని పంపు చేయుట

ప్రశ్న నెం.84(4352)

Sri:N. Janardhan Reddy (Nagar Kurnool), S. Maruthi (Choppadandi) E. Dayakar Rao, K. Harishwar Reddy (Pargi) & A. Sridevi (Asifabad) - Will the Minister for Major & Medium Irrigation be pleased to state:

a) whether it is a fact that the Kalwakurthy (Mahatma Gandhi) Lift Irrigation Scheme has been designed to lift the water approximately to 300 meters height through 3 lifts with 5 motors of 30 mega watts with a pumping capacity 800 cusecs each to pump 4000 to 5000 cusecs of water;

b) whether it is a fact that main canal and tunnels are being constructed with 3200 cusecs capacity while the motors are having the capacity to pump 5000 cusecs of water;

c) whether the tunnels are being constructed with 2.5 m/c water velociy on the lines of A.M.R. Project; and

d) the details of the projects and the tunnels to which I.S. codes have been applied in the State and also the details of the I.S.codes;

e) whether it is possible to supply water to 6 lakhs of acres through the 4th lift with the above said basic parameters; and

f) whether it is a fact that instead of fixing B.H.E.L. motors other company motors are being fixed in the second lift and if so, the reasons therefor?

MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (SRI PUNNALA LAKSHMAIAH):

a) Yes Sir. In Mahatma Gandhi Lift Irrigation Scheme the rated discharge of each pump is 800 cusecs. In first and second lifts, the total discharge for 5 pumps is 4000 cusecs at each lift. In third lift, the rated discharge of each pump is 650 cusecs, totalling 3250 cusecs.

b) The tunnels are being constructed to meet the rated discharge of 4000 cusecs. The pumps discharge is only 4000 cusecs but not 5000 cusecs. The main canal is being constructed to carry 3200 cusecs. Due to full cutting, it can discharge more than 4000 cusecs also.

c) Yes Sir. The Chief Engineer, Central Designs Organization has approved the diamter of tunnel as 7 meters duly considering the water velocity of 2.7m/sec as per Codal Provisions.

d) As per clause 5.1 of I.S. 4880 (Part-III) -n 1976, average permissible velocity in a concrete lined tunnel may be about 6 m/s. As per clause 5.1.1 of I.S. 4880 (Part-III) - 1976, where water carrying abrasive material in suspension and as bed load is to be conveyed the permissible velocity should be reduced and the recommended velocity is 2.5 m/sec as per the codal provisions. The details of the projects and the tunnels to which I.S. codes have been applied in the State and the details of I.S. codes are as follows:

| Sl. No. | Details | Srisailam Project | Owk Reservoir (SRBC) | AMRP Project | Yeleru Reservoir Project |
|---|---|---|---|---|---|
| 1. | Length of Tunnel in Meters | 736 | 2000 | 1245 | 4904 |
| 2. | Diameter | 15 Mtr. | 5.5 Mtr. | 6 Mtr. | 5 Mtr. |
| 3. | Shape | Circular | Horse Shoe | Horse Shoe | Horse Shoe |
| 4. | Whether lined/Unlined | Lined | Lined | Lined | Lined |
| 5. | I.S. Codes applied | IS 4890-1976 Part-iii Hydraulic Design | IS 4890-1976 Part-iii Hydraulic Design | IS 4890-1976 Part-iii Hydraulic Design | IS 4890-1976 Part-iii Hydraulic Design |
| 6. | Velocity permitted in m/sec. | 5.61 | 5.61 | 5.61 | 5.61 |
| 7. | Location of Tunnel | Head Race Tunnel to Power House (Designs finalised by (CWC) | Starting from SRBC Canal & entering into Owk Reservoir | Just before the Surge-pool of Pump House | For the Left Main canal in between 66 KM to 79 KM. |

e) Orders have been issued for taking up the survey works of 4th lift and the survey work will be started immediately duly entrusting the work to private agencies.

f) For second lift as per the tender specification, vertical shaft single stage Francis pumps are required. According to the tender specification, the bidder has to fix the pumps and motors with above specification.

ఉ.9.20

డా.ఎన్. జనార్ధన రెడ్డి : సార్, సుధీర్ఘమైన పోరాటం తర్వాత ....

(అధికార పక్ష సభ్యులు అహో, ఓహో అనసాగారు)

దయచేసి మహబూబ్‌నగర్ జిల్లా శాసనసభ్యులందరికీ మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.....

మిస్టర్ స్పీకర్ : ఎస్....జనార్దనరెడ్డిగారూ, you please ask questions.

డా.ఎన్. జనార్దన రెడ్డి : ఇది మా జిల్లాకు సంబంధించింది సార్. ఆవేదనతో చెపుతున్నాను....

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మీరు ప్రశ్నలు అడగండి.

డా.ఎన్. జనార్దన రెడ్డి : సార్ అడుగుతున్నాను. Through you I am appealing them. They are heckling me. If anything is there. Let them ask.

మిస్టర్ స్పీకర్ : మీరు అడగండి.

డా.ఎన్. జనార్దన రెడ్డి : మేము చేసిన పోరాటాల ఫలితంగా 2003 నవంబర్‌లో చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.1800 కోట్లకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చింది.....

(అధికారపక్షం నుండి అంతరాయం )

మిస్టర్‌స్పీకర్ : జనార్దనరెడ్డిగారూ మీరు అడగండి.

డా.ఎన్. జనార్దన రెడ్డి : వారందరూ నన్ను రెచ్చగొట్టి, ప్రశ్నకు ఆన్సర్ చెప్పకుండా తప్పించుకోవాలని చూస్తున్నారు సార్. నేను మాత్రం ప్రశాంతంగానే మీ ద్వారా మంత్రిగారిని అడుగుతాను.

సార్, ఆది నుండి మహబూబ్‌నగర్ జిల్లాకు తీవ్రమైన అన్యాయం జరుగుతోంది. ఆనాడు నిజాం ప్రభుత్వంలో తంగెడు వద్ద భీమా ప్రాజెక్టును 100 టి.ఎం.సి.ల సామర్థ్యంతో నిర్మించి, మహబూబ్‌నగర్ జిల్లాలో పది లక్షల ఎకరాలకు గ్రావిటీ ఇరిగేషన్ ద్వారా నీటి పారుదల సౌకర్యం కల్పించాలని నిర్ణయించబడింది. అధ్యక్షా, భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడినపుడు, నైసర్గిక స్వరూపాలను, పరిస్థితులను పరిశీలించకుండా భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేసిన కారణంగా ఆ యొక్క తంగెడు, గుల్బర్గా జిల్లా, రాయచూరు మొదలైన ప్రాంతాలు కర్ణాటకకు పోవడం జరిగింది. దాని ద్వారా మేము ఆ ప్రాజెక్టును కోల్పోయాము. అధ్యక్షా, ఆర్.డి.ఎస్. ప్రాజెక్టు సంగతి మీకు తెలుసు. ఈ ప్రాజెక్టులోని మొత్తం 97 శాతం నీరు మనకు ఇవ్వాలి......

మిస్టర్ స్పీకర్ : జనార్దనరెడ్డిగారూ, మీరు కల్వకుర్తి పైనే అడగండి.

డా.ఎన్. జనార్దన రెడ్డి : సార్, దీని కంటే ముందు కొంచెం ఉపోద్ఘాతం చెప్పవలసిన అవసరం ఉంది.

మిస్టర్‌స్పీకర్ : ఇది క్వశ్చన్ అవర్. బ్యాక్‌గ్రౌండ్ చెప్పితే, మిగతా వారికి అవకాశం దొరకదు. కల్వకుర్తిపైన ఎన్ని ప్రశ్నలు అడగాలో అడగండి.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : సార్ అదే అడుగుతాను. అధ్యక్షా, ఆర్.డి.ఎస్. గురించి మీకు తెలుసు. 50 సంవత్సరాలు గడిచినప్పటికీ, మా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాజెక్టు కూడా మరొక ఆర్.డి.ఎస్. కారాదు అనేదే మా యొక్క ఆవేదన.

కల్వకుర్తి కృష్ణా ఇన్ బేసిన్ ప్రాజెక్టు. కృష్ణా నదిలో మిగులు జలాలకు ఏదైనా అధికారం ఉంది అంటే అది మహబూబ్‌నగర్ జిల్లాకే ఇన్‌బేసిన్ ప్రాజెక్టుగా మాకు హక్కు ఉంది. సార్, మంత్రిగారు మొదటి ప్రశ్నకే సుదీర్ఘమైన ఆన్సర్ ఇచ్చారు. కాని మాకు మొత్తం నష్టం జరిగే విధంగా ఆన్సర్స్ ఉన్నాయి. నేను మంత్రిగారిని రిక్వెస్టు చేస్తున్నాను ఒకసారి అగ్రిమెంట్ చూడమని. అగ్రిమెంట్‌లోని క్లాజు ప్రకారం, 1.3 పంప్ అండ్ మోటారు ప్రకారం - "The pump shall be capable of giving rate discharged of 800 cusecs at a height of 86 meters with the maximum of 30 MW input to the motor rate velocity and frequency. The capability of pump for giving higher output shall also be stated in the offer. The pump shall operate satisfactorily for a variation in capacity upto 125% at a height of 86 meters."

అధ్యక్షా, మంత్రిగారు చెప్పింది వాస్తవము. 800 కూసెక్కులు దాని కెపాసిటీ. కాని హయ్యర్ ఫ్రీక్వెన్సీల్లో ఏ విధంగాఅయితే ఎ.ఎమ్.ఆర్. కెనాల్ 600 క్యూసెక్కుల నీటిని తోడవలసి ఉంటే, రాత్రి వేళల్లో హయ్యర్ ఫ్రీక్వెన్సీల్లో 750 కూసెక్కుల నీటిని తోడుతున్నారో , అదే విధంగా ఈ 800 కూసెక్కుల నీటిని తోడే పంపులు కనీసం వేయి కూసెక్కులు నీటిని తోడే విధంగా పొందుపరచడం జరిగింది. మంత్రిగారి దగ్గర ఆ ఇన్‌ఫర్మేషన్ లేకపోతే మీ ద్వారా మంత్రిగారికి పంపిస్తాను. ఒకసారి చూడమనండి. అదేమి విచిత్రమే, ఇప్పుడు అయిదు మోటార్లకు 5 వేల క్యూసెక్కులు అయితే, హయ్యర్ ఫ్రీక్వెన్సీల్లో 5 వేల క్యూసెక్కులు అయినపుడు కెనాల్స్ అన్నీ కూడా 25 మె.వా.తో నాలుగు మోటార్లు, ఒక స్టాండ్ బై మోటారు పెట్టుకుని 2300 క్యూసెక్కులు నీటిని తోడటానికి ఆనాడు టెండర్లు పిలిచాము. అవే కంటిన్యూ అవుతున్నాయి. ఆ కాల్వల సామర్థ్యాన్ని ఏ విధంగానూ పెంచకపోగా, మరొక విచిత్రమైన విషయం ఏమిటంటే, దీంట్లో ..........

మిస్టర్ స్పీకర్ : ఎస్...మీరు వేసే ప్రశ్నలు స్పెసిఫిక్‌గా ఉంటే రిప్లయ్ వస్తుంది.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, 800 క్యూసెక్కులు, 5000 క్యూసెక్కుల గురించి నేను చెప్పాను. దానికి మంత్రిగారిని సమాధానం చెప్పమనండి. ఈ ప్రాజెక్టు డైరక్టుగా అప్రోచ్ ఛానల్ నుండి ఈ అయిదు మోటార్లు కూడా అక్కడ ఉన్నటువంటి 125 మీటర్లు / 40 మీటర్లు సర్జ్‌పూల్ ......

MR. SPEAKER: You want the capacity to be increased - అని అంటున్నారు.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : సార్, సర్జ్‌పూల్ ఎట్లా పెట్టిస్తున్నారో చెపుతున్నాను. ఈ ప్రాజెక్టు లోపల 400 కోట్ల రూ.లను. కంట్రాక్టర్లు దోచుకునిపోతున్నారు. దానిని ఈనాడు సభ దృష్టికి తీసుకుని రాదలిచాను. ఇప్పుడు మాకు నష్టం జరుగుతోంది. అన్నింటి కంటే ముఖ్యంగా 3.4 లక్షల ఎకరాలు కాదు కదా రెండు లక్షల ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వని పరిస్థితి వచ్చింది. అందుకోసం ఏదయితే డైరక్టు అప్రోచ్ ఛానల్ నుండి సర్జ్‌పూల్ నుండి తీసుకునే బదులు, టన్నెల్ పెట్టారు. అక్కడ ఒక ఎస్.ఇ. ఉన్నారు. ఆరు మోటార్లు సరిపోతాయంటున్నాడు. 2400 క్యూసెక్కుల ఏ.ఎమ్.ఆర్. కు ఆరు మోటార్లు ఉంటే, ఈ 5 వేల కూసెక్కులకు కూడా ఆరు మోటార్లు సరిపోతాయంటున్నారు.....

(అధికారపక్షం నుండి అంతరాయం )

మనం ఇక్కడ ఎన్ని మాటలు మాట్లాడినా లాభం లేదు....

మిస్టర్ స్పీకర్ : మీరు అడగండి. You should realise that in Question Hour you have certain limitations. మీరు అడిగిన ప్రశ్నలకు మంత్రిగారు సమాధానం చెప్పారు. వాటిపైనే ఉపప్రశ్నలు వేయండి. ఉపప్రశ్నలు వేసేటప్పుడు అంత వివరంలోకి పోతే ఇబ్బంది వస్తుంది. మీ డిమాండ్ ఏమిటో, మీ డౌట్స్ ఏమిటో స్పెసిఫిక్‌గా చెప్పితే సరిపోతుంది. ఎలాబరేట్‌గా పోతో, it will be difficult.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : సార్, ఇదే హౌజ్‌లో రెండు, మూడు గంటలసేపు చర్చించి సభా సంఘాలు, జ్యుడీషియల్ ఎంక్వయిరీలు వేసుకున్న సందర్భాలున్నాయి. కొత్తగా చెప్పడం లేదు.....

(డా.జి. చిన్నారెడ్డి నుండి అంతరాయం )

సార్, సర్ప్‌ఫ్లూల్ తగ్గించారు. తగ్గించిన తరువాత ఏవయితే మేయిన్ డెలివరీస్ ఉన్నాయో అవి మూడు మీటర్లు ఉండాలి. కాని వాటిని రెండున్నర మీటర్లకు కుదించారు. 800 మీటర్లు ఉన్న దానిని 400 మీటర్లు చేశారు. ఫస్ట్‌లిఫ్ట్‌లో మేయిన్ డెలివరీస్‌కు ఏదయితే స్టీల్ ప్లేట్ వాడుతారో, 14 నుండి 25 ఎం.ఎం.ల స్పెసిఫికేషన్స్‌తో వాటి గురించి టెండర్లు పిలిస్తే, అక్కడ 15 ఎం.ఎం. షీట్స్ డంప్ చేశారు. మూడు మీటర్లకు రెండున్నర మీటర్లు డంప్ చేశారు. అటువంటి అక్రమాలు జరుగుతున్నప్పుడు వాటిని మీ దృష్టికి తీసుకుని రావలసిన అవసరం ఉంది. దీనిపైన గౌ.మంత్రిగారి నుండి, ముఖ్యమంత్రిగారి నుండి అస్యూరెన్స్ తీసుకోవలసిన అవసరం ఉంది. ఈ విధంగా నాణ్యత లోపించింది. తరువాత అధ్యక్షా, 2003లో మేయిన్ కెనాల్ కొరకు టెండర్లు పిలిచారు. 15 కి.మీ. మేయిన్ కెనాల్ త్రవ్వారు. ఆనాడు 20.5 మీ. బెడ్ విడ్త్‌తో 40 పర్సెంట్ లెస్‌కు చేశారు. ఈరోజు ప్యాకేజ్ 28 వచ్చింది. ఇవ్వాళ అది వచ్చిన తరువాత .......

మిస్టర్ స్పీకర్ : మీకు రిప్లయ్ రావాలంటే, ఈ విధంగా అడుగుతూ పోతే, డీవియేషన్ అయిపోతుంది. ప్రధానప్రశ్న మీద మీరు స్పెసిఫిక్‌గా రెండు, మూడు ఉపప్రశ్నలు అడగండి. I will ensure that the replies are given. ఎలాబరేట్‌గా అడుగుతూ పోతుంటే, సబ్జెక్టు డీవియేట్ అవుతుంది.

ఉ.9.30

డా.ఎన్. జనార్ధన్ రెడ్డిః 2003లో 3200 ల క్యూసెక్కులకు ఆనాడు కెనాలు తవ్వింది వాస్తవం కాదా? 40 శాతం ఆరోజు లీజుకు ఇస్తే ఈనాడు కాంట్రాక్టర్స్ వాళ్లకు ఇష్టం వచ్చినట్లు రేట్లు వేసుకుని, ఈరోజు బెడ్ విడ్త్‌ను 20.5 నుండి పది మీటర్లకే తోడుతామంటే ఎలా? అక్కడ వుండే ఇన్‌ఛార్జ్ ఎస్.ఇ. మెజర్‌మెంట్ చేసి సిఇసిడిఓ కు పంపింది వాస్తవమా, కాదా? ఇక్కడ మంత్రి గారు ఛేంబర్‌లో మీటింగు పెట్టి మా జిల్లా గౌరవ శాసనసభ్యులు, ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు కూర్చుని మీటింగు పెట్టి ఈ వెలాసిటీని 2.5 మీటర్లనుంచి 3.5కు చేశారు. 3.5 అంటే డయామీటరు పెరుగుతుందేమోనని అనుకున్నారు . డయామీటరును కుదించిన సంగతి వాళ్లకు తెలియదు. ఇది వాళ్లు తెలిసి మాట్లాడుతున్నారో, తెలియక మాట్లాడుతున్నారో నాకు తెలియదు. తర్వాత 2.5 మీటర్ల వెలాసిటీ వుండాలని సిఇసిడిఓ ఏదైతే నిర్ణయం చేశారో దాన్ని చూడండి. తర్వాత మూడు మీటర్లుండాలని, తగ్గించడానికి వీలు లేదని సిఇసిడిఓ ఇచ్చిన ఆర్డర్స్ చూడండి. తర్వాత నెక్స్ట్ డే మళ్లీ మంత్రిగారి దగ్గర మీటింగు పెట్టిన తర్వాత 2.5 మీటర్ల నుంచి 3.5 మీటర్ల వరకు మార్పించిన ఘనత ఈ మంత్రిగారికి, మా శాసనసభ్యులకే దక్కింది. ఈ 14ఎంఎం,28ఎంఎం ఉండాలని ఈనాడు టెండరు డాక్యుమెంటులో ఉన్న విషయం ........

MR. SPEAKER : Now, the Minister will reply. How many questions you want to raise? You want the reply or not? మినిస్టర్‌గారు సమాధానం చెప్పాలి గదా! మీరు ఎలాబరేట్‌గా మాట్లాడదలుచుకుంటే we can convert it into Short Discussion. You will be given half an hour time to discuss. We will take up.

డా.ఎన్. జనార్థన్ రెడ్డి : సార్, నిన్న గాక మొన్న ఒకే ప్రశ్నకు మూడు గంటల సమయం ఇచ్చారు, మరి ఈరోజెందుకు ఇలా చేస్తున్నారు సార్? ఇది 20 మీటర్స్ ఉండాలంటే కాంట్రాక్టర్స్ పది మీటర్లకు పంపిస్తే, మా ఎస్ఇ గారు పది మీటర్స్‌తో చేయాలని రెకమెండ్ చేసిన లెటర్స్ మీకు పంపిస్తాను.

MR. SPEAKER : Please, send all the letters at once.

డా.ఎన్. జనార్థన్ రెడ్డి : ఇదంతా మంత్రిగారికి తెలిసి ఉండాలి కదా సార్. సిఇసిడిఓ గారు ఈ బెడ్ విడ్త్ 20.5 ఉండాలని చెప్పిన ఆర్డర్ కూడా వుంది. వీళ్లంతా అంటే మంత్రిగారు, మన శాసనసభ్యులు సెంట్రల్ కోర్టు హోటల్‌లో మీటింగు పెట్టారు. తర్వాత దీన్ని 16మీటర్లకు కుదించారు. గోల్కొండ హోటల్ రహస్యం ........

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

తర్వాత మేము ప్రెజర్ చేస్తే, అక్కడ గౌరవనీయులు జైపాల్ రెడ్డిగారు, సురవరం ప్రతాప్‌రెడ్డిగారు, ఇక్కడ చాడ వెంకటరెడ్డిగారు ప్రెజర్ చేస్తే దీన్ని 19కి మార్చారు. అన్నిటికంటె విచిత్రమేమంటే ................

MR. SPEAKER : Let the Minister reply. I will come back to you again. మీరు అడుగుతూపోతే సమాధానం వద్దా మీకు? జనార్థన్‌రెడ్డిగారూ, మీరు లేవనెత్తిన అంశాలకు మంత్రిగారు సమాధానం చెప్పాలి గదా . After that, if you have any doubts, I will come back to you. Please, send all the papers with you.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, పాపం చాలా కష్టపడ్డారు, చాలా కాగితాలు ఇస్తున్నారు, ఈ హౌస్‌లో ఎప్పుడెప్పుడు ఏమేమి కాగితాలు ఇచ్చారో మీకు తెలుసు, జనానికి కూడా తెలుసు . ఆ కాగితాలేమిటో చదివితేగాని వాళ్లకు పూర్తి సమాచారం ఇచ్చే అవకాశం లేకపోయినా నా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం అన్ని సందేహాలను నివృత్తి చేయడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాను. ఈ ప్రశ్నకు అనుబంధ ప్రశ్నగా వేసినటువంటి తంగెడి రిజర్వాయరు గురించి , గతంలో చెప్పిన పది లక్షల ఎకరాల గురించి మాట్లాడారు. ఎంతో పోరాటం చేశామని చెబుతున్నారు. చాలా సంతోషకరమైన విషయం . కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముకు సంబంధించి జీ.ఓ. 692 ను 3.7.99 నాడు ఇచ్చారు. 50వేల ఎకరాల కోసం రూ. 233 కోట్లతో ఒక కాగితం ఇచ్చారు అప్పుడు, దీన్ని జీ.ఓ. అంటారు. మూడవ తారీఖున జీ.ఓ. ఇచ్చి ఐదవ తారీఖున దీనికి ఫౌండేషన్ వేశారు. ఆ వెన్వెంటనే 1999లో ఎన్నికలు ఎనౌన్స్ చేశారు. ఆ తర్వాత ఏమీ చేయలేదు . మళ్లీ 2003 లో 2.5 లక్షల ఎకరాల కోసం రూ. 15వందల కోట్లతో చేపడతామనే మాట చెప్పారు. ఇది దీని చరిత్ర . తర్వాత ఈ ప్రభుత్వం వచ్చిన వెన్వెంటనే మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రాజెక్టులు తీసుకునే నేపథ్యంలో భాగంగా కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును టేకప్ చేశాం . ఈ అగ్రిమెంటు ప్రకారం నేను అన్ని ప్రశ్నలకు సుదీర్ఘంగా సమాధానం ఇచ్చాను. కాని కొన్ని సాంకేతికపరమైన విషయాలు, ఒప్పందాలను ......

(తన దగ్గర వున్న పెద్ద పెద్ద పుస్తకాలను చూపిస్తూ) సార్, ఈ మూడు వ్యాల్యూమ్స్ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించినవి. ఇంకా చాలా వ్యాల్యూమ్స్ ఉన్నాయి. This is a very big document. It is a very comprehensive and very detailed Agreement. ఈ అగ్రిమెంటులో ఉన్న ప్రకారం తప్పకుండా కాంట్రాక్ట్ నిర్మాణ సంస్థలు ఏ సాంకేతిక వివరాలు గాకుండా, అంటే ఎక్సెప్షన్స్ తీసుకోకుండా టెండరు డాక్యుమెంటులో ఒప్పందాల మేరకున్న అగ్రిమెంటు ప్రకారం ఈ పనులను నిర్వర్తించవలసి వుంది.

డా.ఎన్. జనార్థన్ రెడ్డి ః  అగ్రిమెంట్ల ప్రకారం అంటున్నారు సార్ మంత్రిగారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః  అయ్యా, నాకు తలనొప్పి వచ్చినపుడు  డాక్టర్ దగ్గరకు పోతే ఒకసారి సారిడాన్ ఇస్తాడు, మరొక సారి నవాల్జిన్ ఇస్తాడు,  ఇంకొకసారి ఇంకొకటి ఇస్తాడు.  మూడు మాత్రలతో కూడా నాకు తలనొప్పి తగ్గిపోయింది.  నాకు కడుపులో మంట ఉందంటే, ఒకసారి జెలుసిల్ ఇస్తాడు, ఇంకొకసారి ఇంకొకటి ఇస్తాడు, అది ఏమందు అని నేను అడగలేదు, because, I am an innocent man.  Whatever the doctors prescribe,  I have to take it. Same thing is here.  In the entire country, our Central Designs Organization in Irrigation Department is one of the best CDOs.  అంత మంచి డిజైన్స్ ఆర్గనైజేషన్ మనకుంది.   సెంట్రల్ వాటర్ కమిషన్ కూడా మన డిజైన్స్ ఆర్గనైజేషన్‌ను అప్రూవ్ చేసింది, ప్రశంసించింది.  సిడబ్ల్యుసి అనుమతి లేకుండానే మన సిడిఓ దగ్గర అప్రూవ్ చేసే అవకాశం మనకుంది. We have a long history.  We are proud of it. ఈరోజు కొత్తగా ఏదో అన్యాయం చేయాలనో,  లేకపోతే రాజకీయ లబ్ధి పొందాలనో, ప్రకటించిన ఎకరాలకు నీరివ్వకుండా  తూతూ మంత్రంగా మాత్రం చేయడం లేదు.  ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా, ఏదో తప్పు జరిగిపోతోందని తప్పుడు ప్రచారం చేయడానికి ఈ శాసనసభను వేదికగా  ఉపయోగించుకుంటే  నేనేమీ చేయలేను. We are also equally sincere, we are also equally committed, we are also equally concerned about it. Immediately  after the elections, irrespective of political outcome , ఎన్నికల కోసం కాకుండా  ఎన్నికలు కాగానే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు మేము చేస్తున్నాం .   మొదట 50 వేల ఎకరాలన్నారు, మళ్లీ ఎలక్షన్స్ వచ్చేసరికి  2.50 లక్షలన్నారు. ఈరోజు 3.40 లక్షల ఎకరాలకు సాగు నీరందించే విధంగా  దాదాపు రూ. 2900 కోట్లతో పనులు చేపట్టిన నేపథ్యంలో సాంకేతిక వివరాలలోకి పోయి ఇదేదో  తప్పు జరిగిపోతోందన్నట్లు చిత్రీకరించడం మంచిది కాదు. We are also equally responsible, we are answerable to the people.  We will definitely deliver. వచ్చే ఎన్నికలకు ముందే నీరిచ్చే ప్రయత్నం చేస్తామనే పద్ధతిలో, సంకల్పంతో  మేము పని చేస్తున్నాం .  ఈ సాంకేతిక వివరాలకు సంబంధించి ఎటువంటి అనుమానాలు ఉండనవసరం లేదని మనవి చేస్తున్నాను.  ఇంకా ఏమైనా పొరపాట్లుంటే తప్పనిసరిగా మేము సవరించుకుంటాం .  ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు,  ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము క్రింద ఏదైతే  ఆయకట్టు చేస్తామన్నామో, తప్పకుండా ఆ ఆయకట్టుకు నీరిస్తాం . సాంకేతిక అంశాల గురించి వెలాసిటీ అని, డయామీటరని, థిక్‌నెస్ అని, మెయిన్ కెనాల్ అని , ప్యాకేజ్-20 అని  ఏమేమో మాట్లాడారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని  ............  అధ్యక్షా, ఉదాహరణకు  ఇది చదివి వినిపిస్తాను.  The Bidder can change the location of the Pump House, Surge pool, dimension of the Pump House without changing the following: Rating of Pump and Motor, type of Pump, Central line of Pump, discharge of Pump.  ఈ మెయిన్ కేటగిరీస్ స్పెసిఫికేషన్స్ తప్ప మిగతా డిజైన్స్ అన్నీ కూడా వాళ్ల డిజైన్స్‌కు అనుకూలంగా rated output వచ్చే విధంగా , rated capacity వచ్చే విధంగా, ఎన్ని ఎకరాలకు నీరిస్తామన్నామో వాటికి నీరిచ్చేలా, including penalty clauses కూడా ఈ అగ్రిమెంటులో వున్నాయి.   ఆశామాషీగా override చేసేది కాదు. We have a system to follow. దీనికి అనుగుణంగా కొత్తగా EPC(Engineering, Procurement and Construction) విధానాన్ని తీసుకొచ్చాం .  దీంట్లో డిజైన్‌కు సంబంధించి పూర్తి స్వేచ్ఛను  కాంట్రాక్ట్ నిర్మాణ సంస్థలకు ఇవ్వడం జరిగింది.  ఆ డిజైన్ క్రైటీరియా ఏదైతే ఉందో దాన్ని మన CECDO approve చేయవలసి వుంది.  మన CECDO mutually agreed అనే కండిషన్ కూడా వుంది.  దీంట్లో ఏమైనా పొరపాట్లు జరిగితే, అభిప్రాయభేదాలుంటే, డిజైన్స్ విషయంలో వివాదాలుంటే తప్పకుండా పరిష్కరించుకునే దిశలో  ఎక్స్‌పర్ట్స్‌కు సూచించి తప్పకుండా క్లియర్  చేస్తాం , మీకెటువంటి అనుమానం ఉండనవసరం లేదు.  అనుమానాలు ఎవరికీ లేకుండా, వివాదాలేమైనా ఉత్పన్నమైతే తప్పకుండా పరిష్కారం చేస్తాం, ఇప్పటివరకు ఎటువంటి వివాదాలు ఉత్పన్నం  కాలేదు .

MR. SPEAKER :  He was talking about quality also.

ఉ 9.40

డా. జి. చిన్నా రెడ్డి (వనపర్తి):- సర్.

(అంతరాయం)

DR. N.JANARDHAN REDDY: This is my question, Sir. ఆయనకు ఎలా ఇస్తారు? ఇదేమి అన్యాయం సర్?

MR.SPEAKER: I will come back to you Janardhan Reddy Garu. This is the practice. You will get an opportunity. I will come to you after it.

(అంతరాయం)

డా. ఎన్.జనార్ధన్ రెడ్డి:- ఆయన సిగ్నిటరీ కాదు. ప్రశ్న మాది.

మిస్టర్ స్పీకర్:- మీరు మెయిన్ సిగ్నిటరీనే కాదనడం లేదు. I said that I will come back to you. It is not a good thing.

DR. N.JANARDHAN REDDY: He is not a signatory. ఆయనకు ఎలా ఇస్తారు? మారుతీ గారు ఉన్నారు. కావాలంటే వారికి ఇవ్వండి. ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది.

MR.SPEAKER: I said I will come back to you and other members also. మీకు అవకాశం వస్తుంది. మిగతా సభ్యులు అడిగిన తరువాత మీకే ఫైనల్ గా అవకాశం వస్తుంది. మీకు ఐడియా లేదా?

(అంతరాయం)

You cannot dictate like this. This is the last question. Other members have to be given a chance.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:- ఇది మంచిది కాదు సర్.

(అంతరాయం)

**(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు కొంతమంది తమ తమ సీట్లు వదిలి ముందుకు వచ్చారు)**

MR.SPEAKER: What is this? ఈ క్వశ్చన్ క్లోజ్ అయిందా? What is that you are trying to prove? మీరు తప్పించి ఇంక ఎవరూ మాట్లాడవద్దా? Don't you want other members to speak, except you? ఔనండీ. నేను ఏమి చెప్పాను? I said I will come back to you.

**(డా. ఎన్. జనార్ధన్ రెడ్డి గారు, శ్రీ డి. నరేంద్ర కుమార్ గారు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి తమకు అవకాశం ఇవ్వాలంటూ డిమాండ్ చేయసాగారు)**

This is bad behaviour. You cannot dictate to the Chair. మీరు అడిగిన తరువాత మినిస్టర్ గారు రిప్లయ్ ఇస్తారు. After that I will come back to you అని చెప్పాను.

(అంతరాయం)

ఔనండీ. వారు కూర్చోవాలి కదా? Please take your seats. This is not proper. You cannot dictate like this. This is a bad precedent. మీరు హౌస్‌లో జరుగుతున్న సంప్రదాయం చూడండి. Every Member will get a chance.

(అంతరాయం)

ఔనండీ. మీరు ఒక్కరే మాట్లాడతారా? Nobody should talk? ఔనండీ. ఇప్పుడు నేను ఏమి చెప్పాను? I said that I will come back to you. Does it mean that you should be the only one to speak? కాదు కదా? నేను మళ్లీ మీకు అవకాశం ఇస్తాను అని చెప్పాను. You should appreciate this. You cannot force the Chair like this. మీరు దయచేసి కూర్చోండి. ఇది మంచి సంప్రదాయం కాదు. I will come back to you. ఒక ప్రశ్న వచ్చినప్పుడు మీరు అడుగుతారు. వారూ అడుగుతారు. మీరు వేసిన ప్రశ్న కాబట్టి చివరకు నేను మీతోనే అడిగిస్తాను అని చెప్పాను. When I said that I will come back to you, I will come back to you. Please take your seats. You cannot dictate the Chair. Chinna Reddy Garu, what is your supplementary question?

(అంతరాయం)

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు):- 9.45 అయింది టైమ్. మా ప్రశ్నకు వారికి ఎలా అవకాశం ఇస్తారు?

MR.SPEAKER: Supplementary on the main question only.

డా. జి. చిన్నా రెడ్డి:- మేము మాట్లాడుతాము అంటే ఎందుకు ఉలిక్కిపడుతున్నారు? మేము సభ్యులం కాదా? మేము మహబూబ్ నగర్ జిల్లాను రిప్రజెంట్ చేయడం లేదా? మాకు మాట్లాడే హక్కు లేదా? ఇవ్వాళ స్పీకర్ గారు అనుమతి ఇచ్చిన తరువాత కూడా మాకు మాట్లాడే హక్కు లేదు అని చెప్పడానికి మీరు ఎవరు?

MR.SPEAKER: You can ignore that. You have been given a chance.

శ్రీ డి. నరేంద్ర కుమార్:- చిన్నారెడ్డి గారు సిగ్నిటరీ కాదు. వారికి ఎలా ఇస్తారు?

(అంతరాయం)

డా. జి. చిన్నారెడ్డి:- ఈ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం గౌరవ మంత్రి గారు సమాధానం చెప్పినట్లు 3.7.99 లో 50 వేల ఎకరాలకు నీరు ఇచ్చే విధంగా ఆనాడు ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని జి.ఓ తీసుకు రావడం జరిగింది. కేవలం 4.9 టి.ఎమ్.సిల నీళ్ల శ్రీశైలంలో ఉన్నటువంటి ఎవాపరేషన్ లాసెస్‌ను తగ్గిస్తామని చెప్పి ఆ నీళ్ల కేటాయింపు ఇక్కడ చూపించి జి.ఓ ఇవ్వడం జరిగింది. జి.ఓ ఇచ్చిన రెండు రోజులకే ఆనాడు ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొల్లాపూర్ నియోజకవర్గంలో రేగుమాను దగ్గర శంకుస్థాపన చేశారు. ఎన్నికలు అయ్యాయి. మళ్లీ అదే పార్టీ గెలిచింది. నాలుగు సంవత్సరాలు దానిని గురించి పట్టించుకోలేదు.

(కాంగ్రెస్ శాసన సభ్యుల నుంచీ షేమ్ షేమ్ అన్న మాటలు)

వేసిన శిలాఫలకం అతుకులూడిపోయి గ్రానైట్ ఊడిపోయినా కూడా పట్టించుకున్న నాథుడు లేడు. నాలుగు సంవత్సరాల తరువాత 2003 లో మళ్లీ ఒక జీ.ఓ తెచ్చారు. ఎందుకంటే 2004 లో జరిగిన ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అప్పుడు 2.50 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని రు.1500 కోట్లు దీనికి అదనంగా అవసరం వచ్చిందనే ఉద్దేశ్యంతో వీరు జి.ఓ తీసుకురావడం జరిగింది. దాని తరువాత నాలుగు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్స్ ఏర్పాటు చేస్తున్నామని 17 కి. మీ ---

MR.SPEAKER: On the main question please.

డా.జి. చిన్నా రెడ్డి:- దీనిలో అప్పటి గౌరవమంత్రి జనార్ధన్ రెడ్డి గారు గుడిపల్లి గట్టు దగ్గర కట్ట పనులు మొదలు పెట్టి 2004 ఎన్నికల కన్నా మొదలు నియోజక వర్గ ప్రజలను తీసుకుపోయి పెద్ద పబ్లిక్ మీటింగ్ పెట్టారు. నియోజక వర్గానికి నేను ఇంత కష్టపడుతున్నాను, నీళ్లు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాను నాకు వోటు వేయకుండా ఇంకా ఎవరికి వేస్తారు అని కంటి తడి పెట్టడం జరిగింది అని సవినయంగా మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

MR.SPEAKER: Let him complete.

డా. జి. చిన్నారెడ్డి:- రాజకీయ లబ్ధి పొందడానికి ఈ ప్రాజెక్టులు వాడుకున్నారు తప్ప చిత్తశుద్ధి లేదని మనవి చేస్తున్నాను. ఈ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 2004 లో గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు మహబూబ్‌నగర్ జిల్లా పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఏదైతే గతంలో అన్యాయానికి గురయ్యిందో, కరవుతో వలసల నిలయమయ్యిందో ఇలాంటి జిల్లా పైన నాటి ముఖ్యమంత్రి 10 సంవత్సరాలు దత్తత తీసుకున్నాము అన్న మాట చెప్పడం జరిగింది. కానీ ఒక్క మేలు కూడా చేయకపోగా -----

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- చిన్నారెడ్డి గారూ ఒక్క నిముషం. Do you want to ask anything on the main question.?

డా.జి. చిన్నా రెడ్డి:- ఈరోజు అదనంగా 10 లక్షల ఎకరాలకు కల్వకుర్తి నియోజక వర్గంలో నీళ్ల ఇస్తామని జి.ఓ ఇస్తు తాగునీటి, సాగునీటి సమస్యను తీర్చడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. నాల్గవ లిఫ్ట్ కూడా సర్వే కొరకు ఆదేశించడం జరిగింది. ఆ ప్రకారం భీమా కానీ, నెట్టంపాడు కానీ, కోయిల్‌సాగర్ కానీ దాదాపు 10, 11 లక్షల ఎకరాలు అదనంగా సాగులోకి రాబోతున్నాయి. ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే ఎక్కడ మాకు పుట్టగతులు ఉండవో అనే ఉద్దేశ్యంతో ఈరోజు అడ్డుకొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. అవినీతి అవినీతి అనే మాట తప్ప ఇంకో మాట లేదు. గతంలో ఏమాదిరిగా అవినీతి జరిగిందో ఆ అవినీతే గుర్తుకు వస్తున్నది అని సవినయంగా మనవి చేస్తున్నాను. తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ఏదైతే నాల్గవ లిఫ్ట్ కొరకు సర్వేకు ఆదేశించారో ఈ సర్వే ద్వారా అదనంగా ఎన్ని లక్షల ఎకరాలు సాగులోకి వస్తుంది? మూడవ లిఫ్ట్ వరకు ఇంకా నేచురల్ కాంటూర్ ప్రకారంగా, భూమ్యాకర్షణ పద్ధతి ద్వారా ఎన్ని లక్షల ఎకరాలకు అదనంగా ఈ జిల్లాకు సాగునీటిని ఇవ్వడానికి అవకాశం ఉందో దయచేసి చెప్పవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

ఉ.9.50

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గత చరిత్ర, ప్రస్తుతం జరుగుతున్న దాన్ని గురించి అడుగుతున్నారు. నేను కూడా రెండు మాటలు చెప్పాల్సిన ధర్మం ఉంటుంది. పనులు మొదలు పెడదామనే ఆలోచన జరిగిన రోజు పనులు మొదలు పెట్టలేదు. పనులు మొదలు పెడుతున్నట్లుగా ప్రయత్నం చేసి కూడా మొదలు పెట్టలేదు. ఇప్పుడు పనులు జరుగుతున్న నేపథ్యంలో పనులు అలా కాదు, ఇలా చేయాలని ఏమీ తెలియని వారికి చెప్పినట్లు, ఈ హౌసులో మేము చెబితే ప్రభుత్వం చేస్తున్నట్లు ప్రచారం చేసుకునే ప్రయత్నం చేస్తే నేనేం చెయ్యను? ప్రభుత్వం వచ్చేక పథకాలు మొదలు పెట్టేము. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్సు ఇచ్చాము. పనులు జరుగుతున్నాయి. ఒప్పందాల మేరకు పనులు జరుగుతున్నాయి. క్వాలిటీలో ఏ మాత్రం పొరబాటు జరగకుండా మానిటర్ చేస్తామని చెబుతున్నాను. ఆశించిన మేరకు లక్ష్యాల మేరకు సాగునీటి అవసరాలు తీరడానికి ప్రతి ప్రాజెక్టులో దానికి కట్టుబడి ఉన్నామని చెబుతున్నాను. సాంకేతిక వివరాలలో సిడిఓ కి కాంట్రాక్టింగ్ సంస్థకి మధ్య ఏదైనా వివాదం అయితే, డిజైన్స్ అప్రూవల్‌లో వివాదం ఏర్పడితే తప్పనిసరిగా ఎక్స్‌పర్ట్సుకి రిఫర్ చేసి, పరిశీలన చేసి, సాల్వ్ చేస్తాము. అంతేగాని ఈ హౌసులో 2 మీటర్లా, 2.5 మీటర్లా, వెలాసిటీ అంతా ఇంతా ఇవన్నీ కోడ్స్ ఉన్నాయి. It is not that I decide over night. నేను చెప్పినట్లు ఎవరూ చేయరు. దానికి ఒక పద్ధతి ఉంది. డికేడ్స్ నుంచి వస్తున్న కోడ్స్, వాటికి అనుగుణంగా చేస్తారు. ఒక్కొక్కసారి ఒక్కొక్క కోడ్, దాని అవసరాలను బట్టి చూసుకుని చేస్తారు. అపోహలకు ఆస్కారం లేదు. పనులు అడ్డగించడానికి ప్రయత్నం చేయవద్దు. ఈ పనులు పూర్తి చేస్తాము. ఇది నా సమాధానం.

డా. ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు చెప్పారు, 1999లో 50 వేల ఎకరాలకు ఇచ్చారని. ఒకటే నేను స్పష్టం చేయదలచుకున్నాను. ఎలిమినేటి మాధవరెడ్డి కెనాల్ 100 మీటర్సు 18 మెగావాట్లతో 600 క్యూసెక్కు నీటిని ఎత్తేది మొత్తం ఏషియాలో first of its kind దానికి మార్గదర్శకులు చంద్రబాబు నాయుడు గారు. ఇంకొకరు కాదు. అది ఇచ్చారు కాబట్టి ఈ రోజు తెలంగాణాలో లిఫ్ట్ ఇరిగేషన్ గురించి ఆలోచించే అవకాశం వచ్చిందని మనవి చేస్తున్నాను. ఎలిమినేటి మాధవరెడ్డి కెనాల్ పూర్తి అయిన తర్వాత నేను అక్కడకు వెళ్లడం జరిగింది. ఆనాడు ముఖ్యమంత్రి గారిని ఒప్పించి, రూ.500 కోట్లతో పనులు పూర్తి చేశాము. రికార్డుల్లోకి పోవాలి అధ్యక్షా. ఎందుకంటే అప్రోచ్ ఛానల్‌కు టెండర్సు పిలిచాము. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి రేకుమానిగడ్డకు, సర్జ్‌పూల్‌కు, ఫీడర్ ఛానల్ టు ఏలేరు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు చేశాం. ఆ బ్యాలెన్సింగ్ రిజర్వాయరుకు మెయిన్ కెనాల్ ఫ్రం ఏలేరు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు టు సింగవట్టం బ్యాలెన్సింగ్ రిజర్వాయరుకు, గుడిపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయరు ఆనాడే రూ.189 కోట్లతో టెండరు పిలిస్తే రు.130 కోట్లకు వచ్చింది. 30 శాతం లెస్. ఈ రోజు వీళ్లు ఇచ్చే ఆ కోడ్స్, కోట్లకు కోట్లు మింగేటటువంటి కోడ్సు మంత్రి గారు చెప్పేది మనవి చేస్తున్నాను.

తర్వాత మంత్రి గారు ఒకటి చెప్పేరు. అగ్రిమెంటు ప్రకారం పని చేయాలని అన్నారు. చాలా సంతోషం. లెక్కలు ఆయన వద్దనే కాదు, మా వద్ద కూడా ఉన్నాయి. ఈవేళ మంత్రి గారికి తెలియదేమో, ఒక సారి గౌరవ ప్రతిపక్ష సభ్యులు అందరూ కూడా చూడండి. ( కొన్ని కాగితాలు పై ఎత్తి చూపించారు.) కె-షెడ్యూలు ఇన్‌కంప్లీట్‌గా చేస్తే దీనిని ఎట్లా ఆమోదించారో మంత్రి గారు తెలియజేయాలని కోరుతున్నాను. కె-షెడ్యూలు నింపకుండా ఇంత దౌర్భాగ్య పరిస్థితి ఉంటే, అన్ని ప్రాజెక్టులకు ఇలాగే ఉందా? కె-షెడ్యూలు ఎక్కడ? ఇది ఎగ్రిమెంటు. ఈ ఎగ్రిమెంటులో కె-షెడ్యూలు నింపని ఘనత ఈ ప్రభుత్వానిది. ఎవరితో దీనిని ఎవాల్యుయేట్ చేస్తారు? ఎవాల్యుయేట్ చేస్తే ఈ ప్రభుత్వ అవినీతి బయట పడుతుంది. ఇంతకన్న సాక్ష్యాధారాలు ఇంకేం కావాలి సార్? ఒక మెమో చదువుతాను. నెం. 727, 728. దీనిలో సెకండ్ లిఫ్ట్, థర్డ్ లిఫ్ట్ లకు టెండర్సు పిలిచారు. పిలిచాక హైపవర్ కమిటీ ఇర్రెగ్యులారిటీస్ చూడకుండా గవర్నమెంటుకి రికమెండ్ చేసింది. గవర్నమెంటు ఏమందంటే, subject to administrative approval దీనిని ఎవార్డు చేసింది. అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ ఎప్పుడు చేసింది? తేది 3-8-2005. అడ్మినిస్ట్రేటివ్ అగ్రిమెంటు ఎప్పుడు చేసుకున్నారు? 25 సెప్టెంబరు, 2005. అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ ఎప్పుడు వచ్చింది? 15 నవంబరు, 2005. అంటే గవర్నమెంటు ఇచ్చిన ఆర్డరుకు భిన్నంగా ఒక ఇన్‌ఛార్జి ఎస్ఇ, he is not S.E., junior most E.E. in the Circle చేసుకోవచ్చా? మీరు ఒకసారి చూడండి. నేను చెప్పింది తప్పు ఉంటే చూడండి. ( కొన్ని కాగితాలు గౌ. సభాపతికి పంపించారు.) ఇన్ని పొరబాట్లు. ఎవరి ప్రెషర్ ఉంది దీనిలో? గవర్నమెంటు ఆర్డరు ఉంటే క్యాన్సిల్ చేస్తే ఎట్లా?

MR. SPEAKER: Let him complete. మంత్రి గారు చెప్పారు.

డా. ఎన్. జనార్దనరెడ్డి : ఆల్టర్నేట్ ఆప్షన్సును తీసివేశారు. 1.7 క్లాజ్ ఒకసారి చదవండి. దాని ప్రకారం ఆల్టర్నేట్ ఆప్షన్సు తీసి వేశారు. సార్, submission of alternate options is deleted. ఇప్పటి వరకూ ఆల్టర్నేట్ ఆప్షన్సు కాంట్రాక్టరు చేసుకోవచ్చు. ఇంకో విషయం సభ దృష్టికి తెస్తున్నాను. ఈ టెండర్సు ఏవైతే ఉన్నాయో, రూ.80 లక్షలు ఇచ్చి, మొత్తం ఎవాల్యుయేట్ చేసి, డీటెయిల్డు సర్వే చేసి, డీటెయిల్డు ఎస్టిమేట్ చేసి, కన్‌సల్టెంట్స్‌కు ఇచ్చి టెండర్సు పిలిచారు. ఇ.బి.సి. అంటే ఓపెన్ టెండరు విధానంలో పిలిచిన టెండర్సు. మినిస్టరు గారు సభను తప్పుదోవ పట్టించారు చాకచక్యంగా.

MR. SPEAKER : Let him answer.

డా. ఎన్. జనార్దన రెడ్డి : మా జిల్లాలో డీడీఆర్‌సిలో మాట్లాడేను. జడ్‌పిలో మాట్లాడితే మా గౌరవ సభ్యులు జడ్‌పిలో ఇరిగేషను సబ్జెక్టులు చర్చించడానికి వీలు లేదని, గవర్నమెంటు నుంచి ఆర్డరు తెచ్చారు. ఇది గౌరవ సభ్యులు అందరూ ఆలోచించుకోండి. ముఖ్యమంత్రి గారు స్థానిక సంస్థలకు ఇస్తున్న అధికారాల గురించి ప్రశ్నిస్తున్నాను.★★*

MR. SPEAKER: Minister Major Irrigation will reply now. You have anything to add?

( తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యుల నుంచి అంతరాయం)

మీరు కూర్చోండి. What is this?

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, సభలో వారు ప్రశ్నలు అడగడానికి సంపూర్ణమైన హక్కు ఉంది. రిలవెంట్‌గా ఉన్న సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత మంత్రి గారికి ఉంది. జనార్దనరెడ్డి గారు అప్పుడప్పుడు ఉద్రేకంగా మాట్లాడుతున్నారు. అవి పక్కన పెడదాం. ఇప్పుడు ఒక స్వీపింగ్ రిమార్కు చేశారు, ★★ అంటే, దయచేసి, మరల మరల మాట్లాడవద్దు. దయచేసి మీ మాట ఉపసంహరించుకుంటే బాగుంటుంది. గౌరవం ఇనుమడిస్తుంది. అలా కాకపోతే, మర్యాద కాదు. ముఖ్యంగాప్రతిపక్షనాయకులు చంద్రబాబు నాయుడు గారిని కూడా దయచేసి అడుగుతున్నాను. మీ ఉపనాయకుడు అలాంటి స్వీపింగ్ రిమార్క్స్ చేస్తే సభకు గౌరవప్రదంగా ఉంటుందా? మీ పార్టీకి ఉంటుందా? కనీసం మీరైనా కరెక్టు చేసి, ఆ మాట విత్‌డ్రా చేస్తే గౌరవంగా ఉంటుంది. నిన్ననే రామకృష్ణుడు గారు బయట బిజెపి శాసనసభ్యుడు ఒక మాట అంటే, వారు ఆక్షేపించారు. నేను కూడా ప్రభుత్వం తరపున ఆక్షేపించాను. మిగతా మిత్రులు తప్పు అన్నారు. ఇవన్నీ మరచిపోయి, మనం సభ్యులం నోటికి అడ్డు ఏమి ఉంది అనుకుని ఆ రకంగా స్వీపింగ్ రిమార్క్స్ చేయడం ఏమాత్రం గౌరవ ప్రదం కాదు.

ఉ 10 .00

మొట్టమొదటి రిక్వెస్ట్ . మీరు ఉపసంహరించుకుని సభాగౌరవ ఇనుమడింపజేయాలని కోరుతున్నాను .

డాక్టర్ ఎన్ జనార్థన రెడ్డిః సార్, వాళ్లు మామీద ఎన్ని మాట్లాడినా రోశయ్యగారికి వినపడవు . నేను ఒకటే మాట్లాడుతున్నాను . అందరు గౌరవ శాసనసభ్యులు అనలేదు . కొంతమంది శాసనసభ్యులు అన్నాను . అది కూడా ఎక్కడ ? సెంట్రల్ కోర్టు హోటల్లో కంట్రాక్టర్లు, ఎంఎల్‌ఏలకు మీటింగ్ అయింది అని పత్రికలలో వచ్చింది . మహబూబ్ నగర్‌లో పెట్టుకోవచ్చు కదా ? గోల్కొండ రహస్యం అని పత్రికలలో ప్రముఖంగా వచ్చింది . గౌరవ శాసనసభ్యులు ఆ రహస్యం చెబితే .... అందరూ అనలేదు . కొంతమంది అని పేపర్లో వచ్చిన ప్రకారంగా మా జిల్లాకు సంబంధించిన వాళ్లు గోల్కొండ హోటల్లో, సెంట్రల్ కోర్టు హోటల్లో కంట్రాక్టర్లతో మీటింగ్ పెట్టుకున్నారు . వాస్తవాలు ప్రస్తావిస్తున్నాను . దమ్ముంటే జవాబు చెప్పండి .

శ్రీ కె . రోశయ్య ః అధ్యక్షా, నేను మరొకసారి చెబుతున్నాను . పేపర్లో ఏదన్నా వచ్చి ఉంటే సభా సంప్రదాయాల ప్రకారంగా ఆ శాసనసభ్యుని పేరు ప్రస్తావించుతూ, స్పీకర్‌గారికి నోటీసు ఇచ్చి ఆరోపణ చేయండి . ఇతర విధానాల ద్వారా విచారణ జరిపించండి . విచారణలో బయటపెడితే సభ హర్షిస్తుంది . దేశం హర్షిస్తుంది . అలాకాకుండా స్వీపింగ్ రిమార్కులు చేయడం మర్యాద కాదు . మరొకసరి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు గారిని అడుగుతున్నాను . దయచేసి మీరైనా వారికి, ఏదో ఉద్రేకం ఎక్కువగా ఉంది . విత్‌డ్రా చేసుకోకపోగా ఫర్‌దర్‌గా అందరినీ అనలేదు . పత్రికలలో వారి పేర్లు వచ్చాయని అన్నారు . సభ హుందాగా నడవాలంటే సంప్రదాయాలు గౌరవించాలి . మీకు ఆరోపణలు చేయడానికి

* Expunged as ordered by the Chair

స్వేచ్ఛ ఉంది . ఆరోపణలు చేస్తున్నామని నోటీసు ఇవ్వండి . ఫలానావారిపైన ఆరోపణలు చేస్తున్నామని ఇవ్వండి . అది హుందాగా ఉంటుంది గానీ మధ్యలో ప్రశ్నలు జవాబులు చెప్పే సమయంలో ఉపప్రశ్నకు ఈ రకమైన స్వీపింగ్ రిమార్కులు చేయడం మర్యాదగా ఉండదు . దయచేసి సభామర్యాదను కాపాడండి . ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకుని సభా మర్యాద పెంచడానికి దోహద పడండి .

మిస్టర్ స్పీకర్ ః జనార్ధన రెడిగారూ ఒక్క నిముషం వినండి . The matter is very clear. When you want to make allegations or remarks, as pointed out by the Hon'ble Minister for Finance & Legislative Affairs, under the appropriate rules of provisions of this august House, you should give a notice in advance. As a senior most Legislator, you are aware of this option. Therefore, I request you to please withdraw your remarks. మీరు మళ్లీ కొందరిపైన అని అన్నారు . నోటిసు ఇచ్చి ఎలిగేషన్ చేయండి .

శ్రీ కె . రోశయ్య ః అధ్యక్షా, ఇప్పుడు మాట్లాడిన మాటలు విత్‌డ్రా చేసుకుని నోటీసు ఇచ్చి మాట్లాడమనండి .

డాక్టర్ ఎన్ . జనార్ధన రెడ్డి ః వారు మమ్ములను ఎన్నైనా అనవచ్చు . మేము మీటింగ్ పెట్టుకుని ఏదో చేశామని ఏదన్నా నింద వేయవచ్చు .

శ్రీ కె . రోశయ్య ః అధ్యక్షా, వారికి మేము ఇచ్చిన సలహా నచ్చకపోతే, మర్యాదకరంగా లేకపోతే దయచేసి మీరైనా ఆ మాటలను ఎక్స్‌పంజ్ చేసి సభా గౌరవం కాపాడండి .

MR.SPEAKER: If anything un-parliamentary words are there in his statement and which are not as per the rule, would be expunged from the records. Now, I am closing this matter.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః అధ్యక్షా, గౌరవసభ్యులు చాలా స్వీపింగ్ రిమార్క్స్ చేస్తున్నారు . మొదట ప్రశ్న అడిగితే, ఇందులో 6, 7 ఉంటే చాలా వివరంగా సమాధానం ఇచ్చాను . ఆ రకంగా ఇవ్వాల్సిన అవసరం లేదు . హై పవర్ కమిటీ ఏదైతే ఉందో తూ తూ మంత్రంగా చేసిందని అన్నారు . We have an established system. ఫస్ట్ ఇవాల్యుయేషన్ కమిటీలో ఎక్స్‌పర్ట్స్ ఉంటారు, తరువాత హై పవర్ కమిటీ ఉంది . పద్ధతి ప్రకారం ఎటువంటి వాటికి తావు లేకుండా ఈ సిస్టం సంస్కరించితే, కార్యక్రమాలు వేగవంతం చేయడానికి మేము చేస్తుంటే, నచ్చో, నచ్చకో లేక పని అవుతుందనే భయంతోనో ఈ విధమైన స్వీపింగ్ రిమార్క్స్ చేస్తే ఎట్లా ? వ్యవస్థ మీద అభాండాలు మోపితే , వ్యవస్థ నిర్వీర్యం అయితే పనులు కాకుండా చేయడానికి ఈ ప్రయత్నం, ఇటువంటి పని చేయవచ్చు . క్లాజ్ 1 . 7 అనేది మొత్తం 8, 9 వాల్యూములు ఉంటే మూడు పట్టుకుని వచ్చాను . 1 . 7క్లాజు అన్నారు . మీరు రాసి ఇవ్వండి . జడ్ . పి . మీటింగ్‌లో మాట్లాడాము . మీరు వచ్చారు . అసెంబ్లీ 10 రోజులు ఉంటే మీరు 9 రోజులు మాట్లాడుతూనే ఉంటారు . మొట్టమొదటిసారిగా దేశంలో ఓపెన్ డిబేట్‌కు సహకరించి చర్చలు కొనసాగిస్తున్నాము . ప్రజలు చూస్తున్నారు . అటువంటప్పుడు మీకు ఇంకా ఏమైనా అనుమానం ఉంటే, సాంకేతిక వివరాలతో రండి కానీ ప్రజలకు తప్పుడు సమాచారం మాత్రం చేయవద్దు . ఈ ప్రాజెక్టులు పూర్తిచేసే విషయంలో ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది . సాంకేతికమైన అంశాల మీద అనుమానం ఉంటే రాసి పంపండి . ఈ రోజు ఇచ్చిన సుదీర్ఘమైన సమాచారంతో పాటు వచ్చే రోజుల్లో ఎప్పుడైనా గానీ మీరు అడిగేప్రశ్నలకు సరైన సమాధానం చెబుతాము .

మిస్టర్ స్పీకర్ ః I am closing the subject matter.

డాక్టర్ ఎన్ . జనార్ధన రెడ్డి : సర్, ఇప్పుడు పొన్నాల లక్ష్మయ్యగారు చెప్పారు . ఎవాల్యుయేషన్ కమిటీ ఉంటుంది అన్నారు . మా జిల్లాలో ఉండే అన్ని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు పవర్‌సెజ్ లాజిక్స్ అనే సంస్థ ఎవాల్యుయేట్ చేసింది . కానీ లిఫ్ట్ 2 మాత్రం చేయలేదు . దానికి కారణం చెప్పాలని కోరుతున్నాను . ఈ లిఫ్ట్ 2 ఎవరు చేశారో చెప్పాలని కోరుతున్నాను . దీనికి వాల్యుయేషన్ అని చెబుతున్నారు, మీరు చూడండి .

( డాక్యుమెంట్స్‌ను సభకు చూపించారు )

ఏమని రాస్తున్నారు అంటే ఎగ్రిమెంట్‌లో ఉంది .Price schedule will be submitted after awardd of the work. ఎగ్రిమెంట్ అయినా, వర్క్ అవార్డు కాకముందే ఎగ్రిమెంట్ చేసుకున్నారు అని ఇన్‌చార్జి ఎస్ . ఇ . ఎగ్రిమెంట్‌లో పొందుపరచారు . ఆయన ఎంత ఘటికులో, ఈ ప్రభుత్వం ఎంత మంచి ప్రభుత్వమో, ఎంత చక్కగా నిర్వహిస్తుందో చూడండి . సెకండ్ లిఫ్ట్ ద్వారా 6లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని ముఖ్యమంత్రిగారు 26 . 4 . 2004 న ఫౌండేషన్ వేశారు . దాని తరువాత జనవరి 10, 2005 నాడు టెండర్లకు ఎగ్రిమెంట్ చేసుకున్నారు . పనులు ప్రారంభించారు . ఇక్కడ సర్వే చేస్తున్నారు అని ప్రశ్న అడిగిన తరువాత సర్వే ఎప్పుడు ఆర్డరు ఇచ్చారు మీరు స్పెసిఫిక్‌గా చెప్పలేదు . ఈ ఎవాల్యుయేషన్ ఎవరు చేశారు చెప్పాలని కోరుతున్నాను . ఒకవేళ్ల ఎవాల్యుయేషన్ క్వాలిఫై కానివారు చేసి ఉంటే దానిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారు ? దీంట్లో కంట్రాక్టరు కేసు షెడ్యూలు ఇచ్చారు . The bids of the company which don not give the information which is called for in this proforma along with the 40 (a) of the Bid will be considered as in-complete and their offer will be rejected..

ఉ.10.10

అని కేస్ షెడ్యూల్‌లో పెడితే, ఒక్కటీ తేల్చలేదు. ఆ తరువాత ఆల్ట్రా మోటార్ అట, డబ్ల్యు.ఎల్.పి.ఐ. మోటార్ అట ..

MR. SPEAKER: You said it. What is this Janardhana Reddy garu? This is question hour. నేను ముందరే అడిగాను, మీకు చాలా టైమ్ కావాలంటే షార్ట్ డిస్కషన్ పెట్టుకుందామని చెప్పాను.

డా. ఎన్. జనార్ధన రెడ్డి : 94 ఇన్‌టు 40 మీటర్లు చొప్పున 72 మీటర్లు త్రవ్వాల్సి వుంటే, అందుకు రు.43 కోట్లు ఖర్చు కావలసి వుంటే, 94 ఇన్‌టు 10 మీటర్ల చొప్పున రు.10 కోట్లు ఖర్చుతో త్రవ్వితే, రు.32 కోట్ల మేరకు కాంట్రాక్టర్‌కు లాభం చేస్తారా ? ఇక తరువాత డయా ఆఫ్ ది ..........

MR. SPEAKER: You have raised the objections in the agreement and the Minister will reply to it.

డా. ఎన్. జనార్ధన రెడ్డి : సర్, నేను కన్‌క్లూడ్ చేస్తాను.

మిస్టర్ స్పీకర్ : కన్‌క్లూడ్ చేయడమేమిటి ? ఇదేమైనా ఉపన్యాసమా ?

డా. ఎన్. జనార్ధన రెడ్డి : సర్, ఇందులో ఇన్ని ఇర్రెగ్యులారిటీస్ వున్నాయి. మేము అడిగే ప్రశ్నలకు ఒక్కదానికీ సమాధానం రాలేదు. మీరు ఒక హౌజ్ కమిటీ వేస్తే నేను ప్రూవ్ చేస్తాను. ఇందులో రు.400 కోట్ల అవినీతి వుంది.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఇది ఒక ప్రధానమైన చర్చ. తినేవాడు తిని పోతూ వుంటే, శాసన సభ్యులను గురించి మా మిత్రుడు అట్లా అనడం బాగోలేదు. బ్యూరోక్రాట్స్ కోట్లు తిని తప్పించుకుపోతున్నారు. వారు అట్లా మాట్లాడడం మనల్ని మనమే కించ పరుచుకునే విధంగా వుంటుంది. దయచేసి ఇది అందరమూ గమనిస్తే బాగుంటుంది.

సార్, పాలమూరు జిల్లా కూలీల జిల్లా. బెడ్ విడ్త్ 20.5 మీటర్లు ఇన్‌టు10.5 మీటర్లుకు కుదించబడిందనేది ఒకటి, తరువాత నిర్ణయించబడిన సాగు తగ్గిపోతుంది, ఈ పరిమాణంలో తయారు చేస్తే అని ఒకటి చెబుతున్నారు. కల్వకుర్తికి సంబంధించిన ఈ ప్రాజక్ట్ చాలా ప్రధానమైనది. కూలీలు వలసలకు పోకుండా నివారించేది. దీని విషయం గురించి ఆలోచించాలి. దీనితోపాటు రు.400 కోట్ల అవినీతి వుందని అంటున్నారు. ప్రతిదానికీ హౌజ్ కమిటీ వేసే బదులు నాకున్న అభిప్రాయమేమిటంటే తమరి దగ్గరికి అధికారులనూ, ఫ్లోర్ లీడర్స్‌నూ పిలవమనండి, ఈ విడ్త్ తగ్గిందా లేదా అనేది చూడవచ్చు. ఒకవేళ తగ్గకపోతే ఈ పంచాయతీ ఎందుకు ?

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, ఎత్తిపోతల పథకానికి సంబంధించి మొన్న ఒక ప్రశ్న వచ్చింది.అందులో కూడా కొన్ని అనుమానాలను వ్యక్తం చేయడం జరిగింది. సొరంగం తవ్వకానికి సంబంధించి కాని, పంప్ హౌజ్ బేసిక్ పారా మీటర్ల ప్రకారం నిర్మించలేకపోవడం ఒకటి, అట్లాగే పంప్ హౌజ్ మెయిన్‌కు సంబంధించి 3 మీటర్ల వ్యాసం 16 ఎంఎం నుంచి 18 ఎంఎం . వరకూ మందం వుండాలని అగ్రిమెంట్‌లో వుంటే, 10 ఎంఎం మందం మాత్రమే గల షీట్లను వాడుతున్నారని మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. అట్లాగే బెడ్ విడ్త్ 20.5 మీటర్లు వుండాలని అగ్రిమెంట్‌లో వుంటే, దానిని కూడా తగ్గించి తవ్వుతున్నారని కొన్ని స్పెసిఫిక్ ఆరోపణలు వున్నాయి. మా పార్టీ తరపున సురవరం సుధాకర రెడ్డి గారూ, ఇంకా మిగిలిన వారూ వెళ్లి చూసొచ్చారు. సెక్రటరీ సతీష్ చంద్ర గారు కూడా అక్కడకు వెళ్లి పరిశీలించి లోపాలున్నాయని చెప్పారు. దీనికి సంబంధించి మన సభలో చర్చ జరిగింది. మరి ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని రుజువు చేసుకోవలసిన అవసరం వుంది, వాస్తవాలన్నీ బయటకు వస్తాయి. నాగం జనార్ధన రెడ్డి గారు ★★* అన్నారు. అది అసంబద్ధమైనది, న్యాయమైంది కాదు. కాబట్టి వాస్తవాలు బయటకు రావాలంటే, తమరి సమక్షంలో ఫ్లోర్ లీడర్స్ సమావేశం ఒకటి జరగాలి.

శ్రీ జె.కృష్ణారావు (కొల్లాపూర్) : అధ్యక్షా, ఈ ప్రాజక్ట్ పనులు గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించినపుడు, వాస్తవంగా గత 10 సంవత్సరాలలో బడ్జెట్‌లో ఈ ప్రాజక్ట్‌కు కేటాయించింది రు.15 కోట్లు. ఆ రోజున 4 మోటార్లు 25 మెగావాట్ల కెపాసిటీ చొప్పున వుంటే, అంటే మొత్తం 100 మెగావాట్ల కెపాసిటీ వుంటే, ఈ రోజున అది మొత్తం 1050 మెగావాట్లకు పెంచడం జరిగింది. గతంలో వుండే 2.5 లక్షల ఎకరాల సాగు సామర్థ్యం వుంటే, దానికి అదనంగా ఇంకొక 2.5 లక్షల ఎకరాలు సాగయ్యేలా ప్రభుత్వం టెండర్లను పిలిచింది.

గౌరవ ముఖ్యమంత్రి గారు 7 నియోజక వర్గాలకూ నీరు అందించాలనే ఉద్దేశ్యంతో మళ్లీ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దానితోపాటుగా కెనాల్ వెడ్త్‌ను 5000 క్యూసెక్కులకు నీరు అందించే విధంగా సర్వే కూడా చేపట్టడం జరిగింది. గౌరవ ప్రతిపక్ష సభ్యులు వాస్తవాలను ప్రక్కన పెట్టి మాట్లాడుతున్నారు. ఆ చిత్తశుద్ధి గత ప్రభుత్వానికి వుంటే 10 సంవత్సరాలలో రు.3000 కోట్లను ఆ ప్రాజక్ట్‌కు ఖర్చు చేయాలి. లక్ష ఎకరాలకు సాగు నీరందించే జూరాల ప్రాజక్ట్‌ను పూర్తి చేయడానికి 25 సంవత్సరాలు పట్టింది. ఈ ప్రభుత్వం ఈ పథకాలను పూర్తి చేసినట్లయితే వారికి మనుగడ పోతుంది, గత 10 సంవత్సరాలలో జిల్లాలో వారి ఏకచ్ఛత్రాధిపత్యం సాగింది కాబట్టి, ఇప్పుడు వారి ప్రాధాన్యత పోతుందని భయపడుతున్నారు.

---

* Expunged as ordered by the Chair

వాస్తవం ఏమిటంటే, అధికారులకు ఫోన్ చేసి, మీకు ఏమి తొందర వచ్చింది, 10 ఏళ్లయినా కానీయండి, నేను ఈ ప్రాజక్ట్ పనులు పూర్తి కాకుండా ఆపుతానని బెదిరించడం జరిగింది. డెలిబరేట్‌గా ఈ ప్రాజక్ట్‌ను ఆపాలనే ఉద్దేశ్యంతో ........

( మైక్ కట్ చేయబడింది )

శ్రీ జి.కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్) : అధ్యక్షా, ఈ ప్రాజక్ట్‌కు సంబంధించిన సర్జిపూల్ కాని, పంప్ సెట్స్ కాని, బేసిక్ పారామీటర్లు కాని, ఇ.బి.సి. అగ్రిమెంట్స్ ప్రకారంగా లేదని ప్రతిరోజూ వార్తలు వస్తున్నాయి. యాక్చువల్‌గా ఈ సొరంగం విషయంలో కాని, 4 కాల్వలకు సంబంధించి వస్తున్న ఈ ప్రాజక్ట్ బెడ్ వెడ్త్ తగ్గుతున్నది. అనేక రకాలుగా పొరపాట్లు జరుగుతున్నాయి. ఏలేరు వద్ద నిర్మాణం జరుగుతున్న 0.75 టి.ఎం.సి.లకు సంబంధించిన రిజర్వాయర్ విషయంలో సి.ఇ. ప్రకాశరావు ఎంక్వైరీ చేసి ఒక ఎంక్వైరీ రిపోర్ట్ ఇచ్చారు.

మరి వారి రిపోర్టు ప్రకారం ఏమి యాక్షన్ తీసుకున్నారు ? దీంట్లో పొరపాట్లు జరుగ తున్నాయి. మన చర్చలు పక్కదారి పట్టకుండా చూడాలి. ఈ ప్రశ్నకు సంబంధించి అనేక అనుమానాలు కలుగుతున్నాయి. ఇప్పుడు రైట్ టు ఇన్‌ఫర్మేషన్ వచ్చింది కాబట్టి ఫైల్స్ చూపించేందుకు అభ్యంతర పెట్టకూడదు. అందువల్ల మీ సమక్షంలో ఫైల్స్‌ను వుంచినట్లయితే, వాటిని పరిశీలించిన తరువాత మా అనుమానాలనూ, సందేహాలనూ నివృత్తి చేసుకొనే అవకాశం వుంటుంది. కాబట్టి ప్రభుత్వం ఫైల్స్‌ను మీ దగ్గర వుంచాలని కోరుతున్నాను.

డా. జి.విజయరామారావు : అధ్యక్షా, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంలో వుంది. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా 2.5 లక్షల ఎకరాలకు సాగు నీరందించాలని ముందుగా ప్రతిపాదించారు. ఇప్పుడు 3.4 లక్షల ఎకరాల ఆయకట్టకు నీరందించాలని అనుకుంటున్నారు. ఆయకట్ట ఎంతైనా అవి నికర జలాలా, లేక వరద జలాలా ? ఒకవేళ వరద జలాలైతే ఈ మధ్యనే జిఒ 170ను పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 40,000 క్యూసెక్‌లకు పెంచి, 30 రోజులలో నీటిని పంప్ చేసే సన్నాహాలు చేస్తూ, విడుదల చేయడం జరిగింది.

మరి 90 రోజులలో ఎడమ గట్టు సొరంగం ద్వారా ఎస్.ఎల్.బి.సి. ద్వారా నీరు తీసుకునే విధంగా అక్కడ ప్రతిపాదించారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 30 రోజులలో వరద నీటిని తరలించిన తరువాత కల్వకుర్తి ప్రాజక్ట్‌కు వరద జలాలు మిగిలే అవకాశం వుందా ? లేకపోతే నికర జలాల నుంచి తరలిస్తారా ? దీనిని స్పష్టం చేయమని మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను.

ఉ.10.20

MR. SPEAKER: The Minister will give reply. The Minister's reply will be final and after that we will take up the next question.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ (మేడ్చల్) :- అధ్యక్షా, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతానికి నీరు రావడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టు విషయంలో మేము కొన్ని పనులు చేశాము. ప్రభుత్వం ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని అనుకొంటున్నందుకు హర్షిస్తున్నాము. ఐదు వేల క్యూసెక్కుల నీరు రావడానికి ఒరిజినల్‌గా కన్సీల్ చేసింది ఉందా, లేదా. నేను రాజకీయం చేయడం లేదు. straightaway, I am putting this question to the Minister. స్పెసిఫికేషన్స్ కాకుండా... సభలో వచ్చే ముఖ్యమైన అంశాలపై మా టి.డి.ఎల్.పి.లో కూర్చొని బ్రీఫింగ్ తీసుకొంటాము. We are not technical experts. కాబట్టి, నిన్న టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్‌తో రెండు గంటలు కూర్చొని చర్చించాము. అక్కడ వారు డాక్యుమెంట్ ఒకటి చెపుతున్నారు. టెండర్ స్పెసిఫికేషన్‌లో ఒకటి చెపుతున్నారు, ఎగ్జిక్యూషన్ ఒక విధంగా చేస్తున్నారు. నాలుగు వందల కోట్ల రూపాయలు

కాంట్రాక్టర్లకు బెనిఫిట్ అవుతోంది. The entire project నే దెబ్బతీస్తున్నారు. లాంగ్‌రన్‌లో ప్రాజెక్టు దెబ్బతింటుందని మమ్మల్ని కన్విన్స్ చేశారు. టైమ్ లేదు కాబట్టి ఆ విషయాలన్ని చెప్పలేకపోతున్నాను. ప్రాజెక్టు ఆన్ గోయింగ్ పనులు జరగాలని నేను కోరుకొంటున్నాను. ఈ కాంట్రాక్టర్ల కక్కుర్తి కోసం, వారి కమీషన్స్ కోసం, వారు దోచుకు తినడానికి, ఈ సిస్టమ్‌లో ఉన్న వీక్‌నెసెస్ వాడుకోడానికి, కొంత మంది అధికారుల సహాయంతో అటువంటి పనులు చేస్తున్నారన్నది వాస్తవం. ప్రజాప్రతినిధులకు ఎవరు సహకరిస్తున్నారన్న సంగతి జిల్లాలో, రాష్ట్రంలో కోడై కూస్తున్నది. మూడు వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులో, టెక్నికాలిటీస్‌ని అడ్డం పెట్టుకొని బహిరంగంగా అన్యా యాలు జరుగుతన్నాయి. కాబట్టి మీ సమక్షంలో ఫైల్స్ పెట్టమనండి. రికార్డెడ్ ఎవిడెన్స్‌తో సహా మేము ప్రూవ్ చేస్తాము. ముఖ్యమంత్రి గారు సాటిస్‌ఫై అయితే, ఏమి జరుగుతోంది అనే విషయం కూడా వారు తెలుసుకోవచ్చు. ఎన్నో సంవత్సరాలుగా వెనుకబడిన ప్రాంతానికి నీరు అందించడానికి రూపొందించిన ప్రాజెక్టుని కాంట్రాక్టర్ల కక్కుర్తితో పాడు చేస్తున్నారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- I am very happy. గౌరవ సభ్యులు చాలా అద్భుతగా ప్రాజెక్టులు తొందరగా పూర్తి కావాలన్న ఉద్దేశ్యంతో ఏ మాత్రం పొరపాటు లేకుండా చేయాలన్న ఉద్దేశ్యంతో సలహాలు ఇస్తున్నారు.అదే పద్ధతిలో మేమూ పనిచేస్తున్నాము. మీకు ఆందోళన అక్కర లేదని, ప్రభుత్వ పరంగా నా స్పష్టమైన సమాధానం చెపుతున్నాను. రెండవది, లిఫ్ట్ 2 ఎవరు చేశారని అన్నారు. It is done by the Department. Because there was delay from the private contractor it was done by the department. . ఏదేమైనా స్పెసిఫికేషన్ I have a chance to reply.

(ఆంతరాయం)

Let me have a chance to reply. Department is Department. What else you want? The specifications of all the lifts are the same. Specification is vertical shaft single phase franchise form. That is the same specification in lift 1, lift 2 and lift 3. ఈ రకంగా వాస్తవాలు ఉంటే, ఏదో లిఫ్ట్ 2లో ఇంకేమో పెట్టారని అంటున్నారు. I am very glad that he has become perfect at least to the House that he knows a lot of technical details. But, I am sorry. I cannot comment on so many items in this House inspite of the fact that my background is also engineering. All that I know is that. డాక్టరు గారు నవాల్జిన్ ఇచ్చినా, క్రోసిన్ ఇచ్చినా, తీసుకొనే వాళ్లం మేము. రెండవది డయామీటర్ గురించి మాట్లాడుతున్నారు. నాకు రైతుల దగ్గర చూసిన చిన్న అనుభవం ఉంది. 5HP Motor తెచ్చుకొని 12 Inch ల పైపు పెడదామనుకొంటే నేనేమి చేయాలి. సాంకేతిక పరమైన విషయాలు ఉన్నాయి. This Government is firm on it. We are going into details. This matter is decided by technical experts. It need not be politicized.

(అంతరాయం)

చాలా మంది బెడ్ విడ్త్ తగ్గించారని చెప్పారు. బెడ్ విడ్త్ ఆలా ఉండాలని చెప్పారు. The Government will ensure that the work is done as per the agreement and as per the tender document. There is no deviation and we will not tolerate any deviation. The Government will ensure as per the agreement conditions. No question of deviation about it. This is a very clear answer. థిక్‌నెస్ విషయంలో మాట్లాడారు. ఈ విషయాలపై అపోహలు ఉండడానికి ఆస్కారం లేదు. ఒప్పందాల మేరకు పూర్తి సామర్థ్యం నీటి నిలువ ఇవ్వడానికి ఏ పద్ధాతులు అవలంభించాలో ఆ ఒప్పందం మేరకు తీసుకొంటాము. ప్రాజెక్టు పనులు జరగకుండా ఉండడానికి అవాంతరాలు సృష్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇటువంటివి రాకుండా చూడాలి. మీ దగ్గర ఫైలు పెట్టమంటున్నారు. ఇంత డీటేల్డ్‌గా సమాధానం చెప్పాను. మళ్లీ అడిగితే చెపుతాను. సందేహాలన్నింటిని క్లియర్ చేశాము. మీ దగ్గర ఫైల్స్ పెట్టించి చర్చించాల్సిన అవసరం లేదని ప్రభుత్వం భావిస్తోంది. అస్యూర్డ్ వాటరా? ఫ్లడ్ వాటరా అని అడిగారు. ఇది సింప్లీ ఫ్లడ్ వాటర్. 25 టి.ఎమ్.సి.ల నీటిని తీసుకోడానికి. 5 వేల క్యూసెక్కులు అని చివరి ప్రశ్నగా అడిగారు. ఇప్పుడు ఏర్పాటు చేసిన 5 పంపు సెట్స్ ద్వారా నాలుగు వేల క్యూసెక్కుల సామర్థ్యంతో నీటిని చివరి ఆయకట్టు వరకు వచ్చే విధంగా ఏ రకమైన డిజైన్స్ ఉండాలో ఒప్పందం మేరకు 3 లక్షల 40 వేల ఎకరాలకు ఇప్పుడు చేపడుతున్న పనుల ద్వారా ఆయకుట్టుకు నీరు అందుతుంది.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, I only want to bring one point to the notice of the House. . చాలా చిత్తశుద్ధితో, రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలి, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిని కాంక్షిస్తూ ప్రభుత్వం ధృ డ సంకల్పంతో అనేక కార్యక్రమాలు చేస్తోంది. అందులో భాగంగా ఇంత పెద్ద ఎత్తున 'జల యజ్ఞం' కార్యక్రమాన్ని చేపట్టాము. మహబూబ్‌నగర్ జిల్లా150 సంవత్సరాలుగా బ్రిటీష్ కాలం నుండి, నిజాం కాలం నుండి ఇంత వరకు కూడా ఒక లక్ష ఎకరాలకు కూడా సక్రమంగా నీరు లేని పరిస్థితిలో ఉంది. ఈ రోజు ఈ ప్రాజెక్టుల వల్ల సుమారు 9 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము. రాష్ట్రంలో అనంతపూర్ జిల్లా తరువాత అత్యంత వెనుకబడిన జిల్లాగా ఈ మహబూబ్ నగర్ జిల్లా ఉంది. అందులో అనుమానం లేదు. ఇది వెనుకబడిన జిల్లాగా ఒక గట్టిప్రయత్నం చేసి ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలు తీసుకొంటుంటే, ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాకి సంబంధించిన కల్వకుర్తి, భీమ, నెట్టెంపాడు, కోయిల్ సాగర్ ఈ నాలుగు ప్రాజెక్టులకు సంబంధించి 9లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడానికి రూ. 6వేల కోట్ల వరకు ఖర్చు అవుతుంది. ఇంత పెద్ద ప్రాజెక్టు నిర్మించేప్పుడు కాంట్రాక్టర్ల గురించి దేవేందర్‌గౌడ్ గారు మాట్లాడారు. కాంట్రాక్టర్లు దేశోద్ధారకులని ఎవరూ చెప్పలేదు. స్వాతంత్ర్య సమరయోధులని చెప్పలేదు. They do work for their own benefit. ప్రభుత్వం నేరుగా పని చేసే పరిస్థితి లేదు. కాబట్టి కాంట్రాక్టర్లపై తప్పకుండా ఆధారపడాల్సి వస్తోంది. Let us all rise above party lines.

ఉ. 10.30

Let us rise above party lines. ఏదో చిన్నచిన్న అప్పటికప్పుడు చేయవలసిన ఆలోచనలు కాకుండా శాశ్వతమైన ప్రయోజనాలకు ఆలోచనలు చేసే కార్యక్రమాలు జరగాలి.

అధ్యక్షా, ఇరిగేషన్ ప్రాజెక్టులు కడుతున్నామంటే మరొక 100 లేక 200 సంవత్సరాలు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా అవి పని చేయవలసిన అవసరం ఉంది. క్వాలిటీకి సంబంధించిన ఎంత చిన్న కాంప్రమైజ్ అయినా భవిష్యత్ తరాల వారు మనను క్షమించరు. ఏ ఒక్క చోట కూడా క్వాలిటీలో కాంప్రమైజ్ కాకుండా ఉండాలనే , చాలా గట్టిగా చేయాలనే మేము ప్రయత్నం చేస్తున్నాం . అందువల్ల థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్స్ ఏర్పాటు చేస్తున్నాము. తెలుగుదేశం పార్టీలో ఈ ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఖర్చు పెట్టింది. రూ. 1500 కోట్ల రూపాయలు. ఈ సంవత్సరం మనం దాదాపు దీనికిగాను రూ. ఏడున్నర వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలని నిర్ణయించాము. ప్రభుత్వానికి సంబంధించి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ It is very renowned department. భారత దేశంలో మన రాష్ట్రానికి సంబంధించిన ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ బాగా పేరెన్నికగన్న డిపార్ట్‌మెంట్. అప్పుడెప్పుడో 40, 50 సంవత్సరాల క్రితం నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్టును కట్టిన డిపార్ట్‌మెంట్ But, inspite of all that ఇప్పుడు వాళ్లు చేస్తున్న ప్రాజెక్టు పని కంటే క్వాంటం చాలా పెరిగింది. ఆ పెరిగిన దాని వల్ల క్వాంటంలో ఎక్కడైనా, ఒక చోట అయినా చిన్నచిన్న పెద్దపెద్ద తప్పులు జరగడానికి అవకాశం ఉంది. ఆ విధంగా తప్పులు దొర్లడానికి అవకాశం ఉంది. అందువల్ల అలా జరగకుండా చాలా రకాల క్వాలిటీ కంట్రోల్ చర్యలు తీసున్నాము. థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ప్రాజెక్టు పైన గవర్నమెంట్‌కు సంబంధించిన అష్యూరెన్స్, క్వాలిటీకి సంబంధించిన చెక్స్ కాకుండా , థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ కూడా తీసుకు వచ్చి, ఐఐటి ఖరగ్‌పూర్, ఐఐటి చెన్నై, లేకపోతే టాటాకన్సెల్టెన్సీ సర్వీసెస్ ను బాగా రినౌన్డ్ సంస్థలను తెచ్చి కంట్రోలు చేస్తున్నారు. ఏ ఒక్క చోటైనా సరే క్వాలిటీకి సంబంధించిన సమస్యలు వస్తున్నాయన్న విషయాన్ని గమనిస్తున్నాము. వీలైనంతవరకూ ప్రతి నెలలో కనీసం ఒక ఆదివారం నాడయినా ప్రత్యేకంగా ప్రాజెక్టుల నిర్వహణ, కన్‌స్ట్రక్షన్ ఏ విధంగా జరుగుతున్నదో ఎప్పుడైనా ఎక్కడైనా ఏమైనా లోటుపాట్లు ఉన్నాయా, ఆ ప్రాంతానికి జిల్లాకు సంబంధించిన శాసన సభ్యులను, ఎమ్‌పిలను పిలిచి అందరూ రెవ్యూ చేసి ఈ తప్పులు జరుగుతున్నాయని, వార్తా పత్రికలలో వచ్చిన రిపోర్టుల గురించి ఏమైనా రెక్టిఫికేషన్ చేసుకోవలసిన అవసరం ఉందన్న విషయాన్ని గమనించే విధంగా ప్రత్యేకంగా ప్రయత్నం చేస్తున్నామనే విషయం నేను చెబుతున్నాను. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు అంతకు ముందు 5, 6 సంవత్సరాల క్రితం చంద్రబాబు

నాయుడు ఇదే హౌస్‌లో రాష్ట్రంలో పెండింగులో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తి చేయాలంటే రూ. 46 వేల కోట్లు అవుతాయన్నారు. రూ. 46 వేల కోట్లు అవుతాయన్న మాట 7, 8 సంవత్సరాల క్రితం అన్న మాట. ఈ రోజు దానిని పూర్తి చేయాలంటే రూ. 60 వేల కోట్లు లేక రూ.70 వేల కోట్లు అవుతాయి. ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం చేస్తున్నాము. Let us all rise above party lines. ఎక్కడ ఏ ఒక్క చోట అయినా తప్పులు జరిగినట్లు, లోపాలు ఉన్నట్లు తెలిస్తే , నేను గౌరవ సభ్యులను కోరుతున్నది మీ దృష్టికి ఎంత చిన్న పొరపాటు జరిగినట్లు తెలిసినా , దానిని మాకు తెలియజేసినట్లయితే We will try to rectify. We will try to get it properly enquired into. ప్రాపర్ ఎంక్వయిరీ చేసి ఏవైనా తప్పులు జరిగి ఉంటే , దాని పైన తప్పకుండా చర్యలు తీసుకుంటాము. వార్తా పత్రికలకు ఏదో కొంత ఉంటే మరింత పెద్దగా రాసే అలవాటు ఈ రోజు వారికి ఉంది. కానీ ఎంత చిన్న విషయం పైన అయినా సరే ఎలిగేషన్ వచ్చినట్లయితే We are not leaving it. దాని పై మేము ప్రత్యేకంగా ఎంక్వయిరీ చేయిస్తాము. బెంచ్ మార్కు ప్రకారం ప్రాజెక్టు సరిగా ఉందా లేదా అన్నవి చూస్తున్నాం . కళ్లు తెరిచి వ్యవహారం పని చేసే పరిస్థితి మాది, మేము చాలా గట్టిగా ఈ విధంగా పని చేస్తున్నాము. But, inspite of that ప్రభుత్వానికి సంబంధించి ఏదైనా అంశం , ఏ ఒక్క గౌరవ సభ్యుడికి తెలిసినా, దానిని మాకు తెలిపినట్లయితే I assure you that we will properly enquire. We will definitely take care of all the needful precautions. Ultimately, let us try. Let us all work to see that these projects are built. These projects are built for future generations. రాబోయే తరాలు మా పెద్దలు సరిగా ప్రాజెక్టులు కట్టలేదని అనిపించుకోకుండా ఉండాలన్న చిత్త శుద్ధితో మేము ప్రయత్నం చేస్తున్నాం . ఆ విధంగా మేము చేసే ప్రయత్నాలను మీరు దీవించండి, ఆశీర్వదించండి. మా ప్రయత్నాలకు తోడ్పాటు ఇవ్వండి. అందరం కలసి ప్రాజెక్టులను పూర్తి చేద్దాము. ఆ విధంగా అందరం కలసి చేస్తే , ఒక మంచి ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించుకోగలుగుతాము అనే మాట మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం ) : అధ్యక్షా, ఇప్పుడే ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో ఇంతకు ముందు ఇదే హౌస్‌లో నేను మాట్లాడాను. ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో అందరి మాటా ఒకటే. ఇందుకు గాను రూ. 45 వేల కోట్లు అవుతుందని గతంలో నేను చెప్పడం, దాని ప్రకారం అన్ని ఎస్టిమేషన్సు తయారు చేయడం జరిగింది. ఆరోజు కొంతవరకు ఆ ఎస్టిమేషన్ తయారు చేశాము. కాబట్టి మీ ప్రభుత్వం వస్తునే వెంటనే ఇవన్నీ మీరు చేపట్టగలుగుతున్నారు. మొన్న నిన్న, నోముల నరసింహయ్య గారు, చాలా మంది ఈ విషయమై మాట్లాడారు. ఈ రోజు వెల్ఫేర్‌కు తగ్గించారు . ప్రాజెక్టులకు ఎక్కువ పెడుతున్నారు అన్నారు. కాబట్టి వెల్ఫేర్‌కు ఎక్కువ కావాలని వారు మాట్లాడారు. ప్రాజెక్టులకు గాను డబ్బులు అప్పులు తీసుకుని వస్తున్నాము. దానికి లిమిట్సు ఉన్నాయి. ఆ తెచ్చిన డబ్బును సమర్థవంతంగా ఖర్చు పెట్టుకోవలసిన అవసరం ఉంది. ఈ నాడు ఈ విషయమై ఆరోపణలు రావడానికి కారణం ఇందులో ట్రాన్స్‌పరెన్సీ లేకపోవడమే. ఈ రోజు మనందరం కలసి పని చేయాలి. అలా పని చేయడానికి మీరు ముందుకు వచ్చారు చాలా సంతోషం . మేము అందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉన్నాము. ఇరిగేషన్ ప్రాజెక్టులు కావాలి. దానిలో సెకండ్ థాట్ లేదు. అయితే ఇరిగేషన్ ప్రాజెక్టుల పేరుతో ఎక్కడైనా అవకతవకలు జరిగినట్టు మనకు తెలిసినట్లయితే గట్టిగా యాక్షను తీసుకునే పరిస్థితిలో మనం ఉండాలి అయితే ఈ ప్రాజెక్టుల విషయంలో అన్ని పార్టీల వారు వివరించారు. ఈ రోజు జనార్దన రెడ్డిగారు మీకు అన్ని డాక్యుమెంట్సు చూపించారు. ఏదయితే విడ్త్ ఉందో దానిని తగ్గించాలి. అదే విధంగా పైప్ లైన్సు ఎస్టిమేషన్ వేసిన విధంగా కాకుండా ఇంకో విధంగా పోతున్నారని వారు అంటున్నారు. దీని వల్ల రూ. 400 కోట్లు కాంట్రాక్టు చేతులు మారే పరిస్థితి చాలా స్పష్టంగా ఉంది. ఆల్‌పార్టీ దీని గురించి డిమాండు చేశారు. ఆ విషయంలో మీరు టెండర్సు ఏ విధంగా పిలిచారు, దానిని ఏ విధంగా ఫాలో అయ్యారు? అనుకున్న విధంగా ఫాలో అయ్యారా లేదా? ఇంతకు ముందు ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ,ఐఐటి ఖరగ్‌పూర్, టాటాకన్సల్టన్సీ అని చెప్పారు. చాలా సంతోషం .

అందరు ఫ్లోర్ లీడర్సు కూర్చుని చర్చించి తప్పులుంటే కరెక్టు చేసుకోవాలి, తప్పులు జరిగి ఉంటే, వాటిపై చర్యలు తీసుకోవాలి. అలాచేస్తే , దానిపైన రాబోయే వారికి భయం ఉంటుంది కాబట్టి పంతాలకు పోకుండా కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు

సంబంధించి ఫైల్స్ అన్నీ కూడా అందరూ కూర్చుని చూడాలి. అలా చూసి దానిపై డిస్కస్ చేసి తప్పులు ఉంటే ఆ తప్పులను కరెక్టు చేద్దాము. లేదా కరెక్టుగా ఉంటే మేము కూడా కరెక్టుగా ఉందని బయట పెడతాము. అందులో అనుమాన పడవలసిన అవసరం లేదు. ముఖ్యమంత్రి గారు ముందుకు వచ్చి ఈ ఫైల్సు ఇక్కడ పెట్టవలసిందిగా మీ ద్వారా ఆయనను నేను కోరుతున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, చాలా సంతోషం . చంద్రబాబు నాయుడు గారు రూ. 46 కోట్లతో ఎస్టిమేషను వేయించామని, ఈ ప్రాజెక్టులను కట్టాలంటే అంత అవుతుందని చెప్పడం జరిగింది. ఆ మాట మీరు ఎప్పుడు అన్నారు? మీరు అసెంబ్లీలో ఎప్పుడు చెప్పారో చెప్పగలుగుతారా? ఆ మాట మీరు అన్నది I think around six to seven years. May be in 1998-99. అరౌండ్ 6 లేక 7 సంవత్సరాలు అనుకుంటాను. బహుశా 1998 గానీ 1999 గానీ అయిఉండవచ్చు. మీరు అప్పుడు అప్‌డేట్ చేయించారు. రూ. 46 కోట్లు అవుతాయని అప్పుడు అన్నారు. మరి 1999 వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చింది తమరే కదా? 2003 సంవత్సరం, 2004 వ సంవత్సరం వరకూ మీరే అధికారంలో ఉన్నారు. అంటే 1994 సంవత్సరం నుంచి 2004 సంవత్సరం వరకూ అధికారంలో ఉన్న మీరు అప్పుడు ఏమి చేశారు? అప్పుడు చేయించి ఉంటే ఇప్పుడు సమస్య చాలా తక్కువగా ఉండేది. ఇప్పుడు Let us not మీరు ఏదో చేయించాలని నేను అనడం లేదు.
ఉ.10.40

We want to see that the projects do get completed and these projects give all the needful benefits to the future generations of the State. మాకు ప్రయారిటి వున్నది, మీకు ప్రయారిటి ఇంకోటిగా వున్నది. వీటి గురించి నేను పోవడం లేదు. అలాగే ఆయన ఏమి అన్నారు అంటే దీనికి సంబంధించిన ఫైల్సు స్పీకర్ దగ్గరో లేకపోతే ఇంకోచోటో పెట్టమని అంటారు. స్పీకర్ దగ్గర కానీ ఇంకోచోట కాని ఎక్కడ ఏ ఫైల్ అయినా పెట్టడానికి మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. కాని ఏదైనా కార్యక్రమాలు చేయాలంటే ఒక ప్రాపర్‌గా టెక్నికల్ ఎసెస్‌మెంటు, టెక్నికల్ నాలెడ్జి ఉన్న వాళ్లు చేయవలసి వస్తుంది. ప్రతి దానికీ ఒక ఎంక్వైరీ వేసుకొన్నా, పనులు ఆగిపోతాయని మాకు భయం . ఒక ఎంక్వైరీని వేస్తే కనీసం సంవత్సరమో, రెండు సంవత్సరాలో పనులు ఆగిపోయినట్లే, ముఖ్యమైన సమస్య అది. ఎన్ని ఎంక్వైరీలు వేసినా మాకు ఏ విధమైన ఇబ్బంది లేదు. ఒక్క ఎంక్వైరీ పడ్డది అంటే పనులు సంవత్సరమో,రెండు సంవత్సరాలు పూర్తిగా ఆగిపోయినట్లే మాకు ఏమైనా దాచిపెట్టుకోవాలనో లేకపోతే ఇంకో వేరే ఆలోచనలు అటువంటివి వుంటే let us rise above petty things. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుగారు ఉన్నప్పుడు సతీష్‌చంద్ర అనే మంచి సెక్రటరిని ఆయన ఆఫీసులో వేసుకున్నారు కదా? అదే సతీష్‌చంద్రను తీసుకొచ్చి ఈ మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టులకు సంబంధించి సెక్రటరిగా పెట్టడం జరిగింది. చీఫ్ ఇంజనీర్స్ పైన ఇరిగేషన్ డిపార్టుమెంటు మొత్తానికి మొత్తం పైన సతీష్‌చంద్రను తీసుకొచ్చి పెట్టాము. నేను ఎందుకు చెప్పాను అంటే ఆ మాట, ఆయన ఆఫీస్‌లో 4,5, సంవత్సరాలు పని చేశారు. బేసిక్‌గా హానెస్టు పీపుల్, నమ్మకం అనుకున్నవాళ్లకు ఇంపార్టెంటు పొజిషన్సు ఇస్తున్నాము. అటువంటి ఇంపార్టెంటు పొజిషన్ ఇచ్చిన వ్యక్తి ఒకరు సతీష్‌చంద్ర. ఆ సతీస్‌చంద్ర క్రిందనే మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన అన్ని ప్రాజక్టులయొక్క ఓవర్ సీయింగ్ ఏర్పాటు చేశాము. సతీష్‌చంద్రతో ప్రాజెక్టులకు సంబంధించి ఎన్నో సార్లు పేపర్లో ఏ విధమైన ఎలిగేషన్ వచ్చినా కూడా నేను ప్రత్యేకంగా మాట్లాడుతున్నాను, మా మంత్రిగారు అయితే రోజు అదే పనిలో వుంటారు. ఎక్కడ ఎంత చిన్న ఎలిగేషన్ వచ్చినా ఆఖరికి మహబూబ్‌నగర్ జిల్లా, ఏ జిల్లాలో కూడా చిన్న చిన్న లోకల్ పేపర్సులో వచ్చినా కూడా వాటికి సంబంధించి డిటేల్డు ఎంక్వైరీ చేయిస్తున్నాను, విత్‌ఇన్ డిపార్టుమెంటు మంచి ఆఫీసర్సును పెట్టి, సతీష్ చంద్రను ప్రాజెక్టులలో పెట్టినాము, రాజ్‌శేఖర్ అనే ఇంకో అధికారిని గోదావరి ప్రాజెక్టులకు సంబంధించిన కార్యక్రమం ఓవర్‌సీయింగ్ చేయమని పెట్టాము. హరీష్‌కుమార్ అని మరొక ఆఫీసరను పెట్టాము. వీరి అందరిపైన మీ దగ్గర పనిచేసిన ఇరిగేషన్ సెక్రటరీ, మీరు ప్రమోషన్ ఇచ్చిన ఇరిగేషన్ సెక్రటరీ శర్మగారు ఉన్నారు. ఇంతకుముందు ఒక్క శర్మ చూస్తున్న పని, శర్మ క్రింద ముగ్గురు ఆఫీసర్సును పెట్టాము. శర్మకు ప్రమోషన్ ఇచ్చింది కూడా

మీరే. ఆయన్నే హెడ్‌గా పెట్టి ఆయన క్రింద మళ్లీ ముగ్గురు ఆఫీసర్సును పెట్టి ప్రత్యేకంగా ఈ ప్రాజెక్టులయొక్క నిర్వహణ, ఓవర్‌సీయింగ్ ప్రత్యేకంగా అప్పచెప్పాము. ఎంత చిన్న ఎలిగేషన్ వచ్చినా కూడా చేస్తూనే ఉన్నాము. I can understand one thing. ఫైళ్లు గీళ్లు ఇంకొక టి, ఇంకొకటి పెట్టాలన్నా, కమీషన్ వెయ్యాలన్నా ,దేనికి భయపడాల్సిన పనిలేదు. కాని ఈ రోజు ఇటువంటి కార్యక్రమాలు చేస్తే పనులు అలస్యం అయిపోతాయి. అధికారులు అందరు చంకలోచేతులు పెట్టుకొని ప్రొద్దస్తమానం మీ చుట్టూ, మాచుట్టూ, స్పీకర్ చుట్టూ తిరిగే కార్యక్రమం చేయకుండా వాళ్ల పనులు వాళ్లు చేసుకొనేటట్లు చేయిద్దాము. మీ ఆఫీస్‌లో పనిచేసిన సతీష్‌చంద్ర ను ఈ కార్యక్రమాలకు ఇన్‌చార్జ్‌గా పెట్టాము. ఒకటి అయితే నేను ప్రత్యేకంగా తప్పకుండా అర్థం చేసుకోగల్గుతా. డా.నాగం జనార్ధనరెడ్డిగారు 2.11.05 రోజున మా దగ్గరకు రిప్రజంటేషన్ తీసుకొచ్చారు. వెంటనే ఆయన ముందరే ప్లీజ్ ఎంక్వైరీ అండ్ రిపోర్టు అని చెప్పి నేను ఎండార్సు చేశాను. అయితే రాజకీయంగా ఏదన్నా ఇబ్బందులు ఉంటే ఉండవచ్చు, వాళ్లు ఏమైనా ఈ ప్రాజెక్టులు అన్నీ సక్రమంగా కడితే ఈ ప్రాజెక్టులు పూర్తి అయిన తరువాత, తమకు ఇబ్బంది కలుగుతుందిని భావిస్తుండవచ్చు. మేము అధికారంలోకి వస్తూనే ఈ ప్రాజెక్టులు మొదలు పెట్టాము. 1999 సంవత్సరంలో వాళ్లు ఎన్నికలు ముందు పునాది రాళ్లు వేశారు. 1999లో అదికారంలోకి వచ్చారు. 1999లో అధికారంలోకి వచ్చినా వాళ్లు 2004 సంవత్సరంవరకు పూరుకున్నారు. మళ్లీ ఎన్నికలు కంటే 6 నెలలు ముందు మళ్లీ ఒక పునాది రాయి వేసి లేకపోతే భూమి పూజ చేసే కార్యక్రమలు మొదలు పెట్టారు. వాళ్లకి మాకు ప్రధానమైన తేడా అదే. ఎన్నికల ముందు పనులు జరుగుతాయి, అధికారంలో ఉన్నపుడు పునాది రాళ్లు వేస్తారు. అనంతపురం జిల్లాలో హంద్రీ-నీవా, సుజల స్రవంతికి ఆత్మకూరు రోడ్డుకు అటు ప్రక్క ఒక కిలోమీటరు, ఇటు ప్రక్క ఒక కిలోమీటరు పనులు మొదలు పెట్టి ఎన్నికల ముందు తరువాత అయితే మళ్లీ అధికారంలోకి వచ్చి 5 సంవత్సరాలు మళ్లీ ఒక్క ఎర్ర ఏగాని ఖర్చు పెట్టలేదు. ఆవిధంగా కాకుండా మేము ఎన్నికలలో మాట చెప్పిన మేరకు అధికారంలోకి వస్తూనే పనులు మొదలు పెట్టాము. అప్పులు తీసుకొచ్చి పనులు చేస్తున్నాము. మేము చెప్పిన మేరకు ఈ 5 సంవత్సరాలలో ఈ కార్యక్రమంలో నూటికి నూరు శాతం పూర్తి కాకపోయినా కనీసం 80, 90 శాతం పూర్తి అయినా వచ్చే ఎన్నికల్లో మీకు పుట్టగతులు వుండవు. నేను ఏమి చేయలేను దానికి I am only sorry about it. I only feel sorry for you. టెక్నికల్‌గా అయితే సాయం చేయలేను కదా? రాష్ట్ర ప్రజలు మమ్ములను అధికారంలోకి తీసుకొచ్చారు. ఆ ప్రాజెక్టులు కట్టే కార్యక్రమం మేము చేస్తున్నాము. ఒకవేళ మీకు ఏమో ఏదో ఒక విధంగా ప్రాజెక్టులు కట్ట కూడదని ఉంటుంది. ఒకవేళ అక్కడక్కడ ప్రాజెక్టులు కట్టినా కేవలం అవినీతిపరులు, వీళ్లు, వాళ్లు కమీషన్ల కోసం ప్రాజెక్టులు కడుతున్నారు అనిపించాలని ప్రయత్నం మీరు చేస్తున్నారు. హైకోర్టుకు వెళ్లారు, సుప్రీం కోర్టుకు వెళ్లారు. దేశంలో అత్యున్నతమైన న్యాయస్థానం పబ్లిక్ ఇంటరెస్టు లిటిగేషన్ కు పోయిన వాళ్లను పట్టుకొని ఇది పబ్లిక్ ఇంటరెస్టు లిటిగేషన్ లాగా లేదు ప్రయివేటు ఇంటరెస్టు లిటిగేషన్‌లాగా వుందని అన్న తరువాత కూడా మీరు వదల లేదు. మళ్లీ అసెంబ్లీలో రోజు రోజు ఏదో విధంగా మాట్లాడే కార్యక్రమం చేస్తున్నారు. 20 గంటల సేపు చర్చించారు. దాని తరువాత మేము అన్నాము ఏ ప్రాజెక్టు దగ్గర ఏవిధమైన తప్పు జరిగిందో బహిరంగంగా చర్చ జరగడానికి సిద్ధం . నాకు తెలిసి భారతదేశంలో ఏ ఒక్కచోట ఇటువంటి బహిరంగా చర్చ జరగలేదు. ప్రతిప్రాజెక్టు దగ్గరకు వెళ్లి ఆ ప్రాజెక్టులో ఏదైనా ప్రాజెక్టుకు సంబంధించిన ఏదైనా ఎర్‌రెగ్యులారిటీస్ వుంటే చెప్పమని చెప్పి బహిరంగ చర్చ ఇన్ ఫ్రంట్ ఆఫ్‌ద ప్రెస్ ప్రతి ఆదివారం జరుపుతున్నాము. ఇప్పటికి 44,45 బహిరంగ చర్చలు జరిగాయి. ఒక్క చోట ఒక్క ప్రాజెక్టులో ఫలానా విధంగా అవినీతి జరిగిందని రుజువు చేయగల్గారా మీరు. అది జరిగిపోయింది, ఇది జరిగిపోయింది అనే మాటలు మీరు చెబుతారు. కోర్టులో అయినా రుజువు చేయగల్గారా? కోర్టులో రుజువు చేయలేదు. బహిరంగ చర్చలో రుజువు చేయలేదు. ఎక్కడా రుజువు చేయలేకపోయినా రోజు అంటారు ఏదో ఒకటి. క్లియరెన్సుకు సంబందించి, మన నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు జవహర్‌లాల్‌నెహ్రు పునాది రాయివేసి 50 సంవత్సరాలు అయినది అన్నారు. 50 సంవత్సరాలు పునాది రాయి వేసిన ప్రాజెక్టుకి గుర్తుంపు కోసం అని మళ్లీ అక్కడి పోయినారు. ఆ రోజు అక్కడ చెబుతున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు పునాది రాయి వేసినపుడు ఏ విధమైన క్లియరెన్సులు లేవు. పునాది రాయివేసి కన్‌స్ట్రక్షన్ జరుగుతున్న సందర్భంలో, తరువాత 6, 10 సంవత్సరాలకు క్లియరెన్సు వచ్చాయి. అంత వరకు రాలేదే. ఎన్నో ప్రాజెక్టులలో ఏ ఒక్క ప్రాజెక్టుకు అన్నీ క్లియరెన్సు తీసుకొచ్చి కట్టిన దాఖలాలు లేవే,

ప్రాజెక్టులు కట్టడం ఒక ప్రక్క జరుగుతూవుంటాయి క్లియరెన్సు ఒక ప్రక్క వస్తూనే వుంటాయి. 4 సంవత్సరాలలో అటో, ఇటో క్లియరెన్సులు వస్తూనే వుంటాయి.

ఉ.10.50

ఈనాడు తెలుగుగంగకు సంబంధించిన అన్ని క్లియరెన్స్‌లు లేవు. మొదలుపెట్టి 23 సంవత్సరాలు అయినది. ఈనాటికీ పూర్తిస్థాయిలో క్లియరెన్స్‌లు లేవు. అయినప్పటికీ పులిచింతల మీద, పోలవరం మీద అడ్డుచెబుతున్నారు. ఇరిగేషన్‌కు సంబంధించిన క్వశ్చన్‌పై డిస్కషన్ జరిగేప్పుడు సతీష్‌చంద్ర, శర్మగారు ఎందుకు రాలేదని స్లిప్ పంపించి అడిగితే వారు హైకోర్ట్‌లో ఉన్నారని చెప్పారు. ఆరకంగా మీరు వారిని ఇబ్బందిపెడుతున్నారు. ప్రతిచోట రకరకాలుగా ఇబ్బందులుపెడుతున్నారు. రిలీఫ్ అండ్ రిహబిలిటేషన్‌గురించి అయితే చెప్పవలసిన పనిలేదు. ఎక్కడైనా ప్రాజెక్ట్‌లు కట్టినప్పుడు తప్పనిసరిగా కొన్ని గ్రామాలు, భూములు మునుగుతాయి. అది ప్రతిచోట జరుగుతున్నదే. సోమశిల ప్రాజెక్ట్ కట్టినప్పుడు కడప జిల్లాకు చెందిన భూములు ముంపుకు గురయ్యాయి. ఆ ముంపుకు గురైన భూములకు సంబంధించి గడచిన 20 సంవత్సరాలుగా మాట్లాడుతున్నాము. ప్రయోజనమేమో నెల్లూరు జిల్లాకు, ముంపుకు గురయ్యేదేమో కడప జిల్లా. అంటే మా ప్రాంతానికి సంబంధించిన భూములు ముంపుకు గురయ్యాయి. ఏదైనా తప్పదు. ఎక్కడైనా ఒక ప్రాజెక్ట్ కట్టినప్పుడు ముంపు అనేది తప్పదు. ముంపుకు గురయ్యే భూములకు సంబంధించిన రిలీఫ్ అండ్ రిహబిలిటేషన్ ప్యాకేజ్ బాగాచేయాలి. ముంపు బాధితుల సమస్య బాగా తీర్చాలి. రిలీఫ్ అండ్ రిహబిలిటేషన్ ప్యాకేజ్ ఈ రాష్ట్రంలో ఒక్కటి కూడా లేదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత 9, 10 మాసాల క్రితం ఇచ్చిన రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్ ప్యాకేజ్ దేశంలోనే అత్యంత మెరుగైన ప్యాకేజ్‌గా గుర్తించబడింది. ట్రైబల్స్‌కు ఎక్కడైనా భూములు మునిగిపోతే వారికి ల్యాండ్ టు ల్యాండ్ కాంపెన్‌సేషన్ ఇచ్చేవిధంగా రూపొందించబడింది. డ్రైల్యాండ్ మునిగిపోతే అందులో సగమైనా వెట్‌ల్యాండ్ ఇచ్చే ప్రయత్నం చేశాము. ప్రతి విషయంలోనూ ఇంత చిత్తశుద్ధితో మేము పని చేస్తున్నామని మీకు బాధ ఉండి ఉంటుంది. ప్రతిరోజు శాసనసభ్యులను, మంత్రులను, ముఖ్యమంత్రిని ఏదో ఒకటి అంటారు. కోట్ల రూపాయలు అంటారు, రకరకాలుగా మాట్లాడుతున్నారు. అధికారులను కూడా అంటున్నారు. పాపం, వారు ఇక్కడ జవాబు కూడా చెప్పుకోలేరు. మీరు అధికారంలో ఉండగా చేసినలాంటి పనులు మిగిలిన అందరూ చేస్తున్నారని అనుకుంటే ఎట్లా? చిత్తశుద్ధితో మేము పనులుచేస్తున్నాము. ఇంతబాగా చిత్తశుద్ధితో పనులు చేస్తున్నామనే నమ్మకం ప్రజలకు వచ్చింది కాబట్టే మొన్న జరిగిన మునిసిపల్ ఎన్నికలలో ఘన విజయం లభించింది. ప్రాజెక్ట్‌లవల్ల మేలు గ్రామాలకేకాకుండా మునిసిపాలిటీలకు కూడా వస్తుందనే ఉద్దేశ్యంతో మునిసిపాలిటీలలో కూడా ప్రజలు మాపార్టీకి ఆదరణ చూపించారు. తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్నప్పుడు 10 సంవత్సరాలపాటు కోఆపరేటివ్ సంస్థలను నిర్వీర్యం చేశారు. కోఆపరేటివ్ సొసైటీలలో వారి వారికే మెజారిటీ మెంబర్‌షిప్‌ను గతంలో ఇచ్చినప్పటికీ ప్రాజెక్ట్‌లు కడుతున్నామనే కారణంతో కోఆపరేటివ్ సొసైటి ఎలక్షన్లలో కూడా నూటికి నూరుపాళ్లు ప్రజలు మమ్మల్ని ఆదరించారు. ఇంతపెద్ద ప్రజాదరణ మాపై చూసి కూడా ఇంకా మాట్లాడితే ఎట్లా? ప్రజలు గమనిస్తున్నారు చంద్రబాబు, ప్రజలు చూస్తున్నారు చంద్రబాబు. మీరు చేసే చేష్టలవల్ల, మీరు మాట్లాడే మాటలవల్ల ప్రాజెక్ట్‌లు ఎక్కడా ఆగిపోకూడదని ప్రజలు కోరుకుంటున్నారు. దయచేసి let us all raise above party lines. ప్రజల మేలునుగురించి పనిచేద్దాం, భావితరాలకు ఉపయోగపడదాం. మనందరం కలసి మంచి రాష్ట్రాన్ని నిర్మించుకుందాం. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక అసమానతలు తొలగిద్దాం. గ్రామీణ ఆర్థికవ్యవస్థ పూర్తిగా చతికిలబడింది, శిథిలమైపోయింది. అటువంటి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించేందుకు మేము చేస్తున్న కార్యక్రమాన్ని దీవించండి, ఆశీర్వదించండని మరొక్కసారి మనవిచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: స్పీకర్ సర్, మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: ఫైల్స్ స్పీకర్‌వద్ద పెట్టమనండి.

Mr. SPEAKER: Government stand is very clear. ఫైల్స్ స్పీకర్‌వద్ద పెట్టే అవసరం లేదు, సైట్‌లోనే ఎంక్వైరీ జరుగుతోందని ప్రభుత్వం తరపున చెప్పారు. The issue is closed. If you want to register your protest, you can register.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, కొన్ని విషయాలు ముఖ్యమంత్రిగారు రెయిజ్ చేశారు. ఒక పొలిటికల్ పార్టీగా చెప్పుకునే అవకాశం మాకు ఉండాలి. ఆ తరువాత మీరు ఏ నిర్ణయం తీసుకున్నప్పటికీ మాకు బాధలేదు. ఫైల్స్ మీ ముందు పెట్టమని ముఖ్యమంత్రిగారిని అడిగాము. అయితే వారు చాలా హిస్టారికల్‌గా తెలుగుదేశంపార్టీ భవిష్యత్తుగురించి మాట్లాడారు. కనీసం ఈ హౌస్‌ద్వారానైనా ప్రజలకు మేము చెప్పుకునే అవకాశం ఇవ్వాలి, లేకపోతే ఇది ఒన్‌సైడెడ్‌గా పోతుంది. అధికారులగురించి ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. ఈరోజు ఏ ఆఫీసర్స్ అయితే పనిచేస్తున్నారో అదే ఆఫీసర్స్ మావద్ద కూడా పనిచేశారని చెప్పారు, వాస్తవమే. కాని ఆ రోజు ఈ ఆఫీసర్స్ కొంతమందిమీద ఆరోపణలు రాలేదు. ఈరోజు ఆ ఆరోపణలు వస్తున్నాయంటే ఎందుకో అర్థంచేసుకోవాలి. ఎందుకు వస్తున్నాయనేది ముఖ్యమంత్రిగారు ఆలోచించుకుని దానిపై చర్య తీసుకుని ఉన్నట్లయితే ఈ సమస్య వచ్చేది కాదు. పదేపదే చెబుతున్నాము. ఇరిగేషన్‌గురించి ఆ రోజు కూడా చెప్పాము. ఒక్క ఇరిగేషన్‌పైనే కాకుండా అన్ని డిపార్ట్‌మెంట్‌లను బ్యాలెన్స్ చేయాలి. ఇరిగేషన్, అగ్రికల్చర్, ఎడ్యుకేషన్, హెల్త్ మొదలగు అన్ని డిపార్ట్‌మెంట్‌లను బ్యాలెన్స్ చేయాలి. మేము ఆవిధంగా ఖర్చుపెట్టిన మాట వాస్తవం. ఇరిగేషన్‌కు కూడా మ్యాగ్జిమమ్ ఖర్చుపెట్టాము. వర్షాలు పడలేదు. ఈ సంవత్సరం మీరు కట్టిన ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లవల్ల దేనికైనా నీరిచ్చారా? ఇంతవరకు ఇవ్వలేదు. అధికారంలోకి వచ్చి 20 నెలలైనది. ఈ 20 నెలల్లో.................

(అంతరాయం)

ఈ సంవత్సరం అగ్రికల్చర్‌లో హయ్యస్ట్ ప్రొడక్షన్‌కు రీచ్ అయ్యామని ముఖ్యమంత్రిగారు ఇదే సభలో చెప్పారు. 282 ఎకరాల ఆయకట్టు స్టెబిలైజేషన్, క్రొత్త ఆయకట్టు తీసుకువచ్చామని చెబుతున్నారు. వర్షాలు వచ్చాయి కాబట్టి అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ సాధ్యమైనది. అదేవిధంగా హయ్యస్ట్ అగ్రికల్చర్ ప్రొడక్షన్ నమోదైనది. ఈ సంవత్సరం హయ్యస్ట్ అగ్రికల్చర్ ప్రొడక్షన్ నమోదుకావటానికి తెలుగుదేశంపార్టీ చేపట్టిన కార్యక్రమాలే కారణమని మనవిచేస్తున్నాను. వర్షాలు కురిపించామని పదేపదే మాట్లాడుతున్నారు. మీరు వస్తే వర్షాలు పడలేదు. మీరు కురిపిస్తే వర్షాలు కురవవనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రపంచం మొత్తంలో వర్షాలు పడ్డాయి. ఆరు, ఏడు సంవత్సరాలు వర్షాలు పడలేదు కాబట్టి ఈ సంవత్సరం వర్షాలుపడ్డాయి. ఈనాడు కాంగ్రెస్‌పార్టీ ప్రాజెక్ట్‌ల ముసుగులో చేసే అవినీతికి తప్ప మేము ప్రాజెక్ట్‌లకు వ్యతిరేకం కాదని చాలాసార్లు స్పష్టంగా చెప్పాము. ఇప్పుడు కూడా మేము ప్రాజెక్ట్‌లకు పూర్తిగా సహకరిస్తాము. ప్రాజెక్ట్‌ల ముసుగులో మీరు మొత్తం లూటీచేయాలనుకోవటం కరెక్ట్ కాదు.

ముఖ్యమంత్రిగారు శాపనార్థాలు పెడుతున్నారు. వీరు ప్రాజెక్ట్‌లు కడితే తెలుగుదేశం పార్టీకి భవిష్యత్తు ఉండదని అంటున్నారు. మా వాదన అది కాదు. ప్రాజెక్ట్‌ల పేరుతో క్లాస్-1 కాంట్రాక్టర్‌లుగా మారింది మీపార్టీ ఎమ్.పి.లు కాదా? మీ పార్టీ ఎమ్.పి.లు క్లాస్-1 కాంట్రాక్టర్‌లుగా ఉండి వారికి కావలసిన విధంగా రూల్స్ పెట్టుకుని 30% నుండి 50% డబ్బులు తీసుకుని మిగిలినది సబ్‌కాంట్రాక్ట్‌కు ఇస్తున్నారు. ఈ రాష్ట్రంలో ఈవిధంగా జరిగే విధానాన్నే మేము వ్యతిరేకిస్తున్నాము. ప్రభుత్వం పనులు ఎమ్.పి.లు, ఎమ్.ఎల్.ఎ.లు చేసే పరిస్థితి వచ్చిందంటే మనం ఎక్కడకు పోతున్నాము? కాంట్రాక్టర్ వ్యవస్థ పెట్టుకుని ఎమ్.ఎల్.ఎ.లు అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి ఇష్టారాజ్యంగా ఎస్టిమేట్‌లు పెంచేస్తున్నారు. చాలావరకు దారుణం జరుగుతోంది. దీనిని అపోజ్ చేస్తున్నాము. సుప్రీంకోర్ట్‌కు రిఫర్ చేశారు. అక్కడ ఏమి చెప్పారు? టెక్నికల్ పాయింట్‌పైన సుప్రీంకోర్ట్‌కు వెళ్లి క్లాజ్-2 కాంట్రాక్టర్స్‌ను కేన్సిల్‌చేసి క్లాజ్-1 కాంట్రాక్టర్స్‌ను తీసుకువచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఫ్లడ్‌ఫ్లో కెనాల్ కిలోమీటర్ రూ.5 కోట్లతో కడితే మీరు అధికారంలోకి వచ్చిన తరువాత రూ.10 కోట్లనుండి రూ.14 కోట్లకు పెంచారు. అక్కడే మేము ఆవేదన చెందుతున్నాము. వెల్ఫేర్, స్కాలర్‌షిప్స్‌కు డబ్బులు లేవు. ఆర్టిజాన్స్‌కు, పెన్షన్స్‌కు డబ్బులు

లేవు. హాస్పిటల్స్‌కు, మందులకు డబ్బులు లేవు. కాంట్రాక్టర్స్‌కు మాత్రం వందల, వేల కోట్ల రూపాయలు తెచ్చిపెడుతున్నారు. దానిని మేము అపోజ్ చేస్తున్నాము తప్ప మరొకటి కాదు.

ఉ.11.00

అధ్యక్షా, ఇంకొక పక్కన ఈ ప్రభుత్వంలో మధుకాన్ లాంటి కంపెనీలు ఎవరు తక్కువ రేట్లతో కాంట్రాక్టులకు టెండర్లు వేస్తే వారిని ఏవిధంగా బాధ పెట్టారు అధ్యక్షా? వారు చేసిన నేరమేమిటి? ఈ రోజు వారేదో అన్నారని, రేట్స్ తగ్గించమని గోల చేశారని చెప్పి కమర్షియల్ ట్యాక్స్ రైడింగ్, ఇన్‌కంట్యాక్స్ రైడింగ్ చేయిస్తారా? వారిని మానసికంగా, ఆర్థికంగా దెబ్బ తీసే పరిస్థితి తెస్తున్నారు. ఇది న్యాయమా అధ్యక్షా? ఎవరైనా సరే మనం ఏదైనా సహాయం చేసే పరిస్థితి వుండాలి కాని ఈ విధంగా చేయడం మంచిది కాదు. అదేమాదిరిగా పబ్లిక్ హియరింగ్స్ పెట్టారు. ఏమైనా కంప్లెయింట్స్ ఇస్తే మీరు ఎంక్వయిరీ చేయిస్తున్నారా అని అడుగుతున్నాను. ఈ రోజు మేము అడిగింది ఫైల్స్ స్పీకర్ దగ్గర పెట్టమంటున్నాము. నేను ముఖ్యమంత్రి గారిని ఎంక్వయిరీ చేయించమని అడగలేదు. ఫైల్స్ పెట్టమంటున్నాము కాని పనులు ఆపమనలేదు. ట్రాన్స్‌పరెన్సీ తెమ్మంటున్నాము. తెలుగుదేశం పార్టీ వాళ్లు కోర్టులకు వెళ్లి పనులు ఆపమంటున్నారని మాట్లాడుతున్నారు. మేము ఏ ఒక్క పనిని కూడా ఇంతవరకు ఆపలేదు. మేము కోర్టుకుకూడా పోలేదు. మేము ఏ పనినీ ఆపే దానిపైన ఇంతవరకు కోర్టుకు పోలేదని మీకు తెలియజేస్తున్నాను. అది కూడా మేము పోరాడుతున్నాము అంటే పనులు సక్రమంగా జరగడం కోసమే తప్ప మరొకటి కాదని మీకు తెలియజేసుకుంటున్నాను. అదేమాదిరిగా ఈ రోజు మాట్లాడుతూ క్లియరెన్సెస్ గురించి చెప్పారు. క్లియరెన్సెస్ ఎవరు ఇవ్వాలి అధ్యక్షా? అవి ఎప్పటి నుంచో వున్నాయి. ఆ విధంగా క్లియరెన్సెస్ గురించిన విషయానికి వచ్చినప్పుడు ఈ రోజు మాట్లాడుతూ నాగార్జున సాగర్ గురించి మాట్లాడారు. ఎప్పుడో ప్రారంభించామన్నారు. ఇప్పుడు కూడా క్లియరెన్సెస్ వస్తున్నాయి. తెలుగు గంగకు క్లియరెన్సెస్ విషయంలో ఎన్నో ఇబ్బందులు పెట్టారు. అయినా కూడా మేము ముందుకు పోయాము. అయితే ఈ రోజు ఆలోచించుకోవలసింది ఏమిటంటే చట్టాల విషయంలో కూడా ఏదైనా జరిగితే దానిని కూడా మాకు పెట్టే పరిస్థితిలో మీరున్నారు అన్నిటినీ వక్రీకరించి మాట్లాడే పరిస్థితిలో వున్నారు. అందుకోసమని ఈ రోజు నేను మిమ్మల్ని అడుగుతున్నాను. మీరు కాంట్రాక్టర్లకు ఇచ్చేందుకు చాలా సముఖంగా వున్నారు. ఎంతైనా ఇస్తారు. 30 పర్సెంట్ పనులు చేయకుండానే క్లాస్ వన్ కాంట్రాక్టర్ పేరుతో డబ్బు తీసుకునేపరిస్థితికి వస్తున్నారు. వాళ్లెవరూ పనులు చేయడం లేదు. సబ్‌కాంట్రాక్ట్‌కు ఇస్తున్నారు. వారు కూడా 20 శాతం, 30 శాతం ప్రకారం తీసుకుంటున్నారు. దీనిని కరెక్ట్ చేయండని నేను కోరుతున్నాను. మనం అప్పులు తీసుకొస్తున్నాము. అప్పులు తీసుకొచ్చి తెచ్చిన డబ్బులను జాగ్రత్తగా ఖర్చు చేయవలసిన బాధ్యత ఈ సభ పైన వుంది. మంత్రుల పైన వుంది. అందరిపైనా వుంది. కాని మీరు అది చేసే పరిస్థితిలో లేరు. అదేమాదిరిగా రెహాబిలిటేషన్ గురించి చెప్పారు. మీరు రెహాబిలిటేషన్ క్రింద ఏమి చేశారని అడుగుతున్నాను. ఈ రోజు రిలీఫ్ కాని, రెహాబిలిటేషన్ కాని.............

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్: పూర్తి చేయండి................ ప్లీజ్ టేక్ యువర్ సీట్స్............. చంద్రబాబునాయుడు గారూ, గవర్నమెంట్ హేడ్ గివెన్ దేర్ రిప్లై. మీరు దానిపైన ఏమైనా వుంటే మాట్లాడండి. We have to close the issue. The Government has given their reply. That is their reply. If you want to have anything on that, you may please, stick to that only.

( Interruptions)

నేను చెప్పాను. ప్రశ్నోత్తరాల సమయంలో ఉప ప్రశ్నలు మెయిన్ ప్రశ్నకు లిమిట్ అయివుంటే ఇటువంటివి రావండీ. అటువైపు నుండి కాని, ఇటువైపు నుండి కాని డీవియేట్ అయితే ఈ విధంగానే అవుతుంది. We have to limit our questions, supplementaries to the main question only. మీరేం చేశారు, వాళ్లేం చేశారు అంటూ మళ్లీ చరిత్రలోకి వెళుతున్నారు. This is question hour. I am saying both sides.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఇక్కడ ఫ్లోర్ లీడర్స్ కూడా వున్నారు. నేనడిగిన క్వశ్చన్ సింపుల్. ఈ రిలీఫ్ అండ్ రెహాబిలిటేషన్‌కు సంబంధించి చేసిన వాటి గురించిన ఫైల్స్ అన్నీ ఆల్ ఫ్లోర్ లీడర్స్ మీ దగ్గర పెట్టమని అడిగాము. అలా పెడితే మేము కూడా వస్తాము. చూసిబాగుందని మేమే అప్రీషియేట్ చేస్తామనే మాట చెప్పాము అధ్యక్షా, దానికంటే ఎక్కువ చెప్పలేదు. దానిపైన ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ మునిసిపల్ ఎలక్షన్ల గురించి, కోఆపరేటివ్ ఎలక్షన్ల గురించి, లాస్ట్‌టైం అసెంబ్లీ ఎలక్షన్ల గురించి అన్నీ ఆయనే మాట్లాడారు. కనీసం ఒక పొలిటికల్ పార్టీ అధ్యక్షునిగా దీనికి సమాధానం చెప్పవలసిన బాధ్యత నా పైన వుంది అధ్యక్షా. అందుకే ఒక అపోజిషన్ లీడర్‌గా మాట్లాడాను.

(అధికార పక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు )

ఇది డెమోక్రసీ బ్రదర్. డెమోక్రసీ మీకు అర్థం కాకపోతే ఎవరూ ఏమీ చేయలేరు. ప్రిడిక్ట్ ఆఫ్ డెమోక్రసీ మీకు అర్థం కాకపోతే ఎవరేమీ చేయలేరు. మీ ముఖ్యమంత్రికి చెప్పండి.

(అధికార పక్ష సభ్యుల నుంచి మళ్లీ అభ్యంతరాలు )

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు)ః Sir, I am on a Point of Order.

MR. SPEAKER : Tell me, what is your Point of Order ? Under which rule are you going to raise it ?

SRI N. KIRAN KUMAR REDDY : Sir, it is under Rule-50, which says " no discussion shall be permitted during the time of for questions under Rule-38 in respect of any question or any answer given to a question." Sir, what is happening ? రెండు గంటలు ఒక క్వశ్చన్‌కు తీసుకుంటే ఎట్లా సార్? ఆయనకు పొలిటిల్ డిబేట్ కావాలంటే వారి తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ఇచ్చుకోమనండి సార్. But, this is not the place. We do not require it here. కాబట్టి ఈ క్వశ్చన్‌ను ఇమ్మీడియట్‌గా క్లోజ్ చేయాలని తమరిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఇప్పుడు ప్రతిపక్ష నాయకునికి ఏదైతే అప్లై అవుతుందో అదే మంత్రులకు అప్లై అవుతుంది. ఎమ్ ఎల్ ఎ లకు కూడా అప్లై అవుతుంది.ఈ హౌస్‌లో అందరికీ అదే అప్లై అవుతుంది. కిరణ్ కుమార్ గారూ, మీ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నప్పుడు కూడా మీరు ఈ రూల్ గురించి చెప్పి వుంటే నేను చాలా అభినందించేవాణ్ణి. అప్పుడు చెప్పకుండా ఇప్పుడు చెబుతున్నారు. ఇది డెమోక్రసీ తప్ప డిక్టేటర్‌షిప్ కాదు మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోవడానికి కిరణ్ కుమార్ గారూ అని స్పీకర్‌గారి ద్వారా తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః చంద్రబాబు నాయుడు గారూ, ప్లీజ్ కంక్లూడ్.......

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ప్రాజెక్టులు కట్టే సమయంలో రిలీఫ్ అండ్ రెహా బిలిటేషన్ అనేది చాలా ముఖ్యమైన విషయం. ఎందుకంటే ప్రాజెక్టులు నిర్మించేటప్పుడు గ్రామాలకు గ్రామాలు మునిగిపోయే పరిస్థితి వుంటుంది. ముఖ్యంగా వేలాది, లక్షలాది మంది ప్రజలు నిర్వాసితులయ్యే పరిస్థితి ఏర్పడుతుంది కాబట్టి మనం వారియొక్క రిలీఫ్ అండ్ రెహాబిలిటేషన్ గురించి కూడా ఆలోచించవలసిన అవసరముంది. మీ దగ్గర కూడా ఫ్లడ్ ఫ్లో కెనాల్ ప్రాజెక్టు వచ్చినప్పుడు రైతులందరూ అపోజ్ చేశారు. ఈ విషయంలో అప్పుడు ఎమ్ ఎల్ ఎ గా వున్న మీతో మాట్లాడాను. లోక్ అదాలత్ పెట్టి వాళ్లకు లిబరల్‌గా ఒక ప్యాకేజీ ఇచ్చి ల్యాండ్ తీసుకున్నాము తప్ప ఫోర్స్ గా ఎప్పుడూ తీసుకోలేకపోయాము. ఈ రోజున కూడా ఈ ప్రాజెక్టులకు సంబంధించి గిరిజన ప్రాంతాలు, పేదరైతులు, సామాన్య ప్రజలున్నారు. వాళ్లు వూళ్లకు వూళ్లు వదులుకొని పోయే పరిస్థితులున్నాయి. కాబట్టి వాళ్లకు రెహాబిలిటేషన్ ప్యాకేజి సరిగా ఇవ్వండి. ఇది మీరు గుర్తుంచుకోవాలని కోరుతున్నాను. ఇక్కడి

నుండి కర్నూలుకు పోయే దారిలో ఆర్డీ ఎస్, జూరాల ప్రాజెక్టుల క్రింద ఎకరం రు. 30 వేలు, 40 వేల చొప్పున ఇవ్వమంటే ఒప్పుకున్నాము. భీమా ప్రాజెక్టు కోసం ఆనాడు లక్షల రూపాయలకు అక్కడ అమ్ముతుంటే రైతులను ఒక ఎకరా, రెండెకరాలు వున్నవారిని బయటికి పంపించి ఏవిధంగా మనం ప్రాజెక్టులు కడతామో ఒకసారి ఆలోచించాల్సిన అవసరముంది. ఆ విషయాన్ని నేను చాలాసార్లు చెప్పాను. తెలుగుదేశం ప్రభుత్వ హయాములో ఎన్నడూ ఇలాంటి సమస్య రాలేదు. మేము ఆనాడు కన్సెంట్‌తో పోయాము. లిబరల్‌గా ప్యాకేజీ ఇచ్చాము. రెహాబిలిటేషన్ ఇచ్చాము. మద్దువలస ప్రాజెక్టు విషయంలో ఆరు వేల ఎకరాలు పోతే ఆరు వేల ఎకరాలకూ రెహాబిలిటేషన్ ప్యాకేజి ఇచ్చి రైతులను అన్ని విధాలుగా ఆదుకొని ముందుకు పోయామే తప్ప మాకు ఎలాంటి సమస్యా రాలేదు. ఆవిధంగా చాలావరకు చేశాము. అధ్యక్షా, ఈ రోజు ముఖ్యమంత్రి గారు ఒకసారి ఆలోచించుకోవాలి. మీకు ధైర్యం లేనందుకే మునిసిపాలిటీలకు డైరెక్ట్ ఎలక్షన్లకు పోకుండా ఇన్‌డైరెక్ట్ ఎలక్షన్లు పెట్టి విపరీతంగా డబ్బులు ఖర్చు పెట్టి అధికార దుర్వినియోగం చేసి, మీ ఇష్టం వచ్చిన ప్రకారం చేసి గెలిచి అది కూడా గెలుపు అనుకుంటున్నారు. అది గెలుపు కాదని మీకు తెలియజేసుకుంటున్నాను. ఈ విధంగా ఎన్నికలు జరిగిన 27 మునిసిపల్ కార్పోరేషన్లలో తెలుగుదేశానికి మెజారిటీ వచ్చింది.....................(ఇంతలో మైకు కట్ అయ్యింది.)

ఉ.11.10

SRI K. ROSAIAH : I am moving the Motion for the closure of this Debate. Please take the opinion and decide. Rule 289(1), is very clear when a Motion is moved. సార్, నేను ఇంతకు ముందు నుంచీ చూస్తున్నాను. డీవియేషన్ ఎక్కడ ప్రారంభమైందనే జోలికి వెళ్లడం లేదు. తమరు ఒకసారి రీకాల్ చేసుకోమని మిమ్ములను వినయపూర్వకంగా కోరుతున్నాను. డాక్టర్ జనార్థన్ రెడ్డిగారు కొన్ని మాటలు రెండు సార్లు వాడితే, చంద్రబాబుగారూ మీరు ప్రతిపక్షనాయకులు, అనుభవశాలురు కాబట్టి కరెక్ట్ చేయమని అడిగాను. దానికి కనీసం లేచి ఒక్క మాట చెప్పడానికి మీకు అంగీకారం కాలేదు గాని ఇప్పుడు గంట సేపు ఉపన్యాసం చేయడానికి మాత్రం అవకాశం కావాలా? అదేమంటే, ముఖ్యమంత్రిగారు మాట్లాడారు కాబట్టి నేను జవాబు చెప్పాలి అంటున్నారు. నాగం జనార్థన్ రెడ్డిగారు మాట్లాడిన మాటలను కరెక్ట్ చేయవలసిన బాధ్యత మీకుందా లేదా చంద్రబాబుగారూ? నేను అప్పీలు చేసిన తర్వాత కూడా మీరు పట్టించుకోకుండా సభను ఆవిధంగా నడవడానికి అవకాశం కల్పించి, ఇప్పుడు ముఖ్యమంత్రిగారిని నేను జవాబు చెప్పాలి, తర్వాత నాకు దేవేందర్‌గౌడు గారు సమాధానం చెప్పాలంటే where is the end for this ? With your permission, I am moving the Motion under Rule 289(1) to stop this debate at this point.

MR. SPEAKER : The matter is of very serious nature. The mood of the House also clearly reflects that during question hour, deviations normally occur. But deviations, even they normally occur, they have to end at a certain point. One question cannot be taken up for two hours. గతంలో మూడు గంటల పాటు ఒక ప్రశ్న మీద చర్చించారు, ఇప్పుడు కూడా అదే విధంగా కొనసాగాలనే పద్ధతికి వెళ్లితే మిగతా Questions అన్నీ కూడా deemed to have been answered అనే పరిస్థితి, వాతావరణం ఇప్పుడుంది కాబట్టి yes, it applies to the entire House. In the question hour, I was very specific. Supplementaries raised should be relevant to the main question. Whenever there has been a deviation, the House tends to face such a situation. ఈ ఆవేదన అన్ని ఫ్లోర్ లీడర్స్ తరపున వచ్చింది, so we need to put an end to it. It is the responsibility of the Members and more so, the responsibility of the Leaders of the House to ensure that these things do not happen again. I would request Sri Chandra Babu Naidu ... the Minister has moved a Motion that we have to close the issue. The matter has been very sufficiently debated. It has crossed all forms of deviation. We have to end the matter right now. The Government had made their stand very clear. If you have anything more to add, you can, because further there is nothing more coming from the Government. I have told the Minister also that their stand should be final and they said that is their reply. If there is anything objectionable to that .....

SRI CH. RAJESWARA RAO (Siricilla): Speaker Sir, I am on a Point of Order?

MR. SPEAKER : While I am enlightening the House, there cannot be a Point of Order. You are the Seniormost Member. While the Speaker is speaking, how can there be a Point of Order? You please take your seat. There cannot be a Point of Order when the Speaker is speaking. I will seek your clarification later.

(INTERRUPTIONS)

Let me complete Rajeswara Rao Garu. Please listen to me. While the Speaker is speaking, there is no question of Point of Order. After eliciting the entire view, I am expressing my views on this. Question hour has been very very badly defeated. It is not the first time which has happened today. A couple of times, it has happened. So, we need to put an end to it. The only way is deviations should not ever recur again. As it is, we have taken 1 ½ hours time on one question. That is the reason why the Minister for Legislative Affairs felt that we need to close the issue. I have already told that the Government had made its stand very clear and that their reply was final. If you differ on that, you have ways to register your protest. If you differ, you are well within your right to register your protest. Under that option, I have given you opportunity.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు ః అధ్యక్షా, ఈ గంటన్నర చర్చలో కూడా చాలా మంచి స్పిరిట్‌తో, ఉభయ పక్షాల నుంచి సంయమనంతో ఒకరినొకరు అర్థం చేసుకుంటూ sense of consensus గురించి అభిప్రాయాలు చెప్పారు. చాలా సంతోషం, చాలా కాలం తర్వాత మంచి వాతావరణం చూశానని నేను సంతోషపడ్డాను. కాని డీవియేషన్ ప్రారంభమైన తర్వాత ప్రశ్నకు సంబంధించి చెప్పిన పద్ధతుల్లో without any more deviations, కంప్లీటుగా మీరు చెప్పిన స్పిరిట్‌కు అనుకూలంగా ఏమాత్రం ఎవ్వరూ కూడా కోర్టుకు సంబంధం లేకుండా, మరో ఇన్వెస్టిగేషన్ లేకుండానే ఈరోజు జనార్ధన్‌రెడ్డిగారు చాలా కాంక్రీట్‌గా, టెక్నికల్‌గా చాలా నష్టాలు వస్తున్నాయనే అంశాలు ప్రభుత్వ మరియు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొచ్చారు. అందులో prima facie case వుందా లేదా, టెక్నికల్ పాయింట్స్‌పై prima facie case వుందా లేదా అన్న అంశం మేరకైనా తమరి ముందు ఫైల్స్ ఉంచితే ప్రతిపక్షనాయకులు కూర్చుని చర్చిస్తారు. ఏమాత్రం ఆలస్యం కాకుండా మీ దగ్గర ఫైల్స్ పరిశీలించే అవకాశం కల్పించేలా రూలింగ్ ఇవ్వాలని ఈ సందర్భంగా మిమ్ములను కోరుతున్నాను.

MR. SPEAKER : You have made your submission very clear. The demand was put forward to the Government. The Government has given their explanation on that. We will leave it there. On that, if you have anything to register, Chandra Babu Naidu Garu,
ఉ.11.20

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, మన Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly లో స్పెసిఫిక్‌గా వున్నాయి రూల్స్ . ఇలాంటి వాతావరణం ఏదైనా వస్తే, ఆ డిబేటును ఎలా క్లోజ్ చేయాలన్నది Rule-289, Sub-rule(1) లో వుంది. I have moved a Motion. It is before the House. I request you to take the opinion of the House and decide. అంతేగాని ఫర్‌దర్‌గా మాకు అవకాశం, మీకు అవకాశం లేదా దయాకర్‌రావు గారి అవకాశం ఇవ్వడం సబబు కాదు. When the Motion is before the House, you kindly take the opinion of the House and put a stop to it. If the Motion is carried out, you have to put a stop to the discussion on this.

SRI PONNALA LAXMAIAH : I must be given a chance.

శ్రీ ఎం .ఎ. గఫూర్ ః సార్, మా అభిప్రాయాలు కూడా తీసుకోండి. మేము కూడా చెబుతాం, వాళ్ల ప్రొటెస్ట్ చేస్తే చేయనీయండి.

MR. SPEAKER : The Minister for Legislative Affairs has requested to move a Motion to close the Debate. He has requested to move the Motion.

SRI PONNALA LAXMAIAH : After the Motion is moved, you have given a chance for them to speak. I want to clarify it.

MR. SPEAKER : I know you want to clarify on certain issues. But that subject is no more the issue now. The issue before the House is to close the Debate.

SRI K. ROSAIAH : You have to take the opinion on the Motion only.

MR. SPEAKER: You are pressing to move the Motion. O.K. fine. I have tried to enlighten the Members on the limitations because the Debate has deviated to an extent where unfortunately we have to move this Motion.

(INTERRUPTIONS)

SRI K. ROSAIAH : I have moved the Motion with the permission of the Chair. Speaker Sir, you take the opinion of the House. I want to make myself very clear. Opinion means by voting. You put the Motion to vote.

(INTERRUPTIONS)

MR. SPEAKER : I am putting it to vote. Ultimately, the majority of the House would drive the Speaker. While the majority commands, even though the opposition is in minority, I have tried to ensure that adequate time is given. But the mood of the House is very clear. In spite of getting ample time, there has been lot of deviations from all sides. Hence, there is a need to move the Closure Motion and it is before the House.

MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS (SRI K. ROSAIAH ) : Speaker Sir, I beg to move:

"That under rule 289(1) of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the Debate on this issue may be closed at this stage."

MR. SPEAKER : Motion moved. The question is:

"That under rule 289(1) of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the Debate on this issue may be closed at this stage."

(PAUSE)

The Motion was adopted and the Debate on the question was closed.

MR. SPEAKER: We have to take a tough stand and we have taken. The remaining questions are deemed to have been answered.(అనుబంధము -1) All the Short Notice Questions are postponed. Now, tea break for ten minutes.

(Then the House adjourned at 11.21 a.m. for the tea break.)

( టీ విరామం అనంతరం సభ తిరిగి ఉదయం 11.38 గంటలకు ప్రారంభమైనది )

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు )

## ఎన్నికైన సభ్యుని ప్రమాణ ము లేక ప్రతిజ్ఞాస్వీకారము

## మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీ చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఎన్నిక గురించి

MR. SPEAKER: Sri Chittem Rammohan Reddy who is the Member elected from Makthal Constituency in the By-election will take oath now.

(Sri Chittem Rammohan Reddy was taken oath or affirmation accordingly)

ఉ. 11.40

## కమిటీ నివేదికల సమర్పణ

1. ప్రభుత్వ లెక్కల సమితి నివేదిక సమర్పణ

Mr. Speaker: A copy of the Report of the Committee on Public Accounts is deemed to have been presented.

SRI YANAMALA RAMAKRISHNUDU: Sir, I beg to present:

"The Sixth (Special) Report on Accounting system and Audit of Accounts of Tirumala Tirupati Devasthanams of the Committee on Public Accounts (2004-2005)."

MR. SPEAKER: Report presented.

Now a copy of the Report of the House Committee to enquire into irregularities in Visakha, Chittoor and Ongole Co-operative Dairy Societies is deemed to have been presented.

### 2. విశాఖ, చిత్తూరు మరియు ఒంగోలు పాడిపరిశ్రమ సంఘాలపై సభాసమితి నివేదిక సమర్పణ

SRI N. VARADARAJULU Reddy (Proddutur): Sir, I beg to present:

"The Report of the House Committee to enquire into irregularities in Visakha, Chittoor and Ongole Co-operative Dairy Societies"

MR. SPEAKER: Report presented.

### ప్రకటన

### శ్రీ పి.కేశవ్ మరియు శ్రీ ఎం.గోవిందరెడ్డి అరెస్టు, విడుదల గురించి

I am to announce to the House that Sri P. Keshav and Sri M. Govinda Reddy were arrested along with others at 01.30 PM on 13.12.2005 under section 151 Cr.PC while attempting to enter forcibly into the District Collectorate, Anantapur and later they were released on the same day.

Now Short Discussion on B.C. Welfare.

### సభా కార్యక్రమము

శ్రీ డి. శ్రీధర్‌బాబు (మంథని): అధ్యక్షా, గత మూడు, నాలుగు రోజులుగా చివరగా వచ్చే ప్రశ్నలు రావడం లేదని శాసనసభ్యులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై న తమరు రూలింగ్ యివ్వవలసిన అవసరం వుంది. For example, for the past three days, all my three questions were deemed to have been answered in this House. చాలామంది శాసనసభ్యులు ఆందోళన చెందుతున్నారు. అటువంటి వారి పక్షాన తమరు రూలింగ్ యివ్వవలసిన అవసరం వుంది.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, చాలా బాధాకరమైన పరిస్థితి . నాల్గవ ప్రశ్నతోనే ~~ఈ~~నాడు సభను వాయిదావేయవలసిన పరిస్థితి వచ్చింది. వరుసగా మావి నాలుగు ప్రశ్నలు రాలేదు. ఒక్క ప్రశ్న విషయంలో కూడా మేము మాట్లాడడానికి అవకాశం రాని పరిస్థితి ఏర్పడింది. ప్రశ్నావళి డిస్కషన్‌కు వస్తే మేము ఉప ప్రశ్నలు వేసే అవకాశం వుంటుంది. తమరు ఆ అవకాశం కల్పించాలి.

ప్రశ్నలకు సంబంధించి ఇటువైపు నుండి ( అధికారపార్టీ) , అటువైపు నుండి ( ప్రధాన ప్రతిపక్షం ) చర్చోపచర్చలు జరుగుతున్నాయి. ఇక్కడ తెలుగుదేశం , కాంగ్రెస్ శాసనసభ్యులు మాత్రమే కాదు, అన్ని పార్టీల శాసనసభ్యులు వున్నారు. యాజ్ ఛెయిర్ మీరు మాకు న్యాయం చేయాలి. మా ప్రశ్నలన్నీ చర్చకు రాకుండానే పోతున్నాయి. ఈ ప్రశ్నలను వాయిదా వేసిన ప్రశ్నలుగా తీసుకొని మాకు అవకాశం యిస్తే బాగుంటుంది.

( మైక్ కట్ చేయడం జరిగింది )

మేము మాట్లాడుతూ వుండగానే మైక్ కట్ చేయడం చాలా అన్యాయం అధ్యక్షా.

( మైక్ యివ్వడం జరిగింది )

మేము 12వ శాసనసభకు వచ్చినప్పటి నుండి ఈ రకంగానే జరుగుతూ వుంది. మా బాధ, ఆవేదన ఎవరితో చెప్పుకోలేని విధంగా అరణ్యారోదనగా మారుతోంది. మీరు దీనిపైన రూలింగ్ యివ్వండి. రేపటి నుండి అయినా సభ సజావుగా నడిచే ప్రయత్నం చేయకపోతే మేము యిక్కడ వుండీ ప్రయోజనం లేదు. మా పార్టీ వారు , మా ప్రజలు మమ్ములను ఏరకంగా చూస్తారు అధ్యక్షా? మేము శాసనసభలో చేస్తున్నది కూర్చోవడం, వారు, వీరు మాట్లాడింది వినిపోవడమేనా? మీరు సరియగు చర్యలు తీసుకొని రేపటినుండి అయినా సభను చట్టబద్ధంగా, సజావుగా నడపడం కోసం చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): I said earlier. Again I am telling now. We have a BAC. In BAC we have decided certain things. The credibility of the BAC is getting lost day by day. Why I say this is that in the BAC and also in this House you have so many times declared that after 09.30 AM only single supplementary would be allowed. But in actual practice, even after Quarter to 10 you are allowing some more Members thereby the Question House is unduly getting prolonged.

MR. SPEAKER: Today the question started at 09.30 AM. That's why another Member was allowed.

SRI AKBARUDDIN OWAISI: No. the question started at 09.35 AM. I was observing the Clock. We have lost two questions. Not only we are losing the Question Hour, we are also losing Zero Hour. Today we have lost Zero Hour. Yesterday also we have lost Zero Hour. The House turns into a political battle field. Both the Ruling Party and the Major Opposition Party are trying to score on each other. At least we should be given a chance in Zero Hour so that we can raise some of the important issues.

డాక్టర్ జి. విజయరామారావు: అధ్యక్షా, ప్రశ్నలు సెక్రటేరియట్‌లో ఫైల్ చేసినవి, వాటిలో కొన్ని మాత్రమే అడ్మిట్ అయి చర్చకు రాగలుగుతున్న సందర్భాలు వున్నాయి. క్వశ్చన్ అవర్‌లో ప్రశ్నల ద్వారా ప్రభుత్వ విధాన నిర్ణయాలను గురించి, ప్రభుత్వ వైఖరిని గురించి ప్రశ్నించడమే కాకుండా మా సలహాలను కూడా యివ్వవలసి వుంటుంది. ఆ అవకాశాన్ని మేము కోల్పోతున్నాము. ఈ చర్చల ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించగలిగిన సందర్భాలను గతంలో చూశాము. క్వశ్చన్ అవర్ ప్రతి రోజు ఈ విధంగా డిస్టర్బ్ అవుతూ వుంటే , అనేక ప్రశ్నలు చర్చకు రాకుండా పోతున్న సందర్భాన్ని మీరు సమీక్షించవలసిన అవసరం వుంది. అన్ని ప్రశ్నలు చర్చకు వచ్చేటట్లు , గౌరవ సభ్యులు వాటిని ఉపయోగించుకునే విధంగా తమరు క్రమబద్ధీకరించవలసిన అవసరం వుంది. రాబోయే కాలంలో దీనికి సంబంధించి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈరోజు సభలో జరిగిన తీరు చూస్తూవుంటే , నిన్న మొన్నటి కంటే ఎక్కువ దూరం పోతూ వుంది సర్. నేను చెప్పేది ఏమంటే వ్యూహ ప్రతి వ్యూహాలతో ప్రజా సమస్యలు ప్రస్తావించబడవు. సమస్యలకు సంబంధించి

సూచనలు దొరకవు. తమరు మీ వైపు నుండి మీ యిబ్బందులు పడుతూ ' డీమ్డ్ టు హ్యావ్ బీన్ ఆన్సర్డ్ ' అంటున్నారు. మీరు అంతకంటే చేయగలిగింది ఏమీ లేదు. జవాబు చెప్పినట్లుగా భావించినంతమాత్రాన ప్రజా సమస్యలు పరిష్కారం కావు. ప్రశ్నలు చర్చించబడవు, ప్రభుత్వానికి సూచనలు దొరకవు. తమకు అపారమైన అనుభవం వుంది. మన వెనకాల ఏముందో మనకు కనబడదు. ప్రభుత్వం తగు సూచనలు తీసుకుని వ్యవహరిస్తే బాగుంటుంది. ప్రతిది మనం యింపార్టెంట్ అనే అంటున్నాము. మీరు టైమ్ ఫిక్స్ చేసి సప్లిమెంటరీస్ అడగమంటున్నారు. సంప్రదాయాలు వున్నాయి, ఎక్కువగా చర్చించడానికి వీలు వుందని అంటున్నారు. సంప్రదాయాలను ఆపడం కోసం, సభా సమయం వృధా కాకుండా వుండడం కోసం తమరు క్యాటగారికల్‌గా రూలింగ్ యివ్వండి. మ్యాగ్జిమం ఎక్స్‌టెంట్ ఏ క్వశ్చన్ తీసుకున్నా సరే వన్ అవర్ కంటే ఎక్కువ సమయం యివ్వకండి. స్పష్టమైన రూలింగ్ యివ్వడం ద్వారా అన్ని సాంప్రదాయాలకు ఫుల్ స్టాప్ పెట్టండి. మేము ప్రభుత్వ బిజినెస్ ఏదైనా ఆపామా సర్? ఏడు రోజుల్లో 22 బిల్స్ చేశాము. మనం ప్రజా సమస్యలను చర్చించడం లేదు. సామాన్య ప్రజలు బయట మనలను తప్పుపడుతున్నారు. సభలో జరిగే విషయాలను తప్పుపడుతున్నారు. మావైపు వున్న రకరకాల యిబ్బందులను తాము రికలెక్ట్ చేసుకొని రూలింగ్ యివ్వవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: గౌరవసభ్యులు తెలిపినట్లు క్వశ్చన్ అవర్‌లో ఈనాడు రెండు, మూడు ప్రశ్నల కంటే ఎక్కువ రావడం లేదు. చాలావరకు ' డీమ్డ్ టు బి ఆన్సర్డ్' గా పోతున్నాయి. ఇక్కడ లిస్ట్ అయిన ప్రశ్నల పైన కూడా చర్చ జరిగే పరిస్థితి లేదని సభ్యులు చెప్పారు. Even I am deeply concerned with this type of situation. దానికి సంబంధించి కొన్ని సూచనలు యిచ్చారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, మేము అపోజిషన్‌లో వున్నాము. మాకు అవకాశం యివ్వండి. గవర్నమెంట్ అనేది పెద్ద యంత్రాంగం అధ్యక్షా. వివిధ పొలిటికల్ పార్టీస్ అనేక సమస్యలకు సంబంధించిన విషయాలను హౌస్‌లోనే చర్చించే అవకాశం వుంటుంది. రాజకీయ వేదికలు సపరేట్‌గా వుంటాయి. చివరకు రూల్స్, రెగ్యులేషన్స్ కూడా సపరేట్‌గా వుంటాయి. ఇన్ని ప్రశ్నలు వస్తూ వుంటే, మాకు రెండు ప్రశ్నలు వస్తాయి.
ఉ 11.50

మిగతావి అంతా కూడా as per Rules తమరు ఎలా చేస్తున్నారు. 304 నిబంధన కానీ, 74 నిబంధన కానీ అన్నీ కూడా. 10 రోజులు, 15 రోజులు హౌస్ కూర్చున్నా కూడా వివిధ కారణాల వల్ల 1, 2 సబ్జెక్టుల కంటే మనం చేయలేకపోతున్నాము. కనుక మారిక్వెస్ట్ ఏమంటే మేము అడిగిన ప్రశ్నలు ఏవో దానిని మొత్తం పొలిటికల్ డిబేట్ క్రింద కాకుండా దానికి సంబంధించిన సబ్జెక్ట్ మ్యాటర్ straight forward గా prepared గా వచ్చి ప్రభుత్వ పరంగా జవాబు ఇచ్చినప్పుడు మాకు ఇబ్బంది లేదు. కానీ దురదృష్టం ఏమంటే ఈ హౌస్‌లో మేము ఏది అడిగినా మీరు 9 సంవత్సరాల కాలంలో ఏమి చేశారు అని చెప్పి అది మొదలుకు వెళుతున్నారు. దానిపైన డిబేట్ పెట్టకుండా, దానిపైన డిస్కషన్ పెట్టకుండా అసలు మీరు వచ్చి 20 నెలలు అవుతోంది. ఈ 20 నెలల నుంచీ మీరు ఏమి చేశారో చెప్పాలి. ఇవన్నీ అప్పుడు మీరు కూడా చెప్పారు కదా? మీరు అపోజిషన్‌లో ఉన్నప్పుడు మమ్మల్లను విమర్శించారు. ప్రజలు నమ్మారు. మీకు అధికారం ఇచ్చారు. పరిపాలన చేయమని చెప్పారు. మీరు పరిపాలనలోకి వచ్చి 20 నెలలు అవుతోంది. మేము ఇది చేశాము అని మీరు చెప్పగలిగితే బాగుంటుంది.

MR.SPEAKER: That issue is already closed.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- మా రిక్వెస్ట్ ఏమంటే మనం ఏదో స్కోరింగ్ అల్టిమేట్‌గా మేము ఏదో దానిని తప్పు దోవ పట్టించే విధంగా కాకుండా అడిగిన ప్రశ్నకు సబ్జెక్టుకు జవాబు చెప్పినప్పుడు ఇటువంటి సమస్యలు రావు. మా మటుకు తప్పనిసరిగా సహకరిస్తాము. మేము అనేక విధాలుగా సహకరిస్తున్నాము. అదే విధంగా సహకరిస్తాము.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- అధ్యక్షా, ఈ రోజు జరిగిన చర్చ మాత్రము ----

MR. SPEAKER; This issue is closed.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- ఆ ఇష్యూలోకి పోవడం లేదు. ఆ చర్చ మాత్రం అసంబద్ధంగా కొంత సమయం తీసుకుంది కానీ ఏదైతే ప్రభుత్వ పరంగా ఈ రోజు చర్చను క్లోజ్ చేస్తూ ఏదైతే తీర్మానం ప్రవేశ పెట్టారో అది మంచి సంప్రదాయం కాదు. మీ మీద మాకు విశ్వాసం లేకపోతే మీరు మాకు డైరెక్షన్ ఇచ్చి కూర్చోమని చెప్పే అధికారం మీకు ఉంది. తీర్మానం ప్రవేశ పెట్టవలసిన అవసరం ఏమిటి? కొత్త సంప్రదాయాన్ని ఎందుకు చేస్తున్నారు? మీరు చెబితే సభ కంట్రోలు లేకపోతే ఆ రకంగా తీర్మానం పెట్టినా అర్థం ఉంది. కానీ ప్రభుత్వ పరంగా ఆ రకంగా చేయడం అన్నది మంచి సంప్రదాయం కాదు. ఆ రకంగా చేయడం మంచి విధానం కాదు. ప్రభుత్వం కనీసం ఎవరితో ఆలోచన చేయకుండా తీర్మానం ప్రవేశ పెట్టడం మంచిది కాదు. క్వశ్చన్ అవర్ క్వశ్చన్ అవర్‌లా జరగాలి. అందరికీ అవకాశం రావాలి. దీనిలో రెండో అభిప్రాయం లేదు. కానీ ఆ రకంగా రెండు దిక్కులా జరిగింది. ముఖ్యమంత్రి గారు కూడా ---

MR.SPEAKER: Let us not get into that subject again and again. మళ్లీ రిపిటిషన్ అవుతుంది. అది ఆల్‌రెడీ క్లోజ్ అయింది.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- అధ్యక్షా, ఒక్క విషయం దయచేసి మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ప్రతి క్షణం కూడా ఏ సభ్యులు విషయాలు లేవనెత్తినా దానికి సంబంధించిన సమాచారం బాధ్యతతో చెప్పడమే కాకుండా తద్వారా ప్రభుత్వ విధానాలు కూడా ఈ సభకు, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజానీకానికి చెప్పడానికి ప్రతి క్షణాన్ని ఉపయోగించుకోవాలని మా ప్రయత్నం. మేము ఎంత సిన్సియర్‌గా ఉన్నాము ఈ హౌస్‌లో అని చెప్పడానికీ ఈ రాష్ట్ర అసెంబ్లీ పుట్టినప్పటి నుంచీ - నేను ఎవరినీ కించపరచడం లేదు. వారి మీద గౌరవంతో మాట్లాడతాము. For the first time including సాయంకాల సమావేశాలలో కూడా బిల్స్‌లో కూడా ముఖ్యమంత్రి గారు ఒక్క క్షణం కూడా బయటకు పోకుండా ఇక్కడ కూర్చుని సభను నడుపుతున్నారంటే that shows our sincerity and our commitment.

(అంతరాయం)

నేను ముందే చెప్పాను. భుజాలు ఎవరూ తడుముకోవద్దని చెబుతున్నాను. ఇది మాకు ఉన్న కమిట్‌మెంట్.

శ్రీ ఇ. దయాకర రావు:- మీ ఎమ్.ఎల్.ఏల కొరకు ఇక్కడ కూర్చుంటున్నారు. సభ కోసం కాదు.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- ప్రశ్నలు వేసినప్పుడు, సమాధానాలు ఇచ్చేటప్పుడు రెండు పక్కలా సంయమనం ఉండాలి. కొత్త సభ్యులకు రూల్స్ తెలియకపోయినా, లేకపోతే అనుభవం లేకుండా మరో రకంగా ప్రవర్తిస్తే అర్థం ఉంది. ఈ రోజు రెండు, మూడు, నాలుగు టర్మ్స్ నుంచి ఉన్న వారు కూడా ఉన్నారు. క్వశ్చన్ అవర్‌లో చర్చలు పెడితే ఎట్లా జరుగుతుంది. 9.15 గంటలకు మొదలైతే 1.30 గంటలు జరిగితే ఎట్లా సాధ్యం అవుతుంది?

శ్రీ ఇ. దయాకర రావు:- ఇంత ఉపోద్ఘాతం అవసరమా సర్.

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- ప్రతి సభ్యునికి చాలా బాధ్యత ఉండవలసిందే. ప్రతి రోజు క్వశ్చన్ అవర్ పోతున్నది. ప్రతి రోజు కూడా 7, 8 వాయిదా తీర్మానాలు ఇస్తున్నారు. వాయిదా తీర్మానాలు వారు ఇచ్చేదానికి కూడా ఒక పద్ధతి కావాలి. మేము కూడా వాయిదా తీర్మానాలు ఇచ్చాము. మేము కూడా అపోజిషన్‌లో ఉన్నాము. మేము అపోజిషన్‌లో ఉన్నప్పుడు ఆరోజు ఉన్న అజెండాలోని అంశాలు అన్నీ వచ్చేవి. దానికి కారణం ప్రతిపక్ష పార్టీలు సహకరించేవారం.

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- My suggestion is మీరు గౌరవ స్పీకర్‌గారు ఏదైతే ఆదేశాలు ఇస్తారో ఆ ఆదేశాలను మేము ఇక్కడ నుంచి గౌరవించినప్పుడే ఈ సభ జరుగుతుంది.

(అంతరాయం)

MR.SPEAKER: Now First of all, we have to complete the Question Hour. I will call all the Floor Leaders in my chambers and I will decide. As the Speaker of this House, I have been trying to accommodate maximum number of Members to participate in all the debates. I have to oblige the majority opinion. Unless you all cooperate with the Chair, it will be very difficult to complete the agenda. అందరి సజెషన్స్ వచ్చాయి. ఈ సజెషన్స్‌లో ప్రధాన ఆందోళన question hour should be completed అని అందరూ ఇక్కడ వ్యక్తం చేసిన ఆవేదన. ప్రతి ప్రశ్నకు ఇంత సమయం అనే విధంగా కేటాయించి ఇప్పుడు మీరు సజెస్ట్ చేసినవి I will definitely look into them. నిన్న మిగిలిపోయిన బిసి వెల్ఫేర్ పై చర్చ గురించి మాట్లాడడానికి I request దేముడు గారు.

## లఘు చర్చ

## వెనుకబడిన తరగతులు మరియు గ్రామీణ చేతివృత్తుల వారి సంక్షేమం గురించి

**(కొనసాగింపు)(మూడవ రోజు)**

శ్రీ జి. దేముడు (చింతపల్లి):- అధ్యక్షా, గత బడ్జెటు సమావేశాలలో ఎస్.సి., ఎస్‌టి, బిసి వెల్ఫేర్ మీద మాట్లాడడానికి అవకాశం రాకుండా పోయింది. ఇప్పుడైనా అవకాశం వచ్చినందుకు తమకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సభలో అటు ప్రతిపక్షం కానీ, ఇటు ప్రధాన పక్షం కానీ ఏ పార్టీ అయినా సరే మాట్లాడితే బి.సిలకు అన్యాయం జరిగింది, అన్యాయం జరిగింది అంటున్నారు. అసలు ఎందుకు అన్యాయం జరిగింది? ఎవరు కారకులు అన్నది అందరూ ఆలోచించాలి. ప్రధానంగా ఈ బిసి వెల్ఫేర్ కానీ ఎస్.సి., ఎస్.టి., మైనారిటీస్ వెల్ఫేర్ కోసం కమిటీలు ఉన్నాయి. కమిషన్స్ ఉన్నాయి. ఇవన్నీ ఉండి కూడా వీరు ఎందుకు అభివృద్ధి కాలేదు? ఎవరు రూలింగ్ చేస్తున్నారో వారు ప్రధానంగా ఆలోచించవలసిన అవసరం ఉందని ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను.

బిసిలకు సంబంధించి మనం మన రాష్ట్ర జనాభాలో ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారం 52 శాతం ఉంది. 93 ఉపకులాలు ఉన్నాయి. వీరందరూ వివిధ వృత్తి పనులు చేసుకుంటు జీవిస్తున్నారు. మనం వీరికి ఇచ్చే రిజర్వేషన్ 25 శాతం ఉంది. తమిళనాడు 49 శాతం ఇస్తున్నది. కర్నాటక 50 శాతం ఇస్తున్నారు. వీరందరూ వెనుకబడడానికి కారణం ఏమిటి? ఎప్పటి నుంచో బిసిల కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా ఎందుకు వెనుకబడ్డారు? విద్యకు సంబంధించి అందరూ వృత్తి విద్యలలో ఉన్నారు కనుక పూర్వం ఎక్కువ మంది ఈ చదువుకు పంపించేవారు కాదు. మత్స్యకారులు తన కొడుకును అదే వృత్తిని నేర్చుకోవడానికి తన వెంట తీసుకువెళతాడు. గొర్రెల కాపరి తన కొడుకుకు తన వృత్తిని నేర్పడానికి తన

వెంట తీసుకుపోతాడు. చేనేత కార్మికుడు తన వృత్తిని నేర్పడానికి తనకొడుకును తన వెంట ఉంచుకుంటాడు. ఈ విధంగా ఎక్కువ మంది వారివారి వృత్తులు నేర్చుకోవడానికి చేతివృత్తులు చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు తప్ప ఎడ్యుకేషన్‌కు అంత ప్రయత్నం చేయలేదు.
మ.12.00

అయితే ఇప్పుడు అందరికీ విద్యను, నిర్బంధ ప్రాథమిక విద్యను కల్పించాలని చెప్పి ప్రభుత్వం పథకాలు ప్రవేశపెట్టడం వల్ల బి.సి.ల్లోని అన్ని వర్గాల కుటుంబాల వారు తమ తమ పిల్లల్ని ఏదో విధంగా చదివించాలనే ఉద్దేశ్యంతో బళ్లకు పంపిస్తున్నారు. ఒకప్పుడు అయితే ఆడపిల్లలను బడికి పంపించాలంటే అయిదోవ తరగతి వరకు చదివించి, తరువాత ఇళ్ల వద్దనే ఉంచేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అందర్నీ బడికి పంపిస్తున్నారు. అటువంటి తరుణంలో బి.సి.లకు మరిన్ని పాఠశాలల్ని, కళాశాలల్ని ఏర్పాటు చేయాలి. ఇప్పుడు లేవని నేను అనడం లేదు. బి.సి. హాస్టళ్లు, ఎపిఆర్ఇఎస్ స్కూల్స్ ఉన్నాయి. అయితే గతంలో కన్నా ఇప్పుడు బి.సి. విద్యార్థులు ఎక్కువ మంది చదువుకోవడానికి ముందుకు వస్తున్నారు. రాష్ట్ర జనాభాలో బి.సి.లు 50 శాతం ఉన్నారు. కాబట్టి ఇప్పుడు ఉన్న పాఠశాలలు సరిపోవు. దాని వల్ల చాల ఇబ్బందులు వస్తున్నాయి. కొంత మందిని జాయిన్ చేసుకోలేక ఇంటి దగ్గరే ఉంచేసుకుంటున్నారు.

ఇక రెండవ సమస్య ఫీజులు, స్కాలర్‌షిప్పుల సమస్య. ఈ రెండు సమస్యలు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏర్పడ్డవి కాదు. గత పది సంవత్సరాల నుండి ఉన్నాయి. గతంలో తక్కువగా బి.సి. విద్యార్థులుండే వారు. ఇప్పుడు వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. దాని వల్ల సమస్యలు వస్తున్నాయి. ఇప్పటికీ కొంత మంది విద్యార్థులకు మూడు, నాలుగు సంవత్సరాలుగా స్కాలర్‌షిప్పులు ఇవ్వలేదు. దాంతో తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఇంటి దగ్గరే ఉంచుకుంటున్నారు. ఈ సమస్య హైస్కూల్ విద్యార్థులకు ఉంది, జూనియర్ కాలేజీ విద్యార్థులకు ఉంది, డిగ్రీ కాలేజీ విద్యార్థులకు ఉంది. ఎక్కడ చూసినా స్కాలర్‌షిప్పుల సమస్య చాలా ఎక్కువగా ఉంది. మన ప్రభుత్వం ఎంతెంత స్కాలర్‌షిప్పులు ఇచ్చింది ఒక నోటు ఇచ్చారు. 2004-05 వ విద్యా సంవత్సరంలో ఫ్రెష్ స్టూడెంట్స్‌తో కలుపుకుని రూ. 80 కోట్లు మాత్రమే విడుదల చేశారు. అయితే అదే సంవత్సరంలో 2,32,140 అప్లికేషన్స్ వచ్చాయి. వీరికి కేవలం రూ. 47.71 కోట్లు మాత్రమే వచ్చింది. ఇంకా సగం మందికి స్కాలర్‌షిప్పులు ఇవ్వలేదు. మీరు ఇచ్చిన నోటు ప్రకారం లక్షా 55 వేల మందికి స్కాలర్‌షిప్పులు ఇవ్వలేదు. ఇంకా రూ. 140 కోట్లు రిలీజ్ చేసినట్లయితేనే టోటల్‌గా మనం అందరికీ ఇవ్వగల్గుతామని అధికారులు చెప్పిన దాన్ని బట్టి తెలుస్తోంది. ఒకవైపు ప్రభుత్వం అందరినీ చదివించాలని చెప్పి ''చదువుల పండుగ'' కార్యక్రమాన్ని అమలుచేస్తున్నారు. కాని బి.సి. కుటుంబాల్లో ఉన్న ఆర్థికపరమైన ఇబ్బందుల వల్ల Come to School, back to Home అనే నినాదాన్ని, Come to Home, back to School మాదిరిగా చేసేశారు. ఆ విధంగా ఆర్థికంగా వెనుకబడిన వాళ్లే కాకుండా, మధ్య తరగతి బి.సి. కుటుంబాల వారు కూడా తమ పిల్లలకు ఉన్నత విద్య చెప్పించుకోలేక, ఇంటి దగ్గరే ఉంచేయడం, స్వంత పనులకు ఉపయోగించుకుంటున్నారు. రాష్ట్రంలో బి.సి.ల జనాభాను దృష్టిలో పెట్టుకుని, వాస్తవంగా బి.సి. విద్యార్థులు ఎంత మంది ఉన్నారు, ఎంత మంది పాఠశాలల్లో జాయిన్ అయ్యారు, వారికి ఎంత మొత్తంలో స్కాలర్‌షిప్పుల మొత్తాన్ని రిలీజ్ చేయాలి, ఎంత డబ్బు ఇస్తే సరిపోతుందనే విషయాల్ని పరిశీలించి, దానికి తగ్గట్లుగా బడ్జెట్ రిలీజ్ చేస్తే, అందరూ చదువుకోవడానికి అవకాశం ఉంటుంది.

మే 14వ తేదీ ''పునరంకితం'' రోజున ముఖ్యమంత్రిగారు బి.సి.ల అభ్యున్నతి కోసం, రాజీవ్ అభ్యుదయ పథకం ప్రకటించారు. ప్రకటన అయితే చేశారు కాని ఇప్పుడు ఆ పథకం ఏ దశలో ఉందో ఎవరికీ తెలియదు. బి.సి.లో 93 కులాల వారు ఉన్నారు. వారిలో అత్యధికులు చేతివృత్తులు చేసుకుని జీవించే వారు. వారు ఒక్కొక్క రకమైన సమస్యతో బాధపడుతున్నారు. ప్రపంచీకరణ, ప్రయివేటీకరణ, సరళీకృత ఆర్థిక విధానాల పేరుతో ఈరోజు రాష్ట్రంలో, దేశంలో చేతి వృత్తుల మీద ఆధారపడిన వారి పరిస్థితి ఏ విధంగా ఉందో మనమందరం చూస్తున్నాము. ఇప్పటి ప్రధాన ప్రతిపక్షనాయకుడు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న

సమయంలో ఈ ప్రపంచీకరణ, ప్రయివేటీకరణ, సరళీకృత ఆర్థిక విధానాల పేరుతో ఏ విధంగా ముందుకు పోయారో మనందరికీ తెలుసు. అప్పుడు ఏ విధానం లేదు. ప్రతిదీ టూరిజం అని చెప్పేవారు. అయితే దానివల్ల చేతివృత్తుల వారి పరిస్థితి ఏ విధంగా తయారయిందో మనమంతా కళ్లారా చూస్తున్నాము. ఈనాడు చేనేత కార్మికుల పరిస్థితి చాలా దీనంగా తయారయింది. గౌ.ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారు గతంలో ప్రతిపక్షనాయకులుగా ఉన్నప్పుడు పాదయాత్రలు చేసిన సందర్భంగా చేనేత కార్మికులకు హామీలు ఇచ్చారు. వారిని ఆదుకొంటామని, చేతి నిండా పని కల్పిస్తామని, చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇస్తామని హామీ ఇచ్చారు. చేనేత కార్మికుల దుస్థితి గురించి నా ముందు మాట్లాడిన పెద్దలు కూడా చెప్పారు. ఈనాడు చాలా మంది చేతి వృత్తుల వారు వారి వారి వృత్తులను వదిలిపెట్టి, కూలీ వంటి వేరే పనులు చేసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాలకు కూడా పోయి వేరే పనులు చేసుకుంటున్నారు. గతంలో మా పార్టీ తరఫున, సంఘాల తరఫున కొన్ని డిమాండ్లతో ప్రభుత్వానికి చేనేత కార్మికులకు సంబంధించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. రాష్ట్ర బడ్జెట్‌లో చేనేత పరిశ్రమ రక్షణ కొరకు రూ.250 కోట్లు కేటాయించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం చేనేత పరిశ్రమకు చెందిన 11 రకాల వస్త్రాలను రిజర్వు చేయాలని, చేనేత వస్త్రాల తయారీని వెంటనే ప్రారంభించాలని, చేనేత కార్మికులకు చేతి నిండా పని కల్పించాలని, సహకార, సహకారేతర రంగాల్లో పేరుకొనిపోయిన చేనేత వస్త్రాల నిల్వలను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకోవాలని, 50 సంవత్సరాల పైబడిన చేనేత వృద్ధ కార్మికులకు నెలకు రూ.250 చొప్పున పెన్షన్ ఇవ్వాలని, ఇళ్లు లేని వారికి ఇళ్లు కట్టించి ఇవ్వాలని మొదలైన డిమాండ్లతో వినతిపత్రాలు ఇచ్చారు.

ఇక గీత కార్మికుల విషయానికి వస్తే, వారికి కూడా ప్రతిపక్షనాయకుడి హోదాలో పాదయాత్రల సందర్భంగా ఇప్పటి ముఖ్యమంత్రి అనేక హామీలిచ్చారు. గీత కార్మికులను అన్ని రకాలుగా ఆదుకుంటామని, రాయితీలు ఇస్తామని చెప్పారు. చెట్లు గీసుకోవడానికి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. అయితే ఇప్పుడేమి చేశారు? 767 జి.ఓ.ను తీసుకుని వచ్చారు. దాని వల్ల హైదరాబాద్ సిటీలోనే కాకుండా, అటు నల్గొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, అనంతపురం, కరీంనగర్ జిల్లాల్లోని గీత కార్మికులు రోడ్డున పడ్డారు. గీత కార్మికులకు సంబంధించి ఒక ప్రక్క కల్లు దుకాణాలు అంత దూరం ఉండాలి, ఇంత దూరం ఉండాలని నిబంధనలు పెట్టి గీత కార్మికులను వేధిస్తున్నారు. మరో ప్రక్క బడి ముందు ఒకటి, బడి వెనకాల ఒకటి, గుడి ముందు ఒకటి, గుడి వెనకాల ఒకటి ఇష్టం వచ్చినట్లుగా వైన్ దుకాణాలకు ప్రభుత్వం లైసెన్సులు మంజూరు చేసి, తెరిపిస్తోంది. అసలు ఆ విధంగా రాష్ట్రంలో ఎన్ని వైన్ షాపులున్నాయి, ఎన్ని బెల్టు షాపులు ఉన్నాయి, అని ఎక్కడెక్కడ ఉన్నాయో చూసుకోవలసిన బాధ్యత ఈనాడు ప్రభుత్వం మీద ఉంది. కల్లు గీత కార్మికుల దగ్గరకు వచ్చేసరికి ఇటువంటి నిబంధనలు పెట్టడం వల్ల ఈనాడు దాదాపుగా వేయి కల్లు దుకాణాలు మూతపడ్డాయి.

మ.12.10

వీటితో బాటు చాలామంది రోడ్డున పడ్డారు. ఈ వృత్తి చేసుకోలేక, ఇంకో వృత్తికి వెళ్లలేకపోతున్నారు.

అలాగే మత్స్యకారుల పరిస్థితి ఏమిటి? మొన్న సునామీ వచ్చింది. తర్వాత వీళ్ల బ్రతుకులు సునామీ అయిపోయాయి. వీళ్లకున్న చిన్న చిన్న బోట్లు పాడైపోయాయి. ప్రభుత్వం ఆదుకోలేదని అనడం లేదు. విశాఖపట్నం వంటి చోట్ల పరిశ్రమలు రావాలి. రావద్దనడం లేదు. నిరుద్యోగ సమస్య పోవాలంటే పరిశ్రమలు రావాలి. కాని వాటిని వేరే చోటుకు తరలిస్తున్నారు. సముద్రం మీద ఆధారపడి, చిన్న చిన్న బోట్లు ఉన్న వారు వేరే చోటుకు తరలిస్తే వీళ్లు ఎలా జీవిస్తారు?

అధ్యక్షా, నీళ్లే కాదు. బీడీ కార్మికుల పరిస్థితి ఏమిటి? వీళ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. సుమారు 7 లక్షల వరకూ ఉన్నారని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. వీరి పరిస్థితి కూడా ప్రస్తుతం ఎలా ఉందో మనకు తెలుసు. వీరికి కూడా సరిపడా పని లేక చాలా ఇబ్బందులు పడి, ఈ పని మానుకుని వేరే పనులకు పోతున్నారు. కొన్ని చోట్ల పనులు దొరకక చాలా ఇబ్బందులు పడి వీధిన పడి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆత్మహత్యలు చేసుకున్న వారికి ఎక్స్‌గ్రేషియా ఇస్తామంటున్నారు, కాని సకాలంలో వారికి అందేట్లు చేయడం లేదు. రైతాంగం ఏ విధంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారో చేతి వృత్తుల వారు కూడా అలా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

ఋణ సదుపాయాలకు వచ్చేసరికి ఏ విధంగా ఉంది? బి.సి.లకు సంబంధించి బి.సి. కార్పొరేషనులో డబ్బులు ఉన్నాయా? ఆలోచించాలి. ఎవరైనా లోన్‌కు వెడితే గొర్రెలు, బర్రెలు చనిపోయాయని, సంబంధిత శాఖ వారిని అడిగితే డబ్బులు ఉన్నాయో లేవో నిజం చెప్పడం లేదు. కొంతమంది నిజం చెబుతున్నారు. కొంతమంది చెప్పడం లేదు. లోన్ సదుపాయం పొందడానికి ఇంతవరకూ ఈ ప్రభుత్వం వచ్చేక నాకు తెలిసినంత వరకూ పేదవాడికి ఎక్కడా ఇచ్చినట్లు కనపడటం లేదు. లోన్సు డబ్బు ఉన్నవారికి, పై నుంచి కింది వరకూ రికమెండేషను ఉన్న వారికి వస్తోంది తప్ప, పేదవాడికి అందడం లేదు. బ్యాంకుకు వెడితే ఉద్యోగస్థుల నుంచి గాని, ఆస్తి గానీ హామీ తెచ్చుకోండి, ఇస్తాము అంటున్నారు. వారేం హామీ ఇవ్వగలరు? అటువంటి హామీ ఇవ్వగలిగితే ఆయన బ్యాంకుకు ఎందుకు వెడతాడు? ఈ విధంగా ఋణాలు కూడా పేదవాడికి దక్కకుండా పోతున్నాయి.

ఒక్కొక్క వృత్తిలో పని చేసుకుంటున్నారు. కొందరు సంచార జీవనులుగా పని చేస్తున్నారు. వారికి ఇళ్లు లేవు. ఎక్కడైనా సెటిల్ అవుదామంటే ఇళ్లు లేవు వారికి. బి.సి.లకు సంబంధించి ఇళ్లు అంటే, బిసిలలో చేనేత కార్మికులు, గీత కార్మికులు, మత్స్యకార్మికులు ఎవరైనా వస్తారు. వారికి అరకొరగా ఇస్తున్నారు. నా నియోజకవర్గంలో సగం ఏజెన్సీ, సగం ప్లెయిన్ ఏరియా. ప్లెయిన్‌లో బిసిలు ఎక్కువ. తర్వాత ఎస్‌సిలు, తర్వాత ఎస్‌టిలు. అక్కడ వంద ఇళ్లు ఇస్తే సగం మంది బిసిలు ఉంటే, అనేక వృత్తుల వారు అనగా 93 కులాల వారు చాలామంది ఉంటే, వారికి ఏ విధంగా న్యాయం జరుగుతుంది? అందువల్ల ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి గారిని కోరాను. ఇలాంటి సమస్య ఉన్న చోట ప్రత్యేకంగా ఇళ్లు ఇవ్వండి. అది ఏ కోటా, ఎవరు ఇచ్చారన్నది అనవసరం. సమస్య పరిష్కారం కావాలి.

ఇక నిరుద్యోగం సమస్య. బ్యాక్‌లాగ్ పోస్టులు ఎన్ని ఉన్నాయి? వాటిని ఫిలప్ చేయలేదు. బిసిలకు కేటాయించిన వాటిలో వేరే వారిని భర్తీ చేస్తే, ఆయా కమిటీలు వచ్చినపుడు పట్టుకుంటే తర్వాత ఫార్వార్డ్ చేస్తామని అంటున్నారు. తర్వాత అది కూడా లేదు. బిసిలలో డబ్బు ఉండి, పలుకుబడి ఉండే వారికే ఉద్యోగాలు వస్తున్నాయి. నిజమైన పేద వారికి ఉద్యోగాలు రావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటికి ఖర్చు చేయడం లేదు అనడం లేదు. బిసి,ఎస్‌సి,ఎస్‌టి లకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. కాని నిజమైన పేదవాడికి దేనికి ఎంత కేటాయించారు? ఎవడికి ఇవ్వాలో చెప్పారా? అది ఐటిడిఎ నుంచా, జిసిసి నుంచా, ఎస్‌సి కార్పొరేషను నుంచా, బిసి కార్పొరేషను నుంచా? అవి కూడా సక్రమంగా అందడం లేదు. అది చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఇన్ని కోట్ల రూపాయలు బిసి,ఎస్‌సి,ఎస్‌టిలకు కేటాయించినా వారు అభివృద్ధి కానందుకు అందరం బాధ్యత వహించాలి. పంచాయతీబోర్డు మెంబరు నుంచి పార్లమెంటు మెంబరు వరకూ నిజాయితీగా ప్రభుత్వం కేటాయించిన నిధులు పేదప్రజలకు అందించవలసిన బాధ్యత వారి మీద ఉంది. అధికారులు కూడా కింద నుంచి పై వరకూ నిజాయితీగా నిజమైన పేదవాడికి అందడం లేదని చిత్తశుద్ధితో పని చేస్తే అట్టడుగున ఉన్న వాడు బయటకు వచ్చే అవకాశం ఉంది. లేకపోతే కొన్ని వందల సంవత్సరాలకు ముందు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నట్లు ఉంటుంది. నేను మనవి చేసేది, శాసన సభ్యులకు ప్రభుత్వం ఇచ్చే పథకాలు వారికి అందేటట్లు చూడాలని, ప్రభుత్వం నిజమైన పేద వాడికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Speaker sir, the issue of Backward Classes Welfare consists three aspects. The first aspect is that the welfare of Backward Classes list presently consists of 93 castes and categorized into Groups A, B, C and D. The second aspect is about 5% reservations to the Muslim Minorities. And there is a demand for inclusion of 108 castes into the list of Backward Classes by reclassifying thirty-six castes.

Some of the Hon'ble Members who spoke prior to me have already discussed about the welfare of Backward Classes. My task has been made easy and I do not go into those details again. Regarding the second issue of 5% reservation to Muslim Minorities, the same has already been discussed. Now, I would just touch few aspects and bring some points to the notice of the Government. Before I proceed further about other aspects, I would like to quote from the manifesto of the Congress Party. There have been demands from various sections of the society in the state either for inclusion in the list of Backward Classes or for reclassifying the existing Backward Classes to cover some more castes into the list viz., Kapus, Telagas, Untharis, Balijas have been demanding for inclusion in the list of Backward Classes. The Mudhiraj people have also been demanding for reclassifying them from B.C. "D" to B.C. "A", which has been promised by the Congress Party. They await action in this regard by the Congress Government.

Further, the Congress Party manifesto also said that the work of Puttu Swamy Commission abruptly came to a halt. Thanks to the Government because the Congress Government immediately reconstituted the Backward Classes Commission and sent the recommendation of the Commission to the Central Government for inclusion of these communities in the list of Backward Classes. I want to know about what has happened to the promise made in the manifesto. The manifesto also pointed out that there have been apprehensions in the existing Backward Classes that inclusion of some more castes into the list will dilute their own reservations. Therefore, the Congress Party committed itself for increasing the percentage of reservations to Backward Classes in proportion to their population in the state. So the Congress Party should pursue the necessary Constitutional measures as in the case of Karnataka and Tamilnadu. The Congress Party has categorically assured that the proposed inclusion of new castes will not dilute the percentage of reservations for the existing categories. I want to know as to what has happened to the promise made by the Congress Party.

I would like to ask the Hon'ble Minister as to what has happened to the data collected by the Puttu Swamy Commission during nine years of its existence. The Commission has visited various districts, held hearings and also accepted some memoranda from various castes, groups for the inclusion or change of groups. The Commission has supposedly collected lot of data but the work of the Commission abruptly came to an end and it could not finalize those representations. I do not know as to why the Telugudesam Government denied further extension to the Puttu Swamy Commission to prepare and finalize its report. After abrupt closure of Commission, Justice Puttu Swamy left for

Bangalore and where has those details gone? If the details were there, I would request the Hon'ble Minister to kindly place it on the Floor of the House so that the entire House would know about those details.

The State Government has recently made reference to the Backward Classes Commission about the request of 108 castes. The Government could have done this a year ago when the Backward Classes Commission was reconstituted. A specific time frame should have been given to the Commission to submit its report. The other caste people have been eagerly waiting since eighteen months. I request that there should be a time limit for the Commission and it should submit its report within the prescribed time. Sir, according to the note furnished to us on this short discussion, the population of the existing Backward Classes is three crores out of state's population of 7.6 crores. Thus, the Backward Classes constitute 39% of the state population. The population of 108 castes is seeking the status of Backward Classes. Therefore, the Government should immediately take up a survey on the population of these 108 castes in a scientific manner so that the additional quantum of reservation could be determined. This is very important. I would not go into other details but I would just quote from page 156 of SLBC meeting. The Backward Classes like some other castes are in a pathetic state. I would say that it is a very sorry state.

About the Backward Classes, the Government has fixed an annual target for the entire state of twenty-three districts at 6715, out of which the applications sponsored are 2751 and the applications sanctioned is only 1495. Sir, the applications really grounded are just 638, which means it is just 10%. When I was discussing on the Minorities issue, I quoted from the same book that says the Minorities is 1% and the Backward Classes is 10%, Scheduled Castes 12% and the bankers are not coming forward. The Government should take action against those bankers, which are not coming forward. The matter was discussed in the review meetings but no action is taken so far against them.

Lastly, on behalf of my party I want to make it clear that we are for providing all facilities and benefits to the existing Backward Classes in a more effective manner. Without prejudice to the existing Backward Classes, the Government should provide reservations by including 108 castes in the list of Backward Classes. We also demand that the Government should take steps to ensure 5% reservations to the Muslim Minorities. The Hon'ble Chief Minister has assured that the amount on pre matric and post matric scholarships disbursed to the poor Muslim students through Minorities Welfare Department would be made on par with the Backward Classes. I would request the Chief Minister to see that the order in this regard is issued at the earliest.

Keeping the Backward Classes population in view, the Government should increase the budget allocations to the Welfare of Backward Classes. I once again demand that budgetary allocations should be increased in proportion to the Backward Classes population in the state so that justice is done to

everybody. Finally, I once again appeal to the Government to remove all the hurdles in respect of 5% reservations to the Muslim Minorities. I thank you for the opportunity given to me.

మ . 12 .20

శ్రీ జి . కిషన్ రెడ్డి ః అధ్యక్షా, ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకు సంబంధించి అదేవిధంగా చేతివృత్తులకు సంబంధించి ఆ స్కీముల వివరాలు ఇచ్చారు . గత సమావేశాలలో లబ్ధిదారుల సంఖ్య ఇచ్చారు . గత సమావేశాలలో బ్యాంకుల నుండి ఏదైతే స్కీములు మంజూరు చేశారో ఆ రోజుకు ఈ రోజుకు ఒక్క పేరు కూడా డిలేట్ కాలేదు, యాడ్ కాలేదు . అంటే ఆ రోజు నుండి ఈ రోజు వరకు బ్యాంకులకు పంపిన లిస్ట్‌ను తిరిగి రీ టైప్ చేసి సర్క్యులేట్ చేశారు . వెనుకబడిన వర్గాలు చాలా పెద్ద ఎక్స్‌పెక్టేషన్‌తో వున్నారు . తరతరాలుగా జరుగుతున్న అన్యాయం గురించి, ఉపాధిరంగంలో ఆర్థికంగా నిలదొక్కుకోవాలనీ, సమాజంలో గౌరవప్రదమైన జీవనం కొనసాగించాలని బిసిలు ఈ రోజు ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు . దానిని గుర్తించాలి . ఏ పార్టీ అధికారంలో ఉన్నా వాళ్లకు ఉన్న భావనాత్మకమైన ఆలోచనను మనం గుర్తించాలి . జీవనాధారమైన వృత్తులు, వాటిపట్ల గౌరవప్రదమైన సహాయం సమాజం నుండి ఆ వర్గాలకు అందించాల్సిన అవసరం ఉంది . వారు గౌరవప్రదమైన జీవనం కొనసాగించాలని కోరుకొంటున్నారు . చేతివృత్తులు గ్రామసీమలకు పట్టుకొమ్మలనే విషయాన్ని మనవిచేస్తున్నాను . గ్రామీణవృత్తులు కనుమరుగైతే గ్రామాలు కళావిహీనంగా అవుతాయి . అందువలన గ్రామీణ వృత్తులను పరిరక్షించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . లేకపోతే ఈ వృత్తులతో పాటు వారి జీవనోపాధి కూడా దెబ్బతింటుంది . వ్యవసాయ రంగం మీద ఆధారపడిన అనేక వృత్తులను ఈనాడు మనం పరిరక్షించాల్సిన అవసరం ఉంది . పెద్ద శాతంలో వున్న గ్రామీణ వృత్తులు, గ్రామీణ ప్రాంతాలకు పట్టుగొమ్మలుగా వున్న వీటిని పరిరక్షించి వెనుకబడిన వర్గాల యువతను ప్రోత్సహించడంతో పాటు విద్య, ఉపాధి, ఆర్థిక విషయాలలో సామాజికంగా ఉన్న వివక్షత, దోపిడీ లేని సమాజాన్ని వారికి అందించవలసిన అవసరం ఉంది . ఇప్పుడిప్పుడే ఆ వర్గాల వారు జాగృతిని పొందుతున్నారు . కేవలం కాగితాల మీద రాసుకోవడానికే పరిమితం కాకుండా , తమకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదుర్కోవాలనే ఆలోచనతో వారు సంఘటితం అవుతున్నారు కాబట్టి ఆ విషయం దృష్టిలో పెట్టుకుని వారి సౌకర్యాలు పెంచాలి . వారి సమస్యలు గత అనేక సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేస్తున్నాము . ఇప్పుడు నిర్లక్ష్యం చేస్తే సహకరించే పరిస్థితి లేదు . వారు చైతన్యం అవుతున్నారు . ఉద్యమానికి సమాయత్తం అవుతున్నారు కాబట్టి ఆ విషయం మనం గుర్తించాలి .

మ.12.30

పాలు ఉత్పత్తి చేసే గొల్లలు కాని, గొర్రెలను పెంచే కురుమలు కాని, బట్టలు నేసే పద్మశాలీలు కాని, కల్లు గీత కార్మికులైన గౌడ కులస్తులు కాని, మట్టి పని చేసే ఉప్పరులు కాని, చేపలు పట్టే మత్స్యకారులైన పల్లెకాపులు, బెస్త కులస్తులు, గంగపుత్ర కులస్తులు – ఇట్లా రకరకాలైన పేర్లతో పిలుస్తున్నాము,– మట్టి పనులు చేసే కుమ్మర్లు కాని, జుట్టు కత్తిరించే నాయీ బ్రాహ్మణులు కాని, మాంసం వ్యాపారం చేసే ఆర్య కటిక, కటిక కులస్తులు కాని .....

శ్రీ కె.పార్థసారథి (ఉయ్యూరు) ః అయ్యా వారిని గొల్లలు అనకూడదు, యాదవులు అనాలి, ఆ మేరకు జి.ఒ. కూడా వచ్చింది.

శ్రీ జి.కిషన్ రెడ్డి ః సరే, యాదవులనే అంటాను, నాకు అభ్యంతరం లేదు. కాని ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లో గొల్లలు అని వుంది కాబట్టే గొల్లలు అనే మాట్లాడుతున్నాను. జి.ఒ. వచ్చిన విషయం నాకు తెలియదు, ప్రభుత్వం కూడా సరిదిద్దు కోవాలి.

బంగారం, వెండి పని చేసే విశ్వబ్రాహ్మణులు కాని, ఇనుప వృత్తి చేసే కమ్మరి కాని, ఇత్తడి పని చేసే కంచరి కాని, కర్ర పని చేసే వడ్రంగి కాని, బట్టలు శుభ్రం చేసే రజకులు కాని, తమకున్న అనేకానేక సమస్యలతో ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రాలను అందించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ, తన మ్యానిఫెస్టోలో కాపు, బలిజ, ఒంటరి, తెలగ కులాలను బి.సి.లలో చేర్చడం, ముదిరాజ్ కులస్తులను బిసి-డి నుంచి బిసి-ఎ కు మార్చడం, వడ్డెర, రజక కులస్తులను ఎస్.సి.లలో చేర్చడం, గండ కమ్మరి కులస్తులను ఎస్.టి.లలో చేర్చడం వంటి అంశాలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత సానుకూలంగా పరిశీలించడం జరుగుతుందని ప్రకటించింది. అట్లాగే, నీరట, రజక, కమ్మరి, గౌడ తదితర బిసి కులస్తుల జీవనోపాధి కోసం గ్రామ చెరువులపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు కాబట్టి వారికి ప్రభుత్వ సహాయం అందించడం జరుగుతుందని చెప్పడం జరిగింది.

అదే విధంగా కల్లు గీయడం అనేది గౌడ కులస్తులకు ప్రధానమైన వృత్తి. ఆ వృత్తిదారులు తమ సమస్యలను గురించి ప్రభుత్వం దృష్టికి అనేకసార్లు అసెంబ్లీలో తీసుకురావడం జరిగింది. అనేక రకాలుగా వారి యొక్క సమస్యలను కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. జి.ఒ. 716 ద్వారా ప్రభుత్వం గౌడ కులస్తులకు సంబంధించిన గీత వృత్తి పనిపై కొన్ని ఆంక్షలను విధించడం జరిగింది. 50 కిలో మీటర్ల పరిధిలో వుండే పట్టణాలలో ఎటువంటి సొసైటీలు వుండకూడదు, చెట్లను గీయకూడదు, ఆ వ్యాపారం చేయ కూడదని ప్రభుత్వం నిషేధం విధించడం జరిగింది. దాని కారణంగా గీత కార్మికులు అనేక విధాలుగా ఆందోళనకు గురవుతున్నారు కాబట్టి ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా, పట్టింపులకు పోకుండా, సానుకూలంగా ఆలోచన చేయాలని కోరుతున్నాను.

చేతి వృత్తులకు సంబంధించిన వ్యవస్థ, గ్రామీణ వ్యవస్థలో ఒక రిపబ్లిక్‌గా వుండాలని, ఏ వృత్తికి సంబంధించిన వారు ఆ వృత్తులలో జీవనం సాగించాలని పెద్దలు నిర్ణయించినటువంటి దానిని నిర్లక్ష్యం చేసి, అశ్రద్ధ చేయకూడదని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నిజంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో బి.సి. వర్గాల వారిని ఉద్ధరించదలచుకుంటే, వారికి ప్రధానంగా విద్యను అందించాలి. విద్యను వారికి అందుబాటులో పెట్టాలి. అప్పుడే వారి జీవనోపాధి మెరుగుపడుతుంది. విద్యా రంగంలో ఇటీవలి కాలంలో వచ్చిన మార్పుల కారణంగా, విద్య పూర్తిగా ప్రైవేటైజ్ అయిపోతున్న కారణంగా వెనుకబడిన వర్గాల వారు మిగతా వర్గాల వారితో పోటీకి వచ్చే అవకాశమే లేదు. కాబట్టి ప్రభుత్వం ఆ విషయంపై దృష్టిని కేంద్రీకరించాలని తమరి ద్వారా కోరుతున్నాను. విద్య అందరికి అందుబాటులో లేకుండా పోయింది. ఇటీవలి కాలంలో ప్రభుత్వం జిఒ 32 ద్వారా ఆశ్రమ పాఠశాలలను రద్దు చేస్తున్నట్లుగా ప్రకటించింది. ఆ విధంగా వారికి నష్టం జరుగుతోంది.

సుప్రీం కోర్టు ఇటీవలి కాలంలో ఒక తీర్పునిచ్చింది. ప్రైవేటు, అన్‌ఎయిడెడ్, మైనారిటీ విద్యా సంస్థలలో రిజర్వేషన్స్‌ను కొట్టివేస్తూ సుప్రీం కోర్టు ఒక తీర్పునిచ్చింది. ఆ విషయంలో రాష్ట్రంలో కాని, దేశంలో కాని వున్న బి.సి. వర్గాలలో కాని, సామాజికంగా అణగారిన వర్గాల వారు కాని పూర్తిగా నష్టపోతున్నారు. వారు చాలా ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని గురించి కూలంకషంగా ఆలోచించి, అవసరమైతే రాజ్యాంగ సవరణ చేసి ముందుకు వెళ్లాల్సిన అవసరం వుంది.

ఇంకొక విచారకరమైన విషయం ఏమిటంటే, ఈ రాష్ట్రంలో అసలు బి.సి. కార్పొరేషన్ అనేది వుందా అనే అనుమానం కలుగుతోంది. ఎందుకంటే, హైదరాబాదు నగరంలో 12 నియోజక వర్గాలున్నాయి. నేను ఒక కాన్‌స్టిట్యుయెన్సీలో వుంటాను. ఒక్క స్కీమంటే ఒక్క స్కీమ్ బి.సి. కార్పొరేషన్ ద్వారా బి.సి.లకు ఇవ్వలేదు. బి.సి. కార్పొరేషన్ వారు కల్లు, గీత పనివారికి కొంత మందికి లోన్స్ ఇవ్వడం జరిగింది. కాని మిగతా వృత్తుల వారికి, వారి జీవనోపాధి కోసం ఏ స్కీమ్ కూడా ఇవ్వలేదు. నేను ఈ ప్రభుత్వాన్ని ఛాలెంజ్ చేస్తున్నాను. హైదరాబాదులో బి.సి. కార్పొరేషన్ ద్వారా బి.సి.ల సంక్షేమానికి 2004-05, 2005-06 సంవత్సరాలలో ఒక్కటంటే ఒక్క స్కీమ్‌నైనా మంజూరు చేసారా ? ఆ విషయం చెప్పాలని కోరుతున్నాను.

అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా బి.సి. కార్పొరేషన్ ద్వారా 6,715 మందికి సహాయం అందించాలని లక్ష్యంగా పెట్టుకుంటే, అందులో ఆఖరికి గ్రౌండ్ అయినవి కేవలం 638 మాత్రమే. అంటే కేవలం 10 శాతం మాత్రమే గ్రౌండ్ అయ్యాయి. అట్లాగే బి.సి. భవన్ కడతామని చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం వున్నపుడు దానికి శంకుస్థాపన చేసారు, డబ్బులను కూడా శాంక్షన్ చేసారు. కాని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పనులు ఆగిపోయాయి. కేసు కోర్టులోవుంది. ఇక్కడ నుంచి మన అడ్వొకేటు కోర్టుకు వెళ్లడు. మన అడ్వొకేటు కోర్టుకు వెళ్లి స్టేను తొలగించవలసిన అవసరం వుంది. బి.సి.లకు భవనాన్ని కట్టవలసిన అవసరం వుంది. ఇప్పటికే రు.80 లక్షల నుంచి రు.కోటి వరకూ ఖర్చు చేయడం జరిగింది.

అట్లాగే, విశ్వబ్రాహ్మణులకు సంబంధించి కాని, ఇతర కార్మికులకు సంబంధించి కాని ప్రభుత్వం ఎటువంటి రాయితీలనూ కల్పించడం లేదు. ఎలక్ట్రిసిటీ ద్వారా చేసుకొనే కొన్ని వృత్తులున్నాయి. రైతులకు మనం ఉచిత విద్యుత్‌ను ఇస్తున్నాము. అట్లాగే ఎలక్ట్రిసిటీపై ఆధారపడి ఉత్పత్తులను చేసే బి.సి. కులాల వారికి ఉచిత విద్యుత్‌ను ఇచ్చి, బి.సి.లను ఆదుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.సుభాష్‌చంద్ర బోస్ (రామచంద్రపురం) : అధ్యక్షా, ఈ రోజు వెనుకబడిన తరగతుల వారి సమస్యలను తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి ఈ అవకాశం ఇచ్చినందుకు గాను తమకు నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. సుమారు 94 కులాలు వున్న వెనుకబడిన జాతులలో అనేక అసమానతలు, అంతరాలు వున్నాయి. సామాజిక స్థాయిలో తేడాలు, విద్య ఉద్యోగాలలో తేడాలు వున్నాయి. రాజకీయ చైతన్యం లేదు. మరీ కొన్ని కులాలకైతే వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడానికి ఒక రాజకీయ నాయకత్వమే లేదు. కొన్ని మూఢాచారాలతో ఇంకా వున్నారంటే ఇది చాలా బాధాకరమైన విషయం.

ఈవాళ కొన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ల వలసిన సమస్యలుండగా, కొన్ని రాష్ట్ర ప్రభుత్వమే తీర్చవలసిన సమస్యలున్నాయి, వాటిని ఇక్కడ ప్రస్తావించదలచాను. కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లవలసిన సమస్యలను మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతోపాటు వాటి పరిష్కారానికి కృషి చేయవలసిందిగా కూడా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.
మ.12.40

జీ.ఓ. నెం.23 పై చర్చ జరుగుతోంది. కొన్ని పార్టీల వారు లేనిపోని అపోహలకు తావిచ్చే విధంగా మాట్లాడుతున్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు జీ.ఓ.ని జారీ చేయడం జరిగిందే తప్ప , ఏ ఒక్క కులాన్ని వెనుకబడిన కులాల జాబితా నుండి తీసివేసే పరిస్థితి లేదని ముఖ్యమంత్రి గారు చెప్పారు. సుప్రేం కోర్టు ఆదేశాల మేరకు చేసిన ఈ విషయంపై ఇంత రాద్ధాంతం చేయడం అంత ధర్మం కాదని తెలియజేస్తున్నాను. వెనుకబడిన కులాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంచుకొన్న మార్గం ఏమిటి, విధానం ఏమిటి అన్న విషయాన్ని రెవ్యూ చేసుకోవడంలో ఏమాత్రం తప్పు లేదని తెలియజేస్తున్నాను. అపోహలు రేకెత్తించవద్దని నేను అన్ని పక్షాల వారిని కోరుతున్నాను. సామాజికంగా,ఆర్థికంగా ఆదుకొంటున్నప్పటికీ, రాజకీయంగా కూడా చైతన్యం చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. సమాజంలోఆశించిన స్థాయిలో వారు ఎదగాలి. అంటే, రాజకీయ పరమైన రిజర్వేషన్స్ పెట్టి, చట్ట సభల్లో వారు లేనప్పుడే అనుకొన్న ప్రగతి సాధించలేరన్నది నిర్వివాదాంశం. ప్రపోర్షనేట్ రిప్రజంటేషన్అడగడం లేదు. I am requesting for adequate representation. తగినంత రిప్రజంటేషన్ కల్పించాల్సిందిగా కోరుతున్నాను. డా. బి.ఆర్.అంబేద్కర్ గారు షెడ్యూల్డ్ కులాల, తరగతుల వారి గుండెల్లో నిలిచి పోయారు. అదే మాదిరిగా బి.సి. ప్రజలకు ఈ అవకాశాలు కల్పించడానికి ఎవరైతే రాజ్యాంగం సవరించడానికి ముందుకు వస్తారో ఆ నాయకుడికి, పార్టీకి కూడా శాశ్వతమైన స్థానం ఉంటుందని తెలియజేస్తున్నాను. ఈ సభ ద్వారా అడిక్వేట్ రిప్రజంటేషన్ వారికి కల్పించే విధంగా తీర్మానం చేసి పంపిస్తే,

వెనుకబడిన ప్రజల గుండెల్లో శాశ్వతంగా వారునిలిచిపోయే అవకాశం ఉందని గౌరవ ముఖ్యమంత్రి గార్కి మనవి చేస్తున్నాను. అంతేకాదు, ఒకనాడు, విద్యా, ఉద్యోగం విషయంలోఆనాడు శ్రీ బ్రహ్మానందరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉండి రిజర్వేషన్ కల్పిస్తే, శ్రీ ఎన్.టి. రామారావు గారు స్థానిక సంస్థల్లో 25 శాతం రిజర్వేషన్ కల్పించారు. సంతోషం. 1992-93వ సంవత్సరంలో విజయభాస్కరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉండగా, ఈ రిజర్వేషన్స్ ఏ మాత్రం సరిపోవన్న ఉద్దేశ్యంతో విద్యా ఉద్యోగాలతోబాటు రాజకీయ రిజర్వేషన్స్ 34 శాతం పెంచడానికి కారణం, జిల్లా పరిషత్ ఛైర్మన్ గానూ, మండల పరిషత్ అధ్యక్షునిగాను, మండల పరిషత్ సభ్యులు, సర్పంచ్‌లుగా వెనుకబడిన నాయకులు అలంకరించారు. వెనుకబడిన తరగతుల వారు, ప్రాంతాలు ఎంతో కొంత అభివృద్ధిని సాధిస్తున్నాయి, ఆ ప్రాంతంలో కొంత అభివృద్ధి కనిపిస్తోందని సంతోషం వ్యక్తం చేస్తున్నాను.

5.7.1987న మురళీధరరావు కమీషన్ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా ఆనాటి ప్రభుత్వం కేవలం విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పిస్తే రాజకీయ రిజర్వేషన్ ప్రక్కన పెట్టారంటే అది ఏపార్టీ ప్రేమో అర్థం చేసుకోండి. హైకోర్టుకి వెళితే, హై కోర్టు కొట్టివేస్తే కనీసం సుప్రీం కోర్టుకి కూడా వెళ్ల లేదు. ముస్లీమ్ రిజర్వేషన్స్‌ని రద్దు చేస్తూ, హై కోర్టు ఆ రిజర్వేషన్స్‌ని కొట్టివేస్తే, ఈనాడు మన ముఖ్యమంత్రి గారు స్పెషల్ లీవ్ పిటీషన్ సుప్రీం కోర్టులో వేసి ఫైట్ చేయడానికి, భారతదేశంలోనే ప్రఖ్యాతి చెందిన న్యాయవాది 'శ్రీ నారిమన్'ని నియమించిన విషయం మరపురానిదని తెలియజేస్తున్నాను. ఇది ఆయన పనితీరుకు, చిత్తశుద్ధికి ప్రబల నిదర్శనంగా తెలియజేస్తున్నాను. ఏదో కంటి తుడుపు చర్యగా జి.ఓ. జారీ చేశాము, అయిపోయిందన్న విధంగా చేయరాదని తెలియజేస్తున్నాను.

కేంద్రం ప్రభుత్వం క్రిమిలేయర్ విధానాన్ని ప్రవేశపెట్టింది. బిసి రిజర్వేషన్స్ అన్నింటిపైన ఫైనాన్షియల్ సీలింగ్ విధించాలనే ఆలోచనతో ఉంది. దీని వల్ల వెనుకబడిన వర్గాల ప్రజలు, నాయకులంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిని సమీక్షించాల్సిన అవసరం ఉంది. రిజర్వేషన్స్ అనేది It is a debatable point. Reservations were made on the professions and financial backwardness and social backwardness but not their financial position. వారి ఆర్థిక స్థితిగతులు చూసి, సామాజిక స్థితి చూసి రిజర్వేషన్ చేశారు. వెనుకబడిన తనాన్ని చూసి రిజర్వేషన్ చేశారు. వారి వృత్తిని బట్టి రిజర్వేషన్ చేశారు. కాబట్టి ఇది డిబేటబుల్ పాయింట్. ఈ క్రిమిలేయర్‌పై తొందరపాటు నిర్ణయం తీసుకోరాదని విజ్ఞప్తి చేస్తున్నాను. రిజర్వేషన్ విధానం వచ్చిన తరువాత కొంత మంది మాత్రమే ఆర్థికంగా ప్రగతి సాధించారు. దేవేందర్ గౌడ్ గారు, రామకృష్ణుడు గారు, శ్రీనివాస్‌గారు ఏ కొద్ది మందో ఆర్థికంగా ప్రగతి సాధించారు. స్థిరపడిన వారు నామ మాత్రంగానే ఉన్నారు. వెనుకబడిన తరగతులకు చెందిన వర్గం నుండి పరిశ్రమల అధిపతులు లేరు, పత్రికాధిపతులు లేరు. సినిమా నిర్మాతలు లేరు, కానీ వారికి ఉన్న చీపెస్ట్ ఆపర్చునిటీ ఏమంటే ఉద్యోగాలు చేయడం. అది తప్ప మరొకటి లేదు. వారికి పరిశ్రమలు నడపడానికి ఆర్థిక స్థితిగతులు లేవని మనవి చేస్తున్నాను. ఇది డిబేటబుల్ పాయింట్ కాబట్టి ఈ క్రిమిలేయర్‌పై తొందరపాటు నిర్ణయం తీసుకోరాదని, వెనుకబడిన తరగతుల నాయకులతోనూ, సంఘాలతోను చర్చించి నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. The discrimination between the rich B.Cs and poor B.Cs is not healthy. ఎందుకంటే, అదే విధమైన రిజర్వేషన్స్ లిమిటేషన్స్ షెడ్యూల్డ్ కులాలు, జాతుల వారికి అమలు చేసేప్పుడు లేవు. కాబట్టి దీని విషయంలో డిబేట్ చేసి నిర్ణయం తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను. దీనిని విరమించుకోవడం మంచిదని నేను సూచిస్తున్నాను.

వెనుకబడిన తరగతుల వారి నిమిత్తం కేంద్ర ప్రభుత్వంలో మంత్రిత్వ శాఖ లేకపోవడం దురదృష్టకరం. వెనుకబడిన ప్రాంతాల ప్రజలు, పార్లమెంటు సభ్యులు అనేక పర్యాయాలు ఈ విషయమై రిప్రజంట్ చేసినా ఫలితం రాలేదు. ఇంతవరకు ఈ శాఖను ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరం. దీని విషయంలో కృషి చేయాలని కోరుతున్నాను.

సెంట్రల్ బి.సి. కమీషన్ ఉంది. దీంట్లో అన్ని రాష్ట్రాల వారికి ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల, వివిధ రంగాల వారు, వివిధ వృత్తుల వారు ఉంటే వారి వారి సమస్యలు ప్రస్తావించే అవకాశాలు ఉంటాయి. సెంట్రల్ కమీషన్ లో అన్ని రాష్ట్రాలకు ప్రాతినిధ్యం లేకపోవడం, వల్ల వారి సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి వీలుపడడం లేదు. సెంట్రల్ బి.సి. కమీషన్‌లో ఉన్న రాష్ట్రాలకు ప్రాతినిధ్యం కల్పిస్తే, వెనుకబడిన కులాల వారినే సభ్యులుగా వేయాలన్న నిబంధన ఖచ్చితంగా పాటిస్తే తప్ప ఉపయోగపడదని తెలియజేస్తున్నాను. సెంట్రల్ బి.సి. కమీషన్ పని విధానాన్ని పరిశీలిస్తే It is only for examining and recommending certain communities for inclusion and exclusion of the B.C categories. అంతవరకే అది పనిచేస్తుంది. ఒక కులాన్ని బిసి క్యాటగిరిలో చేర్చడానికి గానీ, తీసివేయడానికి గాని మాత్రమే పనిచేస్తుంది. వివిధ రాష్ట్రాలకు వెళ్లి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు బి.సి.లకు కేటాయించిన సొమ్మును సరిగా ఖర్చు చేస్తున్నాయా, లేదా అని, వారి అభివృద్ధికి ఆయా ప్రభుత్వాలు ఎంచుకొన్న మార్గాలు సరిగా ఉన్నాయా, లేవా వారి వెనకబాటుతనాన్ని రూపుమాపడానికి సరైన సలహాలు ఇవ్వడానికి కాని, ఎస్.సి. ఎస్.టి. కమీషన్‌కి ఉన్న రాజ్యాంగ చట్ట బద్ధత ఈ బి.సి. కమీషన్‌కి లేకపోవడం వల్ల అది బి.సి. ప్రజానీకానికి ఏమాత్రం ఉపయోగపడడం లేదన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అందుకని దీనికి ఎస్.సి. ఎస్.టి. కమీషన్ వలే చట్టబద్ధత కల్పించాలని కోరుతున్నాను. బిసి కులాల ఇన్‌క్లూజన్ మరియు ఎక్స్‌క్లూజన్‌కి ఉపయోగపడే ఈ బిసి కమీషన్ సుద్ధ దండగా. ఏ మాత్రం ఉపయోగ పడడం లేదు. ఏదైనా కులాన్ని చేర్చాలంటే ఒక ఆరు నెలల వ్యవధితో ఒక కమీషన్ వేస్తే సరిపోతుంది. కేవలం పూర్తిగా ఈ కమీషన్ బిసి ప్రజలకు ఉపయోగపడడం లేదు, కాబట్టి ఈ కమీషన్ యొక్క ఆపరేషన్ మెడాలిటీస్ మార్చాల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి గార్కి, విజ్ఞప్తి చేసేదేమంటే, బి.సి. కమీషన్‌ని రాజ్యాంగంలో పొందుపరిచి, రాజ్యాంగ బద్ధత కల్పించి దీని ఆపరేషన్, మెడాలిటీస్‌ని మార్చాలని కోరుతున్నాను.

మ. 12.50

చాలా మంది ఇండివిడ్యువల్‌గా ఇన్‌స్టిట్యూషన్స్‌కు, డా. బి.ఆర్. అంబేద్కర్ యునైటెడ్ నేషనల్ డైరెక్టరేట్‌కు, సెవరల్ బిసి కమిషన్స్‌కు , అదర్ ఎమినిటీస్, సోషల్ , సైన్సు ఇనిస్టిట్యూషన్సు వారు కూడా బిసి మొడాలిటీస్ మార్చమని ఎన్నో విజ్ఞప్తులు చేశారు. కానీ దాని మీద ఇంతవరకూ ఏ విధమైన, ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అది చాలా దురదృష్టం . ఈ నాడు గీత కార్మికుల సమస్యలను చాలా మంది సభ్యులు ఇక్కడ ప్రస్తావించారు కూడా. ముఖ్యమంత్రి గారు, మేము ఎక్సైజ్ పాలసీ పెట్టి టాడీ టాపర్స్ ప్రతినిధులు వచ్చినప్పుడు మేము గౌరవ ముఖ్యమంత్రి గారిని కలిసి మా సమస్యలను గూర్చి చెప్పడం జరిగింది. గతంలో ఈ గీత కార్మికుల ద్వారా ప్రభుత్వానికి రూ. 33 కోట్లు ఆదాయం వచ్చేది. దానిని ఇప్పుడు కేవలం రూ. 9 కోట్లు మాత్రమే ఇస్తున్నాము. అంటే రూ. 24 కోట్ల రాయితీని ఈ ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చింది. అందుకు చాలా సంతోషం . మా సమస్యలకు స్పందించిన ప్రభుత్వం తమకు వచ్చే రూ. 33 కోట్ల ఆదాయాన్ని రూ. 9 కోట్లకు తగ్గించుకుంది. అది చాలా సంతోషం . అయితే వారికి ఒక కోరిక ఉంది. వారి వినతి చూస్తే అది సమంజసంగానే ఉందని అనిపిస్తుంది. ఈ రాష్ట్రంలో ఒక్క గీత కార్మికుల మీద తప్ప ఏ కుల వృత్తుల వారి మీద పన్నులు లేవు. రజకులు, నేవర్సు, కుమ్మరి, కమ్మరి , మంగలి తదితర ఏ వృత్తుల వారిపైనా పన్నులు లేవు. కేవలం టాడీ ట్యాపింగ్ మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న వారి మీద మాత్రమే పన్నులు వేస్తున్నారు. దానిని కూడా తొలగించాలని ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. టాక్స్ ఫ్రీ ప్రొఫెషన్‌గా దీనిని చేయవలసిందిగా ముఖ్యమంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాము.

బయట 767 జిఓకు సంబంధించి వీరు ఆందోళన చేస్తున్నారు. వారి సమస్యలను, ఆందోళనను ముఖ్యమంత్రి గారి దృష్టికి తేవాలని ప్రయత్నిస్తున్నారు. ఇలిసిట్ లిక్కర్ తయారు చేసి అమ్మే వారిపై తగు చర్యలు తీసుకోండి. టాడీ వృత్తుల ద్వారా జీవనం గడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవద్దు. ఇలిసిట్ లిక్కర్ తయారు చేసి అమ్మే వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోండి. ఉరిశిక్ష వేయించండని మేము కోరుతున్నాము. వారి ఆవేదనను, కోరికలను మన్నించవలసిందిగా , తగు చర్యలు తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

అసెంబ్లీ సమావేశాలకు వచ్చే ముందు మా నియోజక వర్గంలో ఉన్న రెండు మూడు హ్యాండ్‌లూం వీవర్స్ కోపరేటివ్ సొసైటీలను నేను విజిట్ చేయడం జరిగింది. ఈ నాడు వారు చాలా సంతోషంగా ఉన్నారు. ఎందుకంటే ఈ రోజు వారికి లివరీ వెరైటీ అని, వారు నేసిన బట్టను ప్రభుత్వం కొనుగోలు చేయడం మూలంగా వారి పనులలో లోటు లేదు. అందువలన వారు చాలా సంతోషంగా ఉన్నారు. ఒక చిన్న కార్యక్రమం ఉంది త్రిఫ్ట్ ఫండ్ కం సేవింగ్ సెక్యూరిటీ స్కీం నుంచి అంటే ఒక వీవర్ సేవింగ్ చేసుకుంటే దానికి 8 పైసల చొప్పున మనం వారికి బహుమతి ఇస్తున్నాము. అది రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి రెండిటికీ ఈక్వల్ షేర్ ఉంటుంది.

1998 వ సంవత్సరం నుంచి రాష్ట్ర ప్రభుత్వం నుంచి, 2000 సంవత్సరం నుంచి కేంద్ర ప్రభుత్వం నుంచి ఆ బకాయిలు ఇంకా జమ చేయబడలేదు. అందరికీ తొందరగా చెల్లించే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. హ్యాండ్లూమ్ వ్యవస్థలో ప్రభుత్వం తీసుకున్న స్టాకే కాకుండా ప్రైవేటు మార్కెట్‌లో 10 శాతం ఎక్స్‌క్లూజివ్ స్టేట్ గవర్నమెంట్‌కు ఉన్నది. ఆ 10 శాతం రిబేటు ఇవ్వడం వల్ల బయట ఉత్పత్తి చేసే ప్రొడక్ట్స్ కంటే ప్రైవేటుగా ఉత్పత్తి చేసే వాటికి గవర్నమెంటు ఇదివరకు మార్కెటింగు చేసేది కాకుండా బయట చేసే ఉత్పత్తులకు కూడా రిబేటు ఇదివరకు ఇచ్చేవారు. ఆ విధంగా వీరికి కూడా ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారికి, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ఈ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి నాకు చక్కని ఈ అవకాశం నేను ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం. హనుమంతరావు (మంగళగిరి) : అధ్యక్షా, కొంచెం వివరంగా చెప్పాల్సిన పాయింట్సు ఉన్నాయి, కొంత టైము ఇవ్వండి. అధ్యక్షా, ఈ రోజు చేతి వృత్తుల వారి మీద అలాగే బి.సి.లకు సంబంధించిన చర్చ జరుగుతున్నది చాలా సంతోషం. రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలంతా కూడా ఈ నిర్ణయం కోసం ఎదురు చూసేటటువంటి పరిస్థితి ఉంది. అయితే ఈ రాష్ట్రంలో చేతి వృత్తుల వారు ఎంతో నైపుణ్యంతో పురాతన కాలం నుంచి చేతివృత్తుల పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అలాంటి వారి సంఖ్య ఈ రాష్ట్రంలో చాలా ఎక్కువగా ఉంది. అయితే రానురాను కాలానుగుణంగా మార్పులు వచ్చిన తరువాత ఈ వృత్తులన్నీ యాంత్రికతతో కొన్ని కంపెనీలు ప్రొడక్షను చేయడంతో ఈ వృత్తి గల వారి కుటుంబాలు కాల గర్భంలో కలసి పోయాయి. దాదాపు 3 వంతులు తగ్గిపోయాయి. అయినప్పటికీ కూడా ఈ రాష్ట్రంలో చేతి వృత్తుల వారు చాలా మంది జీవనం సాగిస్తున్నారు. వారికి ప్రభుత్వం సహాయం అందించడంలో ఏ రకమైన పరిస్థితులు, నిర్ణయాలు తీసుకున్నామో అవన్నీ కూడా ఎంతవరకూ అందరికి చేదోడుగా ఉంటున్నాయి. వారి పిల్లలకు చదువులకు స్కాలరుషిప్పులు ఎంతవరకూ ఉపయోగపడుతున్నాయనే ఆలోచనతో ప్రజలందరూ ఎదురుచూసే తరుణం ఇది .

ఈ రాష్ట్రంలో బిసిల పరిస్థితి గురించి నేనొక విషయాన్ని ఈ సందర్భంలో తమకు తెలియజేస్తున్నాను. ఎందుకంటే తెలుగుదేశం పార్టీ వారు , కాంగ్రెసు పార్టీ వచ్చిన తర్వాత అంటే స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎక్కువ కాలం మీరే పరిపాలన చేశారు. అలా పరిపాలన చేసిన కాలంలో మీరు ఎంతవరకూ చేయగలిగారు అన్నారు. ఈనాడు కూడా ఏమీ జరగలేదు అనే మాట అంటున్నారు. ఎందుకంటే, వాస్తవంగా విమర్శించడం కాదు. కాంగ్రెసు ప్రభుత్వం కాంగ్రెసు పార్టీ చేతి వృత్తుల వారికి గాని, బిసి వారికి గాని ఏమి చేసిందన్న విషయాలు చెప్పుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ రాష్ట్రంలో మొట్టమొదట వృత్తులన్నీ కూడా సమీక్ష చేసి, దానిలో ప్రధానమైన చేతి వృత్తి మీద దాదాపు ఆనాడైతే 5 లక్షలకు పైగా మగ్గాలు ఉండేవి. ఈనాడు రమారమి తగ్గినప్పటికీ 3 లక్షల కుటుంబాలు ఈ చేతి వృత్తి మీద ఆధారపడి ఉన్నాయి. తర్వాత నుంచి గొర్రెల పెంపకం, మేకల పెంపకందారులు అలాగే గీత కార్మికులు,చేపలు పట్టేవారు చేనేతదారులు, మట్టి త్రవ్వేవారు, కమ్మర్లు, చాకలి, అలాగే దేవాంగులు, కుమ్మరి, మంగలి, మేదరి, దర్జీ ఈ విధంగా రకరకాల వృత్తుల వారిని సమీక్షించి, చేనేత వృత్తి వారిలో ప్రధానమైన వృత్తిగా ఆనాడు

ఆలోచించి, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వారికి జీవనాధారమైన చేతి వృత్తిని మనం ప్రభుత్వపరంగా పెట్టుబడులు ఉంటే, సహకార రంగం కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

మ.1.00

అంటే సహకార రంగం ఏర్పాటు చేసి ఆ సహకార రంగంలో పెట్టుబడులు పెట్టి ప్రయిమరీ సొసైటీలు పెట్టినారు. వారికి మార్కెటింగ్ కోసం ఆప్కో ఒక దానిని ఏర్పాటు చేసి ఇంపోర్టు రంగంలో ఇంపోర్టు నూలు తెప్పించి వాళ్లకి పని కల్పించినటువంటి పరిస్థితిని నేను ఒకసారి గుర్తు చేస్తున్నాను. అ నాడు నూలు రంగంలో కాంగ్రేస్ ప్రభుత్వాలు పెట్టుబడులు పెట్టి వాళ్లకి పని కల్పించిన తరువాత నూలు మిల్లు నిర్మాణం చేసిన తరువాత నూలు మిల్లులు ద్వారా వచ్చేటటువంటి నూలు అంతా హ్యాంకో యారన్ తయారు చేసి చేనేత పరిశ్రమకు ఇచ్చినటువంటి పరిస్థితులు ఒకసారి నేను గుర్తు చేస్తున్నాను. లక్షలాది మగ్గాల ద్వారా తయారు అయిన బట్టను అమ్మకం కోసం ఒక ఆప్కో ఒక దానిని ఏర్పాటు చేసి తరువాత కాల క్రమేణ ఆప్కోకు పెట్టుబడి ఇచ్చి ప్రయిమరీ సొసైటీలలో తయారు చేసినటువంటి బట్ట అమ్మకం కోసం ఆప్కోను ఏర్పాటు చేసింది కాంగ్రేస్ ప్రభుత్వంలో కాదా? షోరూమ్‌లు అన్ని ప్రాంతాలలో పెట్టారు. ఆ నాడు మిల్లు పోటు తట్టుకొనేటటువంటి పరిస్థితులలో చేనేత బట్ట తయారుచేసి బట్ట అంతా కూడా అమ్ముకొనే విధంగా వారు తయారు చేసినటువంటి పరిస్థితిని ఒకసారి గుర్తు చేస్తున్నాను. అలానే చేనేత పరిశ్రమలో జీవించేటటువంటి వారు, అలానే ఉప వృత్తులు చాలా ఉన్నాయి. వాళ్లకి చేనేత పరిశ్రమ మగ్గమే కాకుండా పడుగులు చేయడం, అద్దకం వేయడం, ఆ మగ్గాలు రిపేరు కోసం మరి వడ్రంగి పనులకు సంబంధించిన వారు, అలానే పన్నే అంటే అచ్చు తయారు చేయడం . పన్నే కట్టాలంటే ఆ పన్నే దూదేకుల వాళ్లు కడతారు. దానివల్ల వారికి వృత్తి దొరుకుతుంది. అన్ని కులాలు వారు కూడా అద్దకం చేసేట టువంటి పరిస్థితి వున్నది ఇలాంటి ఉపవృత్తుల వల్ల చాలా మంది జీవనం కొనసాగిస్తున్నారు. 5లక్షల మంది చేనేత కుటుంబాలు వుంటే ఈ నాడు 3 లక్షల కుటుంబాలకు, వాళ్లకి కావలసిన పరికరాలు తయారు చేసేటటువంటి సంఖ్య చాలా లక్షలో వుంటుందనే విషయాన్ని నేను మీకు గుర్తు చేస్తున్నాను. అలాంటి చేనేత పరిశ్రమ కొనసాగించడం, దాని మీద తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత చేనేత పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వంలో వీళ్ల సహకారంతో నడిచిన ఎన్‌డిఎ ప్రభుత్వానికి ఎక్సైజ్ డ్యూటి విధించినప్పుడు వాళ్లు సపోర్టు చేసినటువంటి పరిస్థితి నేను గుర్తు చేస్తున్నాను. ఎక్సైజ్ డ్యూటి వేసిన తరువాత ఆకలి చావులు చేనేత పరిశ్రమలో అనాడు అంతవరకు కొనసాగినటువంటి చేనేత పరిశ్రమ చిక్కులోపడి చాలామంది తెలిసినటువంటి చావులు కన్నా తెలియనటువంటి చావులు చాలా జరిగాయి. జరుగుబాటు లేని చేనేత కార్మికులు పనిలేని చేనేత కార్మికులు చాలా మంది రకరకాలైన వృత్తులలోకి వెళ్లలేక ఆకలికి గుర్రై చనిపోయిన పరిస్థితులు నేను ఈ సందర్బంగా గుర్తు చేస్తున్నాను. అలానే ఆత్మహత్యలు అంటే సామాన్యమైన విషయం కాదు. ఒక యజమాని తిండిలేక చనిపోతే వారి పైన ఆధారపడిన కుటుంబం పరిస్థితులు ఒకసారి ఆలోచించుకోవలసిన అవసరం వున్నది. ఆ రకమైన పరిస్థితిని బడ్జెటు కూడా ఆ చేనేత పరిశ్రమకు ఎంత రిలీజ్ చేశారో ఒకసారి చూడండి 9 సంవత్సరాలలో బడ్జెటు 48, 45, 46 కోట్లు ఇట్లా బడ్జెట్ పెట్టారు. లక్షలాది కుటుంబాలు పనిలేక బాధపడేటటువంటి పరిస్థితులలో వాళ్లకి అతి తక్కువ బడ్జెటు కేటాయించారు. ఒకసారి ఆలోచించండి ఆ రకంగా చూసినప్పుడు ఈ నాడు ముఖ్యమంత్రి డాక్టర్ వై. ఎస్.రాజశేఖరరెడ్డిగారు ప్రత్యేకంగా న్యాయం చేస్తామని చెప్పి ఎన్నికల ముందు చెప్పారు. ఆ రకంగానే ఏమేమి వారికి న్యాయం జరిగినాయో ఒకసారి మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. చేనేత కార్మికుల కోసం క్రెడిట్ కార్డులలో 30 వేల రూపాయలు కేటాయించారు. 30 వేల రూపాయలలో పోయిన సంవత్సరం సగభాగం 15 వేల రూపాయలవరకు బ్యాంకులలో రిలీజ్ చేయడం జరిగింది. అలానే ఈ సంవత్సరం కూడా చేనేత కార్మికులకు క్రెడెట్ కార్డులు 30 వేల రూపాయల వరకు ఇచ్చారు. క్రెడెట్ కార్డులు అంటే ఈ కార్డుల ద్వారా కూలి వాళ్లు కూలి వాళ్లుగా లేకుండా వాళ్లు సొంతంగా బట్ట తయారు చేసుకొని అమ్ముకొనే విధంగా కల్పించారు. హామీ లేనటువంటి క్రెడెట్ కార్డు ఇది వాళ్లకి ప్రభుత్వమే హామీ అలాంటి పరిస్థితులలో ఒక్కొకరికి 25 వేల రూపాయలకు పైన లోను ఇచ్చే సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది. చేనేత కార్మికులు వర్కు కమ్ షెడ్ , ఇళ్ల నిర్మాణం చేసుకొనేటటువంటి విషయాన్ని ఈ సందర్బంగా తెలియచేస్తున్నాను. యూనిట్ 25 వేల రూపాయలు వుంటే దానిని 40 వేల రూపాయలకు పెంచినటువంటి విషయాన్ని ఈ

సందర్బంగా తెలియచేస్తున్నాను. కోపరేటివ్ జోన్‌లో ఉన్నటువంటి చేనేత కార్మికులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలు వర్తిసున్నాయి కాబట్టి ప్రయివేటు రంగంలో ఉన్నటువంటి చేనేత కార్మికులు కూడా కోపరేటివ్ జోన్ లోకి తీసుకురావలనే ఆలోచనలతో ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలు పెట్టింది. ఈరాష్ట్రంలో ప్రయివేటు రంగంలో ఉన్నటువంటి చేనేత కార్మికులు కోపరేటివ్ జోన్‌లోకి రావాలని చెప్పి వారి అందరిని కొత్త సొసైటీలు పెట్టుకోమని చెప్పడం జరిగింది. రాష్ట్రంలో ఉన్నటువంటి చాలా ప్రాంతాలలో చేనేత కార్మికులు కొత్తగా సొసైటీలు ఏర్పాటు చేసుకున్నారు. అంటే ప్రాథమిక సొసైటీల ద్వారా వాళ్లకి పని గ్యారెంటి దొరికేటటువంటి పరిస్థితి వున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత చేనేత పరిశ్రమకు ఏమి జరిగింది అనేది మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. అంతకుముందు 65 సంవత్సరాల వయస్సు వారికి పెన్షన్ ఇచ్చేటటువంటి పరిస్థితి వున్నది. ఈ నాడు 50 సంవత్సరాలకే చేనేత కార్మికులకు పెన్షన్, చేనేత కార్మికులకు కెమికల్ రియాక్షన్ ఇవి అన్ని కూడా వచ్చి తొందర్లోనే కంటి చూపు తగ్గుతుంది కాబట్టి 50 సంవత్సరాలకు పెన్షన్ ఇచ్చే సదుపాయం ఏర్పాటు చేశారు. దానివల్ల 50 వేల మందికి బెనిఫిట్ జరుగుతుంది. 50 వేల మందికి నెలకు 100 రూపాయలు పెన్షన్ ఇచ్చే సౌకర్యాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్బంగా తెలియచేస్తున్నాను. బకాయిలు పడినటువంటి సొసైటీలకు 36 కోట్ల రూపాయల వడ్డీని మాఫీ చేయడం జరిగింది. ఇది చాలా ఉపయోగకరమైన పరిస్థితి . క్లస్టర్ స్కీమ్స్ పెట్టుకోవడంకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు పెట్టుకున్న స్కీమ్స్‌ని ఈ నాడు శాంక్షన్ చేయడం జరిగింది. దాని ద్వారా చేనేత పరిశ్రమ, పారిశ్రామికులకు న్యాయం జరిగేటటువంటి పరిస్థితి ఉంటుందని ఈ సందర్బంగా తెలియచేస్తున్నాను. ఆప్కో బకాయిలు పడి మూతపడినటువంటి పరిస్థితి ఈ సందర్బంగా తెలియచేస్తున్నాను. ఆప్కో ద్వారా కొంత వాళ్లు ఇవ్వవలసిన బకాయిలు అన్ని తీర్చడం కోసం చేనేత పరిశ్రమకు పని కల్పించడం కోసం 10 కోట్ల రూపాయలు రివాల్వింగ్ ఫండ్ ఇచ్చి వెంటనే ఇవ్వవలసిన బకాయిలు అన్నీ రద్దు చేయించి మళ్లీ పని కల్పించడం ఆప్కో టర్నోవర్ పెంచడం జరిగింది. ప్రొడక్షన్ చేసిన లివరీక్లాత్‌నిప్రభుత్వం కొనుగోలుచేసిన తరువాత చాలావరకు చేనేత పరిశ్రమలో పారిశ్రామికులకు కొంత పని దొరుకుతుంది అనే విషయాన్ని ఈ సందర్బంగా తెలియచేస్తున్నాను.

**మ.1.10**

ప్రభుత్వం ఈనాడు చేనేతకు రూ.76 కోట్లు బడ్జెట్ ఇచ్చినప్పటికీ ఇంకా బడ్జెట్ కావాలని ప్రభుత్వాన్ని అడగటం జరిగింది. చేనేత పరిశ్రమను నమ్ముకుని చాలామంది జీవనం సాగిస్తున్నారు. వీరందరికీ న్యాయం జరగాలనే ఆలోచనతో ప్రభుత్వం బడ్జెట్‌ను 50% పెంచినప్పటికీ అది చాలదు. ఇంకా పెంచాలి.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, గత మూడు రోజులుగా వెనుకబడిన తరగతుల సంక్షేమంగురించి, చేతివృత్తులవారియొక్క సంక్షేమంగురించి సుదీర్ఘమైన చర్చ జరిగింది. అన్ని పార్టీల శాసనసభ్యులు మాట్లాడటం జరిగింది. ఆయా పార్టీలవారు తమ అభిప్రాయాలను తెలియచేయటమేకాకుండా కొంతమంది సభ్యులు కొన్ని చక్కని సూచనలు చేశారు. కొంతమంది ప్రభుత్వంచేసే పనులను తప్పుపట్టే కార్యక్రమం చేశారు. ఏదిఏమైనప్పటికీ అన్ని పార్టీలు మూడు రోజులపాటు సుదీర్ఘంగా చర్చించటం జరిగిన మాట వాస్తవం. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకిరాగానే బి.సి.లకు న్యాయంచేయాలనే ఉద్దేశ్యంతో మా ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ముందుకు కదులుతూ గత కొన్ని సంవత్సరాలు మేము అధికారంలోలేని దృష్ట్యా బి.సి.లకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను రెవ్యూచేశాము. ప్రతిపక్షంనుండి మాట్లాడిన గౌరవనీయులైన రామకృష్ణుడుగారు వెనుకబడిన తరగతుల రిజర్వేషన్స్‌పై కాంగ్రెస్‌కు ఏమాత్రం చిత్తశుద్ధి లేదంటూ చాలా తీవ్రంగా మాట్లాడారు. వెనుకబడిన తరగతులవారికి ఈ దేశంలో గుర్తింపు వచ్చింది కాంగ్రెస్ పరిపాలనలోనే. వారిపట్ల సానుభూతితో వారిని వెనుకబడిన తరగతులుగా గుర్తించి, ప్రధానంగా చేతివృత్తుల కులాలకు సంబంధించినవారందరినీ గుర్తించి వారి సంక్షేమం కోసం, వారి అభ్యున్నతి కోసం భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత వారి కోసం ఎన్నెన్నో కార్యక్రమాలు తీసుకుని, ఎన్నో స్కీమ్స్ తీసుకుని వారికి చేయూత ఇచ్చే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన విషయం ప్రజలందరికీ తెలుసు. అయితే కొన్ని ఆరోపణలు చేయటం జరిగింది. ఇది జగమెరిగిన సత్యమని మేము చెప్పినప్పటికీ ఈ శాసనసభలో ఇటువంటి ఆరోపణలు చేస్తూ కేవలం తెలుగుదేశం ప్రభుత్వమే ఈ రాష్ట్రంలో వెనుకబడిన

తరగతుల సంక్షేమానికి పాటుపడిందనే భావన కలిగించేందుకు ఏరకంగా చరిత్ర సృష్టించుకు వచ్చారో గమనించాలని మీద్వారా సభ దృష్టికి, ప్రజల దృష్టికి తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉన్నది. రామకృష్ణుడుగారు మాట్లాడుతూ 1970 వరకు రిజర్వేషన్స్‌గురించి కాంగ్రెస్‌పార్టీ ఏరోజూ కూడా పట్టించుకోలేదని మాట్లాడారు. ఆంధ్రరాష్ట్ర అవతరణకంటే ముందు, prior to the formation of the State of Andhra Pradesh there were certain reservations for the backward classes in the educational institutions and services and the said process continued even after the formation of Andhra Pradesh State. Sir, in the said list of reservations 146 communities and few of the Muslim community groups were also included. In the year 1963, the Government of Andhra Pradesh vide their GO No.1886, dt.21-6-1963, brought in reservation of seats in Government Medical Colleges. The said reservation was challenged before the Hon'ble High Court of AP. But a single judge bench quashed the said GO on the ground that the same is violative of 29 (a) of Article 16 of the Constitution of India. Identification of the Backward Classes was made solely on the basis of caste, which goes against the judgement given in the case of MR Balaji Vs the State of Mysore, reported in AIR63 of Supreme Court 649. In the contents of the judgement passed by the High Court of Andhra Pradesh in the year 1963. Sir, one can see the Government's reaction here. 1964లో ఇమ్మీడియెట్‌గా గవర్నమెంట్‌యొక్క రియాక్షన్ ఏమిటో చూడండి. Sukhdev Vs Government of Andhra Pradesh case, the High Court of Andhra Pradesh, 1965, vide WR 294, quashed the earlier GO No. 1886, dt. 21-6-63 and decided to consider economic criteria as a policy for the purpose of determining the backwardness. Accordingly, another GO Ms. No.301, Education Dept. was issued whereby the earlier list of backward classes was scrapped with effect from 1-4-64, with a direction to provide financial assistance to poor with an annual income of less than Rs.1500. Sir, thereafter the Government appointed a Cabinet Sub-Committee to prepare a fresh list. The Cabinet Sub-Committee prepared a fresh list taking into consideration of the low standard of education, low standard of living, place of education, inferiority of occupation, caste etc., of the said groups, with the result, 112 castes were included in the list of backward classes vide GO Ms.No.1880, dt. 29-7-1966. The said GO was again challenged and was quashed by the Hon'ble High Court, in the case of Mr. P. Sagar Vs the State of Andhra Pradesh. The Hon'ble Supreme Court of India also dismissed the appeal filed by the Government of Andhra Pradesh, confirming the order passed by the AP High Court. As per the direction given by the Hon'ble Court, the Government then constituted the AP Backward Classes Commission headed by Sri K. Anantharaman, Retd. Chief Secretary to Govt. of AP, to determine the backward classes criteria. Sir, so, this is the history. అనంతరామన్ కమిటి ఏమిచేసింది, ఏ రిపోర్ట్ ఇచ్చింది, ఆ తరువాత మురళీధరరావు కమిటి అపాయింట్ చేయటం, ఆ తరువాత బ్రహ్మానందరెడ్డిగారి టైమ్‌లో 25% రిజర్వేషన్స్ వెనుకబడిన తరగతులవారికి తీసుకురావటం అనే చరిత్ర మొత్తం మన ముందే ఉంది.

**మ.1.20**

అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ వారు రిజర్వేషన్స్ గురించి ఏరోజూ పట్టించుకోలేదన్నారు. 1970లోనే బ్రహ్మానందరెడ్డి గారి హయాములో రిజర్వేషన్స్ అమలు చేసింది కాంగ్రెస్ పార్టీనే అనేవిషయాన్ని తెలియజేయడానికే నేను ఈ చరిత్ర ద్వారా క్షుణ్ణంగా చెప్పాను. కాంగ్రెస్ పార్టీ ఆ రోజున ఎన్నో త్యాగాలతో పాటు, ఉద్యమాలు, స్వాతంత్ర్య పోరాటాలు చేసిన తరువాత మన దేశానికి స్వాతంత్ర్యం లభించిన తరువాత అంబేద్కర్ గారి ఆధ్వర్యాన రాజ్యాంగాన్ని ఏర్పరచుకొని ఎస్‌సి., ఎస్‌టి.లతో పాటు వెనుకబడిన తరగతుల వారికి కూడా రిజర్వేషన్స్ రూపొందించడం జరిగింది. వారి సంక్షేమం కోసమే కాకుడా వారి అప్‌లిఫ్ట్‌మెంట్ కోసం కూడా ఒక కమిట్‌మెంట్‌తో కాంగ్రెస్ అధికారంలో వుండి ఏ రకంగా చేసిందన్నవిషయాలకు సంబంధించిన రుజువులు ఇవ్వడానికి నేను 1970వ సంవత్సరం వరకే చెప్పాను. ఆ తరువాత విషయాలన్నీ సభ్యులకు బాగా తెలుసు. ఆ తరువాత కూడా మళ్లీ రిజర్వేషన్స్ విషయానికి సంబంధించి 1982లో మురళీధర్ రావ్ కమీషన్ రెకమెండేషన్స్‌ను, ఆతరువాత అనంత రామన్ కమిటీ రిపోర్టుల గురించి రామకృష్ణుడు గారుమాట్లాడుతూ ఒక మాట అన్నారు. 1987లో జరిగిన లోకల్ బాడీస్ ఎలక్షన్ల వరకు ఆ ఎన్నికలలోబీసీలకు రిజర్వేషన్స్ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ పట్టించుకోలేదని అన్నారు. అందుకని తెలుగుదేశం పార్టీ మొదటిసారిగా 1986లో ఒక కమీషన్‌ను ఏర్పాటు చేసి 1987లో లోకల్ బాడీ ఎలక్షన్లలో బీసీలకు 33 శాతం రిజర్వేషన్స్ ఇచ్చిందని కూడా అన్నారు. అధ్యక్షా, 1986లో ఒక కమీషన్ ద్వారా ఈ రిజర్వేషన్స్ అనీ చేసిన తరువాత వారు ఇష్యూ చేసిన

ఆర్డర్ చూసినప్పుడు...... అధ్యక్షా, ఎంత కన్వీనియంట్‌గా వుందో చూడండి. ఆనాడు33 శాతం అని రామారావు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఇచ్చిన ఆర్డర్‌లో ఏమున్నదంటే కేవలం ఎమ్ పి పి ప్రెసెడెంట్స్ మటుకే ఇచ్చారు. " Provided also that 20% of the total number of offices of the President in a district shall be reserved by the District Collector by rotation for the backward classes in the manner prescribed." Sir, similarly " provided also that 9% of the total number of offices President in a district shall be reserved by the district collector by rotation for women." Sir, this is what has been done. చాలా కన్వీనియంట్‌గా ఎవరికీ ఏమీ తెలియనట్లు 33 శాతం రిజర్వేషన్స్ ఇచ్చామని క్లెయిమ్ చేస్తున్నారు. రికార్డులున్నాయి అధ్యక్షా. అటు తరువాత రాజ్యాంగానికి 72, 73 అమెండ్‌మెంట్స్ తీసుకొచ్చిన తరువాత విజయ భాస్కర రెడ్డి గారి హయాములో వెనుకబడిన తరగతుల వారికి 33 1/3 శాతం రిజరేషన్లు కేటాయించడమే కాకుండా క్రింది స్థాయి పదవుల వరకు అంటే సర్పంచుల వరకు, ఎమ్ పి టి సి ల వరకు కూడా ఈ రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఆ రోజు కాంగ్రెస్ అధికారంలోనే అనే విషయాన్నిగర్వంగా చెబుతున్నాను. ఈ రకంగా కేవలం మభ్య పెట్టే వ్యవహారాలతో జరిగేది కాదు ఇది అధ్యక్షా. As far as the commitment of the Congress Party is concerned, it is always there and nobody should question it. మేము చేయాలనుకున్నంతగా చేయకపోయివుండవచ్చు. కాని వాస్తవ పరిస్థితుల దృష్ట్యా ఆనాడున్న అవసరాలను బట్టి అవకాశాలను బట్టి కొన్నిసార్లు చేయవచ్చు, కొన్నిసార్లు చేయకపోవచ్చు . ఈనాడు బ్యాక్‌వర్డ్ క్లాసెస్ యొక్క పాపులేషన్ మనం గమనించినట్లయితే బ్యాక్‌వర్డ్ క్లాసెస్ పాపులేషన్‌ను గురించి పెద్దగా కాంట్రవర్షియల్ చేయనక్కరలేదు. మీరు ఎక్కడైనా చూడండి. ఏ గ్రామానికి వెళ్లినా ఎక్కడికి వెళ్లినా కచ్చితంగా 50 శాతానికి పైనే వుంటుందన్న విషయం మనకు కనపబడుతుంది. స్టాటిస్టిక్స్ గురించి నిన్న రామకృష్ణుడు గారు మాట్లాడుతూ ఇంకొక మాటన్నారు. మేముమునిసిపల్ ఎలక్షన్లకు సంబంధించి 30 శాతం మేరకే బీసీలకు రిజర్వేషన్స్ ఇచ్చామన్నా రు. మునిసిపల్ ఏరియాస్‌లో బీసీలు కేవలం 30 శాతమే వున్నారా అన్నారు. నేను దానిని డిస్‌ప్యూట్ చేయదలచుకోలేదు. రైటా రాంగా అని కూడా నేను మాట్లాడడం లేదు. వారు చెప్పింది పచ్చి అబద్ధమనే మాట మాత్రం నేను కచ్చితంగా చెప్పగలను. Sir, on the basis of MPHS data it was surveyed by the then Government. వాళ్ల డేటాను బట్టి మేము తీసుకుంటే ఆ సంఖ్య వచ్చింది తప్ప మా ప్రభుత్వం వచ్చిన తరువాతమేము కలెక్ట్ చేసిన డేటా ఏమీ లేదు. కనుక ఎవరో టెక్నికల్‌గా పొరపాటు చేసినంత మాత్రాన నేను ఎవరినీ బ్లేమ్ చేయడం లేదు. ప్రభుత్వాన్ని కూడా బ్లేమ్ చేయదలచుకోలేదు. పొరపాటు జరిగివుంటుంది. అయినంత మాత్రాన ఆరకంగా బ్లేమ్ చేయడం మాత్రం మంచిది కాదనే మాట నేను మనవి చేస్తున్నాను. అదే మాదిరిగా ఈరకంగా ఆంధ్రప్రదేశ్‌లో బీసీ పాపులేషన్‌ను లెక్కిస్తూ పోయి మెల్లగా బీసీ కులాలను తరలించేసి వారిని లిస్టు నుండి తగ్గిస్తున్నారనే మాట కూడా మాట్లాడుతున్నారు. ఈ ఆలోచన మా జీవితంలో మేము ఎన్నడూ కూడా ఆలోచించలేము. అలాంటిది మేము కలలో కూడా ఆలోచించలేము. ఈ అనుమానం వాళ్లకు ఎందుకొచ్చిందో మాకు అర్థం కావడం లేదు. ఇలాంటి అనుమానాలు వ్యక్తం చేయడం ద్వారా బి సి కులాలను తగ్గించాలని మీరు పరోక్షంగా భావిస్తున్నారేమో తెలియదు. ఇలాంటి అనుమానాలు మీకు రావడమే కాకుండా దానిని డిస్కషన్ పాయింట్‌గా కూడా చేశారు. బీసీ కులాలను తీసివేస్తామని ఈ విషయంలో వారికి ఎవరు సలహాలు చెబుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ఈ రోజు మా నాయకురాలు సోనియా గాంధీ గారు కాని, మా నాయకుడు రాజశేఖర రెడ్డి గారు కాని వారికి ఇంకా ఏ రకంగా మంచి కార్యక్రమాలు చేయాలనే ఆలోచన చేస్తున్నాము కాని ఏ ఒక్క కమ్యూనిటీని కూడా తరలించే ఆలోచన కాని, తీసివేయాలనే ఆలోచన కాని మాకు ఏ మాత్రం లేదనే మాట మనవి చేస్తున్నాను. ఈ రోజు జి ఒ 23 అని మాట్లాడుతున్నారు. ఈ జి ఒ 23 ఇష్యూని చాలా క్లారిటీతో, అధికారికంగా ప్రభుత్వం తరఫున చెప్పాల్సిన అవసరముంది.

అధ్యక్షా, ఈ రిజర్వేషన్స్ చేసినప్పుడు కూడా యాక్ట్ ప్రకారమేచేయడం జరిగింది. యాక్ట్‌లో ఏముందన్న విషయాన్ని నిన్ననే అందరూ కోట్‌చేశారు. ఈ యాక్ట్‌ను కూడా వారు మేం తయారు చేశామన్నారు. రిజర్వేషన్స్ ఇచ్చినా మేమే ఇచ్చాము. కమీషన్స్ వేసినా మేమే వేశాము. ఏ కమీషన్ వేసినా మేమే వేశాము. కనుక ... we are not prepared to disown it. అయితే యాక్ట్ ఎందుకు చేయవలసివచ్చింది? ఏ పరిస్థితుల్లో ఈ యాక్ట్ చేయవలసివచ్చింది? ఇంద్ర సహానీ కేసులో చూసినట్లయితే

క్లియర్‌గా ఆ విధంగా డైరెక్షన్ ఇచ్చిన రోజు నుండి నాలుగు మాసాలలోపల వేయమన్నారు. దీనిలోఇంకొక మాట కూడా అన్నారు. Supreme Court has directed to constitute a body both at the Central and State levels within four months from the date of direction. The body and the bodies are so constituted and the matter of periodical review of OBCs as suggested by Sri Justice Chandrachud in Vasantha Rao's case- 50 (a), a periodic revision of these lists for excluding those who ceased to be backward or for inclusion for new classes, as the case may be. అధ్యక్షా, వాస్తవంగా రిజర్వేషన్స్ ఇచ్చినప్పుడు, రాజ్యాంగపరంగా ఇచ్చినా ఆర్డర్స్ పరంగా ఇచ్చినా కమీషన్ రెకమెండేషన్ ప్రకారం ఇచ్చినా ఎవరు రిజర్వేషన్ ఇచ్చినా ఒక టైం బౌండ్ ఫ్రేంలో ఇచ్చారు. ఎందుకంటే కొంత కాలంలో ఆ కమ్యూనిటీస్‌ను అభివృద్ధి చేసి ముందుకు తీసుకురావాలని, వారు కూడా అందరితో సమానం కావాలని తద్వారా సమ సమాజ స్థాపన అని మహాత్మా గాంధి ఏ కల అయితే కన్నారో ఆకలను నిజం చేయాలన్న వుద్దేశంతో రిజర్వేషన్స్‌కు ఒక లిమిటేషన్ పెట్టారు. For every ten years, we are extending the reservation. ఎప్పుడైతే ఈ డైరెక్షన్ వచ్చిందో దానిని అమలు చేయాలి కదా? It was given none other than the Chief Justice of Supreme Court. ఈ డైరెక్షన్ వచ్చిన తరువాత ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా ఏమి చేస్తుంది అధ్యక్షా? In accordance with that we have to issue the GO. జి ఒ ఇష్యూ చేశాము. టెన్ ఇయర్స్ కంప్లీట్ అయిన తరువాత 2001లో.........

శ్రీ టి. దేవేందర్ గౌడ్‌ః స్పీకర్‌సర్.............మంత్రి గారు హౌస్‌ను మిస్‌లీడ్ చేస్తున్నారు.

శ్రీ డి. శ్రీనివాస్‌ః అధ్యక్షా, ఐ యామ్ ఆన్. (Interruptions)

శ్రీ టి.దేవేందర్ గౌడ్‌ః సీకర్ సర్ నేను ఒకటే అడుగుతున్నాను. వారు మునిసిపల్ ఎలక్షన్లలో రిజర్వేషన్లకు సంబంధించి అదంతా కూడా ఎమ్.పి.హెచ్.ఎస్. డేటా అని చెబుతున్నారు. ఎమ్.పి.హెచ్.ఎస్. డేటా అంటే ఎక్కడిది అధ్యక్షా? మీ మునిసిపాలిటీకు చెందిన బిల్ కలెక్టర్లు ఇంటింటికి వెళ్లి చేశామని చెప్పి ఆఫీసులోనేకూర్చొని రౌండాఫ్ చేశారు. దీనికి మేము ప్రూఫ్స్‌తో సహా ఇస్తాము. ఆ విధమైన పద్ధతులలో కలెక్ట్ చేసిన డేటా వల్ల బీసీల జనాభా తక్కువగా వుందని మీరు కూడా కొందరు ఒప్పుకున్నారు. ఆ తరువాత మళ్లీ ఒప్పుకోలేదు. ఈ విధంగా మీరు హౌస్‌ను మిస్‌లీడ్ చేస్తున్నారు. ఈ విధంగా హౌస్‌ను మిస్‌లీడ్ చేయడం మంచి పద్ధతి కాదని నేను చెప్పదలచుకున్నాను. రెండవది మీరు సుప్రీం కోర్టు జడ్జిమెంటును కోట్ చేస్తున్నారు. అది ఎప్పుడు వచ్చింది అధ్యక్షా? ఆ జడ్జిమెంట్ స్పిరిట్ ఏది అధ్యక్షా? Are you going to implement the entire thing ? ఇలాంటి జడ్జిమెంట్ వచ్చిన తరువాత అలాంటి జి ఒలు ప్రభుత్వం ఏమైనా ఇష్యూ చేసిందా, అనే విషయాన్ని ఈ హౌస్‌కు తెలియజేయాలని నేను గౌరవ మంత్రి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను.

మ.1.30

శ్రీ డి. శ్రీనివాస్ ః అధ్యక్షా, ఆ డైరెక్షన్స్ మేరకే అప్పుడు కమిషన్ ఏర్పాటైంది. ఆ కమిషన్‌కు ఈ రకమైన డైరెక్షన్ ఇచ్చి 1994లో యాక్ట్ చేయడం జరిగింది. తర్వాత ఆనాడు ఉన్న డాక్టర్ చెన్నారెడ్డిగారి కేబినెట్ 1990 లో ఈ రిజర్వేషన్స్‌ను 2000 వరకు ఎక్స్‌టెండ్ చేయడం జరిగింది. దానికి సంబంధించిన జీ.ఓ. కూడా వుంది నాదగ్గర . తర్వాత 2001 నుంచి 2011 వరకు గౌరవనీయులు చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వం ఎక్స్‌టెండ్ చేయడం జరిగింది. వారు కూడా 31-5-2001న జీ.ఓ జారీ చేశారు. ఇన్సిడెంటల్‌గా వారు జారీ చేసిన జీ.ఓ . నెంబరు కూడా 23 . I will read out the second paragraph of the G.O. "The Government reviewed the matter of reservation of seats in educational institutions and reservation of posts in services and decided to extend period of reservations in educational institutions and reservations in services for another ten years. Accordingly, the Government have extended the concessions. " ఇంతవరకు బాగానే ఉంది. కాని all of a sudden ఏమైందో గాని కేవలం ఒకటేన్నర

మాసంలోనే దానికి అమెండ్‌మెంటు ఇష్యూ చేశారు . ఆ అమెండ్‌మెంటు ఎందుకు ఇష్యూ చేయవలసి వచ్చిందో G.O.Ms. No.36 dt, 25.7.2001 లో చెప్పారు. The following amendment is issued to para two of G.O.Ms.No.23. "The following words shall be added at the end of second para. పేరా-2 నేను ఇంతకు ముందే చదివాను కదా, దీంట్లో పదేళ్లకు ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు both in education and and employment section, subject to the revision that may be suggested by the A.P. Commission for Backward Classes." What is meant by revision? రివిజన్ అంటే ఏమిటి? పునఃపరిశీలన అని అర్థం . పునఃపరిశీలన అంటే అక్కడ చేస్తారు, ఇక్కడ కూడా చేస్తారు. ఒక వర్డ్‌ను పట్టుకుని , దాని మీద వాస్తవంగా యాక్ట్‌లో ఉన్నట్లుగా సుప్రీంకోర్టులో ఏ రకంగా డైరెక్షన్ ఇచ్చిందో దానికి అనుగుణంగా ట్రాన్స్‌పరెంటుగా జీ.ఓ. లో పెట్టాం . అప్పుడే నాలుగు కులాల గురించి పత్రికలు చెబుతాయి, మరొక కొత్త కులాల గురించి రామకృష్ణుడుగారు చెబుతారు. మీకు ఆ కులాల మీద ఏమైనా పగ, ద్వేషం ఉన్నాయేమో తెలియదు గాని మాకు మటుకు లేదు. ఈనాడున్న కమి షన్లు ఇచ్చిన ప్రిలిమినరీ రిపోర్టులో గాని, ముస్లింలను బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌గా గురించాలని చెప్పి రికమెండ్ చేస్తూ ఇచ్చిన రిపోర్టులో గాని ఏ ఒక్క కులాన్ని కూడా తీసేయవలసిన అవసరం ఉందని మేము ఏనాడూ రికమెండ్ చేయలేదు. పుట్టుస్వామి కమిషన్ వేశారు, అది తొమ్మిది సంవత్సరాల పాటు మీకాలంలో ఉంది. ఆ కమిషన్ ద్వారా బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కు ఏ రకంగా లబ్ధి చేకూర్చడానికి మీరు ప్రయత్నం చేశారో మాకు తెలియదు. విజయభాస్కర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు జీ.ఓ . ద్వారా కొన్ని కమ్యూ నిటీస్‌కు రిజర్వేషన్ కల్పిస్తే, మీ ప్రభుత్వం రాగానే కోర్టు దాన్ని స్ట్రక్ డౌన్ చేస్తే కనీసం దాని మీద మీరు తిరిగి కోర్టుకెళ్లలేదనే విష యాన్ని గుర్తు చేస్తున్నాను. మురళీధర్‌రావు కమిషన్ 44 శాతం రిజర్వేషన్ కల్పించాలని సిఫారసు చేస్తే, రామారావుగారు జీ.ఓ. జారీ చేసి ఆ మేరకు రిజర్వేషన్ ఎనౌన్స్ చేస్తే, దాన్ని కోర్టులో ఛాలెంజ్ చేస్తే అది స్ట్రక్ డౌన్ అయింది, అప్పుడెందుకు మీరు ఊరు కున్నారని అడుగుతున్నాను. ఈరోజు మేము సుప్రీంకోర్టుకు టైముకు పోలేదు, ముస్లిం రిజర్వేషన్ గురించి మేము ఫర్‌దర్‌గా టైము అడిగామని మాట్లాడుతున్నారు. మేము టెక్నికాలిటీస్‌ను జాగ్రత్తగా చూసుకుని కమిట్‌మెంటుతో ముందుకెళుతున్నాం . మా ముఖ్యమంత్రిగారు గాని, మా ప్రభుత్వం గాని ఏదైనా ఆర్డర్ ఇష్యూ చేస్తే అది మాపైన రెస్పాన్సిబిలిటీగా భావించి, ఆ ఆర్డర్‌ను కాపాడుకోవడానికి, ఏ స్థాయిలోనైనా జుడీషియల్‌గా సేవ్ చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం , కేవలం కంటితుడుపు చర్యల కోసం కాదు. Today, we are committed for the upliftment of Backward Classes. But unfortunately వాస్తవ పరిస్థితి ఏమంటే, చేతి వృత్తులకు సంబంధించి చాలా వరకు కమ్యూనిటీస్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌లో వున్నాయి. ఈరోజు మోడ్రనైజే షన్ వచ్చింది, మోడ్రన్ ఎమినిటీస్, మోడ్రన్ వస్తువులు వచ్చాయి. ఈ పరిస్థితుల మూలంగా చేనేత కార్మికులు, కమ్మరి, కుమ్మరి తదితర కులాల వారు పోటీ పడలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. సాధ్యమైనంతవరకు వారికి చేయూతనిచ్చి, వారిని మోడ్ర నైజేషన్ లెవెల్‌కు తీసుకొచ్చి, ట్రెయినింగ్ ఇచ్చి, వారందరినీ డెవలప్ చేయాలని, వారికి చేయూతనివ్వాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం కమిట్‌మెంటుతో ఉంది. ఆ మేరకు తప్పకుండా ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. కాని ఒక విషయం మాత్రం మనవి చేస్తున్నాను. మాదగ్గర అల్లావుద్దీన్ అద్భుత దీపం లేదు. తెల్లారే సరికి ఏదో జరిగిపోతుందని మాయ మాటలు చెప్పే అల వాటు మాకు లేదు. ఓవర్‌నైట్ మాకు అవసరంబడిందని చెప్పి, ఎలక్షన్స్ వస్తున్నాయనో చెప్పి మభ్య పెట్టే అలవాటు మాకు లేదు. ఈరోజు నేను గర్వంగా చెబుతున్నాను, ఇంత బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించిన తర్వాత Dr.Y.S. Rajasekhara Reddy on the very first day itself waived dues amounting to Rs.1200 crores. ఉచిత విద్యుత్ ఇవ్వడంతోబాటు రూ. 1200 కోట్ల పాత బకాయిలను కూడా మాఫీ చేసే ధైర్యం ఉందంటే ప్రజల పట్ల మాకెటువంటి మా ప్రభుత్వానికి ఎటువంటి ఆలో చన ఉందో ఒకసారి గమనించాలని కోరుతున్నాను. ఈరోజు మనం బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ గురించి మాట్లాడుతున్నాం, బిసి లకు సంబంధించి చాలా సబ్జెక్టులున్నాయి. ఇక్కడ డజను మంది మంత్రులున్నారు. వాళ్లు మాట్లాడిన అంశాలను ఆయా మంత్రిత్వ శాఖలు పరిశీలించవలసి ఉంటుంది. వినోద్‌గారు , రామకృష్ణగారు తదితర మంత్రులు, ఇతర పోర్ట్‌ఫోలియోలు బ్యాక్‌వర్డ్ క్లాసె స్‌కు సంబంధించి అంశాలను పరిశీలించి వారి అప్‌లిఫ్ట్‌మెంటుకు కృషి చేయడం జరుగుతోంది. ఈరోజు మేము మొత్తం చేశా మని చెప్పడం లేదు. ఈరోజు రాజీవ్ అభ్యుదయ యోజన గురించి చెప్పారు. ముఖ్యమంత్రిగారు ఈ చక్కని స్కీము గురించి ఆలోచించి ప్రవేశపెట్టారు. సంవత్సరానికి రూ. 50కోట్లు ప్రభుత్వ పరంగా ఖర్చు పెడుతూ, బ్యాంకు లింకేజీల ద్వారా రూ.

1200 కోట్ల నుంచి రూ. 1250 కోట్ల వరకు బిసి యువకులకు అందుబాటులో ఉండే విధంగా బ్యాంకులతో మాట్లాడి వారి పైకి తీసుకరావలనే ఉద్దేశ్యంతో ఈ స్కీమును ప్రకటించడం జరిగింది. దీనికి అనుగుణంగా ఈ సంవత్సరం అర్బన్ ఏరియాస్‌లో రూ. 10కోట్లు ఇవ్వాలనుకున్నాం, ఇప్పటికే రూ. 5కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. రూరల్ ఏరియాస్‌కు సంబంధించి రూ. 40 కోట్ల టార్గెట్ పెట్టుకోగా by the end of March, I think we are reaching around Rs.60 crores. రూ. 60 కోట్లు ఖర్చు పెట్టే అవకాశం ఉంది. అర్బన్ ఏరియాస్‌లో 2005-06 లో including bank linkage రూ. 28.6కోట్ల టార్గెట్ ఉంది. For another four years Rs.41638 crores పెట్టుకున్నాం, ఈ సంవత్సరం రూ. 28.6కోట్లయితే, వచ్చే సంవత్సరం 2006-07 నుంచి బ్యాంకు లింకేజీతో సహా రూ. 57.20 కోట్లు ఖర్చు పెట్టాలనే ఉద్దేశ్యంతో ముందుకెళుతునానం . రూరల్ ఏరియాస్‌లో సుమారు 94 వేల మంది బెనిఫిషియరీస్‌కు సుమారు రూ. 62 కోట్లు కేటాయించగా, డిసెంబర్ వరకు ఇచ్చిన ప్రొజెక్షన్స్‌ను బట్టి 36వేల మందికి సుమారు రూ. 24కోట్ల డబ్బు ఖర్చు చేయడం జరిగింది. మార్చి చివరి వరకు రూ. 62 కోట్లు ఖర్చు పెడతామనే విషయాన్ని మీదృష్టికి తీసుకొస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు బడ్జెటు కేటాయింపుల్లోకి వెళితే, మీరు ఎక్కువ ఇచ్చారా, మేము ఎక్కువ ఇచ్చామా అనే పేచీల్లోకి వెళ్ల కుండా ఒకసారి అంకెలను బట్టి చూస్తే తెలుస్తుంది. కొన్ని సార్లు మీరు ఎక్కువ ఇచ్చి ఉండవచ్చు, మరి కొన్ని సార్లు మేము ఎక్కువ ఇచ్చి ఉండవచ్చు . కాని మీకు మాకు డిఫరెన్స్ ఏమంటే, ఉదాహరణకు BC budget allocation for Commissionerate ను చూద్దాం . 1994-95 లో రూ. 103.60కోట్లుంది, 1995-96లో రూ. 1070 కోట్లు ఇచ్చారు. 1996-97 లో అది రూ. 111 కోట్లు అయింది. 1997-98లో రూ. 127కోట్లు, 1998-99 లో రూ. 141 కోట్లు, 1998-99 లో రూ. 151 కోట్లు ఇచ్చారు. Over a period of five years, about Rs.48 crores వాళ్లు ఎక్కువ చేశారు. ఆ తర్వాత 2000-01లో రూ. 189 కోట్లు, next year Rs.203 crores, it has come down to Rs. 202 crores. In 2002-03 Rs. 171 crores., 2003-04 లో రూ. 216 కోట్లకు పెరిగింది, ఎందుకంటే ఎన్నికలున్నాయి కాబట్టి . 2004-05లో మేము 219కోట్లు ఇచ్చాం, 2005-06లో రూ. 254 కోట్లు ఇవ్వడం జరిగింది. Post-Matric Scholarships కు వాళ్లు అధికారంలో ఉన్నపుడు 2003-04 సవంత్సరంలో 77.22 కోట్లు ఇచ్చారు. 2004-05లో మేము రూ. 84 కోట్లు ఇచ్చాం . Total number of applications received in 2003-04 for the Scholarships were 462873. అయితే 2004-05లో 52934 వచ్చాయి.

మ. 1.40

2003-04లో టోటల్ నెం . ఆఫ్ అప్లికేషన్స్.........

462873 అయితే 2004-5లో 520934 దీనిలో రెన్యువల్స్ ఉంటాయి. ప్రీవియస్ నుండి వచ్చే వారికి రెన్యువల్స్ ఆటోమాటిక్‌గా ఇవ్వవలసి ఉంటుంది. రెన్యువల్స్ 168307 అయితే ఫ్రెష్ అప్లికేషన్సు 334627, 2003-4లో వారు వచ్చినప్పుడు రెన్యువల్స్ 1.92 లక్షలైతే ఫ్రెష్‌గా 2.72 లక్షలు ఉన్నాయి. టోటల్ నెం . ఆఫ్ అప్లికేషన్స్ శాంక్షన్ 322794 చేస్తే 2004-5లో 351405, ఫ్రెష్ వాళ్లు రెన్యువల్స్ 192 మాకు రెన్యువల్స్ 168 వచ్చాయి. ఫ్రెష్ వాళ్లు ఇచ్చింది 1.29 లక్షలు అయితే మేము 1.83 లక్షలు ఇవ్వడం జరిగింది. లెఫ్ట్ ఓవర్ అప్లికేషన్స్ వారి టైమ్‌లో 1.40 లక్షలు అయితే 2004-5లో 1.51 లక్షలు పర్సెంటేజ్ చూస్తే 2003-5లో 48.13 శాతం, 2004-5లో 54.71 శాతం దీనిలో చాలా క్లియర్‌గా రు.7 కోట్లు ఎక్కువ చేయడం జరిగింది. ఫీజు రీఇంబర్స్‌మెంట్‌లో ఇంకా తక్కువ ఇచ్చాము. దానిని యాక్సెప్ట్ చేస్తున్నాము. ఫీజు రీఇంబర్స్‌మెంట్ ఎన్‌హాన్స్ చేయవలసి ఉంటుంది. వంద శాతం ఏ ప్రభుత్వం కూడా రీఇంబర్స్‌మెంట్ చేయలేదు. దీని గురించి ముఖ్యమంత్రిగారితో

డిస్కషన్సు కూడా అయ్యాయి. వందశాతం ఇవ్వాలని ఖచ్చితంగా ఉంది. But we have our own financial constraints. There are so many programmes. ఎన్నో ప్రోగ్రామ్స్ ద్వారా డైరెక్టుగా, ఇండైరెక్టుగా బిసిలకు కాని అదర్ వీకర్‌సెక్షన్సుకు సపోర్టు చేస్తున్నారు. విద్యార్థులను కాపాడవలసిన బాధ్యత ఖచ్చితంగా ఉంది. దీనిని రెవ్యూ చేయాలని ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. రానున్న బడ్జెట్‌లో స్కాలర్‌షిప్పుకు, ఫీజు రీఇంబర్స్‌మెంట్‌కు ఖచ్చితంగా బడ్జెట్ పెంచుతాము. వాస్తవంగా బిసిల గురించి బిసిల సంఖ్య గురించి ఈజీగా మాట్లాడడం బాగలేదు. దీని వల్ల అనవసరంగా మనోభావాలు దెబ్బతింటాయి. కనుక వాస్తవంగా బిసి పాపులేషన్ రికార్డు అవసరమని నేను గ్రహిస్తున్నాను. వాస్తవంగా ఇన్ని చేస్తున్నా in view of their population -- ఎంత చేసినా తక్కువే అనిపిస్తుంది. కొన్ని రంగాలలో ఎంత చేసినా సరిపోదు. దానిని ఆదుకోవలసిన అవసరం ఉంది. ఇంకా చేయవలసింది ఎంతో ఉంది. హనుమంతరావుగారు హ్యాండ్‌లూమ్ వీవర్సు గురించి చెప్పారు. బోస్‌గారు మాట్లాడుతూ టాడీటాపర్స్ గురించి చెప్పారు. రు.39 కోట్లు రెవిన్యూ రావాలి. వారికి బెనిఫిట్సు, ఫెసిలిటీస్ ఇచ్చాము. The Government has forgone Rs.30 crores. రు.30 కోట్లు మాఫీ చేయడం జరిగింది. మిగిలిన రు.9 కోట్లు కూడా వదలివేయమని చెబుతున్నారు. ఇది నా సబ్జక్టు కానప్పటికి నాకున్న ఇన్ఫర్మేషన్ ప్రకారం చెబుతున్నాను. Simultaneously, we are giving other benefits also. ఎక్స్‌గ్రేషియాలున్నాయి. వేరియస్ అకౌంట్సు ఆఫ్ బెనిఫిట్సున్నాయి. దానికి కూడా రు.9 కోట్లు సరిపోవు. You can only quote as per the clock. ఆ పరిస్థితి ఉంది. But this shall not be an excuse. దీని వల్ల మమ్ములను మన్నించాలి. చేయలేమని అనడం లేదు. ఆదరణ గురించి చెప్పారు. 1998-99, 1999-2000లలో కలిపి రు.102 కోట్లు ఖర్చు పెట్టారు. ఎలక్షన్సు అయిపోయాయి. అధికారంలోకి వచ్చిన తరువాత 2000-01లో నిల్, 2001-02లో నిల్, 2003-4లో రు.42.75 కోట్టు ఖర్చు పెట్టారు. మా పొలిటికల్ పార్టీ యొక్క కమిట్‌మెంట్ ప్రజలకు మొదటి నుండి అందరం గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. ప్రజలు గమనిస్తున్నారు. ఇన్ని అడ్డంకులున్నప్పటికీ ఫైనాన్షియల్ ప్రాబ్లమ్స్ ఉన్న ప్రభుత్వం ఏ రకంగా స్పందిస్తూ ఈ కార్యక్రమాలు చేపడుతుందో ప్రజలు గమనిస్తున్నారు. దీనిలో వెనుకకు పోయే సమస్య లేదు. హౌసింగ్‌లో బిసిలకు ఎన్ని ఇచ్చారని అన్నారు. బిసిలకు ప్రిస్క్రైబ్డ్ కోటా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చే కోటా సరిపోవడం లేదు. దాని గురించి కూడా లెఫ్ట్ ఓవర్ ఉన్న వాటిని బిసిలకు కన్‌వర్ట్ చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. బిసిల కోటా పెంచాలని మా ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేస్తున్నారు. అందుకే ఇందిరమ్మ అనే ప్రోగ్రామ్‌తో నినాదంతో శాచురేషన్ అనే దానితో పోతున్నారు. ప్రతి బిసికి ఎకనామికల్లీ బ్యాక్‌వర్డ్ మ్యాన్ ప్రకారం రానున్న మూడు సంవత్సరాలలో ప్రతి వారికి ఇల్లు వస్తుందని ఈ రోజు హౌస్‌లో ఖచ్చితంగా చెబుతున్నాను. అది ఒకటే కాదు. డ్రింకింగ్ వాటర్ అదర్ ఫెసిలిటీస్, మెడికల్, ఎడ్యుకేషన్ అండ్ సో మెనీ అదర్ థింగ్స్. పెన్షన్సు ఎంతో కాలం నుండి మూడు లక్షల పెన్షన్సు పెంచడం జరిగింది. పెంచిన దాని ప్రకారంగా బడ్జెట్ ఇంక్రీజ్ చేస్తామని ముఖ్యమంత్రిగారు కమిట్‌మెంట్ ఇచ్చారు. పెన్షన్ శాచురేషన్‌కు వెళ్లినా తిరిగి చేస్తామని అన్నారు. వీకర్‌సెక్షన్సు ఆదుకోవాలని ఇవన్నీ చేస్తున్నారు. ఇది మామూలు మాట కాదు. ఇవన్నీ ప్రామిస్ చేసినవి కావు. కొన్ని ప్రామిస్ చేయనప్పటికి చేయాలనే సంకల్పంతో ఉన్నాము. Having realized the necessity of taking care of these problems our Hon'ble Chief Minister is coming forward. మేము ప్రయత్నం చేస్తున్నా కొన్ని డబ్బులు ఎక్కడ నుండి వస్తున్నాయో, ఆదాయం ఎలా వస్తుందో ? మీరు చేయలేరని మొన్నటి వరకు మాట్లాడిన చంద్రబాబుగారు, మా ప్రభుత్వం ఉచిత విద్యుత్ ఇవ్వగలుగుతుందని అంగీకరించినందుకు చాలా సంతోషం . ఐ విల్ కాంప్లిమెంట్ హిమ్. ఆయన ఆ విధంగా చెప్పడం చాలా గొప్ప విషయం . ఇంకా 83 ఆశ్రమ హాస్టల్సు మూత పడ్డాయని అన్నారు. అవి మూత పడలేదు. The admissions in these Ashram Hostels are given from Class I to Class V with an intention to pay special attention to boost up education to the most deserving sections of the society like fisherman shepards etc. and with a view to providing boarding and school facilities for hundreds of boarders -- అది ఒక సదుద్దేశంతో ఓపెన్ చేయడం జరిగింది. The very purpose of Ashram Hostels is defeated due to lack of sufficient strength in these hostels. In the light of the above, the Government in 2003 has taken a wise decision to close them. I appreciate that decision of closing Ashram Hostels and converting them into general Backward Hostels while reserving 50% of these admissions exclusively for the students of fishermen and Shepards.

మ. 1.50

మూసివెయ్యలేదు. వారి ప్రభుత్వమే మంచి పని చేసారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేసినతరువాత, ఆ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనికి రాకుండా పోయినప్పుడు దానిని సదుద్దేశ్యంతో, మంచి భావనతో యూజ్ చేసుకుంటే దాంట్లో ఏ మాత్రం తప్పు లేదని మనవిచేస్తున్నాను. ఈరోజు డిఫరెంట్ కైండ్స్ అఫ్ ప్రాబ్లమ్స్ చేతివృత్తుల వారికి ఉన్నాయి. నన్ను ఒక్కడినే సమాధానం చెప్పమంటే కాదు. డిఫరెంట్ డిపార్ట్‌మెంట్స్ ఉన్నాయి. But, basically, we would like to have an integrated approach for the overall upliftment of the BCs. చేతివృత్తుల వారి అప్‌లిఫ్ట్‌మెంట్ కొరకు దీనిపైన చర్చలు, రెవ్యూలు చేసి వీరిని ఏ రకంగా కాపాడాలి, ఏ రకమైన చేయూతనివ్వాలి, ఎటువైపు డైవర్ట్ చెయ్యాలి, ఎటు వైపు డైవర్ట్ చేస్తే they could eke out their livelihood అనే భావనతో ఇటీవల రాజీవ్ యువశక్తి ఫార్మ్ చేసే ముందు we have some sort of a consensus and we are committed to have an integrated training programme. ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ చేస్తే , ఇన్‌స్టిట్యూషన్స్ ఏవైతే ఉన్నాయో, పెద్ద ఇండస్ట్రీస్ అయిన సి.ఐ.ఎఫ్‌తో మాట్లాడి వారి సహకారంతో వారి యొక్క అండర్‌స్టాండింగ్‌తో, ఇక్కడ ట్రెయిన్ అయిన వారిని ఇమ్మీడియేట్‌గా ఉద్యోగాలలోకి తీసుకునే విధంగా , వారి సూపర్‌విజన్‌లో, వారి ద్వారా సెలక్షన్ చేయించి, వాళ్లకు ఉద్యోగాలు కూడా దొరికేలా ప్రయత్నం జరుగుతుంది. కేవలం వన్ అండ్ హాఫ్ ఇయర్ మాత్రమే అయ్యింది. We have got three and a half years to go. కనుక, ఖచ్చితమైన ప్రణాళికతో బలహీనవర్గాల వారికి మేలు చేసే ప్రభుత్వమని చెబుతూ ముందుకు వెళ్తున్నామని మనవిచేస్తున్నాను. ఇందులో ఎవరికి ఎటువంటి అనుమానం ఉండవలసిన అవసరం లేదు. Once again I would like to reiterate - నేను మీ ద్వారా సభకే కాకుండా యావత్ రాష్ట్రానికి, ప్రత్యేకంగా వెనుకబడిన తరగతుల వారికి తెలియజేస్తున్నాను. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం బి.సి రిజర్వేషన్ విషయంలో ఇసుమంత కూడా అన్యాయం చెయ్యడానికి సిద్ధంగా లేదని, ఏ ఒక్క కులాన్ని తీసే ప్రసక్తి లేదు, కొత్త కులాల్ని చేర్చే విషయమై బ్యాక్‌వార్డ్ క్లాస్ కమీషన్ పరిశీలనలో ఉన్నాయన మనవి చేస్తున్నాను. ఏరోజు అప్లికేషన్ వస్తే ఆరోజు ఇమ్మీడియేట్‌గా కమీషన్‌కి ఫార్‌వార్డ్ చేయడం జరుగుతుంది. It all depends upon their recommendation. మేము ముస్లిమ్స్‌కి కూడా రిజర్వేషన్ ఇచ్చేటప్పుడు, క్లారిటీతో ఈ 5 శాతం రిజర్వేషన్‌కి, బేసిక్ బి.సి రిజర్వేషన్‌కి సంబంధం లేదని సెపరేట్‌గా ఇచ్చాము. ఏనాడు కూడా బి.సిలకి అన్యాయం జరగకుండా కాపాడే బాధ్యత రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వమని చెబుతున్నాము. మేము ఖచ్చితమైన సంకల్పంతో ఉన్నాము. ఏమి చేసినా బి.సిలకు మేలు చేస్తామని మనవి చేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, మూడురోజుల నుండి చర్చ జరుగుతుంది. మినిస్టర్ గారు చెప్పిన జవాబుతున్నప్పుడు కొంతైనా న్యాయం జరిగేలా చెబుతారని మేము చూసాము. ఆయన ఎంటైర్ రిప్లైలో అసలు విషయాలు చెప్పకుండా జనరల్ ఉపన్యాసం ఇచ్చారు. స్కాలర్‌షిప్స్, హాస్టల్స్, స్టడీ సర్కిల్స్, జి.ఓ. 23 విషయాలలో ఒక్క రూపాయి పెంచుతున్నామని లేకపోతే మేము ఇస్తామని , ఇప్పుడున్న బాధలను తీరుస్తామని ఒక్క మాట కూడా చెప్పలేదు. అనంతరామయ్య కమీషన్ నుండి స్టార్ చేసి చరిత్రలోకి వెళ్లారు. 58 సంవత్సరాల చరిత్ర మనది. మోసపూరితంగా ఇవన్నీ జరుగుతున్నాయి. రోశయ్య గారు ఒక మాట మాట్లాడారు. ఇందిరమ్మ కార్యక్రమం వచ్చినప్పుడు 23వేల కోట్లరూపాయలు అవుతాయి, 19 వేల కోట్ల రూపాయలు మా దగ్గర ఉన్నాయి, ఇంకొక నాలుగు వేల కోట్లరూపాయలంటే ఎక్కడ నుండి తెస్తాము అండీ అని మమ్మల్ని క్వశ్చన్ వేసారు. Where there is a will there is a way. అని చెప్పి వారు మళ్లీ అన్నారు. 5 లక్షల మంది పిల్లలు బయట వెయిట్ చేస్తున్నారు, వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. నెక్స్ట్ బడ్జెట్‌లో చూస్తామని చెబుతున్నారు. ఈ బడ్జెట్‌లో ఎరియర్స్ ఇవ్వకపోతే ఇన్‌స్టిట్యూషన్స్‌లో వాళ్లకు సర్టిఫికేట్స్ ఇవ్వకుండా, ఎగ్జామ్స్‌లో కూర్చుండబెట్టే పరిస్థితి ఏర్పడుతుంది. ఒక్కరూపాయి అయిన కన్సిడర్ చేస్తున్నాము, ఇస్తున్నామని చెప్పడం లేదు. నేను ఏది ఇవ్వకపోయినా ఇది ఇస్తారులే అనుకున్నాను. అది కూడా చెప్పకుండా మాకు ఫైనాన్షియల్‌గా చాలా ఇబ్బందులున్నాయి, మార్చి లోపల పెంచే ప్రయత్నం చేస్తామని చెబుతున్నారు తప్ప రెండవ విషయం చెప్పడం లేదు. కులవృత్తుల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. వారికి ఫైనాన్షియల్ అసిస్టెన్స్ కొద్దిగా అయినా ఇవ్వాలి. చేతివృత్తుల వాళ్లకు చేతులు, కాళ్లు తప్ప వారి దగ్గర ఏమి లేదు. ఆస్తిపాస్తులు లేనటువంటి కులవృత్తుల వాళ్ల పరిస్థితి

అధ్వానంగా ఉంది. జాలర్లను తీసుకున్నా, చాకలి, మంగలి వాళ్లను తీసుకున్నా అంతే. మేము ఆరోజు ఆదరణ పెట్టడానికి చాలా ఆలోచన చేసి పెట్టాము. మీరు ఒకసారి ఆలోచించండి. చాకలి, మంగలి వాళ్లు ఆ వృత్తి చేసుకుంటున్నారు, నాయిబ్రాహ్మిన్స్ సెలూన్స్‌లో ఉంటున్నారు. సిటీకి వచ్చి బ్యూటీపార్లర్స్‌లో, సెలూన్స్‌లో ఉంటున్నారు. జాలర్లు చాపలుపట్టుకోవడానికి పనికొస్తారు. మోడ్రనైజ్ అయిన తరువాత ఈనాడు ఆక్వాకల్చర్ వచ్చింది. ఏ ఒక్క ఆక్వాకల్చర్ యజమాని ఫిషర్‌మ్యాన్‌గా కనపడడం లేదు. వడ్డర్లు తీసుకున్నా అంతే, ఏ వృత్తి తీసుకున్నా అంతే. పెద్ద పెద్ద కాంట్రాక్ట్లు ఇచ్చారు. అరవై వేల కోట్ల రూపాయల కాంట్రాక్ట్ చేపడుతున్నారు. ఒక్క కాంట్రాక్టర్ కూడా బి.సి కాంట్రాక్టర్ లేడు. ఆ విధంగా మోడ్రనైజేషన్ వచ్చినతరువాత, వీళ్లు మాత్రం కూలీలుగానే పనిచేస్తున్నారు. కాబట్టి వాళ్లను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఆ కార్యక్రమం మొదలుపెడితే ఈనాడు ఒక్కటీ లేకుండా బి.సి ఫైనాన్స్ కార్పొరేషన్‌ను క్లోస్ చేసే పరిస్థితికి తీసుకొచ్చారు. జి.ఒ.23 గురించి మాట్లాడారు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది, ఆ కోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది, ఈ కోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది అని చెబుతున్నారు. అన్ని జడ్జిమెంట్లు రాజ్యాంగాన్ని కోట్ చేస్తూ చెబుతున్నాయని మినిస్టర్ గారు కొంతమంది మాట్లాడిన సభ్యులు ఆ విధంగా చెప్పారు. రాజ్యాంగ నిర్దేశకులు మహానుభావుడు అంబేద్కర్ గారు చాలా క్లియర్‌గా రాజ్యాంగంలో ప్రతి పేజీలో రాసారు. ఈక్వాలిటీ రావాలి, సమాన అవకాశాలు ఉండాలి, సంపద అందరికీ చెందాలని పదే పదే గుర్తుచేసారు. ఇప్పుడు ఏమి ఈక్వాలిటీ ఉంది? ఏమి వచ్చింది?

అధ్యక్షా, జి.ఒ 23 లోపల .....

(మైక్ కట్ చేసారు)

MR. SPEAKER: Devendar Goud garu, please listen to me now. ప్రతి పొలిటికల్ పార్టీ నుండి అందరూ మాట్లాడారు. ఈచ్ పొలిటికల్ పార్టీ నుండి, ఎవరికి కావలసిన సమయం వారికి ఇచ్చాము. మినిస్టర్ గారు రిప్లై ఇచ్చారు. రిప్లై ఇచ్చినతరువాత any specific issue you want to address అది చెప్పండి. అంతేకాని, మళ్లీ చర్చ అంటే it will become difficult. ఆల్‌రెడీ మీ పార్టీ నుండి మాట్లాడారు. రామకృష్ణుడు గారు సుమారు 43 నిమిషాలు మాట్లాడారు. వారు ఎక్స్‌ప్రెస్ చేసారు. I am not disputing the subject point. ఇష్యూ ఏమిటంటే, ఆల్‌రెడీ చర్చ ముగిసింది, మినిస్టర్ గారు రిప్లై ఇచ్చారు. ఆ తరువాత we are only on clarification. ఈరోజు ఉదయం మనం అనుకున్నాము. సమయం పాటించుకోవాలి, పద్ధతి ప్రకారం చర్చ జరగాలి, అది జరిగితేనే మిగతా ఇష్యూస్ వస్తాయని ఒక అభిప్రాయానికి వచ్చాము. ఒక గంట కింద మనం అనుకొని మళ్లీ దాన్ని బ్రేక్ చేసుకుంటే it becomes impossible. I need not explain how the clarifications are sought and how to get replies from the Government.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: జి.ఒ 23 ఇష్యూ చేసారు. ఒకసారి ఆ పేరా చదవమనండి. మేము ఏ కులాన్ని తీసెయ్యదలచుకోలేదని మీరు చెబుతున్నారు. తీసెయ్యదలచుకున్నప్పుడు జి.ఒ ఎందుకు ఇవ్వాలి? జి.ఒలో క్లియర్‌కట్ గా చెప్పారు. To undertake revision of the list with a view to - with a view to why I am insisting on it is to exclude from such a list, those classes ceased to be BC classes -

మ 2.00

ఇది క్లియర్ కట్‌గా ఉంది. ఇది స్పష్టమైన జి.ఓ ఇచ్చినప్పుడు టోటల్‌గా అన్నీ రెవ్యూ చేయండి. ఏ కులాలైతే తొలగిస్తున్నామో ఆ కులాల పరిస్థితి మొత్తం కూడా రికమెండ్ చేయండి. మీరు జ.ఓ ఇష్యూ చేశారు. ఆ జి.ఓకు అర్థమే లేదు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది అని చెప్పి దాని ప్రకారం ఇచ్చింది. జడ్జిమెంట్ ఇచ్చినా ఎన్నిసార్లు గవర్నమెంట్ ఎక్స్‌టెండ్ చేయలేదు. ప్రతిసారి 10 ఇయర్స్ ఎక్స్‌టెండ్ చేసుకుంటూ వచ్చారు రిజర్వేషన్స్‌ను. ఇవ్వాళ మీరు కొత్తగా రెవ్యూ చేసేసి తొలగించవలసిన అవసరం ఏమి వచ్చింది? అది ఇవ్వాళ ఏ విధంగా ఉంది? కనుక దీనిపైన స్పష్టంగా జీ.ఓ రద్దు చేయవలసిందే. ఈనాడు హాస్టల్స్ కానీ, బడ్జెటరీ ప్రొవిజన్స్ కానీ ఇమీడియట్‌గా రెయిజ్ చేయాలి. ఈ సంవత్సరమే 87 శాతం ఉన్న బిసి హాస్టల్స్‌లో రిజల్ట్ 72 శాతానికి మీ పుణ్యమా అని చెప్పి పడిపోయింది. పరిస్థితి రోజు రోజుకు దిగజారిపోతున్నది. బిసి వెల్ఫేర్

మినిస్టర్ గారిని కోరుతున్నాను. మేము స్టడీ సర్కిల్స్ ఇంట్రడ్యూస్ చేశాము. ఐ.ఎ.ఎస్ ఆఫీసర్స్ సెలెక్ట్ అయ్యారు దాని నుంచి. అటువంటి స్టడీ సర్కిల్స్ కూడా క్లోజ్ చేశారు. ఇంత క్రూరంగా ప్రవర్తిస్తుంటే మేము ఎట్లా ఊరుకుంటాము? పసి పిల్లల మీద ఇంత కక్ష సాధింపుగా, పగపట్టిన విధంగా ప్రభుత్వం చేస్తున్నది. జవాబు చెప్పాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. నాలుగు క్లారిఫికేషన్స్ ఉన్నాయి. ఈ నాలుగు క్లారిఫికేషన్స్‌లో ప్రధానమైనది నాబార్డ్ ఆధారంతో ప్రభుత్వం గ్యారంటీ ఇస్తే బ్యాంకులు, ఫెడరేషన్స్ నాయీ బ్రాహ్మిన్, గీత, రజక వీటికి అన్నిటికి అప్పియర్డ్ అని ఇక్కడ ఉంది. కనీసం నాబార్డ్ ఆధారం చేసుకుని వీటికి అప్పియర్డ్ అని చెప్పడానికి ప్రయత్నం చేస్తారా? లేదా? ఆలోచించండి. రెండవది – ఇప్పుడున్నటువంటి పరిస్థితులలో వడ్డెరలకు సంబంధించి కంట్రాక్టర్ల క్రింద కూలీలుగా ఉండేట్లు బిసిలు అణగారిపోతున్నారు. వారికి మట్టి పని ఇప్పించే ప్రయత్నం చేయండి. మత్స్య కార్మికులకు సంబంధించి 10 శాతం ఏటా పెంచుతున్నారు. ముఖ్యమంత్రి గారు ఉన్నారు. గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌కు సంబంధించింది కాబట్టి ఆ మినిస్టర్ గారు చెప్పలేదు. చెరువులు నిండినా, నిండకపోయినా 10 శాతం వేస్తున్నారు. దానిని ఆలోచించండి. ఇప్పుడున్న పరిస్థితులలో వెలుగు ఉంది. ఆ వెలుగు కార్యక్రమానికి సంబంధించి బిసిలకు తగిన ప్రాధాన్యత రావడం లేదు. ఈ వెలుగు ద్వారా ఆర్థికపరమైన పరిపుష్టి కోసం ముఖ్యమంత్రి గారు ఆలోచించవలసిన అవసరం ఉంది. గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌ను కోఆర్డినేట్ చేయాలి. నేను చాలా విషయాలు చెప్పాను. బిసి జనాభాకు సంబంధించి ఎప్పుడో ఎక్కడ ఏ అవసరం కోసం చేశారో జనాభా లెక్క చేశారు. మళ్లీ ఇప్పటి దాకా లేదు. ముఖ్యమంత్రి గారు పవిత్రమైన కార్యక్రమం ప్రాజెక్టుల కోసం చేస్తున్నారు. అదే కార్యక్రమాన్ని ఈ ఆంధ్ర దేశంలో చేయండి. చరిత్రలో మిగిలిపోతారు. మీకు అదనంగా వచ్చే ఆర్థిక భారం కూడా లేదు. జనాభా లెక్క తెలుస్తుంది. లిటరసీ తెలుస్తుంది. మావిళ్లపల్లికి సంబంధించి 1500 ఎకరాలకు షీప్ గ్రేడింగ్ కు సంబంధించి గత ప్రభుత్వం రు.5.00 కోట్లు ఇచ్చారు. ఆ రు.5 కోట్లు తీసుకుని మీరు ఫెడరేషన్ ఏర్పాటు చేయబోతున్నారు. దానిని వాపస్ తీసుకుంటారా? లేక సబ్‌స్టిట్యూట్ చేస్తారా?

మంత్రి గారు చెప్పారు. చెప్పిన సమాధానం చాలా బాగుంది. ఎఫెక్టివ్‌గా ఉంది. కానీ స్వతంత్రం రాక పూర్వం, స్వతంత్రం వచ్చిన తరువాత, ఉమ్మడి రాష్ట్రానికి సంబంధించి చెప్పారు. మా తాతలు నేతులు తాగారు. మా మూతులు వాసన చూడండి అంటే ఇప్పుడు కడుపు నింపుతుందా? ముఖ్యమంత్రి గారు ఈ నాలుగు పాయింట్ల మీద రియాక్ట్ కావాలి. వీరికి ఎస్ఎస్ఐ యూనిట్స్ పెట్టిస్తున్నారు. ఎక్కువ ప్రాధాన్యత కలుగజేయండి. దయచేసి చరిత్రలో చెప్పుకునే విధంగా చేయండి. మెజారిటీ 52 శాతం ఉన్న జనాభాకు క్యాటగారికల్‌గా చేస్తే కొంతలో కొంత ఉపయోగం ఉంటుంది. అస్యూరెన్స్ ఇస్తే బాగుంటుంది. ఆ విధంగా చేయమనండి.

శ్రీ చాడా వెంకట రెడ్డి:- బిసిలకు సంబంధించి స్కాలర్‌షిప్స్ ప్రాబ్లమ్ పెద్ద ఎత్తున ఉంది. విద్యార్థి సంఘాలు ఆందోళన చేస్తున్నారు. అందువల్ల స్కాలర్‌షిప్స్ ఇవ్వనందు వల్ల కాలేజెస్‌కు, స్కూల్స్‌కు రానివ్వడంలేదు. వెళ్లగొడుతున్నారు. ఎగ్జామ్స్ రాయనివ్వరు. ఒకవేళ ఎగ్జామ్స్ రాసినా సర్టిఫికెట్స్ ఇవ్వరు. తప్పనిసరిగా ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్‌ను ఇవ్వడానికి ఆలోచన చేయాలి. బి. సి. కార్పొరేషన్‌లో మార్జిన్ మనీ లేదు అంటున్నారు. అందువల్ల నాబార్డ్ ద్వారా ఇతర పద్దుల ద్వారా బిసిలను ఆదుకుని ప్రభుత్వం తప్పని సరిగా ఆర్థిక సహాయం చేయాలని మనవి చేస్తున్నాను. గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియో సంవత్సరం గడచినా అందడం లేదు. ప్రమాదవశాత్తు పడి చనిపోయినవారికి అందడం లేదు. ఇబ్బందులు వచ్చిన వారికి ఆర్థిక సహాయం అందాలి. దానిని కూడా ప్రభుత్వం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఇ. రాజేందర్:- నేను మంత్రిగారిని కోరుతున్నాను. నిన్న చెప్పిన దానిలో నాకు సమాధానం రాలేదు. బిసి కమిషన్‌కు చట్టబద్ధత కలుగ జేస్తున్నారా, లేదా? దానికి కర్నాటక గవర్నమెంట్ ఏ విధంగా ఫండ్స్ ఎలకేట్ చేసిందో ఆ విధంగా మీరు కూడా

చేస్తారా, లేదా? జనాభా లెక్కలు కానీ ఇతరత్రా కానీ చేస్తున్నామా, లేదా? మనం ఇక్కడ స్కాలర్‌షిప్స్ కానీ, పాకెట్ మనీ కానీ ఫీజుల విషయంలో రిస్ట్రిక్షన్స్ లేకుండా విద్యార్థులందరికీ సమకూరుస్తామా, లేదా? కుల వృత్తులలో ఇంకా నూటికి 70 శాతం ఉన్నారు. కాబట్టి వాటిని మాడర్న్ టెక్నాలజీతో అనుసంధానం చేసి వారికి ఇన్‌పుట్స్, ఇతర మార్కెటింగ్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా, లేదా? అన్నిటికంటే ఇంపార్టెంట్ ఇవ్వాళ ప్రభుత్వ పరంగా ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ తక్కువ అవుతోంది. ఉద్యోగాల విషయాలలో మన సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది ఇప్పటికే. ప్రైవేట్ స్కూల్స్‌లో కానీ, కాలేజెస్‌లో కానీ ప్రైవేట్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో కానీ మన పెట్టుబడి లేనప్పుడు మేము ఎలా చేస్తాము అని రిజర్వేషన్ పాటించడం లేదు. అందుకని మనం ఇంటర్‌ఫియర్ అయితే తప్పు కాదు. ప్రైవేట్ ఇన్‌స్టిట్యూట్స్‌లో మనం బిసిలకు రిజర్వేషన్ కల్పించే పద్ధతి ఏమైనా ఆలోచన చేస్తున్నామా, లేదా? కార్పొరేషన్స్ ఉన్నాయి. అంతకు ముందు బాడుగ కూడా లేదు. ఇప్పుడు బాడుగతో రన్ అవుతున్నాయి. వీటికి ఫండ్స్ ఏలకేట్ చేస్తున్నామా లేదా? మురళీధరన్ కమిషన్ సూచించిన వాటిని ప్రభుత్వం అడాప్ట్ చేస్తుందా, లేదా? తప్పని సరిగా మంత్రి గారు క్లారిఫై చేయవలసిన అవసరం ఉంది.

శ్రీ కె. పార్థసారధి:- రాజీవ్ అభ్యుదయం క్రింద బ్యాంక్ లింకప్‌తో రు.50 కోట్లు ప్రతి సంవత్సరం ఇస్తున్నారు. కాకపోతే గ్రౌండింగ్‌లో ప్రాబ్లమ్ ఉంది. బ్యాంకర్స్ ఎవరూ కూడా బలహీన వర్గాలకు లోను ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. గవర్నమెంట్ వారు మార్జిన్ మనీ రిలీజ్ చేస్తున్నారు. కాబట్టి బ్యాంకర్స్‌తో ప్రభుత్వం చర్చించి దానికి ఏదైనా కాంక్రీట్ ప్రపోజల్ పెట్టడానికి ఒకసారి ఆలోచన చేయాలని మీ ద్వారా మంత్రి గారికి మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు కొన్ని ఆర్థిక రిజర్వేషన్స్ చేయాలని కోరుతున్నాను. దాని పైన కూడా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్:- ఒక్క విషయం అధ్యక్షా, నేను ఈ అంశాన్ని మళ్లీ ఒకసారి చాలా క్లియర్‌గా నేను ఇదివరకే తెలుగు దేశం పార్టీ సభ్యులను అడిగాను. మీరు 31.5.2001 లో జి.ఓ.ఎమ్.ఎస్. నెం. 23 ఇష్యూ చేసిన తరువాత మీరు ఎమెండ్‌మెంట్ తీసుకు వచ్చి subject to the revision that may be suggested why A.P. Commission for Backward Classes ఎందుకు మీరు చేశారో దీని వలన చేశామని చెబుతున్నాను.

మ. 2.10

మీరు ఆ రకంగా చేసిన దానివల్ల యిది తెచ్చామని మేము చెబుతున్నాము. మీరే దానికి జవాబు చెప్పారు. పది సంవత్సరాల తరువాత అప్‌లిఫ్ట్‌మెంట్ జరుగుతుందని, సోషల్లీ ఫర్వార్డ్ అవుతారనే అభిప్రాయం వుంది. వేరియస్ రీజన్స్ వల్ల జరగడం లేదు. కాన్సిక్యూటివ్ గవర్నమెంట్ అది ఎక్స్‌టెండ్ చేస్తోంది. ప్రభుత్వం ఎటువంటి పరిస్థితుల్లోను అటువంటి ఆలోచన లేదని చెప్పింది. సుప్రీంకోర్టు డైరెక్షన్ ప్రకారం యాక్ట్ తయారు చేస్తే , దానిలో మేము పొందుపరచింది ఓపెన్‌గా పొందుపరచాము. మీరు యిన్‌డైరెక్ట్‌గా పొందుపరచారు. అదే డిఫరెన్స్. మేము ఈ ఎమెండ్‌మెంట్ యివ్వవలసిన అవసరం ఏమి వచ్చిందనేది మీకు తెలుసు, మాకు తెలుసు, అందరికీ తెలుసు. ఇప్పుడు మేము వచ్చి ఏదో చేస్తున్నామనడం కరెక్టు కాదు. ఇప్పుడు స్కాలర్‌షిప్స్ విషయం అందరూ రెయిజ్ చేశారు. నాకు పూర్తి సానుభూతి వుంది. ఇంతకు మునుపు రామకృష్ణుడు గారు స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ వారి లెటర్ చదివారు. మమ్ములను క్రిటిసైజ్ చేస్తూ , మమ్ములను డిమాండ్ చేస్తూ , మిమ్ములను, మీ ప్రభుత్వ కాలంలో బ్రహ్మాండంగా యిచ్చారంటూ పొగడుతూ, మేము యివ్వలేదంటూ చదువుతే నేను సంతోషపడే వాడిని. గతంలో 47 శాతం యిచ్చేది యిప్పుడు 54 శాతం యిస్తున్నా మాకు సంతృప్తి లేదు. ఇంకా ఎక్కువగా యివ్వాలనే కోరిక వుంది. మరొక రెండు నెలల్లో కొత్త బడ్జెట్ వస్తుంది. కొత్త బడ్జెట్‌లో ఖచ్చితంగా యింక్రీజ్ చేస్తామనే మాట – ఎంత ఏమిటో యిప్పుడే చెప్పలేను – చెబుతున్నాను. దేవేందర్ గౌడ్ గారు బ్యాక్‌వార్డ్ క్లాసెస్ మంత్రి కాదు. ఆ ప్రభుత్వంలో ఆయన చాలా పెద్ద మంత్రి. ఆనాడు 47 శాతం యిస్తే వంద శాతం యివ్వండని ఎందుకు అడగలేదు? బ్యాక్‌వార్డ్ క్లాసెస్‌ను పైకెత్తుకునే నాయకుడు ఆనాడు ఎందుకు అడగలేదు? మేము ముఖ్యమంత్రితో చెప్పి , ఎట్టి పరిస్థితుల్లోను రోశయ్య గారిని ఒప్పించి ఈసారి బడ్జెట్‌లో

ఎక్కువ చేయించుతాను. ఎంత అనేది యిప్పుడే చెప్పలేను. ఖచ్చితంగా ఎక్కువ చేయించగలననే ధైర్యం నాకుంది. ఆనాడు వారు ఆ పని ఎందుకు చేయలేదు? నోముల నర్సింహయ్య గారు ఒక మాట అన్నారు. నాబార్డ్ ద్వారా ఒకవేళ గవర్నమెంట్ గ్యారంటీ యిస్తే మాకు రుణం యివ్వడానికి సిద్ధంగా వున్నారా అని అడిగారు. ఆ విషయం ప్రభుత్వ పరంగా పరిశీలిస్తాము. రిపేమెంట్ రాదనేది వారి భయం . వారు ఏమన్నారంటే ఇందిరా క్రాంతి పథకం క్రింద తమకు న్యాయం జరగడం లేదని అన్నారు. నేను రెస్పాన్సిబిలిటీ తీసుకుంటున్నా ను. ఇందిరా క్రాంతి పథకం ద్వారా 50 శాతం పైబడిన బిసిలకు లబ్ధి కలిగే విధంగా చేసే బాధ్యత నాది అని సంబంధిత మంత్రిగా కమిట్‌మెంట్ యిస్తున్నాను. నాబార్డ్ యిస్యూకు సంబంధించి బ్యాంకర్స్‌తో మీటింగ్ కన్వీన్ చేయడం జరుగుతుంది. బ్యాంకర్స్ ఎవరైనప్పటికీ రిపేమెంట్ రావాలని అంటున్నారు. We the Public Representatives have to support it. రుణం తీసుకొని యువత ఉపాధి పొంది తిరిగి చెల్లించవలసి వుంటుంది. అందువల్ల ఖచ్చితమైన నిబంధనలు పెట్టి, లక్ష రూపాయల లోన్‌కు రు. 2 లక్షలసెక్యూరిటీ కావాలనే నిబంధనలను సడలింపజేయించే విషయంలో ప్రభుత్వం కొంతమటుకు చర్యలు తీసుకుంటుంది. వారికి లిబరల్‌గా లోన్స్ యిచ్చే విధంగా మా వంతు ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. నాగేందర్ గారు బిసి కమిషన్‌కు గల చట్టబద్ధత గురించి అడిగారు. చట్టపరంగానే బిసి కమిషన్ ఫార్మ్ చేయబడింది. అది ఒక యాక్ట్. టెరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ వుంది. ఆ టెరమ్స్ ఆఫ్ రిఫరెన్స్‌కు ప్రభుత్వం తరఫున యాడ్ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ప్రైవేట్ యిండస్ట్రీస్‌లో రిజర్వేషన్ గురించి అడిగారు. ఆ విషయం పరిశీలిస్తాము. బ్యాంకర్స్‌తో ఖచ్చితంగా మాట్లాడతామని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: The issue is over. Hence, I request the Hon'ble Leader of the Opposition to be very precise. Before that a couple of issues have been raised in the form of supplementaries and clarifications and the Minister concerned has already replied.. This is the final reply of the G^óþovernment.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మేము ప్రొటెస్ట్ చేస్తాము.

MR.SPEAKER: That is the final reply by the Government. If you are not satisfied with the reply of the Government, as the matter is closed, you have to register your protest only.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: ఎందుకు ప్రొటెస్ట్ చేస్తున్నామో చెప్పాలి కదా అధ్యక్షా. బయటి వారికి, ప్రజలకు కన్‌ఫ్యూజన్ వుండకూడదు. మీరు చెప్పినట్లు దాన్ని రిఫర్ చేయవలసిన పనిలేదు. ఏమి చెప్పినా, దాన్ని అమలుచేయాలి కదా. అధ్యక్షా, ఈ సెబ్జెక్ట్‌పై మూడు రోజులు చర్చించాము. కొంతవరకైనా బిసిలకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఆశించాము. మూడు రోజుల డిస్కషన్ తరవాత , రాష్ట్రంలోని బిసిలలో ఒక ఆవేదన వుంది. వారి సమస్యలకు ఈ చర్చల ద్వారా కొంతవరకైనా న్యాయం జరుగుతుందనుకుంటే , ప్రభుత్వం మొండి వైఖరిని అవలంబిస్తోంది. ఏ యిస్యూకి సంబంధించి అయినా కొంతవరకైనా ముందుకు వచ్చి, ఫలానా సమస్యను పరిష్కారం చేస్తున్నాము, ఫలానా సమస్యను రాబోయే రోజుల్లో పరిష్కారం చేస్తాము అని చెప్పే పరిస్థితిలో లేరు. జీవో నంబర్ 23లో చాలావరకు కన్‌ఫ్యూజన్ వుంది. మీ మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. అన్ని జిల్లాలలో ఆందోళన జరుగుతోంది. ఎట్టిపరిస్థితుల్లో అయినా జీవోను విత్‌డ్రా చేయమంటే చేయనందుకు నిరసనగా రాష్ట్రం మొత్తం మీద బిసి విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. ఈ సంవత్సరం వారు పరీక్షలకు కూర్చోవలసి వున్నది. వారికి ఫీజులకు డబ్బు లేని పరిస్థితి వుంది. ఇన్‌స్టిట్యూషన్స్ వారు ఆదరించే పరిస్థితిలోలేరు. ఏదయినా అడిగితే నెక్స్ట్ యియర్ బడ్జెట్‌లో యిస్తామంటారు. ఇప్పుడు యిచ్చే పరిస్థితి లేదు. వెనుకబడిన వర్గాల వెల్ఫేర్‌కు ఉద్దేశించిన బడ్జెట్ బాగా తగ్గిపోయింది. మీరు ఫిగర్స్ చెబుతారు. కంపేరిటివ్‌గా మీబడ్జెట్‌కు అనుగుణంగా వెల్ఫేర్ బడ్జెట్ పెరగలేదు. దాన్ని నిరసిస్తున్నాము. వృత్తిపనివారు, కల్లుగీత కార్మికులు, వీరందరి పొట్ట కొట్టే విధంగా జీవో నంబర్ 767 తీసుకువచ్చారు. దాన్ని విత్‌డ్రా చేయవలసిందిగా కోరుతున్నాము. కానీ మీరు విత్‌డ్రా చేయడం లేదు. దీన్ని నిరసిస్తున్నాము. గొర్రెల కాపర్ల విషయంలో గొర్రెలకు డివార్మింగ్ యిచ్చే పరిస్థితిలో కూడా మీరు

లేరు.  11 లక్షల గొర్రెలు చనిపోతే ప్రభుత్వం ముందుకు వచ్చే పరిస్థితి లేదు.  మేము గొర్రె ఒక్కింటికి రు. 2000 నష్టపరిహారం యివ్వమంటే యివ్వడం లేదు.  దీన్ని నిరసిస్తున్నాము.  అదేవిధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ద్వారా  గాని, ఏజన్సీస్ ద్వారా గాని సునామీ వచ్చినప్పుడు పెద్ద ఎత్తున డబ్బు వచ్చింది.  కానీ ఆడబ్బు మత్స్య కార్మికులకు అందలేదు.  చాలావరకు రిహాబిలిటేట్ చేయలేకపోయారు.  దాన్ని నిరసిస్తున్నాము.  ఆకలి చావులు, ఆత్మహత్యలు గీత కార్మికులు, చేనేత కార్మికులు, చేతి వృత్తుల వారు చాలామంది చేసుకుంటున్నారు.  వారికి ఎక్స్‌గ్రేషియా యివ్వమంటే యివ్వలేకపోతున్నారు.  దాన్ని నిరసిస్తున్నాము. ఆదరణ పథకాన్ని రెవ్యూ చేయమన్నాము.  కానీ మీరు రెవ్యూ చేయడం లేదు.  అదేమాదిరిగా ఈరోజు స్టడీ సర్కిల్స్‌ను పూర్తిగా మూసివేశారు.  ఆవిధంగా కూడా చాలా అన్యాయం జరుగుతోంది.  ఈరోజు మీరు చరిత్ర మాట్లాడుతున్నారు తప్ప  వెనుకబడిన వర్గాల వారు చాలా కష్టాల్లో వున్నారు.  ఎందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన వర్గాల పట్ల కక్ష కట్టినట్లు  నిరంతరం ప్రవర్తిస్తోంది? వారికి సామాజిక న్యాయం చేయడం లేదు.  వారికి కావలసిన వసతులు యివ్వడం లేదు.  వారిని ఆర్థికంగా  దెబ్బతీస్తున్నారు. వీటన్నింటిని మా పార్టీ నిరసిస్తూ , వీటన్నింటిపైన వాకౌట్ చేస్తున్నది.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ నోముల నర్సింహయ్య:  అధ్యక్షా, స్కాలర్‌షిప్స్ యివ్వకపోవడం వల్ల విద్యార్థులు తమ చదువు బందు చేసే పరిస్థితి ఏర్పడుతోంది.

మిస్టర్ స్పీకర్: నర్సింహయ్య గారూ, యిస్యూ ఏమిటంటే ప్రభుత్వం నుండి సమాధానం వచ్చింది.  అది ఫైనల్ రిప్లయ్. మీరంతా అడిగిన దానికి ప్రభుత్వం నుండి ఎంత సమాచారం రావాలో అంత సమాచారం వచ్చింది.  ఫర్‌దర్‌గా యిస్యూక్లోజ్ అయింది.  ఇస్యూ క్లోజ్ అయినందున మీ ప్రొటెస్ట్ రిజిస్టర్ చేసుకోండి.

శ్రీ నోముల నర్సింహయ్య:  విద్యార్థుల చదువులు బంద్ అవుతున్నాయి.  ప్రభుత్వం ముందుకు రావడం లేదు.  జనాభా లెక్కల విషయంలో – కౌరవ సంతానం కాదు పాండవ సంతానం – ప్రభుత్వం నుండి కనీస రియాక్షన్ లేదు.  యస్‌యస్‌ఐ యూనిట్స్ మాదిరిగా  పెట్టి వృత్తిదారులను ఆదుకోండని చెబుతున్నాము.  బిసిలను, వెనుకబడిన వర్గాలను వాడుకొని వదిలివేసే సాంప్రదాయం  అధిగమించండని ఈ ప్రభుత్వానికి చెబుతున్నాము.  అది ఆలోచించుకోకపోవడం అత్యంతబాధాకరం . అందుకని సిపియం పార్టీ తరఫున  ప్రొటెస్ట్ చేస్తున్నాము.

శ్రీ చాడా వెంకటరెడ్డి:  అధ్యక్షా, మూడు రోజులుగా ఈ చర్చ జరుగుతోంది.  సారాంశం ఏమంటే ఎక్కడ వేసిన గొంగడి అక్కడే వుంది అన్నట్లుగా వుంది.  బిసి విద్యార్థుల స్కాలర్‌షిప్స్‌కు సంబంధించి ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకుండా వుంది.  వారి బ్రతుకులు బజారుపాలయ్యే  పరిస్థితి నెలకొని వుంది.  ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించాలి. ప్రభుత్వం నుండి సరియగు ఆన్సర్ రాలేదు.  767 జీవోకు సంబంధించి  గీత కార్మికులు 50 కిలోమీటర్ల దూరంలో వృత్తిని కోల్పోయారు.  బ్యాంకులు ముందుకు వచ్చి బిసిలకు డైరెక్ట్ లోన్స్ యివ్వడం లేదు.  బిసి కార్పొరేషన్ దగ్గర మార్జిన్ మనీ లేదు. డైరెక్ట్ లోన్స్‌కు సంబంధించి ప్రభుత్వం నుండి స్పందన లేదు.  వీటన్నింటికి సంబంధించి మా సిపిఐ పార్టీ తరఫున నిరసన వ్యక్తం చేస్తున్నాను.

డాక్టర్ జి. విజయరామారావు:  అధ్యక్షా, విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ పెంచలేదని అనేక పార్టీలు పేర్కొన్నా ప్రభుత్వం నుండి స్పందన లేదు.  ప్రధానంగా దారిద్ర్య రేఖకు దిగువన బ్రతుకుతున్న పేద కుటుంబాల వారికి పావర్టీ ఎలివేషన్ ప్రోగ్రామ్ యింప్లిమెంట్ చేస్తున్న సందర్భంగా బ్యాంక్స్ కోఆపరేషన్ తక్కువగా వుంది.  ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి.  ఇంకా చేపట్టబడిన

అనేక కార్యక్రమాలు గ్రౌండ్ కాకుండా ఫెయిల్ అవుతున్నాయి. వీటికి సంబంధించి పకడ్బందీగా కార్యక్రమం చేపట్టే విషయంలో మంత్రిగారి నుండి స్పష్టమైన సమాధానం రానందుకు మేము నిరసన వ్యక్తం చేస్తున్నాము.
ము.2.20

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వం కేవలం సానుభూతి చూపుతూ, మొసలి కన్నీరు కారుస్తున్నందుకు, బి.సి.లకు నిజంగా రావలసిన న్యాయమైన వాటా ఇవ్వనందుకు, జి.ఓ. ఎం.ఎస్. నంబరు 767ను ఉపసంహరించుకోనందుకు, 1.51 లక్షల బి.సి. విద్యార్థుల స్కాలర్‌షిప్పుల దరఖాస్తులను క్లియర్ చేయనందుకు, బి.సి. ఫైనాన్స్ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసి, ఉపాధి పథకాలకు మార్జిన్ మనీ ఇవ్వనందుకు నిరశనగా బిజెపి శాసనసభా పక్షం వాకౌట్ చేస్తున్నది.

(శ్రీ జి. కిషన్‌రెడ్డి సభ నుండి వాకౌట్ చేశారు )

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : సార్, ప్రధాన ప్రతిపక్షపార్టీ నాయకులు మాట్లాడిన విషయాన్ని నేను ఇప్పుడే చూశాను. ఏదో ఒక విధంగా మరీ ముఖ్యంగా జి.ఓ. ఎం.ఎస్.నంబరు 23 గురించి రాజకీయం చేసే ప్రయత్నం. We can understand. బడ్జెట్ చాలినంత లేదు, మరింత పెంచాలి. అయితే ఇంతకు ముందు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన పర్సెంటేజ్ కంటే ఎక్కువ స్కాలర్‌షిప్పులు ఇస్తున్నాము, అమౌంట్ కూడా ఎక్కువగా ఇస్తున్నాము. అయితే మా మంత్రిగారు చాలా క్లియర్‌గా చెప్పారు. We are not happy, but depending upon the budget constraints, though we have done better than the earlier Telugu Desham Party Government both by way of budget provision as well as percentage also, we will definitely increase their budget and every eligible person will be benefited. ఇప్పుడు ఉన్న దాని కంటే substantial గా పెంచే ప్రయత్నం చేస్తాం. అందులో తేడా ఏమీ ఉండదు.....

(అధికార పక్షం నుండి హర్షాతిరేకం )

ప్రతిపక్షనాయకుడు అయితే జి.ఓ. 23ను కోట్ చేస్తూ, మేమేదో కొత్తగా చేసినట్లు చెపుతున్నారు. కేవలం సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం ఇప్పుడు జి.ఓ.23 జారీ చేస్తే, ఇన్సిడెంటల్‌గా అంతకు ముందే అంటే 2001లో ఆయన జారీ చేసిన జి.ఓ. కూడా 23, అదే సబ్జెక్టు పైన. ఆ జిఓ 23కు మళ్లీ క్లారిఫికేషన్ ఇస్తూ 15రోజుల్లో ఇంకొక జి.ఓ. ఇచ్చారు. ఆ జి.ఓ.లో క్లియర్‌గా Revision / Review అనే మాట వాడారు. అదే అర్థం వచ్చేటట్లు కొంచెం కూడా తేడా లేకుండా మేము జి.ఓ. 23 ఇచ్చామే తప్ప మరొకటి కానే కాదు. టెక్నికల్‌గా సుప్రీంకోర్టు జడ్జిమెంట్ కోట్ చేయవలసిన అవసరం వచ్చింది కాబట్టి అది ఇచ్చాం తప్ప మాకు ఏ ఒక్క వెనుకబడ్డ కులాన్ని వెనుకబడిన తరగతుల జాబితానుండి తీసేసే ఉద్దేశ్యం లేదు లేదు లేదు అని చాలా గట్టిగా చెపుతున్నాను.....

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఆయనగారేమో, మేమేదో కక్ష కట్టినట్లుగా చేస్తున్నాం అంటున్నారు. కేవలం రాజకీయ దివాళాకోరుతనంతో మాట్లాడుతున్నారు.....

(అధికార పక్ష సభ్యుల నుండి హర్షధ్వానాలు )

రాజకీయమైన లబ్ది పొందడానికి మాట్లాడుతున్నాడు తప్ప ఇంకొకటి కాదు. మీరు ఏ విధంగానూ, ఎంత గట్టిగా చెప్పినా, ప్రజల్ని ఏ విధంగా మోసం చేయడానికి ప్రయత్నం చేసినా, ఈ రాష్ట్రంలో వెనుకబడిన కులాలకు సంబంధించిన ప్రజలు చంద్రబాబునాయుడును గాని, వారి పార్టీని గాని నమ్మే పరిస్థితిలో లేనే లేరు. తప్పనిసరిగా మేము బి.సి.ల వెంటే నిలబడతాము, ప్రతి ఒక్క మైనార్టీతో నిలబడతాము, ప్రతి దళితుడితో నిలబడతాము, ఆర్థికంగా, సాంఘికంగా, సామాజికంగా ప్రతి ఒక్క వెనుకబడ్డ వర్గంతో నిలబడతాము. అందుకే ఇందిరమ్మ వంటి పథకాలు ప్రవేశపెడుతున్నాము. ప్రతి ఒక్క వెనుకబడ్డ కులానికి, ఆర్థికంగా వెనుకబడ్డ ప్రతి ఒక్కరికి మేలు చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నాము. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిని చేయడంలో ఏ మాత్రం

వెనుకడుగు వేసే  ప్రసక్తి లేదనే విషయాన్ని మనవి చేస్తూ, జి.ఓ. 23 గురించి ఏ ఒక్కరు కూడా అనుమానం ఉంచుకోవలసిన అవసరం  లేదని మనవి చేస్తున్నాను.

MR.SPEAKER: The House is adjourned to meet again at 4.30 p.m. today.

(The House then adjourned at 2.25 p.m. to meet again at 4.30 p.m. today.)

**(The House re-assembled at 4.30 p.m. with the Hon'ble Speaker in the Chair.)**

## చట్టబద్ధ తీర్మానము
## 2005, ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య (ప్రజలు పాల్గొను) (సవరణ) ఆర్డినెన్సు (ఆర్డినెన్సు నెం.25/2005)ను నిరాకరిస్తూ

MR. SPEAKER: Nomula Narsimhaiah Garu to move the Statutory Motion.

SRI NOMULA NARSIMHAIAH: Lakshmana Murthy will move the Motion.

శ్రీ కె. లక్ష్మణ మూర్తి  (నాగూరు):  అధ్యక్షా, 2005 నవంబరు 24వ తేదీన గవర్నరు గారు జారీ చేసిన 2005 ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య ప్రజలు పాల్గొనే సవరణ ఆర్డినెన్సును ఈ సభ నిరాకరిస్తోంది.

మిస్టర్ స్పీకర్ :  మినిస్టరు గారిని కూడా మూవ్ చెయ్యమంటాను.  The Minister for School Education to move the Motion for taking into consideration the Andhra Pradesh School Education (Community Participation) (Amendment) Bill, 2005.

## ప్రభుత్వ బిల్లులు
## 1. 2005, ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య (ప్రజలు పాల్గొను) (సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు నెం.45/2005)(ప్రతిపాదన మరియు ఆమోదించబడినది)

MINISTER FOR SCHOOL EDUCATION, (SMT. N.RAJAYLAKSHMI) : Speaker Sir, with your permission, I beg to move:

"That the Andhra Pradesh School Education (Community Participation) (Amendment) Bill, 2005 be taken into consideration. "

MR. SPEAKER : Motion moved. Now Discussion on the Bill.

శ్రీ కె. లక్ష్మణమూర్తి : అధ్యక్షా, ఆర్డినెన్సు 2005 రాజ్యాంగ విరుద్ధంగా భావిస్తున్నాను. 2005 జులై నాటికి విద్యా కమిటీల కాల పరిమితి అయిపోతుంది. 2005 నవంబరు 20కి ఆర్డినెన్సు జారీ చేయడం అనేది సరైనది కాదు. ఇందులో చూసినపుడు ఆర్డినెన్సు క్లారిటీ లేదు. ఇందులో కమిటీ సభ్యుల కాల పరిమితి ఒక పర్యాయం ఒక సంవత్సరం మించకుండా పొడిగించవచ్చును లేదా పాఠశాల కమిటీ ఏర్పడేంత వరకూ ఏది ముందు అయితే అంత వరకూ ఒక వ్యక్తి ఇన్‌ఛార్జిగా నామ నిర్దేశం చేయవచ్చును. ఇందులో దేని కోసం ఆర్డినెన్సు పెట్టుకునేది క్లారిటీ లేదు. కాబట్టి ఈ ఆర్డినెన్సు సరైనది కాదని మా పార్టీ భావిస్తోంది.

ఇకపోతే, అధ్యక్షా, 1998 అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం నూతన విద్యావిధానంలో భాగంగా ప్రజల భాగస్వామ్యం పేరుతో ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. మరి ప్రజల భాగస్వామ్యం పేరుతో ప్రభుత్వం తన బాధ్యతలను తప్పించుకునే ప్రయత్నం చేయడం అనేది అందరికీ తెలిసిందే. 2000 విద్యా కమిటీల ద్వారా పాఠశాలలు ఏ విధంగా పురోగతి చెందాయో చూస్తే, అది లేదు గానీ, విద్యా కమిటీల ద్వారా పాఠశాలల్లో రాజకీయ జోక్యం జరిగింది. ఆ విధంగా చూస్తే 1998 తర్వాత 2003లో విద్యా కమిటీలకు ఎన్నికలు జరిగిన అనేక చోట్ల హింస ప్రేరేపించబడి, డబ్బు విచ్చలవిడిగా పంచడం జరిగింది. అది కాకుండా విద్యాకమిటీలకు మొత్తం బాధ్యత అంతా పాఠశాల నిర్వహణతో బాటు ఖాళీలను భర్తీ చేయాలనేది తీసుకురావడం వల్ల ఏజెన్సీ ప్రాంతాలలో చూసినపుడు అటువైపు విద్యా కమిటీలు భర్తీ చేసే పరిస్థితి లేదు. గవర్నమెంటు కూడా ఈ పోస్టులను భర్తీ చేసే పరిస్థితి లేదు. ఆ విధంగా విద్య కుంటుపడేదానికి ఈ కమిటీలు దోహదపడ్డాయి. ప్రజల భాగస్వామ్యం పేరుతో దీనికి ఉపయోగం లేదు. ఈ నేపథ్యంలో మొన్న జులై నాటికి కాల పరిమితి దాటిపోయిన తర్వాత కూడా అప్పటికే విద్యా కమిటీలు ఫాం అవ్వక ముందు టీచర్సు మరియు పేరెంట్స్ అసోసియేషన్సు ఉండేవి. వాటిని కూడా పరిపుష్టి చేసి, వాటి ద్వారా వాటిని కంటిన్యూ చేయవచ్చు. ఈ రోజు ఆర్డినెన్సులో చెప్పేది, సర్వశిక్షా అభయాన్‌లో నిధులు వచ్చాయని కాబట్టి వాటిని ఖర్చు చేయడానికి ఆర్డినెన్సు తీసుకువస్తామని అంటున్నారు. ఇది సరైనది కాదు. ఇప్పటికే పాఠశాల తల్లిదండ్రుల కమిటీల ద్వారా ఉపాధ్యాయుల కమిటీల ద్వారా చేయవచ్చు. ఈ విధంగా చూస్తే నామినేటెడ్ అంటున్నారు, ఈ విద్యా కమిటీల ద్వారా అనేక ఇబ్బందులు ఉన్నాయి. అది ఎన్నిక ద్వారా జరిగింది కూడాను. ఈ రోజు నామినేషను ద్వారా చేస్తే, మరింత అవినీతి జరగడానికి సర్వశిక్ష అభియాన్‌లో ఇచ్చిన ఫండ్సు దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. ఈ దృష్ట్యా దీనిని పరిశీలన చేయమని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. జోగులు (పాలకొండ) : అధ్యక్షా, నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. జులై 2005లో పాఠశాల కమిటీ స్థానంలో పాఠశాల కమిటీ ఏర్పాటు అయ్యేవరకు కమిటీ చేయవలసిన పనులు చేయడానికి పర్సన్ ఇన్‌ఛార్జిగా ఒక వ్యక్తిని నియమించడం కరెక్టు కాదు. అలాగే తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వయం సేవక సంఘాలలో పాఠశాల విద్యా కమిటీలు ప్రధానమైనవి. ఈ కమిటీలు 5 మంది సభ్యులు ఉండేవారు. ప్రధానోపాధ్యాయుడు, పిల్లల తల్లిదండ్రులు ఎన్నుకొనబడిన నలుగురు సభ్యులు ఉండేవారు. పాఠశాల నిధిని పాఠశాల కమిటీ ఖర్చు చేస్తుంది. ప్రతి 2 సంవత్సరాలకు ఈ విద్యా కమిటీ ఎన్నికలు జరుగుతాయి. అయితే కాంగ్రెసు అధికారంలోకి వచ్చేక పాఠశాల విద్యా కమిటీల పట్ల పూర్తిగా నిర్లక్ష్య వైఖరి అవలంభించడం జరిగింది. గత పాఠశాల పదవీ కాలం 2005 నాటికి ముగిసినప్పటికీ ఎన్నికలు నిర్వహించలేదు. అప్పుడు పర్సన్

ఇన్‌ఛార్జ్‌ని నియమించి, నిధులు ఖర్చు చేయాలని ప్రతిపాదిస్తున్నారు. ఈ పద్ధతి సరైనది కాదు. పాఠశాల విద్య కోసం సదరు పర్సన్ ఇన్‌ఛార్జ్ గా కమిషనరు గాని, డైరెక్టరు గాని, ఆయన నిర్దేశించిన అధికారి గాని పాఠశాల విద్యా నిధిని ఖర్చు చేయాలనే ఉద్దేశ్యంతో ఈ బిల్లును తీసుకురావడం అభ్యంతరకరం. గతంలో ఉన్న విద్యా కమిటీలనే ఎక్స్‌టెండ్ చేయాలని కోరుతున్నాం. ఇంతవరకూ గతంలో ఉన్నవాళ్లను కంటిన్యూ చేస్తూ, ఎలక్షను పెట్టాలని మీ ద్వారా సభను కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్(దేవరకొండ) : అధ్యక్షా, పాఠశాల విద్యా కమిటీలో సవరణకు సంబంధించి ఈ బిల్లు సి.పి.ఐ. పార్టీ గా మేము వ్యతిరేకిస్తూ వాస్తవానికి గతంలో జరిగిన విద్యా కమిటీ ఎన్నికలలో పాఠశాలల్లో కూడా మొత్తం రాజకీయాలు జోక్యం చేసుకుని, విద్యను ఆటంకపరచే విధంగా విద్యా కమిటీల స్థానంలోనే 2 సంవత్సరాల కాల వ్యవధి ఉన్న విద్యా కమిటీలు అయిపోయిన తర్వాత ఒక సంవత్సరం పొడిగించి, తర్వాత పర్సన్ ఇన్‌ఛార్జ్ పేరుతో మళ్లీ పాఠశాలల్లో రాజకీయం చేసే విధంగా ఉన్న ఈ బిల్లును మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము. వాస్తవానికి విద్యా కమిటీ ఛైర్మన్‌లు గ్రామీణ ప్రాంతాలలో ఉండే పాఠశాలల్లో ఉపాధ్యాయుల మీద, అదే విధంగా ప్రధానోపాధ్యాయుల మీద తామే బాస్‌లని, వారి మీద పెత్తనం చెలాయించే పరిస్థితిలో గ్రామాలున్నాయి. అదే సందర్భంలో ఈ విద్యా కమిటీల పదవీ కాలం పూర్తి అయిన తర్వాత మళ్లీ సర్వశిక్ష అభయాన్ పేరుతో వచ్చిన డబ్బు ఖర్చు చేయడం కోసం కమిటీ లేదు కాబట్టి పర్సన్ ఇన్‌ఛార్జిలను నియమించాలనే ఆలోచన ప్రభుత్వ దృష్టికి రావడం, ఆ డబ్బు ఖర్చు చేయడం కోసం గ్రామీణ స్థాయిలో గ్రామ పంచాయితీ వ్యవస్థ ఉంది.
సా. 440

గ్రామ సర్పంచులు వుంటారు. అలా కాకపోతే మండల స్థాయిలో మండలాధికారులు వుంటారు కాబట్టి గ్రామ స్థాయిలో గ్రామ సర్పంచుల ద్వారా నిధులు ఖర్చు చేయించడం కోసం ప్రయత్నం చేస్తే బాగుంటుంది తప్ప పర్సన్ ఇన్‌ఛార్జ్ పేరుతో ప్రభుత్వం ఈ సవరణ బిల్లు తేవడం అభ్యంతర కరం . గ్రామంలో సర్పంచ్ , రకరకాల ఛైర్మెన్, నీటి సంఘాలు, సింగిల్ విండో ఛైర్మెన్ మొదలైన వారు వుంటారు. వీరందరి వల్ల ప్రోటోకాల్ విషయంలో కొన్ని యిబ్బందులు ఏర్పడుతున్నాయి. విద్యా కమిటీల కాల పరిమితి పూర్తయితే తిరిగి ఎలక్షన్స్ నిర్వహించకుండా పర్సన్ యిన్‌ఛార్జ్‌ని పెట్టడం సరియగు విధానం కాదు. గ్రామ పంచాయితీ సర్పంచ్‌లకు అధికారాలు యిచ్చి నిధులను ఖర్చు చేయించితే బాగుంటుంది. పర్సన్ యిన్‌ఛార్జ్ వ్యవస్థను మా సిపియం పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తోంది.

శ్రీమతి యస్ . స్వర్ణ సుధాకర్ (అమరచింత): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా చట్టాన్ని సవరించడం కోసం వుద్దేశించిన ఈ బిల్లుపై మాట్లాడడానికి అవకాశం యిచ్చినందుకు ముందుకు తమకు ధన్యవాదాలు సమర్పిస్తున్నాను. విద్యాలయాలను ఆధునిక దేవాలయాలు అనడంలోనే మన సమాజం విద్యకు యిస్తున్న విలువ తెలుస్తోంది. అధ్యక్షా, గత ప్రభుత్వం ప్రజలకు కావలసిన కనీస సౌకర్యాలను సమకూర్చడం కంటే ప్రచారానికి ఎక్కువ ప్రాధాన్యత యివ్వడం వల్ల సుమారు దశాబ్ద కాలం వెనుకబడిపోయినాము. నేటి విద్యార్థులే భావి భారత పౌరులనే విషయం మనకు తెలుసు. అంతటి ప్రాముఖ్యత వున్న విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన ఘనత గత ప్రభుత్వానిదే. కేవలం తమ పార్టీ వారికి పదవులను కట్టబెట్టాలనే తపనతో, ఆలోచనతో ఎక్కడబడితే అక్కడ , అవకాశం వున్న ప్రతి చోట రాజకీయాలను జొప్పించి విద్యావ్యవస్థను నిర్వీర్యం చేశారు. ముఖ్యంగా ఎంతో వున్నతమైన పాఠశాలల్లో అనధికారిక కమిటీలు వేసి రాజకీయ నిరుద్యోగం దూరం చేశారేమో గాని పాఠశాలలను మాత్రం రాజకీయ వేదికలుగా మార్చారనడంలో ఎటువంటి సందేహం లేదు. అధికార దాహంతో నియమించబడిన ఈ కమిటీల సభ్యులు కేవలం సివిల్ పనులపైన మక్కువ చూపించి కాంట్రాక్టర్స్‌గా అవతారం ఎత్తి సంపదపై దృష్టి సారించారే గాని విద్యను గురించి గాని, విద్యాలయాలను గురించి గాని ఎటువంటి శ్రద్ధ కనపర్చలేదు. మరొక ఆశ్చర్యకరమైన విషయం నిరక్షరాశ్యులను పాఠశాల కమిటీలలో సభ్యులుగా నియమించిన ఘనత గత ప్రభుత్వానికే దక్కుతుంది. అన్నెం పున్నెం ఎరుగని అమాయక విద్యార్థులు ఈ రాజకీరు ఘర్షణలో, విధానాలతో మసిబారిపోయారు. గురుబ్రహ్మలుగా కొనియాడబడుతున్న ఉపాధ్యాయులకు

మాలిన్యం అంటిందనడంలో ఏమాత్రం సందేహం లేదు. విద్యా కమిటీలు అంటే ప్రజలలో హేయ భావం ఏర్పడింది. ఇటువంటి సమయంలో ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి, విద్యా సంబంధంగా చక్కటి అవగాహన కలిగిన శ్రీమతి రాజ్యలక్ష్మి వుండడం శుభసూచకం . గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దుతూ, వారి నిర్వాకాలను చక్కబెడుతూ విద్యా వ్యవస్థ ప్రక్షాళన కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపట్టడం ఎంతో అభినందనీయం . ఈ పోటీ ప్రపంచంలో ప్రైవేట్ పాఠశాలలు ఎన్నో హంగులతో, పిల్లలకు సకల సౌకర్యాలను కలిగిస్తూ వుంటే, పేద విద్యార్థులు ఎందరో కనీస సౌకర్యాలు కూడా లేకుండా కొనసాగుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలు ఎంతో అధ్వాన్న పరిస్థితిలో వున్నాయి. ఎవరయినా దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలకు తమ వంతు సహకారం అందిస్తే , వారి సహకారంతో పాఠశాల విద్యా ప్రమాణాలను పెంచి పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని నిర్ణయించడం జరిగింది. 2005 జూలైలో సర్వ శిక్షా అభియాన్ ద్వారా జరగవలసిన పనులు అప్పచెప్పలేని పరిస్థితి ఏర్పడింది కనుక కేంద్ర ప్రభుత్వం నుండి మనకు రావలసిన నిధుల విడుదల ఆలశ్యమై నందున విద్యా కమిటీల కార్యకలాపాలు నిలిచిపోకుండా పర్సన్ యిన్‌ఛార్జ్ చేసే విధంగా సవరణ చేపట్టినందుకు నేను ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, ఈ రోజు మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిలవ్ చిన్న బిల్. మనం ఎందుకు విద్యా కమిటీల కాలపరిమితి అయిపోయేదాకా ఆగాలి? టైమ్ అయిపోయిన తరువాత షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరపకుండా ఎందుకు వేరే వారిని నామినేట్ చేయాలి? విద్యా కమిటీలు లేని కారణంగా సర్వ శిక్షా అభియాన్‌కు సంబంధించిన డబ్బు ఖర్చు చేయకుండా మురిగిపోయే ప్రమాదం వుందని అన్నారు. ఆ పరిస్థితి ఎందుకు వచ్చింది? ఉన్న కమిటీల కాలపరిమితి పెంచవచ్చు. లేదా ఎన్నికలు పెట్టవచ్చు. ఎన్నికైన స్థానిక సంస్థలకు సంబంధించి సర్పంచ్‌లు మొదలైన వారు వుంటారు. వారి ద్వారా ఖర్చు చేయడానికి అవకాశం వుంటుంది. డబ్బు మురిగిపోయే పరిస్థితి ఎందుకు వస్తుంది? ప్రభుత్వం న్యాయబద్ధమైన ఉద్దేశాలు, కారణాలు చూపించలేదు. ప్రభుత్వం ఈరకంగా తొందరపాటు చర్యలు చేయవలసిన అవసరం లేదు. ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఈ కమిటీలకు ఎన్నికలు పెట్టండి. మునిసిపల్ ఎలక్షన్స్, కోఆపరేటివ్ ఎలక్షన్స్ జరిగాయి. రేపోమాపో సర్పంచ్‌ల ఎలక్షన్స్ పెట్టబోతున్నాము. సకాలంలో ఎలక్షన్స్ పెట్టండి. ప్రజాస్వామ్యయుతంగా ఎడ్యుకేషన్ కమిటీలను ఎన్నుకొని వారి ద్వారా ఖర్చు చేయించండి. ప్రత్యేక అధికారిని నామినేట్ చేయవలసిన అవసరం ఏమిటి? మంత్రిగారు ఈ బిల్లుకు సంబంధించి పునరాలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, ప్రతి అంశంలో ప్రజల భాగస్వామ్యం వుండాలనే వుద్దేశంతో ఆనాడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఈయొక్క విద్యా కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు అంతా ఒక దగ్గర కూర్చొని ఒక కమిటీ ఏర్పాటు చేసుకొని, ఆయా పాఠశాలలను అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ఆరోజు ఈ విద్యా కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. జూలై 5, 2005 నాటికి ఆ కమిటీల కాల పరిమితి పూర్తయింది. ఈ ప్రభుత్వం వచ్చిన వెంటనే, గౌరవ మంత్రివర్యులు ప్రమాణస్వీకారం చేసిన రెండవ రోజునే విద్యాకమిటీలను రద్దు చేస్తున్నట్లుగా మంత్రిగారు పత్రికల్లో స్టేట్‌మెంట్ యిచ్చారు. మంత్రిగారు స్టేట్‌మెంట్ యిచ్చినప్పటికీ, జూలై 5 వరకు గతంలోని విద్యాకమిటీలు కొనసాగబడ్డాయి. ఈ విద్యాకమిటీలకు తిరిగి ఎన్నికలు నిర్వహించవలసిన బాధ్యత ఈ ప్రభుత్వానిది. కానీ కొన్ని కారణాల వల్ల ప్రభుత్వం ఎన్నికలు పెట్టకుండా ఆ స్థానంలో పర్సన్ యిన్‌ఛార్జ్‌లను నియమించడం అనేది చాలా దురదృష్టకరం . ఎందుకంటే ఈరోజు ప్రజల భాగస్వామ్యం వుంటేనే అభివృద్ధి ఎక్కువగా జరుగుతుంది. ఈ కమిటీలను నిర్వీర్యం చేయాలనే ఏకైక లక్ష్యంతో ఎన్నికలు పెట్టకుండా , ఈనాడు సర్వ శిక్షా అభియాన్ నిధులు జిల్లాలకు వచ్చి ఖర్చు కాని పరిస్థితి వుందని చెప్పి, పర్సన్ యిన్‌ఛార్జ్‌ల ద్వారా ఖర్చు చేయాలనే దూర ఆలోచన ప్రభుత్వానికి వచ్చింది. పర్సన్ యిన్‌ఛార్జ్‌లు ఎవరూ పనులు చేయరు. వారి స్థానంలో తమ కార్యకర్తల ద్వారా పనులు చేయించుకోవాలనే ఏకైక వుద్దేశంతో ఈ బిల్లును యిప్పుడు ప్రవేశపెడుతున్నారు. దయచేసి ఒకసారి ఆలోచించండి. అన్నిటికీ ఎన్నికలు జరుగుతున్నాయి. నీటి సంఘాల పదవీ

కాలం ముగుస్తూ వుంటే వాటికి ఎన్నికల షెడ్యూల్ యిచ్చారు. మునిసిపాలిటీలకు ఎన్నికలు పెట్టారు. రేపోమాపో పంచాయతీలకు ఎన్నికలు పెట్టబోతున్నారు. కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు పనులు అప్పగించాలనే ఏకైక వుద్దేశంతో ఈరోజు ఈ బిల్లు ప్రవేశపెడుతున్నారు. మంత్రిగారు ఈ బిల్‌పై పునరాలోచించవలసిందిగా కోరుతున్నాను. విద్యా కమిటీలు జూలై 5 వరకు వున్నాయి. విద్యా కమిటీలను కొత్తగా పెట్టినా అభ్యంతరం లేదు. టిడిపి హయాంలో ఏర్పాటు చేసిన విద్యా కమిటీలు వుండకూడదనే ఆలోచన వుంటే మరలా ఎన్నికలు పెట్టండి. 15 రోజుల్లో, నెల రోజులో టైమ్ తీసుకొని ఎన్నికలు పెట్టండి. గతంలో వున్న మాదిరిగా విద్యా కమిటీలు వుండే విధంగా బిల్ తెస్తే హర్షిస్తాము. విద్యా కమిటీలు పెట్టకుండా పనులన్నీ తమ కార్యకర్తలకు యివ్వాలనే ఆలోచనతో ఈ బిల్ తీసుకురావడం దురదృష్టకరం .

సా.4.50

అందువల్ల ఒకసారి పునరాలోచించి, వున్న సంఘాలను కొంతకాలం పాటు పొడిగించి, మళ్లీ ఎన్నికలను నిర్వహించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి. మురళీ రామకృష్ణ (చింతలపూడి) : అధ్యక్షా, ఈ పాఠశాల విద్యా కమిటీలకు సంబంధించిన బిల్లుపై మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు తమకు ముందుగా కృతజ్ఞతలు తెలియజేసు కుంటున్నాను. విద్యా కమిటీల ఎన్నికలు గతంలో చాలా గ్రామాలలో కక్షలు, కార్పణ్యాలకు దారితీసి అనేక ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. అందులో ప్రత్యేకంగా విద్యా కమిటీ ఎన్నికలలో రహస్య ఓటింగ్ పద్ధతి లేకుండా చేతులెత్తి చైర్మన్‌ను ఎన్నుకోవడం వల్ల, అందరూ కలసి మెలసి ప్రశాంతమైన వాతావరణంలో వుండే గ్రామాలలో రకరకాలైన గొడవలకు దారి తీసి, ఒకరి పొలాల్లోంచి మరొకరిని వెళ్లనీయకుండా చేసిన సంఘటనలు చాలా జరిగాయి.

చేతులెత్తిన వారికి సైకిళ్లు ఇచ్చే విధంగా గతంలో చాలా మంది చైర్మన్లు చేసారు. చైర్మన్లు స్కూల్ హెడ్ మాస్టర్లను తమ చెప్పుచేతల్లో పెట్టుకోవడానికి ప్రయత్నించడం, వినని వారి విషయంలో పైరవీలు చేసి వారిని ట్రాన్స్‌ఫర్ చేయించడం కూడా జరిగేది. సర్వశిక్షాభ్యాన్ కార్యక్రమం క్రింద వచ్చిన నిధులు చాలా చోట్ల దుర్వినియోగ పరచబడి, పాఠశాల భవనాలు అనేక చోట్ల బేస్‌మెంట్ లెవెల్‌లోనూ, లింటల్ లెవెల్ లోనూ రూఫ్ లెవెల్ లోనూ ఆగిపోయాయి. వాల్యుయేషన్ సర్టిఫికెట్ లేకుండా రు.10,000 పని చేసి దానికి రు.50000, రు.1.00 లక్ష డ్రా చేసిన సందర్భాలున్నాయి. మేము శాసన సభ్యులుగా గెలిచి సంవత్సరంన్నర కాలం గడచినా పనులు చేయించలేని పరిస్థితులు వున్నాయి.

విద్యా కమిటీ ఎన్నికల వల్ల ఏ మాత్రమూ కూడా ఉపయోగం లేదు. ఇక మిత్రులు నీటి సంఘాల ఎన్నికల గురించి చెప్పారు. అక్కడ పవర్ పాలిటిక్స్ జరిగి, నీటిసంఘాలకు ఎవరైతే అధికార పార్టీ తరపున ఎన్నికవుతారో వారు ఒక చెరువుకు కాని, కాల్వకు కాని నిజంగా ఎటువంటి అవసరాలూ లేకపోయినా దానికి ఏదో చిన్న చిన్న పనులు చేసి, పెద్ద మొత్తాలలో డబ్బులు డ్రా చేసేస్తారు. ఇక విద్యా కమిటీల విషయానికి వస్తే, స్కూల్స్‌కు కాంపౌండ్ వాల్స్, గేట్లు వంటి రకరకాలైన పనులు చేసి డబ్బును దుర్వినియోగం చేయడం జరిగింది. 40 మెంబర్లకు పైబడిన ప్రతి స్కూల్‌కూ సర్వశిక్షాభ్యాన్ పథకం క్రింద ఒక రేషియో ప్రకారం ఒక పాఠశాల బిల్డింగ్ ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశించడం జరిగింది. దాని వల్ల ఆ గ్రామంలో స్కూల్ ఏర్పాటవుతుందంటే, ఇంటరెస్ట్ వున్న గ్రామ పెద్ద, ఆయన కూడా కొంత డొనేషన్ వేసుకుని నామినేట్ చేసుకునే అవకాశం వుంటుంది.

అట్లాగే చేతులెత్తి ఎన్నుకునే పద్ధతి అంటే గ్రామాలలో కొట్లాటలు జరుగుతున్నాయి. భార్యాభర్తల మధ్య కూడా విద్యా కమిటి ఎన్నికల వల్ల గొడవలు వస్తున్నాయి కాబట్టి, ఎన్నికలు లేకుండా నామినేట్ చేసుకునే విధానం బాగుంటుందని నేను అభిప్రాయపడుతూ, ఈ బిల్లుకు నా ఆమోదాన్ని తెలుపుతున్నాను.

శ్రీ ఇ.రాజేందర్ (కమలాపురం) : అధ్యక్షా, గతంలో పాఠశాలలకు విద్యా కమిటీలు వుంటే, ఎన్నికల ద్వారా ఎన్నుకోబడిన ప్రతినిధుల ద్వారా నిర్వహణ చాలా బాగుంటుందని ఆశిస్తే, అవి రాజకీయాలకు నిలయాలుగా మారిపోయి, లేనిపోని కొట్లాటలకు దారితీసాయి. చాలా చోట్ల కమిటీ మెంబర్లకూ చైర్మన్‌లకూ, కమిటీలకూ, ఉపాధ్యాయులకూ చాలా గొడవలు జరిగాయి. వాటిని రద్దు చేయడం బాగానే వుంది కాని, మళ్లీ వీటికి అడ్‌హాక్ కమిటీలను వేయడం బాగోలేదు. గతంలో ప్రభుత్వ పరంగా ఏ విధంగా వుండేదో, ఆ విధంగానే వుంటే బాగుంటుంది. ముఖ్యంగా బిల్డింగ్స్ విషయంలో పేరెంట్స్ కమిటీలు వేస్తే ఆ స్కూల్స్ డవలప్ అవుతాయి తప్ప, బిల్డింగ్స్ మీద కాని, మిగతా వాటి మీద కాని అజమాయిషీ వుంటే లేనిపోని వాటికి దారి తీస్తుంది కాబట్టి మళ్లీ అడ్‌హాక్ కమిటీలను వేయవద్దని నేను కోరుతున్నాను.

శ్రీమతి కొండా సురేఖ (శాయంపేట) : అధ్యక్షా, ఒక గ్రామంలో ప్రజలు కోరుకునేది ఒక బడి, ఒక గుడి కావాలని. ఇది పూర్వకాలం నుంచీ వస్తున్న ఆనవాయితీ. ఈ రోజులలో రాజకీయం లేని ప్రదేశం ఒక్క బడి మాత్రమే. కాని తెలుగుదేశం ప్రభుత్వం పుణ్యమా అని బడిలో కూడా రాజకీయాలు, పిల్లల్లో పోటీ తత్వం విద్యా కమిటీల ద్వారా రావడం జరిగింది.

విద్యా కమిటీ ఎన్నికలలో ఎన్ని గొడవలు జరిగాయో ఇక్కడున్న అందరికీ తెలుసు. విద్యా కమిటీల ఎన్నికలు జరిగిన చోటల్లా పోలీసు బందోబస్తు పెట్టి తమకు కావలసిన వారిని ఎన్నుకోవడం జరిగింది. భార్యాభర్తల మధ్య గొడవలు వచ్చిన సందర్భాలు కూడా వున్నాయి. అభివృద్ధికి దీనివల్ల ఆటంకం జరిగింది. వారు అనుకున్నది సాధించడానికి శాంక్షన్ అయిన పనులను కూడా ఆపిన సంఘటనలు కూడా వున్నాయి. దీనివల్ల విద్యా వ్యవస్థ దెబ్బ తినడమే కాకుండా అంతర్గతంగా పిల్లల్లో పోటీ తత్వం కూడా రావడం జరిగింది. ప్రభుత్వం ఈ బిల్లును తీసుకురావడం ఒక మంచి మార్పుకు శ్రీకారం. ఈ సందర్భంగా నేను ప్రభుత్వానికి మనవి చేసేది, ఒక మంచి అర్హుడైన వ్యక్తిని నామినేట్ చేసి వారి ద్వారా పాఠశాల అభివృద్ధి కోసం ప్రభుత్వ సహకారంతో ముందుకు వెళ్లినట్లయితే అందరికి ఉపయోగకరంగా వుంటుందని మనవి చేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి : అధ్యక్షా, గౌరవ సభ్యులందరూ వారి వారి అభిప్రాయాలను వెలిబుచ్చడం జరిగింది. వారి అభిప్రాయాలు విన్న తరువాత ప్రభుత్వం ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నది అనేది కూడా నా వైపు నుంచి నేనూ రెండు మాటలు చెప్పాలనుకుంటున్నాను. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా కమిటీల వ్యవస్థ మీద మా ప్రభుత్వానికి ఎటువంటి కోపమూ, నిరాదరణా లేవు. విద్యా కమిటీల కొనసాగింపు పట్ల అన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వస్తోంది. వీటివల్ల పాఠశాలలు అభివృద్ధి జరగడం లేదని, చాలా గ్రామాలలో వివాదాలకు, కొట్లాటలకు ఆస్కారం ఏర్పడుతోందని తెలిసింది. ఈ విద్యా కమిటీల పని తీరును పరిశీలించి, పాఠశాలల అభివృద్ధికి అనుగుణంగా తీర్చి దిద్దాలని మా ప్రభుత్వ లక్ష్యం. జూలై 2005 నాటికి ఈ విద్యా కమిటీల కాల పరిమితి ముగిసింది. విద్యా కమిటీల మీద వచ్చిన విమర్శలను దృష్టిలో వుంచుకుని, ఈ వ్యవస్థను సమగ్రంగా అధ్యయనం చేసి, లోటుపాట్లను సవరించి, వీటిని పునర్వ్యవస్థీకరించాలని ప్రభుత్వం భావించింది.

ఈ మేరకు ఉపాధ్యాయ సంఘాల, విద్యార్థుల తల్లితండ్రుల అభిప్రాయాలను కూడా తెలుసుకోవడం జరిగింది. మధ్యలో మునిసిపాలిటీల ఎన్నికలు, సహకార సంఘాల ఎన్నికలు, రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు, ఆ తరువాత విద్యా శాఖాధికారులు బీహారు ఎన్నికలకు వెళ్లడం వల్ల విద్యా కమిటీల విషయంలో నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరిగిన మాట వాస్తవమే. కొత్త

సర్వీసు నిబంధనలను తయారు చేయడం, ఉపాధ్యాయుల బదిలీలు జూలై, ఆగస్టు నెలల్లో చేపట్టడం జరిగింది. అందువల్ల కమిటీల కాల పరిమితి పూర్తి అయిన వెంటనే ఎన్నికలు నిర్వహించలేక పోయాము.

ఈ లోగా పాఠశాలల నిర్వహణను పంచాయతీల ఆధ్వర్యంలోకి తేవాలనే ప్రతిపాదన ఒకటి వచ్చింది. ఈవిషయాలను దృష్టిలో వుంచుకుని విద్యా కమిటీల వ్యవస్థను కొనసాగించడమా లేకపోతే దాని స్థానంలో సమర్థవంతమైన ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయడమా అనేది పరిశీలించవలసిన అవసరం వుందని భావించాము. దీనిపై ఆర్డినెన్స్ తేవాలనే ఆలోచన ప్రభుత్వానికి మొట్టమొదట లేదు. కాని వాస్తవానికి దీనికి సంబంధించిన ముసాయిదా బిల్లును తయారు చేసి అక్టోబరు 11న గౌరవ ముఖ్యమంత్రి గారి అనుమతి తీసుకోవడం జరిగింది. అక్టోబరులో జరిగిన స్వల్పకాలిక సమావేశంలో ఈ బిల్లును ప్రవేశపెట్టడం కుదరలేదు. అందువల్ల ఈ ఆర్డినెన్స్‌ను జారీ చేయక తప్పలేదు.
సా. 5.00

ఈ పర్సన్ ఇన్‌ఛార్జీల ఏర్పాటు కేవలం తాత్కాలికమైనది. ఎవరి సొంతానికో నిధులు ఖర్చు చేయడానికి, పార్టీపరంగా వారికి మేలు చేయడానికో తీసుకొన్న నిర్ణయం కాదు. సాధ్యమైనంత వరకు ఏ విధంగా శాశ్వతమైన వ్యవస్థ ఏర్పాటు చేయాలా, అని ఆలోచించి నిర్ణయం తీసుకోవడం జరుగుతోంది. ఈ పర్సన్ ఇన్‌ఛార్జీలు అవినీతికి పాల్పడకుండా ప్రభుత్వం తప్పకుండా పర్యవేక్షిస్తుంది. గౌరవ సభ్యులు రవీంద్ర కుమార్ గారు, గ్రామ కమిటిల గురించి ప్రస్తావించడం జరిగింది. గ్రామ స్థాయిలో విద్యా కమిటీ లు అన్ని పాఠశాల విషయాన్ని పర్యవేక్షిస్తున్నాయి. పాఠశాల విద్యా కమిటీలు మాత్రం సంబంధిత పాఠశాలకే పరిమితమౌతాయని తెలియజేస్తున్నాను. కిషన్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ కమిటి లోపభూయిష్టంగా ఉందని అందరూ చెపుతున్నారు. దీన్ని కొనసాగించడం మంచిది కాదని వివిధ వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. అందుకని ఈ కమిటీలను పునర్వవస్థీకరించాలని నిర్ణయించడం జరిగింది. ఇందుకోసం కొంత సమయం అవసరం. కాబట్టి, పర్సన్ ఇన్‌ఛార్జీలను ఈ రోజు నియమించడం జరుగుతోంది. అచ్చన్నాయుడు గారు మాట్లాడుతూ, పర్సన్ ఇన్‌ఛార్జీల దురాలోచన అన్నారు. ఇది 'దురాలోచన' కాదు. 'దూరాలోచన' అది గమనించాలని కోరుతున్నాను. మేము చేస్తున్న ప్రయత్నానికి మీరంతా సహకరించాలని కోరుతున్నాను. ఈ విద్యా కమిటిలు లేని కారణంగా సర్వ శిక్షా అభయాన్ పనులు కొంత మందగించాయన్న మాట వాస్తవం. ఈ కారణం వల్ల రెండవ విడత నిధుల కోసం కేంద్ర ప్రభుత్వానికి అక్టోబరు లో పంపించాల్సిన ప్రతిపాదనలు డిసెంబరులో పంపించడం జరిగింది. ఈ విద్యా కమిటీల విషయంలో ఒక అవగాహన రావడానికి ప్రభుత్వానికికొంత సమయం అవసరమయింది. అంతేకాదు, ఈ విషయంలో శ్రద్ధ లేకపోతే కూడా లోపభూయిష్టంగా ఉన్న వ్యవస్థని ఎట్లా సరిచేయాలి, ఎట్లా మార్చాలని తీవ్రంగా పరిశీలిస్తున్నదని తెలియజేస్తున్నాను. ఈ విషయంలో కొంత జాప్యం జరిగిన మాట వాస్తవమే. అయినా తీసుకోబోయే నిర్ణయం పకడ్బందీగా ఉండి, పాఠశాలల అభివృద్ధికి దోహదం చేయాలన్నది ప్రభుత్వ ఆకాంక్ష. ఈ లోపు చట్టరీత్యా విద్యా కమిటీల ద్వారా జరిగే పనులు నిలిచి పోకుండా ఉండేందుకే ఈ పర్సన్ ఇన్‌ఛార్జీలను నియమించే ఆర్డినెన్స్‌ని తీసుకురావడం జరిగింది. ఎమ్.ఇ.ఓ. లను పర్సన్ ఇన్‌ఛార్జీలుగా నియమించడం జరిగింది. ఇది చాలా చిన్న బిల్ కాబట్టి దీన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు (నర్సీపట్నం) :- అధ్యక్షా, ఈ విద్యా కమిటిలకు ప్రజల నుండి వ్యతిరేకత వస్తోంది. దీనిని కొంత మార్పు చేసి, పటిష్టంగా చేయాలన్న ఆలోచనతో ఎన్నికలు పెట్టలేకపోయిందని మంత్రిగార్కి చెప్పారు. మంత్రిగారు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే దీనిని రద్దు చేస్తునట్లు ప్రకటన చేశారు. 20 మాసాలు అవుతున్నా ఈ కమిటీలను ఏర్పాటు చేయడానికి సమయం సరిపోలేదా అని అడుగుతున్నాను. ఈ విషయాలను ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. పర్సన్ ఇన్‌ఛార్జీల నుండి ఏమి ఇబ్బంది వస్తుంది. మీరు ఈ విషయంలో ఆలోచన చేసి, కొద్ది రోజుల పాటైనా ఉన్న కమిటిలను పొడిగించి, మార్పులు చేసి ఒకవేళ పాత కమిటీల వల్ల సమస్యలు ఉంటే, కొద్ది మార్పులు చేసి విద్యాభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు అంటే నాకు గౌరవం. ఈ బిల్లు ప్రజాస్వామ్య వ్యతిరేకంగా ఉంది. కాబట్టి , ఆమె ముఖం చూడకుండా చెప్పక తప్పడం లేదు. పాఠశాలలో ఉన్న పిల్లల తల్లిదండ్రులను ఒక చోట చేర్చి డైరెక్టర్‌ని ఏర్పాటు చేస్తామని అన్నారు. కన్వీనర్‌గా హెడ్‌మాస్టర్ ఉంటారు. ఇంకా నామినేటెడ్ వారు ఎందుకు. ఇంతకు ముందు చెప్పాను. సరస్వతికి రాజకీయ రంగు పులిమారు. అది పచ్చ రంగు కానీ, ఏ రంగు అయినా కావచ్చు. మీరు సరస్వతికి రంగు లేకుండా అతి పునీతంగా ఉంచాలని చెప్పారు. కన్వీనర్‌ని పెడుతున్నారు బాగానే ఉంది. ఎమ్.పి.టి.సి. మరియు సర్పంచ్ పూర్తి ఓటర్లతో గెలిచిన వారు. వారిని ఇన్‌వాల్వ్ చేయండి. ఏ పార్టీ వారైనా ఫర్వాలేదు. వారు ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నిక కాబడ్డారు. కాబట్టి, పాఠశాల విద్యలో ప్రజలు పాల్గొనదలిస్తే, నామినేట్ చేస్తే ప్రజలు పాల్గొనట్లు ఏవిధంగా అవుతుంది. టోటల్ ఓటర్స్‌లో, అ గ్రామంలో ఎన్నిక కాబడిన వారు, సర్పంచ్, ఎమ్.పి.టి.సి.లను మెంబర్స్‌గా పెట్టి, సర్పంచ్‌ని చేస్తే 73,74 రాజ్యాంగ సవరణ రాజీవ్ గాంధీ స్ఫూర్తితో మీరు ముందుకు వెళ్లినట్లు అవుతుంది. అందుకు ఆలోచన చేయరా. మీరు చేస్తున్నది, గతంలో చేసిన తప్పులకు, దానికి సరిపడ తప్పులు చేసే విధంగా ఉంది. నేను డిజ్ అప్రూవల్ ఎందుకు చేశానంటే, ఇది నవంబరులో , డిసెంబరులో మీరు హౌజ్ కమెన్స్ చేశారు. నవంబరులో ఏ మాత్రం ముంచుకుపోయింది. కాస్త మిమ్మల్ని గైడ్ చేస్తున్న వారిని ఒకసారి ఆలోచించి చేయమని చెప్పండి. ప్రజాస్వామ్య బద్ధంగా ఉండేట్లు చేయండి. ప్రజాస్వామ్యంలో ఎన్నికైన సర్పంచ్, ఎమ్.పి.టి.సి.లను ఇన్‌వాల్వ్ చేయండి. ఫలానా అర్హతలు కల్గిన వారిని చేస్తామని చెపుతున్నారు. డబ్బు ఇచ్చిన వారిని, డబ్బు డొనేట్ చేసిన దాతలను చేస్తారా, రిటైర్డ్ హెడ్‌మాస్టర్స్‌ని చేస్తారా, ఆయన పచ్చరంగు పులిమితే, మీరు, మూడు పట్టెల రంగు సరస్వతికి పెడతారా? పాజిటీవ్ థింకింగ్ ఉంటుంది. మీకు ఇబ్బంది కాకుండా ఉంటుంది. ఈ పద్ధతిలో చూడండి.

శ్రీ చాడా వెంకటరెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు చాలా సుదీర్ఘమైన సమాధానం చెప్పారు. ఇది ప్రజాస్వామ్యంలో పురోగమునమా? లేక తిరోగమునమా? పురోగమనమైతే ఎన్నికలను నమ్ముకొన్నాము. ఎన్నికల ద్వారా కార్యక్రమాలు జరగాలి. ఈ లోపు పర్సన్ ఇన్‌ఛార్జీల పేరుతో ఈ విద్యా కమిటీలన్ని రద్దు చేశాము. గడువు అయిపోయిన, తరువాత ఎన్నికలు పెట్టలేదు. ఈ మధ్య కాలంలో సర్వశిక్షా అభియాన్ కి సంబంధించిన పనులు ఆగిపోతాయని మంత్రి గారు చెప్పారు. అందులో డిస్‌ప్యూట్ లేదు. ప్రత్యామ్నాయం ఏమంటే, పర్సన్ ఇన్‌ఛార్జీలు ఉండి నామినేటెడ్ వైపు వెళుతున్నారు. అంటే, రాజకీయ రంగు పులమడమే. అందువల్ల ఈ రకమైన పద్ధతిలో గ్రామ పంచాయితీ సర్పంచ్, ఎమ్.పి.టి.సి.లు ఉంటారు. ఈ రోజు 25 పైసలకు వడ్డీ అంటున్నారు. పొదుపు సంఘాల ద్వారా అయినా చేయించవచ్చు. కేవలం సీలు వేసిన పనుల నిర్మాణానికి అని చెపితే ఈ రకమైన పద్ధతి కావాలనే రద్దు చేసి ప్రత్యామ్నాయం చూపించండి. గతంలో వారు చేసిన రాజకీయ నీలి నీడలు గడచిపోయాయి. మీరు ప్రత్యామ్నాయం చూపించండి. నామినేటెడ్ వైపు వెళుతామంటే అప్రజాస్వామ్యం అవుతుందని గౌరవ మంత్రి గార్కి తెలియజేస్తున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు:- గత ంలో చూశాము. స్కూల్ కమిటి అభివృద్ధి చేయడానికి ఎన్నికలు పెట్టాము. ఎన్నికలు పెట్టిన గ్రామాలన్ని రాజకీయం అయిపోయింది. ఆ అనుభవాలు మనకు ఉన్నాయి. కమిటిలో ఎవరైనా వేసినప్పుడు ఆ స్కూల్‌లో బెస్ట్ స్టూడెంట్ ఫస్ట్ మార్క్ వచ్చిన స్టూడెంట్ యొక్క తండ్రిని వేయండి. గేమ్స్‌లో ఫస్ట్ వచ్చే వారి తండ్రిని కూడా పెట్టండి. ఇది రాజకీయం చేస్తే, స్కూల్‌లో రాజకీయాలు వస్తాయి. బెస్ట్ స్టూడెంట్ యొక్క తండ్రులను వేయండి.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి :- అధ్యక్షా, మా ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన రెండవ రోజు నేను ఈ విద్యా కమిటీ లను రద్దు చేస్తానని అన్నట్లు అచ్చన్నాయుడు చెప్పారు. కానీ, మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, వివిధ వర్గాల నుండి వచ్చిన వ్యతిరేకత దృష్టిలో పెట్టుకొని దీనిని రద్దు చేసే ఆలోచన చేస్తామని చెప్పడం జరిగింది.
సా. 5.10

## STATUTORY RESOLUTION

MR.SPEAKER: The Statutory Resolution is before the House. The question is:

"That this House disapproves the Andhra Pradesh School Education (Community Participation) (Amendment) Ordinance, 2005 9A.P.Ordinance No.25 of 2005) promulgated by the Governor on 24th November, 2005"

(Pause)

Motion was carried and the Statutory Resolution was negatived.

## GOVERNMENT BILLS

THE ANDHRA PRADESH SCHOOL EDUCATION (COMMUNITY PARTICIPATION) (AMENDMENT) BILL, 2005 (L.A.BILL NO.45 OF 2005)

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh School Education (Community Participation) (Amendment) Bill, 2005 be taken into consideration"

(Pause)

Motion was adopted and the Bill was considered.

## CLAUSES 2 TO 4, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.SPEAKER: There are no amendments to the Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

(Pause)

Motion was adopted and the Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

SMT.N.RAJYA LAKSHMI (HON'BLE MINISTER FOR SCHOOL EDUCATION): Mr.Speaker, Sir, I beg to move:

"That the Andhra Pradesh School Education (Community Participation) (Amendment) Bill, 2005 be passed"

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh School Education (Community Participation) (Amendment) Bill, 2005 be passed"

(Pause)

Motion was adopted and the Bill was passed.

**2. 2005, ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగుల (ప్రస్తుతమున్న కేడర్ల రద్దు, నియామకం, సర్వీసు నిబంధనల క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు (2005/ ఎల్.ఎ.బిల్లు నెం.48)**

**(ఆమోదించబడినది)**

SMT.N.RAJYA LAKSHMI (HON'BLE MINISTER FOR SCHOOL EDUCATION): Mr.Speaker, Sir, I beg to move:

"That the Andhra Pradesh School Education Teachers and Other Employees (Abolition of existing service cadres and regulation of recruitment and conditions of service (Amendment) Bill, 2005 be taken into consideration"

MR.SPEAKER: Motion moved. Now the salient features of the Bill.

శ్రీమతి ఎన్. రాజ్య లక్ష్మి : కాని ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలయిన విద్యా కమిటీలను మధ్యలో రద్దు చేయడం మంచిది కాదని ప్రభుత్వం భావించింది. అందువల్ల వాటి టైం అయ్యే వరకూ ఆ కమిటీలను కొనసాగించడం జరిగింది. అంటే, 2005 సంవత్సరంలో విద్యా కమిటీల కాల వ్యవస్థ ముగిసే వరకూ ఎటువంటి చర్యలూ తీసుకోబడలేదు. అలాగే పాఠశాలల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యాన్ని మా ప్రభుత్వం బాగా గుర్తించింది. ఈ రోజు ప్రజల భాగస్వామ్యంతో పాఠశాలలను అభివృద్ధి చేయాలని భావిస్తున్నది. అయితే పాఠశాలలో అభివృద్ధికి పాటుపడవలసిన విద్యా కమిటీలు రాజకీయాలకు నిలయంగా మారుతున్న విషయం అందరికీ తెలుసు. దీని వల్ల గ్రామాలలో మనస్పర్థలు చోటుచేసుకుంటున్నాయనీ, అందువల్ల, ఆ విధంగా ఈ సందర్భంలో విద్యా కమిటీల సభ్యులు కాంట్రాక్టర్లుగా వ్యవహరిస్తున్నారు అన్న విషయాలు ఎన్నో మనం విన్నాము. ఈ పాఠశాలలో ఘర్షణలకు స్థానం ఉందనీ, ఘర్షణలకు నిలయంగా ఉన్నాయని వివిధ వర్గాల నుండి తీవ్రమైన అభ్యంతరాలు కూడా వచ్చాయి. అందువల్ల ఈ వ్యవస్థను సమగ్రంగా పరిశీలించి పాఠశాలల అభివృద్ధికి దోహదపడే విధంగా దీనిని పునర్వ్యవస్థీకరించాలని ప్రభుత్వం భావించడంతో ఈ రోజున ఈ ఆర్డినెన్సును ప్రభుత్వం తీసుకు రావడం జరిగింది.

గౌరవ సభ్యులు నోముల నర్సింహయ్యగారు, అనుభవజ్ఞులు , పెద్దలు వారి సూచనలను తప్పకుండా పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ విషయంలో పాజిటివ్‌గా ఆలోచిస్తుందని వారికి తెలియజేస్తున్నాను. అలాగే వెంకట రెడ్డి గారు మాట్లాడుతూ ఇది పురాగమనమా? తిరోగమనమా అని అడిగారు. ఖచ్చితంగా ఇది పురోగమనేనని , పురోగమన దిశలోనే ఈ రోజు ప్రభుత్వం ఆలోచిస్తున్నదని తమ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

పెద్దలు అనుభవజ్ఞులు ఇచ్చిన సూచనలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని , అది మంచిదని అందరూ కోరుకుంటే దానిని తప్పకుండా ఆచరణలోకి తీసుకు రావడానికి మేము ప్రయత్నిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ జి. శ్రీనివాస రావు (చోడవరం ) : అధ్యక్షా, ఈ బిల్లు అమెండ్‌మెంట్‌లో మాకు అయితే అభ్యంతరంలేదు. కానీ, ఒకసారి ప్రస్తుతం రాష్ట్రంలో ఈ పాఠశాలలలో ఉన్నటువంటి విద్యా పరిస్థితులను ఒకసారి ఆలోచించవలసిన అవసరర ఉందని తెలియజేస్తున్నాను. మనం ఈ రాష్ట్రంలో ఏ స్కూలును తీసుకున్నా అక్కడ టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కనీసం 50 శాతం కూడా లేని మాట వాస్తవం. అలాగే స్కూల్స్‌లో బేసిక్ ఇన్‌ఫ్రాక్‌స్ట్రక్చర్ కూడా లేని పరిస్థితులు నెలకొని ఉన్నాయి. కొన్ని స్కూల్సులో ఎలక్ట్రిసిటీ బిల్స్ కట్టని కారణంగా , ఎలక్ట్రిసిటీ కూడా తీసి వేయబడిన పరిస్థితులున్నాయి. చాలా స్కూల్సులో టీచర్సు లేని పరిస్థితి ఉంది. దీనితో బాటు ముఖ్యంగా రాజశేఖర రెడ్డి గారు ఉపాధ్యాయులకు సంబంధించి, డి.ఎస్.సి. ల గురించి చాలా ఎక్కువగా వారికి చెప్పి వారిలో ఆశలు కల్పించారు. వారు గవర్నమెంట్‌లోకి వచ్చిన తర్వాత 20 మాసాలు గడచినా ఇప్పటి వరకూ డి.ఎస్.సి ల మీద ఇంతవరకూ ఏ నిర్ణయం తీసుకోలేదు. ఈ రోజు ఇంకో నాలుగు నెలలలో టెంత్ క్లాస్ పబ్లిక్ ఎగ్జామ్స్ వస్తున్నాయి. అక్కడ టీచింగ్ లేకుండా, బేసిక్ ఫెసిలిటీస్ లేకుండా రాబోయే రోజులలో విద్యార్థులు ఏ విధంగా పరీక్షలు రాయగలరో ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఉంది. గత ప్రభుత్వం ఈ టీచర్సు విషయంలో విద్యా వాలంటీర్స్ నియామకం చేయడం జరిగింది. ఇప్పుడు ఆ విద్యా వాలంటీర్సును నియామకం చేయడం లేదు. కనీసం వారు ఉండటం

వల్ల కొంత ఉపయోగం ఉండేది.  ఈ రోజు విద్య, వైద్యం ఈ రెండు రంగాలలో చాలా నిర్లక్ష్యం ధోరణిని మనం చూస్తున్నాం . ఈ బిల్లులో  అమెండ్‌మెంట్ చేసే ముందు ఈ విషయంపై దృష్టిని పెట్టుకుని , దీనికి ప్రాధాన్యం ఇచ్చి,  ఈ టీచర్సు నియామకానికి సంబంధించి అలాగే బేసిక్ ఫెసిలిటీస్ గురించి ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉందని కోరుకుంటూ ఈ బిల్లుకు మద్దతు ఇస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ :  అధ్యక్షా,  ఈ బిల్లును సి.పి.ఐ. పార్టీ తరఫున మద్దతు తెలుపుతున్నాను.  ముఖ్యంగా ఈ మధ్య కాలంలో ఉపాధ్యాయులకు సంబంధించిన కౌన్సిలింగ్ జరిగిన తర్వాత  ముఖ్యంగా చాలా  వెనుకబడిన ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలలో పని చేసే ఉపాధ్యాయులకు, ఈ కౌన్సిలింగ్‌లో బదిలీలు అయ్యాయి ,  వారందరూ తమకు అనుకూలంగా ఉన్న చోట్లకు, ఎక్కడ అయితే బస్సు సౌకర్యాలు ఉన్నాయో అక్కడకు , అనుకున్న ప్రాంతాలకు బదిలీలు కావడం ద్వారా , మారుమూల ప్రాంతాలు, గిరిజన తాండాలు, ఏజెన్సీ ప్రాంతాలలో,  గుట్టల మీద ఉన్న ప్రాంతాలలోని పాఠశాలల్లో  ఒక్క టీచరు కూడా లేని ప్రాంతాలు  అనేకం ఏర్పడ్డాయి.  కేవలం విద్యా వాలంటీర్సు వెళ్లి పని చేస్తున్న పాఠశాలలు చాలా ఉన్నాయి విద్యా వాటంటీర్సుకు మనం ఇచ్చే జీతం రూ. 1000 మాత్రమే.  దానితో ఎవరూ కూడా సక్రమంగా ఆ పాఠశాలలకు వెళ్లకుండా ఉండే పరిస్థితులు ఈనాడు వచ్చాయి.  దానితో, ఆయా పాఠశాలలు మూతపడే అవకాశం ఉంది.

( శ్రీ ఎన్. మనోహర్ గారు  అధ్యక్షస్థానం లో ఉన్నారు  )

ముఖ్యంగా రాష్ట్రంలో జిల్లాపరిషత్తు హైస్కూల్సులో, పంచాయతీరాజ్‌కు సంబంధించిన స్కూల్సులో, మునిసిపల్ స్కూల్సులో , ఎయిడెడ్ స్కూల్సులో టీచర్సు ఉన్నారు.  ఈ  అన్ని రకాల పాఠశాలలలో తరగతి గదుల కొరత చాలా దారుణంగా ఉంది   ఒక్కొక్క తరగతి గదిలో  50 మంది నుంచి 150 మంది విద్యార్థులను కూర్చోబెట్టవలసిన పరిస్థితులున్నాయి. అంతేకాదు.  వెనుకటికి నిర్మించిన పాత పాఠశాలలు  అవీ,  కాబట్టి  ఆ పాఠశాలలో పైకప్పులు  పాడైపోయి, వర్షాలు కురవడంతో పై కప్పులు ఊడిపోయి  విద్యార్థులపై పడటంతో, విద్యార్థులు గాయపడిన సందర్భాలు  అనేకం ఉన్నాయి. వార్తా పత్రికలలో కూడా వాటిని మనం చూశాము.  కాబట్టి అలాంటి పరిస్థితులను  అన్నింటినీ పరిగణనలోకి తీసుకుని, గతంలో మనం ఈ అసెంబ్లీలో చర్చించిన సందర్భాలు కూడా ఉన్నాయి.   ఆ విధంగా చర్చించి తీసుకు వచ్చిన  బిల్లు మనం అంతా  ఏకీకృతంగా ఇక్కడ ప్రవేశ పెట్టడం జరిగింది.  దానిలో ఈ రోజు ఈ సవరణ చేయడం మీరు చేస్తున్నారు.  దానిని నేను ఆమోదిస్తున్నాను.   వాస్తవానికి జిల్లాపరిషత్ హైస్కూల్‌లో పదవ తరగతి  పరీక్షలు, 7 వ తరగతి పరీక్షలు  రాబోయే  2 నెలలు  వస్తున్న తరుణంలో, ఈ నాడు ఈ కౌన్సిలింగ్  మూలంగా మొత్తం పాఠశాలలో ఉపాధ్యాయులకు బదిలీలు కాడం వల్ల విద్యార్థులు  టీచర్సు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు.   ఈ విషయమై ప్రభుత్వం ఆలోచించాల్సి ఉంది.  8 లేక 9 మంది టీచర్సు ఉండవలసిన పాఠశాలలో  ఇద్దరు టీచర్సు ఉండి పాఠశాలలు నడుపబడుతున్న  సందర్భాలు మన రాష్ట్రంలో చాలా ఉన్నాయి.   వాస్తవానికి సైన్సు, మాత్స్‌కు సంబంధించిన టీచర్సు  కౌన్సిలింగ్ ద్వారా ఆ పాఠశాలల నుండి  వెళ్లి పోయారు.   చివరకు ఆయా ప్రాంతాలలో విద్యా వాలంటీర్సు కూడా  వెళ్లి విద్యార్థులకు విద్య చెప్పే అర్హతకలిగిన వారు  ఈ నాడు లేరు కాబట్టి , ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలకు సంబంధించిన పాఠశాలలో ఉన్న విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.   కాబట్టి  ప్రభుత్వం దయతో ఈ విషయమై ఆలోచించి ఎక్కడయితే కౌన్సిలింగ్ తో టీచర్సు వెళ్లి పోయి పోస్టులలో ఖాళీలు  ఏర్పడ్డాయో  అక్కడ  ప్రభుత్వం ఒక ఉత్తర్వును తీసుకురావడం ద్వారా  టీచర్సు పోస్టులను  ఫిలప్ చేయాల్సిందిగా  ఈ సందర్భంగా  కోరుతూ ఈ బిల్లుకు మా సిపిఐ ( ఎమ్) పార్టీ తరఫున మద్దతు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

సా.5.20

శ్రీ ఇ.రాజేందర్: అధ్యక్షా, ఈ బిల్లును  తెలంగాణా రాష్ట్ర సమితి పూర్తిగా సపోర్టు చేస్తావున్నది . ఇంతకుముందు గౌరవ సభ్యులు చెప్పినట్లుగా మొన్న టీచర్సు బదిలీలు తరువాత చాలా స్కూల్సులో ఖాళీలు ఉన్నాయి. విద్యా వాలంటరీస్ లేకపోవడంవల్ల

ఒకటే క్లాస్‌లో 3 తరగతుల విద్యార్థులను కూర్చొబెట్టి ఉపాధ్యాయులు చదువు చెబుతున్న పరిస్థితులు చూస్తున్నాము. బదిలీలు అయిన తరువాత ఏమైనా ఖాళీలు ఉన్న దగ్గర టెంపరరీగా విద్యా వాలంటరీస్‌ను పెట్టి మళ్లీ పర్మినెంటు ఉపాధ్యాయులను ఏర్పాటు చేసేంతవరకు విద్యావాలంటరీస్‌ను పెట్టి స్కూలు నడపాల్సిన అవసరం వున్నది లేనట్లైతే గ్రామాల్లో చాలా స్కూల్సులో మేలైన విద్యని అందించలేని పరిస్థితి వున్నది . దయచేసి మంత్రిగారు చర్య చేపట్టాలని ఈ సందర్భంగా మనివి చేస్తున్నాను.

శ్రీ కె.అచ్చన్నాయుడు: అధ్యక్షా, చట్టాన్ని సవరించడానికి మా పార్టీ తరుపున ఎటువంటి అభ్యంతరంలేదు. కొన్ని విషయాలు మంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తున్నాను. కౌన్సిలింగ్ విధానం గతంలో ఉండేది , మీరు కూడా కొనసాగించారు. మొన్న జరిగిన కౌన్సిలింగ్‌లో జిల్లాను యూనిట్‌గా తీసుకోవడంవల్ల మారుమూల ప్రాంతాలలో పాఠశాలలు అన్నీ కూడా మూతపడ్డాయి. గతంలో జిల్లా నుంచి మండలానికి ఎలాట్ చేయడంవల్ల మండలంలో గ్రామీణ ప్రాంతాలలో ఉపాధ్యాయులు లేక పోతే అక్కడ ఉన్నటువంటి స్కూల్సుకి ఉపాధ్యాయులను వేయడానికి అవకాశం వుండేది. మీరు జిల్లాను యూనిట్‌గా తీసుకోవడంవల్ల మొన్ననే కౌన్సిలింగ్ అంతా కూడా పూర్తి అయినది. మీరు డిఇఒల నుంచి రిపోర్టు తెప్పించుకున్నారో లేదో నాకు తెలియదు. జిల్లాలలో చాలా స్కూల్సు మూతపడడం జరిగింది. స్కూల్సులో ఉపాధ్యాయులు లేక మూత పడ్డాయి గతంలో ఉపాధ్యాయులు లేని దగ్గర ఒక రేషియో తీసుకొని 40 మంది పిల్లలు వుంటే ఒక ఉపాధ్యాయుడు ఉండాలని చెప్పి , అక్కడ రేషియో తీసుకొని ఉపాధ్యాయులు లేని దగ్గర విద్యా వాలంటరీస్‌ను కూడా గతంలో వేయడం జరిగింది. ఈ రోజు కనీసం ఉపాధ్యాయులు లేని దగ్గర విద్యా వాలంటరీస్‌ను వేసి పాఠశాలలు నడిపించే బాధ్యత మనందరిపైన ఉన్నది. దానిపైన మంత్రిగారిని దృష్టిలో పెట్టుకోమని కోరుతున్నాను. మేము ఉండేటప్పుడు గొప్ప చెప్పడం కాదు కానీ ఒక సిస్టంను ఈ విద్యా శాఖలో మేము ఏర్పాటు చేశాము. ప్రతి సంవత్సరం కూడా డిఎస్‌సి మనం పిలవాలి ఎన్నో కొన్ని పోస్టులు ఫిలప్ చేయాలి. ఒకేసారి లక్ష పోస్టులు పిలవాలంటే ప్రభుత్వానికి సాధ్యపడదు. ఈ రోజు బిఇడి చేసి చాలా వరకు వారు ట్రైనింగ్ పొంది నిరుద్యోగులుగా ఉన్నారు. దురదృష్టకరం ఏమంటే మేము అధికారంలో ఉన్నప్పుడు 2003లో డిఎస్‌సిని పిలిస్తే , మీరు అదికారంలోకి వచ్చి న 16 నెలలు తరువాత క్రిందట నెలలో వారికి ఉద్యోగులు ఇచ్చారు. నిరుద్యోగులలో నమ్మకం పోయింది. ఈ ప్రభుత్వం ఉన్నంతవరకు ఒక్క ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేయరని ఒక అపనమ్మకం ఈ రోజు నిరుద్యోగులలో వున్నది. కాబట్టి మంత్రిగారు ఈ పాయింట్ పైన క్లారిటి ఇవ్వాలి. ఈ రోజు 2003కు పిల్చారు, 2004 సంవత్సరంపూర్తి అయినది. 2005 సంవత్సరం చివరి దశలో ఉన్నాము. కనీసం 2006 సంవత్సరం డిఎస్‌సి అయినా సరే మీరు ఎన్ని పోస్టులు పిలవాలని అనుకుంటున్నారో రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగులకు అందరికి కూడా అవకాశం ఇవ్వడానికి మీరు ఒక ప్రకటన చేయాలని చెప్పి మంత్రిగారిని కోరుతున్నాను. గ్రామాల్లోకి వెళితే ప్రజలు మొదటగా అడిగేది పాఠశాలలో ఉపాధ్యాయులు లేరని . ఇది రాజకీయం కాదు , అందరికి తెలుసు. మేము చాలావరకు ఉపాధ్యాయ పోస్టులు భర్తీచేశాము. విద్యా వాలంటరీస్‌ను వేశాము. మళ్లీ ఈ రోజు గ్రామాలకు వెళితే ఉపాధ్యాయులు లేరని సమస్య ప్రధానంగా వినిపిస్తుంది. ఇది రాజకీయం కాదు, నేను విమర్శించడం లేదు. ఇంకో మాట అనడం కాదు. మంత్రిగారికి తెలుసు, జిల్లాలో ఉన్న ఎంఎల్‌ఏలు అందరికి తెలుసు. ఉపాధ్యాయులు చాలా ముఖ్యం. పాఠశాలలకు తప్పని సరిగా వేసవి సెలవులు రావడానికి 4,5 మాసాలే ఉన్నాయి. ఈ 4 మాసాలకు విద్యా వాలంటరీస్‌ను వేయండి.. ఇంకొక మూడు మాసాల్లో 10వ తరగతి పరిక్షలు వస్తున్నాయి. ఈ రోజు పాఠశాలలో సబ్జెక్టు టీచర్సు లేరు. సబ్జెక్టు టీచర్సు లేకపోతే మనకు ఉత్తీర్ణత శాతం కూడా తగ్గే పరిస్థితి వున్నది. చాలా పాఠశాలలో హిందీ, మ్యాథమ్యాటిక్స్, సైన్సు, సబ్జెక్టు టీచర్సు లేరు . కాబట్టి ఆ ప్రాంతాలలో అయినా సరే విద్యా వాలంటరీస్‌ను నియమించి మంచి ఉత్తీర్ణత శాతం పెంచాలి మంత్రిగారిని మళ్లీ అడుగుతున్నాను. 2006 డిఎస్‌సిలో మీరు ఎన్ని పోస్టులుతీయాలని అనుకుంటున్నారో ప్రకటించమని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.లక్ష్మణమూర్తి: అధ్యక్షా, మంత్రిగారు ప్రస్తావించిన ఎమెండుమెంటు బిల్లును సిపిఐ (ఎం) పార్టీ సమర్ధిస్తూనా కొన్ని సూచనలు చేయదల్చుకున్నాను. గత సమావేశాల్లో ఉపాధ్యాయులకు సంబంధించి ఉమ్మడి సర్వీస్ రూల్సు చట్టం

తీసుకురావడం జరిగింది. ఆ నేపద్యంలో ఇవాళ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సంక్షేమ శాఖలో దాదాపు 10 వేల మంది ఉపాధ్యాయులు ఉన్నారు. వాళ్లకి ఎటువంటి సర్వీస్ రూల్సు లేవు. వాళ్ల సర్వీస్ క్రమబద్దికరణ చేసే పరిస్థితి లేదు. ఈ నేపద్యంలో వాళ్ల సమస్యలు కూడా పరిగణలోకి తీసుకొని తక్షణమే వారి సర్వీస్ రూల్సును కంబైన్డు సర్వీస్ రూల్సులో చేర్చే దానికి ప్రభుత్వం ఆలోచన చేయాలని ఈ సందర్భంగా మంత్రిగారిని కోరుతున్నాను. కౌన్సిలింగ్‌కు సంబంధించి గతంలో కౌన్సిలింగ్ జరిగినప్పుడు మండలం యూనిట్‌గా ఉండే పరిస్థితి. ప్రతి మారు మూల ప్రాంతాలలో కూడా ఖాళీ వుంటే భర్తీ చేసే దానికి అవకాశం ఉండేది. మొన్న జరిగిన దాంట్లో అనేక అవకతవకలు మనం చూశాము. ఈ నేపద్యంలో జిల్లా యూనిట్‌గాచేస్తే మారు మూల గిరిజన ప్రాంతాలలో ఉండే ఖాళీలు అలాగే ఉండిపోతాయి. అక్కడ ఉండే ఖాళీలు సరిగా చూడకపోవడం వల్ల ఉన్నాయి. ప్రభుత్వం ఈ సందర్బంగా ఆలోచన చేయాలి .రానున్న కాలంలో ప్రధానంగా గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్సు క్రమబద్దీకరణ చేసేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సందర్బంగా కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి:అధ్యక్షా, ఈ బిల్లును భారతీయ జనతా పార్టీ సమర్దిస్తున్నది. విద్యారంగానికి సంబంధించి మౌలికమైనటువంటి విషయాలు కూడా అర్దం చేసుకోవలసిన అవసరం వున్నది. ఈ రోజు మన రాష్ట్రం అక్షరాస్యతలో 23 స్థానంలో ఉన్నాము. దేశంలో అక్షరాస్యత సగటులో 65.37 శాతం వుంటే మన రాష్ట్రంలో 61 శాతం ఉన్నాము. దానిని ఏరకంగా అధిగమించి మన రాష్ట్రాన్ని కూడా కేరళలో లాగే నూరు శాతం అక్షరాస్యత ఏ రకంగా తీసుకొనివస్తామో మన అందరికి ప్రధానమైన కర్తవ్యం అని చెప్పి మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. పరిస్థితి ఆ రకంగా చాలెంజిబుల్‌గా ఉన్నప్పుడు ఎయిడెడ్ టీచర్సు విషయంలోకాని డిఎస్‌సి విషయంలో కాని ప్రభుత్వం సానుకూలంగా తీసుకోవడంలో వెనుకంజవేస్తున్న విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. 1996 నుంచి ఎయిడెడ్ టీచర్సు రిక్రూట్‌మెంటు ఆగిపోయింది. ఈ రోజు ప్రతిష్టాత్మకంగా ఉన్నటువంటి విద్యాసంస్థలలో , నా నియోజకవర్గంలో ఉన్నటువంటి బూర్గుల రామకృష్ణారావు స్మారక పాఠశాల, కేశవ మెమోరియల్ హైస్కూల్, నారాయణగుడాలో ఉన్నటువంటి మాడపాటి హనుమంతరావు పాఠశాలల్లో 30,40 శాతం మాత్రమే టీచర్సు ఉన్నారు. అనేకమంది రిటైర్డు అయిపోయిన తరువాత ఈరోజు 1500, 1200 రూపాయలకు టీచర్సును పెట్టుకొని పాఠశాలలు నడుపుతున్నారు. ఎస్ఎస్‌సి పాస్ అయిన వాళ్లు ఎస్ఎస్‌సి విద్యార్దులకు పాఠాలు చెప్పే పరిస్థితి ఈ రోజు ఉన్నది. కాబట్టి ఎయిడెడ్ టీచర్సు విషయంలో సానుకూలంగా ఏ రకమైన పొరపాట్లు లేకుండా ఎక్కడైతే శాంక్షన్ పోస్టులు ఉన్నాయో ఆ పోస్టులకు అనుమతి ఇవ్వవలసిన అవసరం వున్నది. డిఎస్‌సి రిక్రూట్‌మెంటు విషయంలో బిఎ బియిడి పాస్ అయిన వారు ఎస్‌జిబిటి టెస్ట్ పాస్ అయిన వారు, అందరిని కూడా తొందరగా రిక్రూట్‌మెంటు చేయవలసిన అవసరం వున్నది. ఉపాధ్యాయులు, విద్యార్దుల నిష్పత్తి ఉన్నది. నియమాలకు అనుకూలంగా మనం పాటించవలసిన అవసరం వున్నది. మారినటువంటి పరిస్థితులకు అనుగుణంగా విద్యావ్యవస్థను మెరుగుపర్చవలసిన అవసరం వున్నది. ఈరోజు ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి స్థాయి పడిపోయేటటువంటి పరిస్థితి ఏర్పడింది. టోటల్‌గా ప్రయివేటైజేషన్ చేయడానికి పరిస్థితి ఏర్పడింది. ఈ రోజుప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్సు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించే పరిస్థితి లేదు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్సు తమ పిల్లలను ప్రయివేటు ఇన్‌స్ట్యూట్సుకు పంపిస్తు న్నారు. ఈ రోజు పాఠశాలలు కాని విద్యా వ్యవస్థ ఏ రకంగా ఉన్నదో అన్న విషయాన్ని మనం అర్దం చేసుకోవలసిన అవసరం వున్నది. మనం ఆ దిశలో మంత్రిగారు ఈ యొక్క బిల్లు పాస్ అయిన సందర్బంగా ఈ విషయాన్ని ఆలోచన చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

సా.5.30

శ్రీ సుజల వెంకట కృష్ణ రంగారావు (బొబ్బిలి): స్పీకర్ సర్, ఈ బిల్లు గత అసెంబ్లీ సమావేశాలలో అన్ని పార్టీలు ఆమోదించి పాస్ చేసిన బిల్లు. దానికి చిన్న అమెండ్‌మెంట్ చేస్తున్నాము. కాబట్టి అందరు సభ్యులు దీనిని ఆమోదించి పాస్ చేస్తారని ఆశిస్తున్నాను. తెలుగుదేశం సభ్యులు చెప్పినట్లుగా డిఎస్‌సి –2003 పోస్టులు డిలే చేశారని చెప్పడం జరిగింది. దానికి

కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఈ బిల్లు పాస్ చేసిన తరువాత సాంకేతిక ఇబ్బందులు తొలగిపోయాయి. డిఎస్సి అపాయింట్‌మెంట్సు చేయడానికి వీలుండేది కాదు. కాబట్టి ఈ ప్రభుత్వానికి మరొక ఉద్దేశ్యం లేదని తెలియచేస్తున్నాను. కౌన్సిలింగు ద్వారా ట్రాన్స్‌ఫర్స్ అయిపోయాయి. డిఎస్సి అపాయింటుమెంట్సు అయ్యాయి. కాబట్టి ఆనరబుల్ మినిస్టరు సంబంధిత అధికారులు వారి పూర్తి దృష్టి పదవ తరగతి చదివే పిల్లల మీద శ్రద్ధ పెట్టి మంచి రిజల్ట్సు వచ్చేలా చేస్తారనే నమ్మకంతో ఈ బిల్లును సమర్థిస్తున్నాను.

డా. జి. కుతూహలమ్మ (వేపంజరి)ః అధ్యక్షా, విద్యాశాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును సమర్థిస్తున్నాను. అందరూ కోరినట్టు ఒక కిలోమీటరు దూరంలో ఒక హైస్కూలు స్థాపించి ఉన్నాము. పాఠశాలల సంఖ్య పెరిగింది కాని దానికనుగుణంగా ఉపాధ్యాయుల సంఖ్య పెరగలేదు. విద్యార్థుల , ఉపాధ్యాయుల నిష్పత్తి చూస్తే సరిపోవడం లేదు. ఇటీవల విద్యా వాలంటీర్లు తగినంత లేరు. మా చిత్తూరు జిల్లాలో మాథ్స్, ఫిజిక్స్ ఉపాధ్యాయుల పోస్టులు పబ్లిష్ చేయకుండా వాటిని వేకెన్సీ లిస్టులో చూపించలేదు. ఫెయిల్యూర్స్ ఎక్కువగా అందులోనే ఉంటున్నాయి. విద్యా వాలంటీర్సును వేసుకొనే సౌకర్యం లేకుండా చేశారు. అనేక మంది పట్టభద్రులుగా ఉన్న మహిళలు ఎక్కువగా ఉన్నారు. కౌన్సిలింగు రోజు మహిళలు, గర్భిణీ స్త్రీలు, పచ్చి బాలింతలు అర్థ రాత్రి వరకు ఆరుబైట చలిలో కూర్చుని ఉన్నారు. పాఠశాలలో వసతి సౌకర్యం లేదు. వారు అనేక ఇబ్బందులు పడ్డారు. జిల్లా అంతా ఒక యూనిట్‌గా తీసుకొని మండలంలో ఒక వేకెన్సీ చూపించడం ద్వారా కౌన్సిలింగ్ సక్రమమైన పద్ధతిలో జరగలేదని మా అందరి అభిప్రాయం . మొత్తానికి జరిపించామని చెప్పుకున్నారు. డిఎస్సి సెలక్షన్ కూడా ప్రతి సంవత్సరం జరిగితే బాగుంటుంది. ఆ విధంగా జరగకపోవడం వల్ల నిరుద్యోగ సమస్య పెరిగిపోతుంది. ఎక్కువ బిఇడి పట్టభద్రులు మహిళలే అవుతున్నారు. మహిళలను ప్రోత్సహించడానికి ఈ సంవత్సరం తప్పకుండా డిఎస్సి జరిపి ఉన్న వేకెన్సీ లిస్టు అంతా ప్రకటించి ఆ ప్రకారం హైస్కూలులో టీచర్సు కొరత లేకుండా ఒక సబ్జక్టుకు ఒక టీచర్ ఉండేలా చూడాలని సూచన చేస్తున్నాను.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మిః అధ్యక్షా, ఈ బిల్లును సభ్యులందరూ సమర్థించినందుకు అందరికీ నా ధన్యవాదాలు. వారు చాలా సలహాలు, సూచనలు ఇచ్చారు. చాలా సంతోషం . అసలు ఈ బిల్లు చాలా చిన్న బిల్లు. ఆంధ్ర ప్రదేశ్ పాఠశాల విద్యా ఉపాధ్యాయులు , ఇతర ఉద్యోగుల ప్రస్తుత క్యాడర్సు రద్దు, నియామక సర్వీసు నియంత్రణ, క్రమబద్ధీకరణ చట్టంలో సవరించడానికి చిన్న ఆర్డినెన్సు. ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా ఉపాధ్యాయుల, ఇతర ఉద్యోగుల చట్టం 27 లోని కొన్ని సెక్షన్సు ప్రకారం ప్రస్తుతం ఉపాధ్యాయుల, ఇతర క్యాడర్లను రద్దు చేయడం జరిగింది. ఈ పదవులలో కొనసాగుతున్న వారికి పునర్వ్యవస్థీకరించిన క్యాడర్సుకు బదిలీ చేసే విషయం గురించి చట్టంలో ప్రత్యేకంగా చెప్పినందువల్ల సదరు సెక్షన్‌లో 5 - 1 సవరించవలసిన అవసరం ఏర్పడింది. దాని దృష్ట్యా ప్రస్తుత బిల్లు ప్రతిపాదించడం జరిగింది. ఈ సందర్భంగా చాలామంది సభ్యులు వారి వారి అభిప్రాయాలు విద్యావ్యవస్థలో ఉండే లోపాలు, సలహాలు, సూచనలు అన్నీ కూడా చేశారు. కాబట్టి చాలా సంతోషం . వాటిని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాను. కొంతమంది సభ్యుల ఆందోళనతో ఏకీభవిస్తున్నాను. కాని కొంతమంది సభ్యులు తెలిపినంత తీవ్రంగా లేదని అనుకుంటున్నాను. పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందనేది సమస్య కాదు. వారి సూచనలను తప్పకుండా పరిశీలిస్తానని తెలియచేస్తున్నాను. టీచర్సు లేని స్కూల్సు నడుస్తున్నాయి. విద్యావాలంటీర్లను ఇచ్చాము. ఇప్పుడు ఎందుకు ఇవ్వలేకపోతున్నారు? డిఎస్సి-2003 ద్వారా దాదాపు 17 వేల మంది టీచర్సును అన్ని స్కూల్సుకు ఇవ్వడం జరిగింది. రేషనలైజేషన్ ద్వారా 20 వేల మంది ఉపాధ్యాయులను అవసరమైన పాఠశాలలో నియమించడం జరిగింది. సింగిల్ డిజిట్సు ఉన్న స్కూల్సు నుండి తీయడం జరిగింది. కేవలం 9, 10 మంది పిల్లలున్న స్కూల్సులో ఇద్దరు, ముగ్గురు టీచర్సు పని చేస్తుంటే అనవసరమైన ఖర్చు అవుతుందని రేషనలైజేషన్ ప్రక్రియ ద్వారా తీసుకోవడం జరిగింది. ఆ విధంగా అవసరమైన చోటికి 20 వేల మందిని బదిలీ చేయడం జరిగింది. విద్యా వాలంటీర్సు సర్వీసును తీసుకుంటున్నాము. టీచర్సు లేకుండా పాఠశాలలు మూత పడడం అనేది వాస్తవం కాదు. దానిని గౌరవ సభ్యులందరు గమనించాలి. ఉన్నత పాఠశాలల తరగతి గదుల కొరత ఉందనేది వాస్తవము. నాబార్డు సహకారంతో రాబోయే మూడు సంవత్సరాలలో సంవత్సరానికి

రు.100 కోట్లు ఖర్చు పెట్టి తరగతి గదులు నిర్మించడం జరుగుతుంది. గిరిజన టీచర్సు విషయం కూడా ముమ్మరంగా పరిశీలిస్తున్నాము. అధికారులతో ఇప్పటికి రెండుసార్లు దీని మీద చర్చించడం జరిగింది. వెంటనే నిర్ణయం తీసుకొని వారికి తగు న్యాయం చేస్తామని తెలియ చేస్తున్నాను. ఉపాధాయుల ఏకీకృత ఏర్పాట్ల విషయంలో జరిగిన జాప్యం వల్ల డిఎస్సి-2003 నియామకాలు జరిగాయి. కాని ఉద్దేశ్యపూర్వకంగా మాత్రం ఆలస్యం జరగలేదు. ప్రభుత్వానికి పాఠశాలల సమస్య పట్ల నిబద్ధత అంకితభావం ఉంది. అక్షరాస్యతలో వెనుకబడి ఉన్నామనేది వాస్తవము. ఇది కేవలం ప్రభుత్వం చేసే జి.ఒ.లు, ఆర్డినెన్సులు వల్ల అనేది సభ్యులు చెప్పారు. అందరి భాగస్వామ్యం వల్ల ఉంటేనే ఏ కార్యక్రమం అయినా విజయవంతం అవుతుంది . టీచర్సు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం లేదని చెప్పడం జరిగింది. అది టీచర్సు తప్పా లేక ప్రభుత్వం తప్పా? టీచర్సుకు తమ మీద తమకు నమ్మకం ఉంటే తమ పిల్లలను ఆ ప్రభుత్వ పాఠశాలలోనేకు చేర్పిస్తారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరుకుంటున్నాను. దీనిని సభ్యులందరూ ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ కె.అచ్చన్నాయుడుః మంత్రిగారు రేషనలైజేషన్ గురించి చెప్పారు. 10, మంది 15 మంది పిల్లలున్న చోట నుండి మిగతా స్కూల్సులో టీచర్సు లేని చోటికి పంపించారు. ఉపాధ్యాయులకు మండలంలో మీటింగ్సు ఉన్నా, వారి వ్యక్తిగత సెలవులు పెట్టినా ఆ పాఠశాలలకు తాళం వేస్తున్నారు. కాబట్టి అటువంటి పాఠశాలల్లో వాలంటీర్లను వేస్తే బాగుంటుంది.

సా.5.40

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మిః అధ్యక్షా, సింగిల్ టీచర్ స్కూల్ అనేదే లేదు. ఇప్పుడు తప్పనిసరిగా ఒక రెగ్యులర్ టీచర్ వుంటే ఒక విద్యా వాలంటీర్ కాని లేకపోతే ఇద్దరూ రెగ్యులర్ టీచర్స్ కానీ పని చేస్తున్నారు. ప్రభుత్వ నియమం అది. ఇందులో ఏ మార్పు లేదు.

శ్రీ కె. అచ్చన్నాయుడుః అధ్యక్షా, మేడమ్ గారికి తప్పుడు సమాచారం ఇచ్చారేమో తెలియదు కాని మీ ఎమ్ ఎల్ ఎ లను అడగండి. అలాంటి ఆదేశాలు ఇప్పటి వరకు రాలేదు. మేము డి ఇ. ఒ ను కూడా అడిగాము.ఎక్కడైతే తొమ్మిది, పది మంది పిల్లలు వున్నారో అక్కడ అవసరం లేదనే మాట అంటున్నారు. సమాచార లోపం ఎక్కడుందో తెలియదు కాని కనీసం ఇప్పటికైనా ఆదేశాలివ్వండి. ఎందుకంటే మేము క్రింది స్థాయిలో అన్నీ చూసి వచ్చి చెబుతున్నాము. మీ ఆలోచన ఏమిటో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మిః అధ్యక్షా, తొమ్మిది, పది మంది పిల్లలతో కూడా స్కూల్ నడపాలంటే ఉపాధ్యాయులకు చెల్లించే జీతభత్యాల మాటేమిటి అధ్యక్షా? అక్కడున్న ప్రజా ప్రతినిధులు కనీసం పిల్లలను స్కూళ్లకు వచ్చేటట్లు చేసి విద్యార్థుల సంఖ్యను పెంచితే మేము తప్పనిసరిగా ఉపాధ్యాయులను నియమిస్తాము అధ్యక్షా.

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh School Education Teachers and Other Employees (Abolition of Existing Service Cadres and Regulation of Recruitment and Conditions of Service) (Amendment) Bill, 2005 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**Clauses 2 and 1, Enacting Formula and Long Title**

CHAIRMAN: I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 and 1, Enacting Formula and Long Title. The question is:

"That Clauses 2 and 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was carried and Clauses 2 and 1, Enacting Formula and Long Title were added to the Bill.

SMT. N.RAJYALAKSHMI (MINISTER FOR SCHOOL EDUCATION): Sir, I beg to move:

"That the Andhra Pradesh School Education Teachers and Other Employees (Abolition of Existing Service Cadres and Regulation of Recruitment and Conditions of Service) (Amendment) Bill, 2005 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh School Education Teachers and Other Employees (Abolition of Existing Service Cadres and Regulation of Recruitment and Conditions of Service) (Amendment) Bill, 2005 be passed."

(Pause)

The motion was carried and the Bill was passed.

## చట్టబద్ధ తీర్మానము

## 2005, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (రెండవ సవరణ) ఆర్డినెన్సు (ఆర్డినెన్సు నెం.24/2005) నునిరాకరిస్తూ

SRI NOMULA NARSIMHAIAH: Sir, I beg to move:

"That this House disapproves the Andhra Praeesh Value Added Tax (Second Amendment) Ordinance, 2005 (A.P.Ordinance No.24 of 2005), promulgated by the Governor on 24th November, 2005."

CHAIRMAN: Motion moved.

SRI KONATHALA RAMAKRISHNA (MINISTER FOR COMMERCIAL TAXES): Sir, I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2005 be taken into consideration."

CHAIRMAN: Motion moved.

## ప్రభుత్వ బిల్లులు

## 3. 2005, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (రెండవ సవరణ) బిల్లు
## (ఎల్.ఎ.బిల్లు నెం.46/2005) (ఆమోదించబడినది)

శ్రీ నోముల నర్సింహయ్య: సార్, ఈ బిల్లుకు సంబంధించి మాట్లాడాలంటే . even though it is undemocratic process- కొంతమంది పెద్ద వాళ్ల నుండి రాబట్టే బదులు చిన్న వాళ్లనుండి రాబట్టడానికి ఈ బిల్లు తెస్తున్నారు కాబట్టి నాకున్న అసమ్మతిని వ్యక్తం చేస్తున్నాను. ఎందుకంటే నవంబర్ 24న ఆర్డినెన్స్ తెచ్చారు. ఒక నెలలోనే అంటే డిసెంబర్‌లోనే శాసన సభ సమావేశాలున్నప్పుడు శాసనసభలో బిల్లు తేకుండా ఏమి కొంపలు మునిగిపోతున్నాయని ఆర్డినెన్స్ తెచ్చారు? అసలు గైడ్ చేసే బ్యూరాక్రాట్స్‌కు అయినా కనీస లోకజ్ఞానం, కాన్స్‌టిట్యూషనల్ స్పిరిట్ వుండాలి కదా? ఈ ఒక్క మాసంలోనే కోట్ల రూపాయల నష్టం జరుగుతుందా? ఏదియేమైనా ఈ ప్రొసీజర్‌ను అడాప్ట్ చేసిన విధానం సరియైన పద్ధతి కాదు. అందుచేత I am strongly opposing the procedure adopted by the Government for this Ordinance.)

శ్రీ కొణతాల రామకృష్ణ: సర్, ఈ అమెండ్‌మెంట్ బిల్లులో చాలా చిన్న అమెండ్‌మెంట్స్ వున్నాయి. ముఖ్యంగా షెడ్యూల్ వన్‌లో "20. Bangles made of shells, glass, Lac or any other material except those made of precious metals- అని వుంది. దానితో పాటు ఫర్దర్‌గా As a clarificatory thing, "49.Made ups and garments made of Khadi cloth" In Schedule-III, 1% tax, "1.Bullion, Specie, అని వుంది. దానితో పాటు ప్లాటినం కూడా యాడ్ చేస్తూ అమెండ్‌మెంట్ తీసుకురావడం జరిగింది.దానివలన ఇప్పుడు Platinum and other precious metals." అని అవుతుంది.గతంలో In Schedule-IV, in 4% tax, CNG conversion kits 12.5% మాత్రమే వుండేది. ఇప్పుడు ఎకో ఫ్రెండ్లీ వెహికల్స్‌ను మనం ఎన్‌కరేజ్ చేయడం కోసం , పొల్యూషన్ లెవెల్స్‌ను తగ్గించడం కోసం అనుకూలంగా వుండేవిధంగా సి ఎన్ జి/ఎల్‌పిజి కన్‌వర్షన్ అని పెడుతూ 4 శాతం ట్యాక్స్‌ను తగ్గిస్తూ ఒక అమెండ్‌మెంట్ తీసుకొచ్చాము. దానితో పాటు షెడ్యూల్ 4 లోని . "98.Pre-stressed Railway Concrete Sleepers" క్రింద గతంలో 12.5 శాతం వుండేది. ఇప్పుడు దానిని 4 శాతానికి తగ్గించడం జరిగింది. దీనివల్ల మనకు ట్రేడ్ డైవర్షన్ అవుతుందని భావించడం జరిగింది. సెక్షన్ 22లో వ్యాట్ డీలర్ అనేది సబ్‌స్టిట్యూట్ చేయాలన్న అమెండ్‌మెంట్ కూడా తెచ్చాము. సెక్షన్ 4 లోని క్లాజ్ 9లో హోటల్స్‌కు సంబంధించి టోటల్ టర్నోవర్ మీద గతంలో డిఫరెంట్ స్లాబ్స్ వుండేవి. దాని వల్ల హోటల్స్‌కు ఇబ్బంది కలుగుతుందని, పైగా మనం హోటల్స్‌కు ఏవైతే బెనిఫిట్స్ ఇచ్చామో ఆ బెనిఫిట్స్‌ను కన్స్యూమర్స్‌కు పాసాన్ చేయని పరిస్థితుల్లో చాలా కంప్లెయింట్ రావడం వల్ల ఐదు లక్షల నుండి 40 లక్షల వరకు ఒక శాతం గతంలో వ్యాట్‌లో వేయడం జరిగింది. అంతకుమునుపు 8 శాతం వుండేది. కాని ఏ ఒక్క హోటల్ కూడా ఆ బెనిఫిట్‌ను కన్స్యూమర్‌కు పాసాన్ చేయకుండా, గవర్నమెంట్‌కు కూడా ప్రాపర్‌గా రిటర్న్ సబ్మిట్ చేయకపోవడం తో పాటు ఎవేషన్ కూడా ఎక్కువగా వుండడం వలన ఈ క్లాసిఫికేషన్ మేరకు 40 లక్షలకు పైగా వున్న హోటల్స్‌కు, అంతకు తక్కువ వున్న హోటల్స్‌కు 12 శాతం ట్యాక్స్ వేయడం లాంటి అనామలీస్ చాలా మా దృష్టికి వచ్చాయి కాబట్టి అటువంటి కన్‌ఫ్యూజన్ లేకుండా వుండడానికి గాను గతంలో వున్నఐదు లక్షల లోపల వున్న ఎగ్జెంప్షన్‌ను అట్లాగే వుంచుతూ ఐదు లక్షలు దాటిన టర్నోవర్ వున్న ప్రతి హోటల్, ప్రతి ఎస్టాబ్లిష్‌మెంట్ విషయంలో 60 శాతం టర్నోవర్ మీద 12.5 శాతం వేయాలని ఉద్దేశం. అంటే టోటల్ టర్నోవర్ మీద 7.5 శాతం ట్యాక్స్ వస్తుంది. ఇది గతంలో కంటే 0.5 శాతం తక్కువగా వుంటుంది. కాబట్టి ప్రతి ఒక హోటల్ మీద కూడా తప్పనిసరిగా 7.5 శాతం ట్యాక్స్ వేయాలని మొన్న డిసెంబర్ ఒకటిన ఆర్డినెన్స్ ద్వారా తీసుకురావడం జరిగింది. ఆర్డినెన్స్ తీసుకురావడం లో ఉద్దేశం కూడా అదే. గౌరవ సభ్యులు నర్సింహయ్య గారు చెప్పినట్లు భవిష్యత్తులో సెషన్ ఉన్నప్పుడు ఆర్డినెన్స్ తీసుకురాకుండా సెషన్‌లోనే బిల్లు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తాము. ఇప్పటికే ఆలస్యమయ్యింది కాబట్టి తప్పనిసరి పరిస్థితుల్లో తీసుకురావలసిన అవసరం ఏర్పడింది. అందువల్ల ఈ అమెండ్‌మెంట్స్‌ను అంగీకరించవలసిందిగాకోరుతూ ఈ బిల్లును ఆమోదించవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీమతి పి. అరుణ (గజపతినగరం ): అధ్యక్షా, ఈ బిల్లును మా పార్టీ తరఫున సమర్థిస్తున్నాను. కాని ఏమైతే చిన్న చిన్న స్వీట్ షాప్స్, మరియు కేటరింగ్ చేసే వాళ్ల విషయంలో ట్యాక్స్ పెంచే అవకాశముంది కాబట్టి వాటి విషయంలో పునరాలోచించాలని కోరుతున్నాను. ఎందుకంటే ఈ రోజులో కొంతమంది నిరుద్యోగులు తమ ఉపాధి కొరకు కేటరింగ్, స్వీట్ షాప్స్ లాంటివి ఏర్పాటు చేసుకుంటున్నారు. అలాంటి వారి విషయంలో పన్ను పెంచే ఆలోచన చేయకుండా వుండాలని కోరుతున్నాను. ఎందుకంటే వాళ్లు రిజిస్ట్రేషన్‌ఛార్జీల రూపంలో ఎలాగూ ఎక్కువ పన్ను కడతారు కాబట్టి మళ్లీ ఈ ట్యాక్స్‌ను పెంచెనట్లయితే వారికి భారమవుతుంది. కాబట్టి ఈ విషయం పునరాలోచించాలని కోరుతున్నాను.

ఇక మహిళలకు సంబంధించిమహిళలు ఎక్కువగా వుపయోగించి గాజులు, పూసలు,సీసం క్రిస్టల్స్ వంటి వాటిని కూడా పన్ను పరిధిలోకి తీసుకురావాలన్న ఆలోచన చేస్తున్నారు. మహిళకు ఇష్టమైన, మహిళలు ఎక్కువగా వుపయోగించే ఇలాంటి వాటిపై కూడా పన్నులు వేయాలనుకుంటే ఎట్లా అధ్యక్షా, గతంలో ఇలాంటి వాటన్నిటిపై వున్న ట్యాక్స్‌ను తీసివేస్తూ అన్న స్వర్గీయ ఎన్. టి. రామారావు గారు అధికారంలోకి వచ్చాక తీసివేశారు. మళ్లీ మీరు ఇప్పుడు వీటిని వ్యాట్ క్రింద తీసుకొస్తూ పన్నులు వేయాలన్న ఆలోచన చేస్తున్నారు. ఆడపిల్లలకు వాటిని దక్కకుండా చేయాలనే ఆలోచన మీకు ఉందా?

సా.5.50

ఆయన తీసేసిన తర్వాత వ్యాట్ క్రింద గాజులను కూడా తీసుకరావడం చూస్తే ఆడపిల్లలకు అది కూడా దక్కకుండా చేయాలనే ఆలోచన వారికి ఉన్నట్లు మాకు అనిపిస్తోంది. పూజ్య బాపూజీ వడికిన ఖాదీ బట్టల మీద కూడా ట్యాక్స్ వేస్తున్నారు. అది కూడా ఒకసారి పునరాలోచించాలని కోరుతున్నాను. ఖాదీ బట్టల మీద ట్యాక్స్ వేస్తే వాటి కాస్ట్ కూడా ఎక్కువ అవుతుంది, కాబట్టి ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ కొణతాల రామకృష్ణ : అధ్యక్షా, ఈ బిల్లును స్వాగితిస్తున్నందుకు అందరికీ నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కాని వారు తప్పుగా అర్థం చేసుకున్నారు. ఖాదీ గార్మెంట్స్ గాని, ఖాదీతో తయారైన వాటికి అసలు ట్యాక్సే లేదు. గతంలో లేదు, ఇప్పుడూ కూడా లేదు. కాకపోతే గాజులను ఇతర ఐటెమ్స్‌తో కలిపాము. బంగారు మీద గతంలో ఒక శాతం ట్యాక్స్ వుండేది, ఇప్పుడు కూడా అదే కంటిన్యూ అవుతుంది. ప్లాటినమ్‌ను కూడా కలిపాం .

శ్రీమతి పడాల అరుణ : ఈ స్వీటు షాపులు, క్యాటరింగ్ సంస్థల గురించి పునరాలోచించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ చాడ వెంకటరెడ్డి : అధ్యక్షా, మన ప్రజాస్వామ్య వ్యవస్థలో మనమందరమూ కూడా పరోక్ష పన్నుల ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నాం . ఈ బిల్లుకు సంబంధించి పెద్దగా వ్యతిరేకించవలసిన అవసరం లేదు గాని మా సూచనలు కొన్ని మంత్రి గారికి తెలియజేయ దలుచుకున్నాం . ఒకటి – టర్నోవర్ ట్యాక్స్ ను రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచిదే బాగుంటుంది. రెండు– పేద వాళ్లకు, చిన్న వాళ్లకు, కాఫీ హౌస్ వాళ్లకు, క్యాటరింగ్ చేసే వాళ్లకు సంబంధించి ఏదైతే రెక్కాడితే గాని డొక్కాడని వారున్నారో వాళ్ల మీద ట్యాక్స్ వేయడమనే విషయాన్ని కొంచెం ఆలోచిస్తే మంచిదని కోరుతున్నాను. మూడు – ఈ బిల్లును మొట్టమొదట నిజానికి డైరెక్ట్‌గా తీసుకుని వచ్చింటే బాగుండేది. కాని ఆర్డినెన్స్ తీసుకొచ్చారు ముందు, మంత్రిగారు జవాబు చెప్పారు. పేద వాళ్ల మీద ఈ ట్యాక్స్ భారం వేయకుండా వుంటే బాగుంటుంది. తాగేవాడే కట్టాలి తాళ్ల పన్ను అనే

సామెత మా తెలంగాణాలో వుంది. కాబట్టి చివరికి ప్రజల మీదే భారం పడే అవకాశం ఉంది కాబట్టి టర్నోవర్ పరిమితిని పెంచి కొన్ని మార్పులు చేసి ఈ సవరణలతో ఆమోదిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, బిల్లు యొక్క తెలుగు కాపీలో పేజీ నెంబరు-8 ను ఒకసారి చూడవలసిందిగా నేను మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. సెక్షన్-4 పరిచ్ఛేదానికి సవరణ, 2005 లోని 5వ చట్టం, 9 వక్లాజు క్రింద ఈ చట్టం ఏమి ఉన్నప్పటికీ ఏదైనా రెస్టారెంట్ అన్నారు, అంటే చిన్నవి కూడా ఉన్నాయి సార్. There must be specific standards. భోజన శాల అన్నారు, క్యాటరింగ్ సంస్థ అన్నారు. ఇప్పుడు గ్రామాలలో కూడా క్యాటరింగ్ సంస్థలున్నాయి. మనం ఈ బిల్లును పెట్టిందేమో మంచి ఉద్దేశ్యంతో, దీన్ని అమలు చేసేది మనం కాదు, ఉద్యోగులు . ఈవిధంగా వేటాడితే మనకు రావలసిన సంపద వస్తుందని మనం అనుకుంటున్నాం . అయితే దేన్నిబడితే దాన్ని వాడు వేటాడడానికి అవకాశం ఉంది సార్. కాఫీ, మిఠాయి దుకాణాలు ఏపేరుతో పిలువబడుతున్నప్పటికీ, ఏదేని సంస్థను నడుపుతున్న డీలర్ అన్నారు. మిఠాయి షాపు వాడికి కూడా ట్యాక్స్ పడుతుంది. మీరు చెప్పిన దాంట్లో స్పష్టత రావాలి. టర్నోవర్ తగ్గించినప్పటికీ, వ్యాట్ పెడుతున్నప్పటికీ, క్లాజు-9లో స్పెసిఫికే షన్స్ చూపించండి. మీకు మంచి ఉద్దేశ్యం ఉంది, చాలా మంది పన్ను ఎగవేస్తున్నారు. వినియోగదారుల నుంచి పన్నులు రాబడు తున్నారు గాని అది గవర్నమెంటు ఖజానాకు జమ కావడం లేదు. ఈ బిల్లును తీసుకరావడంలో మీ ఉద్దేశ్యం మంచిదే. కాని దాని పేరు మీద వేధింపులు ఎక్కువ అవుతాయి. మేము వద్దన్నా, కాదన్నా ఈ బిల్లును మీరు పాస్ చేసుకుంటారు, పాస్ అయిన తర్వాత దాని రియాక్షన్స్, రిఫ్లెక్షన్స్ వాళ్ల మీద ఉంటాయి. ఎందుకంటే ఇప్పటికే అనుభవించాం . తమరి ఏరియాలో ఉందో లేదో తెలియదు గాని అధ్యక్షా, మా ఏరియాలో గతంలో పొగాకు వేయకూడదనే ఎక్సైజ్ పాలసీకి సంబంధించి పొగాకు మాసూల్ మీద వచ్చి ఇంట్లో ఏదిబడితే అది తీసుకుని పోయేవాళ్లు . అది రద్దయిపోయిన తర్వాత బతికిపోయాం . రెస్టారెంట్ అన్నారు, దాన్ని నిర్వచించండి. ఫలానా ఫలానా అని స్పెసిఫికేషన్స్‌తో నిర్వచించండి. దీంతో పేద ప్రజలకు , మధ్య తరగతి వారికి ఇబ్బంది వస్తుంది. మేము చెప్పిన విధంగా చేస్తే పన్ను ఎగవేసే వారి నుంచి ప్రభుత్వానికి ఆదాయం రావడానికి అవకాశం ఉంటుందనే విషయాన్ని గమనించాలని కోరుతున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, ఈ బిల్లును సపోర్ట్ చేస్తూనే ఇందులో కొన్ని సవరణలు చేయాలని మంత్రిగారిని కోరు తున్నాను. చిన్నచిన్న కాఫీ షాపులను కూడా ఇందులోకి తీసుకొచ్చారు. ఈ మధ్య కాలంలో రోజూ వెయ్యి రూపాయల బిజినెస్ లేకుంటే ఎగ్జిస్ట్ అయ్యే పరిస్థితి లేదు. ఒకటి – టర్నోవర్ రూ. 5 లక్షలు పెట్టడమన్నది చాలా తక్కువ, దీన్ని రూ. 10 లక్షలకు పెంచాలి. రెండు – చిన్నచిన్న స్వీటు షాపులను కూడా ఇందులో కలుపుతున్నారు. మనం చిన్న షాపులో ఒక వంద రూపాయలు ఇచ్చి కిలో స్వీటు తీసుకెళతాం, అక్కడ బిల్లు ఇచ్చే ఆస్కారం లేదు. వారి మీద 12.5శాతం ట్యాక్స్ వేస్తే పన్ను ఎగేయడానికి ఆస్కారం ఉంటుంది, వాళ్లు సంతోషంగా కట్టాలంటే దాన్ని 4శాతం చేస్తే, నిజాయితీగా కడతారు. వేధింపులు చేసే అధికారులకు ఇది ఉపయోగపడుతుందేమో తప్ప ప్రభుత్వానికి దీని ద్వారా డబ్బు వచ్చే ఆస్కారం లేదు. చిన్నచిన్న హోటల్స్, కాఫీ హౌస్‌లు, క్యాటరింగ్ సంస్థలు నిరుద్యోగులు పెట్టుకున్నవి కాబట్టి వాటికి మినహాయింపు ఇస్తే బాగుంటుందని, మేము చేసిన ఈ మూడు సూచనలను మంత్రిగారు పరిశీలించి సానుకూలంగా స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, నేను అమెండ్‌మెంట్స్ ఇచ్చాను. మన దేశానికి ప్రధానమంత్రిగా చేసిన చరణ్‌సింగ్‌గారి టైములో , ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు జనతా హోటల్స్‌లో ధరలు ఏరకంగా ఉండేవో మనకు తెలుసు . మీరు పెట్టిన దాని ప్రకారం రోజూ రూ. 1300, 1400 ల టర్నోవర్ వున్న వాళ్లు కూడా ట్యాక్స్ పరిధిలోకి వస్తున్నారు. కిల్లీబడ్డీ వాళ్లు, చిన్నచిన్న వాళ్లు కూడా దీని పరిధిలోకి వస్తున్నారు. దీని కారణంగా వేధింపులకు వాళ్లు గురయ్యే అవకాశం వుంది. టీ బండి పెట్టుకున్న వాళ్లు కూడా రోజూ రూ. 1500 ల నుంచి రూ. 3 వేల వరకు సంపాదిస్తున్నారు. వాళ్ల మీద కూడా ఈ వ్యాట్ ద్వారా ట్యాక్స్ వేస్తే వారికి భారం పడుతుంది కాబట్టి ఈ టర్నోవర్ పరిధిని పెంచవలసిందిగా కోరుతున్నాను, మంత్రిగారు సానుకూలంగా

స్పందించాలి. నేను ఇచ్చిన ఈ అమెండ్‌మెంట్స్‌ను పరిగణలోకి తీసుకోవాలి. నెలకు రూ. 41 వేలు లేకపోతే రోజుకు రూ. 1400 లని అన్నపుడు సంవత్సరానికి అది రూ. 5లక్షలవుతోంది కాబట్టి ఆలోచించాలని కోరుతున్నాను. ఎందుకంటే, దీని కారణంగా చిన్నచిన్న హోటల్స్ వాళ్లు ఇబ్బంది పడే అవకాశం వుంది. రాష్ట్రంలో కాంట్రాక్టర్స్ ద్వారా చేపడుతున్న రాజీవ్ గృహ కల్ప పథకాన్ని ప్రభుత్వం చాలా ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోంది. వ్యాట్ వల్ల ఒక్కొక్క ఇంటికి రూ. 3వేలు పెరుగుతోందనే వార్తలు వస్తున్నాయి. అల్టిమేట్‌గా లబ్ధిదారుని మీద భారం పడుతుంది. రాజీవ్ గృహ కల్ప కు ప్రభుత్వపరంగా ఎటువంటి సబ్సిడీ కూడా లేదు కాబట్టి ఈ సందర్భంగా క్లారిఫికేషన్ అడుగుతున్నాను. రాజీవ్ గృహ కల్పకు సంబంధించి కాంట్రాక్టర్ల మీద పన్ను వేయడం వల్ల వాళ్లు ఏమైనా ఇబ్బందులకు గురవుతున్నారా? క్లాజు-2(9) లో any restaurant అన్నారు, దానికి substitute గా any air-conditioned restaurant అని మారిస్తే బాగుంటుంది. అదే విధంగా 12.5శాతాన్ని 6 శాతానికి తగ్గిస్తే బాగుంటుందని కోరుతున్నాను.

సా.6.00

అదేవిధంగా టర్నోవర్ రూ.5 లక్షలని అన్నారు. రూ.5 లక్షలకు బదులు రూ.10 లక్షలుచేయమని కోరుతున్నాము. క్వార్టర్లీ రూ.1.25 లక్షలు అన్నారు. దానిని రూ.2.50 లక్షలుచేస్తే చిన్న వ్యాపారస్తులకు, చిన్నచిన్న రెస్టారెంట్లు నడిపేవారికి అదనపు భారంపడదు. ఈనాడు రెస్టారెంట్స్‌మీద భారంవేస్తే రెస్టారెంట్స్‌వారు వారి జేబులనుండి ఇవ్వరు. నిరుద్యోగులు, చిరుద్యోగులు, అల్టిమేట్‌గా పేదవారిపై భారంపడుతుంది. వీటిని వ్యాట్ పరిధిలోకి తీసుకువస్తే పేదలపై మరింత భారంపడుతుంది. కనుక మంత్రిగారు ఆలోచనచేసి స్లాబ్‌ను పెంచాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద్ (తాడికొండ): అధ్యక్షా, రేషనల్ టాక్స్ సిస్టమ్ ఉండటం వెల్ఫేర్ స్టేట్‌కు చాలా అవసరం. వ్యాట్ అనేది ఇండియాలో ఉన్న చాలా అడ్వాన్స్‌డ్ టాక్స్ సిస్టమ్. ఈ వ్యాట్ టాక్స్ సిస్టమ్‌ను దేశంలో విస్తృతంగా చర్చించి తీసుకువచ్చారు. ఈనాడు మంత్రివర్యులు పెట్టిన రెండు, మూడు ఎమండ్‌మెంట్స్ చాలా చిన్నవి. దీనిపై సభ్యులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. కిషన్‌రెడ్డి, ఇతర మిత్రులు మాట్లాడుతూ చిన్నచిన్న వ్యాపారస్తులపై టాక్స్ వేస్తున్నారనటం అపోహ మాత్రమే. ఒక సర్వే ప్రకారం రూ.5 లక్షల టర్నోవర్ అనేది పెట్టుబడి కాదు. చిన్నచిన్న హోటల్స్ మాత్రం దీనిక్రిందికి రావు. సంవత్సరానికి టర్నోవర్ రూ.5 లక్షలకంటే ఎక్కువగా ఉంటేనే ఈ టాక్స్ సిస్టమ్‌లోకి వస్తారు. రూ.5 లక్షల లోపు టర్నోవర్ ఉన్నవారు మన రాష్ట్రంలో సుమారు 10,000 మంది ఉన్నారు. 5 లక్షలనుండి 40 లక్షలలోపు టర్నోవర్ ఉన్న హోటల్స్ మన రాష్ట్రంలో 2,500 ఉన్నాయి. 40 లక్షలపైన టర్నోవర్ ఉన్నవి 300 మాత్రమే ఉన్నాయి. ఈ క్రొత్త టాక్స్ సిస్టమ్ పెద్ద హోటల్స్‌కు మాత్రమే వర్తిస్తుంది. 5 లక్షల టర్నోవర్‌లోపు ఉండే 10,000 మందికి ఇది వర్తించదు. చిన్నచిన్న వ్యాపారస్తుల, చిన్నచిన్న హోటల్స్ పెట్టుకునే నిరుద్యోగులు ఈ టాక్స్ సిస్టమ్ పరిధిలోకి రారనేది నాకు అర్థం అయినది. 5 లక్షల టర్నోవర్‌పైన ఉన్నవారికి 7.5% on total లేక 60% మీద 12.5% విధించటం అవుతున్నది. ఇతర రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటకలలో ఇవే హోటల్స్‌మీద సుమారుగా వంద కోట్లు వస్తుంటే ఆంధ్రప్రదేశ్‌లో రూ.40 కోట్ల వరకు మాత్రమే వస్తోంది. మంచి టాక్స్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయటంద్వారా మంచి రెవెన్యూ ప్రభుత్వానికి రావటానికి అవకాశం ఉన్నది. తద్వారా ప్రభుత్వం మరిన్ని వెల్ఫేర్ కార్యక్రమాలను చేయటానికి వీలుంటుంది. కనుక ఎమండ్‌మెంట్‌కు అనుమతించాలని సభ మొత్తానికి విజ్ఞప్తిచేస్తున్నాను. మరొక ఎమండ్‌మెంట్ బ్యాంగిల్స్‌మీద తీసుకువచ్చారు. సోదరీమణి మాట్లాడుతూ చెప్పారు. ఆ అభిప్రాయం కొంచెం తప్పని నాకు అనిపిస్తుంది. మంత్రిగారు ఓన్లీ ప్రెషస్ మెటల్స్‌తో తయారయ్యే బ్యాంగిల్స్ మీదే టాక్స్ వేశారు. గ్లాస్‌తో మరియు షెల్స్‌తో తయారయ్యే గాజులమీద ఎలాంటి టాక్స్ ఉండదు. సి.ఎన్.జి. కన్వర్షన్ మీద 4% మాత్రమే టాక్స్‌గా పెట్టారు. గతంలో 12% ఉండేది. ఇది చాలా రేషనల్, మంచి ఎమండ్‌మెంట్. మన సోదరుడు కిషన్‌రెడ్డి ఒక్క విషయం అర్థంచేసుకోవాలి. బి.జె.పి. రూల్ చేస్తున్న స్టేట్ మినిస్టర్స్ ఈమధ్యనే ఢిల్లీలో సమావేశమయ్యారు. ఆ సందర్భంగా హిందూ పేపర్‌లో ఒక ఆర్టికల్ వచ్చింది. ఆ సందర్భంగా జస్వంత్‌సింగ్‌గారు మాట్లాడుతూ, 'VAT is the progressive tax system in India' అని చెప్పారు. ఈ దేశంలో వ్యాట్ అనేది ప్రోగ్రెసివ్ టాక్స్ సిస్టమ్.

వివిధ రాజకీయపార్టీలు జాతీయ స్థాయిలో విస్తృతంగా చర్చించి మంచి ఉద్దేశ్యంతో తెచ్చిన అడ్వాన్స్‌డ్ టాక్స్ సిస్టమ్ ఇది. ఈ రెండు చిన్నచిన్న ఎమండ్‌మెంట్స్‌ను సభ అంతా ఆమోదించి మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును పాస్‌చేయాలని కోరుతూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎ. గోవిందనాయక్ (ఖానాపూర్): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో గిరిజనులు నివసించే మారుమూల గ్రామాల్లో వారు పండించే చింతపండు, అరటిపండు, గమ్‌కరియా మొదలగువాటి విషయంలో దళారీలు చాలా మోసం చేస్తున్నారు. అట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్‌ద్వారా దళారీలబారినుండి గిరిజనులను కాపాడటానికి నాలుగు పైసలు ఎక్కువపెట్టి వారివద్దనుండి పర్చేజ్ చేస్తున్నారు. ఇప్పటికే ఎక్కువ డబ్బుపెట్టి వారు పర్చేజ్ చేస్తున్నారు. ఆ కార్పొరేషన్‌పైన ఈ బిల్లువలన బరువుపడితే గిరిజనులు నిలువునా మునిగిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. కనుక ప్రభుత్వం దయతో దీనిని పరిశీలించి గిరిజనులు సేకరించే అటవీ ఉత్పత్తులపైన వ్యాట్‌ను రద్దుచేసి గిరిజనులను రక్షించాలి.

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, ఈ బిల్లుకు గౌరవసభ్యులందరూ ఆమోదం తెలియపరుస్తూ సహకారం తెలియచేసినందుకు వారికి మీద్వారా నా ధన్యవాదాలు. క్రొత్త టాక్స్ సిస్టమ్ అయిన వ్యాట్‌ను ప్రవేశపెట్టకముందు ఉన్న సేల్స్ టాక్స్‌తో కంపేర్‌చేస్తే ఈ రాష్ట్రానికి సుమారు రూ.750 కోట్లు బేస్ రెవెన్యూలో నష్టం వచ్చింది. అయినప్పటికీ ఇది మంచి సిస్టమ్ కాబట్టి భవిష్యత్తులో ఒక యూనిఫామిటీ ఉంటుంది కాబట్టి, గ్లోబలైజేషన్‌లోకి రావలసిన అవసరం ఉన్నది కాబట్టి ముఖ్యమంత్రిగారు ఈ సిస్టమ్‌ను మన రాష్ట్రంలో పెడదామని, అందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పి, ఏ రాష్ట్రం ముందుకు వచ్చినా రాకపోయినా మనం ఇంట్రడ్యూస్ చేద్దామని చెప్పటం జరిగింది. అందువలన టాక్స్ రేట్లు బాగా తగ్గాయి. రెవెన్యూ లాస్ ఉన్నప్పటికీ మంచి కాంపిటీటివ్ లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ తయారుచేయాలనే ఆలోచనతో ఈ సిస్టమ్‌ను ప్రవేశపెట్టటం జరిగింది. అరుణగారు బహుశా అన్ని బ్యాంగిల్స్‌కు టాక్స్ పడుతుందనే ఉద్దేశ్యంతో ఉండి ఉండవచ్చు. బంగారానికి 1% ఉన్నది. అంతకంటే ఖరీదైనదైనప్పటికీ ప్లాటినమ్‌కు టాక్స్ లేనందున దానిని కూడా ఇందులో యాడ్‌చేయటం జరిగింది. వాటికి తప్ప సామాన్యులువాడే వాటికి ఇది వర్తించదు.

శ్రీమతి పి. అరుణ: మీరు వ్రాసిందే నేను చెప్పాను. గవ్వలు అనేది కూడా ఉన్నది.

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, ప్లాటినమ్‌కు మాత్రమే వేశాము. పెద్దలు వెంకటరెడ్డిగారు, నోముల నర్సింహయ్యగారు, రాజేందర్‌గారు, కిషన్‌రెడ్డిగారు, వరప్రసాద్‌గారు, గోవిందనాయక్‌గారు దీనిపై మాట్లాడారు. వెంకటరెడ్డిగారు, కిషన్‌రెడ్డిగారు, రాజేందర్‌గారు దీనిని పది లక్షలకు పెంచాలని కోరారు. గతంలో 2 లక్షల టర్నోవర్ లోపు ఉన్నవారు 7,500 మంది ఉన్నారు. 2 లక్షలు దాటినవారు 5,000 మంది ఉన్నారు. క్రొత్త టాక్స్ సిస్టమ్‌లో 5 లక్షలనుండి 4 లక్షల టర్నోవర్ కలిగినవారు 2,500 మంది మాత్రమే ఉన్నారు. 4 లక్షలు దాటినవారు 300 మంది మాత్రమే ఉన్నారు. డెఫినెట్‌గా చిన్నచిన్న బడ్డీ కొట్టులు పెట్టుకునేవారు, 5 లక్షల లోపు టర్నోవర్ కలిగినవారు దీని పరిధిలోకి రారు. వారు అసలు రిటర్న్స్ ఫైల్ చేయవలసిన అవసరమే లేదు. రోడ్డు ప్రక్కన పెట్టుకునే చిన్నచిన్నవారు, ఫుల్ క్యాబ్స్ లేక పుష్ క్యాబ్స్‌వారు దీని పరిధిలోకి రారు. వీరంతా 5 లక్షల లోపు టర్నోవర్ కలిగి ఉంటారు కాబట్టి చాలామంది ఆ కేటగిరిక్రింద కవర్ అయ్యారు. సుమారు 10,000 మంది ఎలిమినేట్ అయ్యారు. దీనిగురించి అపోహ పెట్టుకోవలసిన అవసరం లేదు. రెవెన్యూ వసూళ్లు బాగుంటే, వారు ఇచ్చిన సూచన భవిష్యత్తులో పరిశీలించటానికి అవకాశం ఉంటే తప్పకుండా పరిశీలిస్తాము. రాజీవ్ గృహకల్ప విషయమై ఐరన్ అండ్ స్టీల్ కొరకు ముఖ్యమంత్రిగారు సమావేశం ఏర్పాటుచేసి స్టీల్ ప్లాంట్స్ వారితో మాట్లాడి తక్కువ రేటుకు ఇచ్చే విషయమై చర్చించారు. వారికి ఎక్కువ భారం పడకుండా ఉండటానికి కావలసిన చర్యలు తీసుకోవటం జరుగుతుంది.

సా. 6.10

అధ్యక్షా, గోవింద్‌నాయక్ గారు మాట్లాడుతూ గిరిజన ఉత్పత్తులకు టాక్స్ లేకుండా చెయ్యమన్నారు. గతంలో కూడా సేల్స్ టాక్స్ ఉండేది కాదు. మొన్ననే ముఖ్యమంత్రి గారి హయాంలో వారి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకోవడం జరిగింది. సామాజిక సేవ చేసేటువంటి కార్పొరేషన్ కాబట్టి, లాభాపేక్షతో ఏర్పడిన కార్పొరేషన్ కాదు కాబట్టి ఈ పరిధి నుండి తొలగించడం జరిగింది. అది గౌరవసభ్యులకి తెలియపరుస్తున్నాను. ప్రభుత్వ ఉద్దేశ్యం కూడా సాధ్యమైనంతవరకు ట్రాన్స్‌పరెన్సీని మెయింటెయిన్ చేస్తూ అందరికీ కూడా వెసులుబాటు కల్పిస్తూ భవిష్యత్‌లో ఇంకా టాక్స్ రేట్లు తగ్గించడానికి కావలసిన చర్య తీసుకోడానికే ఈ వ్యాట్ మొదటి ప్రక్రియ. తప్పనిసరిగా భవిష్యత్తులో ప్రజలకి ఇబ్బంది లేకుండా చేస్తాము. హోటల్స్ విషయంలో వన్ పర్సెంట్ పెట్టినప్పటికీ ఏ హోటల్ యజమాని సద్వినియోగపరచుకోలేదు. వారు ప్రజలను దోపిడీ చేసారు. అది చాలా మందికి తెలుసు. చాలా మంది సభ్యులు చెప్పారు మీరు టాక్స్ తగ్గించారు, వారు ఎక్కువ వసూలు చేస్తున్నారని అన్నారు. ఈ ఎనామలీ ఉంది. అందువల్ల యూనిఫార్మ్ టాక్స్ పెట్టాలనే ఆలోచనతో ఇది చేసాము. భవిష్యత్తులో తప్పనిసరిగా మంచి పరిణామం ఉంటే, ఆరోగ్యకరమైన వాతావరణం ఉంటే సభ్యులిచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకుంటాము. 5 లాక్స్ నుండి పెంచే అవకాశం ఉంటే తప్పనిసరిగా పరిశీలిస్తామని తెలియపరుస్తూ, కిషన్‌రెడ్డి గారిని ఈ అమెండ్‌మెంట్స్ విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా నోముల నరసింహయ్య గారిని, చాడా వెంకట్‌రెడ్డి గారిని అందరినీ కోరుతూ ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

CHAIRMAN: The Statutory Resolution is before the House. The question is:

"That this House disapproves the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Ordinance, 2005 (A.P. Ordinance No.24 of 2005) promulgated by the Governor on 24th November, 2005."

(Pause)

The motion was negatived and the Statutory Resolution was lost.

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2005 be taken into consideration."

(Pause)

The motion was carried and the Bill was considered.

CHAIRMAN: I shall now put the clauses to vote. Amendments are deemed to have been moved. There are three non-official amendments to Clause 2.

**<u>Clause 2</u>**

**<u>Non-official amendment-1</u>**

SRI G.KISHAN REDDY: Sir, I beg to move:

"That in Clause 2(9) for the words "any restauran," substitute "any air conditioned restaurant."

CHAIRMAN: Motion moved. The question is:

"That in Clause 2(9) for the words "any restaurant," substitute "any air conditioned restaurant."

(Pause)

The motion was negatived and the amendment was lost.

**Non-official amendment-2**

SRI G.KISHAN REDDY: Sir, I beg to move:

"That in Clause 2(9) for the words "twelve and half per cent (12.5%)," substitute "six per cent (6%)."

CHAIRMAN: Motion moved. The question is:

"That in Clause 2(9) for the words "twelve and half per cent (12.5%)," substitute "six per cent (6%)."

(Pause)

The motion was negatived and the amendment was lost.

**Non-official amendment-3**

SRI G.KISHAN REDDY: Sir, I beg to move:

"That in Clause 2(9) for the words "if the taxable turnover in a period of preceding twelve months exceeds Rs.5,00,000/- (Rupees five lakhs only) or in the preceding three months exceeds Rs.1,25,000/- (Rupees one lakh twenty five thousand only)", substitute "if the taxable turnover in a period of preceding twelve months exceeds Rs.10,00,000/- (Rupees ten lakhs only) or in the preceding three months exceeds Rs.2,50,000/- (Rupees two lakh fifty thousand only)."

CHAIRMAN: Motion moved. The question is:

"That in Clause 2(9) for the words "if the taxable turnover in a period of preceding twelve months exceeds Rs.5,00,000/- (Rupees five lakhs only) or in the preceding three months exceeds Rs.1,25,000/- (Rupees one lakh twenty five thousand only)", substitute "if the taxable turnover in a period of preceding twelve months exceeds Rs.10,00,000/- (Rupees ten lakhs only) or in the preceding three months exceeds Rs.2,50,000/- (Rupees two lakh fifty thousand only)."

(Pause)

The motion was negatived and the amendment was lost.

CHAIRMAN: The question is:

"That Clause 2 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2 was added to the Bill.

**Clauses 3, 4 and 5**

CHAIRMAN: There are no amendments to Clauses 3, 4 and 5. The question is:

"That Clauses 3, 4 and 5 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 3,4 and 5 were added to the Bill.

## Clause 6

### Official amendment

SRI KONATHALA RAMAKRISHNA, MINISTER FOR COMMERCIAL TAXES: Sir, I beg to move:

"That in sub-clause (3)(i) for the words "97. CNG conversion kits", substitute "97. LPG/CNG conversion kits."

CHAIRMAN: Motion moved. The question is:

"That in sub-clause (3)(i) for the words "97. CNG conversion kits", substitute "97. LPG/CNG conversion kits."

(Pause)

The motion was adopted and the amendment was carried.

CHAIRMAN: The question is:

"That Clause 6, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 6 was added to the Bill.

## Clauses 7 and 1, Enacting Formula and Long Title

CHAIRMAN: There are no amendments to Clauses 7 and 1, Enacting Formula and Long Title. The question is:

"That Clauses 7 and 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 7 and 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K.RAMAKRISHNA, MINISTER FOR COMMERCIAL TAXES: Sir, I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2005 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2005 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## 4. 2005, ఆంధ్రప్రదేశ్ మౌళిక సదుపాయాల అభివృద్ధికి వీలు కలిగించు ( సవరణ) బిల్లు

(ఎల్.ఎ.బిల్లు నెం.47/2005)

(ఆమోదించబడినది)

SMT. P.SABITHA, MINISTER FOR MINES AND GEOLOGY: Sir, I beg to move:

"That the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2005 be taken into consideration."

CHAIRMAN: Motion moved. Now discussion.

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు): అధ్యక్షా, మంత్రి గారు మాట్లాడుతూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌ని క్రియేట్ చేయడం జరిగిందని చెప్పారు. అట్లాగే ప్రత్యేకించి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ అనే ఒక కొత్త కార్పొరేషన్‌ని కూడా క్రియేట్ చేసామని చెప్పారు. మౌళిక సదుపాయాలు లేదా ఇన్వెస్ట్‌మెంట్స్‌ని అన్నింటినీ కూడా ఆహ్వానించే విధంగా ప్రమోషనల్ యాక్టివిటీస్ చేపట్టడానికి, పాలసీస్ ఫ్రేం చెయ్యడానికి కొత్త డిపార్ట్‌మెంట్‌ని క్రియేట్ చేసామన్నారు. ప్రాజెక్ట్స్ తీసుకోవడానికి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మానిటరింగ్ చేయడానికి, ఎగ్జిక్యూషన్ ఉండే విధంగా ఒక కంపెనీని క్రియేట్ చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పరంగా ఒకటి ఆలోచించవలసిన అవసరం ఉంది. బయట ప్రాంతం నుండి రాష్ట్రంలోకి ఇన్‌వెస్ట్‌మెంట్స్ తీసుకురావాలనే తహతహ ప్రతి రాష్ట్రానికి ఉంటుంది. అటువంటి పరిస్థితులలో మనం కొత్త డిపార్ట్‌మెంట్స్‌ని, కొత్త కార్పొరేషన్స్‌ని క్రియేట్ చేస్తున్నాము. ఆల్‌రెడీ మన దగ్గర కొన్ని కార్పొరేషన్స్ ఉన్నాయి. ఏ.పి.ఐ.ఐ.సి ఉంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలో గతంలో హైటెక్ సిటీ లాంటి కొన్ని మౌళికసదుపాయాల ప్రాజెక్ట్స్ తీసుకున్న సందర్భాలు ఉన్నాయి. అదే విధంగా కొన్ని ప్రాజెక్టులు తీసుకున్న పరిస్థితులు కూడా ఉన్నాయి. అటువంటప్పుడు ప్రత్యేకించి కార్పొరేషన్స్ ఏర్పాటుచేయవలసిన అవసరం ఏమిటని మంత్రి గారిని అడుగుతున్నాను? ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఏర్పాటు చేసిన తరువాత ఏ మేరకు రాష్ట్రంలోకి ఇన్వెస్ట్‌మెంట్స్ వచ్చాయో తెలియజెయ్యాలని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. ప్రత్యేకించి కార్పొరేషన్‌ని ఏర్పాటు చేసారు. ఏర్పాటు చేసినతరువాత ఏ విధమైన ప్రాజెక్ట్స్ చేపట్టారు? ఏ విధంగా బయట ప్రాంతాల వారితో అండర్‌స్టాండింగ్‌కి వచ్చారు. ప్రాజెక్ట్స్ ఏర్పాటు చేయడంలో కాని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చెయ్యడంలో కాని ఏ విధమైన ప్రగతి సాధించారో తెలియజేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఊరికే డిపార్ట్‌మెంట్స్ క్రియేట్ చేసుకుంటూ పోయే బదులు ఉన్న డిపార్ట్‌మెంట్స్‌తో పని చేయించుకోవచ్చు కదా. కొత్తగా డిపార్ట్‌మెంట్స్ క్రియేట్ చే వాటిల్లో వైస్ ఛైర్మన్లు, ఎం.డి లాంటి పదవులను క్రియేట్ చేసే బదులు మనకు ఆల్‌రెడీ ఉన్న కార్పొరేషన్స్ చేత పని చేయించుకునే విధంగా చేస్తే బాగుంటుందని నా ఉద్దేశ్యం. కాబట్టి ఈ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసుకున్న తరువాత ఏ మేరకు ముందుకు వెళ్లగలుగుతాము? ఏ మేరకు ఫారిన్ ఇన్వెస్ట్‌మెంట్స్‌ను మన రాష్ట్రానికి ఆహ్వానించగలిగాము? ఏ మేరకు ప్రాజెక్ట్స్ తీసుకున్నామో తెలియజెయ్యవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రి గారు ఇంట్రొడ్యూస్ చేసిన బిల్లులో ఉన్నటువంటి ఉద్దేశ్యాలను ఒకసారి పరిశీలిస్తే చాలా విచిత్రంగా ఉన్నట్లు అనిపిస్తుంది. పూర్తి స్థాయి కార్యకలాపాలను విస్తరించే విషయమై మౌళికసదుపాయాలు మరియు పెట్టుబటుల శాఖ పేరుతో పెట్టుబడులను ఆకర్షించుటకు .... అంటే ఇప్పటికి కూడా వోక్స్ వేగన్ వస్తుందో లేదో తెలియదు. పత్రికలలో కలకతాకి వెళ్తుందని చెబుతున్నారు. ఇప్పుడున్న సిస్టంలో లోపం ఏమిటి? దేనివల్ల మనం పెట్టుబటులను

ఆకర్షించలేకపోతున్నాము. పెట్టుబడులు తెస్తున్నాం,తెస్తున్నాం అని దేశదేశాలు తిరిగినటువంటి పెద్దలు ఇటువైపు వచ్చారు. ఆ లోపం ఎక్కడ ఉంది. ఫలానా లోపంతో మనం ఆకర్షించలేకపోతున్నాం అంటే we can rectify it. ప్రత్యేకమైన మౌలికసదుపాయాల కోసం ఈ బిల్లు తీసుకొస్తున్నామని చెబితే బాగుంటుంది.

సా 6.20

మనం ఇస్తున్నటువంటి ఫెసిలిటీస్ ఇండస్ట్రీస్ ఎస్టాబ్లిష్ చేస్తాము అనుకున్న సంస్థ మీ దగ్గర ఫలానా ఫలానా లేవు అందుకని మేము రాలేకపోతున్నాము అంటున్నారు. ఈ ప్రభుత్వం ఇండస్ట్రీస్‌కు సంబంధించి ఎంకరేజ్ చేయడం లేదు. పక్కన ఉన్న పొరుగు రాష్ట్రాలు కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్ బెంగాల్ లో అక్కడున్నటువంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏ రకంగా కంపెనీలకు ఇస్తున్నది, రాయితీలు ఏమిటిఅన్నది వీటిని అన్నిటిని స్టడీ చేసి ఏ రకంగా రాయితీలు ఇస్తున్నారు, ఏ రకంగా గ్యారంటీ ఇస్తున్నారు అన్నది చూడాలి. ఒక్కోసారి బాధ అనిపిస్తుంది. ఆ మధ్య కాలంలో పత్రికలలో చూశాను. గోదావరి బేసిన్‌లో వచ్చిన గ్యాస్ లక్ష కోట్ల ఉద్యోగాలు ఇస్తాము అని అన్నారు. ఈ మధ్య కాలంలో పోయింది కాదు. ఎందుకు అనవలసిన అవసరం లేదు. 20 నెలల తరువాత కూడా ఆ గ్యాస్ పోయి గుజరాత్‌లో వారు చేస్తున్న ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ చూస్తుంటే కళ్లు తిరిగిపోతున్నాయి. ఆ రకమైన స్టడీ చేసి పెడితే బాగుంటుంది. ఇక్కడ కూడా స్పీకర్ గారు లేదు. ఈ మధ్య కాలంలో ఎమెనిటీస్ కమిటీలో అందరమూ కూర్చున్న తరువాత ఎమ్.ఎల్.ఏ క్వార్టర్స్ పారిశుధ్యం వేరే వారికి ఇచ్చారు. వారిలో ఒకరిని ఏమి చదువుకున్నావు అని అడిగితే బి.ఎస్.సి చదువుకున్నాను అన్నాడు. కళ్లనీళ్లు తిరిగాయి. ఈ ఇండస్ట్రీస్ రాబట్టడానికి గుజరాత్ తమిళనాడు సరౌండింగ్ రాష్ట్రాలతో పోల్చి వారితో ఉన్న సిస్టమ్ ఏమిటి అన్నది పూర్తిగా అధ్యయనం చేసి ఏ రకంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేస్తున్నారు, ఏ రకంగా ఇండస్ట్రీస్ డెవలప్ చేస్తున్నారు అన్నది అటునుంచి చేస్తే మేము అందరమూ హర్షించేవారము. అధికారులకు ఏదో వారి బుర్రలోకి వస్తుంది. వారు ఏదో చెబుతారు. ఏమి అచీవ్ చేస్తున్నామో, అచీవ్ చేయకపోతే కారణం ఏమిటో చెప్పకపోతే కంఠశోష కాకపోతే ఎందుకు సర్ ఇది.

శ్రీ జి. దేముడు:- అధ్యక్షా, మన రాష్ట్రం అభివృద్ధి చెందడానికి, నిరుద్యోగ సమస్య తీర్చడానికి పరిశ్రమలు కావాలి. పరిశ్రమలలో మౌలిక సదుపాయాలు కల్పించి పెట్టుబడులు కల్పించినప్పుడే అవి వస్తాయి. ప్రభుత్వాన్ని నేను సూటిగా అడుగుతున్నాను. ఇంతవరకు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత నేటివరకు ఎన్ని పరిశ్రమలు తెచ్చారు? ఏ ఏ రాయితీలు కల్పించారు? ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు? ఈ మధ్యన మన ముఖ్యమంత్రి గారు ఢిల్లీ వెళ్లి అక్కడ మంత్రులతో , ఎమ్.పి లతో అందరినీ కలసి మాట్లాడి వచ్చారు. పశ్చిమ బెంగాల్‌కు, తమిళనాడుకు మన పక్క రాష్ట్రాలైన గుజరాత్, కర్నాటకకు ఇవన్నీ తరలిపోతున్నాయి. ఇప్పటిదాకా ఏమి చేశారు? గత 10 సంవత్సరాలలో మనం ఎన్ని పరిశ్రమలు తెచ్చాము? వాటి వల్ల ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగాల సమస్య తీరింది? అన్ని విషయాలు సభ ముందు పెడితే బాగుంటుందని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా.జి. విజయరామారావు:- అధ్యక్షా, ఈ మధ్య ఈ సంవత్సరంలో ప్రభుత్వం ఒక శాఖను ఏర్పాటు చేసింది. దానికి లిమిటెడ్ కార్పొరేషన్‌ను రిజిస్టర్ చేసింది మన రాష్ట్రంలో చాలా సంవత్సరాల నుంచీ ఎ.పి.ఐ.ఐ.సి అన్న సంస్థ ఆల్‌రెడీ ఒకటి ఉంది. దానికి వైస్ చైర్మన్ ఉన్నారు. ఎమ్.డి ఉన్నారు. వారి కార్యకలాపాలు కూడా రాష్ట్రంలో ఉత్సాహవంతులైన వారెవరైనా ముందుకు వస్తే పరిశ్రమలు స్థాపిస్తాము అంటే వారికి కావలసిన మౌలిక సదుపాయాలను సమకూర్చగలిగిన కార్పొరేషన్ మనకు ఉంది. ఆల్‌రెడీ ఒక కార్పొరేషన్ మనకు ఉన్న తరువాత మళ్లీ ఒక కార్పొరేషన్, దానికి ఒక వి.సి., ఒక ఎమ్.డి ఇవన్నీ క్రియేట్ చేయడంలో ఉద్దేశ్యం ఏమిటి? ఈ కార్పొరేషన్ ఏమి చేస్తుంది? గతంలో పని చేస్తున్న కార్పొరేషన్ ఇప్పుడు ఈ కార్పొరేషన్ రెండిటి మధ్య ఉన్న వారు చేయగలిగిన పనులలో వ్యత్యాసం ఏమిటో తెలియజేయడం లేదు. అది కూడా గమనించాలి. ఈ మధ్య కాలంలో మన రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి సంబంధించి మౌలిక సదుపాయాలు ప్రధానంగా సాగునీరు విద్యుచ్ఛక్తి పైన వారి దృష్టిని

కేంద్రీకరించింది. అలాగే రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలంటే ఉత్సాహవంతులైన చదువుకున్న శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఉత్తీర్ణులయ్యి శ్రద్ధ కలిగిన వారు చిన్న చిన్న పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు ప్రభుత్వం దగ్గరకు వచ్చిన సందర్భంలో వారికి కావలసిన మౌలిక సదుపాయాలను సమకూర్చవలసిన బాధ్యత ప్రభుత్వ రంగసంస్థల పైన, ప్రభుత్వం పైన ఉంది. గతంలో జరిగింది ఏమిటి? ఎ.పి.ఐ.ఐ.సి ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ఏదైతే ఉన్నదో వారు సదుపాయాలను సమకూర్చడంలో గత అనుభవం ఏమంటే మనరాష్ట్రంలో ఉన్న ఉత్సాహవంతులైన పారిశ్రామికులకు సదుపాయాలను సమకూర్చడంలో అనుకున్న స్థాయిలో ముందుకు రాలేకపోయింది. రాష్ట్రంలో అనేక జిల్లాల్లో పారిశ్రామిక సంస్థలు పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు వచ్చిన ప్రారిశ్రామిక వేత్తలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఒక ప్రాంతంలో రోడ్డు వేస్తే నీరు ఒక ప్రాంతంలో భూమి సేకరించి ఇండస్ట్రీ ఏర్పాటు చేసుకునేందుకు షెడ్స్ ఏర్పాటు చేశారు. రోడ్ ఉంటే కరెంటు ఉండదు. కరెంటు ఉంటే నీటి వసతి ఉండదు. రవాణా సౌకర్యాలు ఉండని ప్రాంత్రాలు ఇప్పటికి కూడా కోకొల్లలు ఉన్నాయి. మౌలిక సదుపాయాలు సింగిల్ విండో ద్వారా ఆ ప్రాంతంలో అన్ని వసతులు సమకూర్చగలిగిన సంస్థ ఉండాలి. గతంలో ఉన్న సంస్థ సక్రమంగా నిర్వహించకపోవడంతో ఈ రాష్ట్రంలో ఈ దేశంలో అనేకమైన శాస్త్ర సాంకేతిక రంగంలో ఇంజనీరింగ్ కాలేజీలలో ఉత్తీర్ణులైన యువకులు విదేశాలకు వెళ్లి అనేక చోట్ల పని చేస్తున్నారు. పరిశ్రమలలో పని చేసి కొత్త సరుకులను ఉత్పత్తి చేయగలిగే సామర్థ్యం కలిగిన యువకులు బయటకు పోతున్నారు. వారిని అందరినీ కూడా ఈ రాష్ట్రంలో ఉన్న మానవ వనరులను, సహజ వనరులను సక్రమంగా ఉపయోగించుకోవలసిన అవసరం ఉంది. వ్యవసాయ రంగం పైన ప్రభుత్వం ఎట్లా అయితే దృష్టి కేంద్రీకరించిందో రాబోయే కాలంలో ఈ రాష్ట్రంలో పరిశ్రమలు సమగ్రాభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం పరంగా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ప్రభుత్వం పైన ఉంది. తద్వారా ఈ రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాలేజీలు, ఇతర విశ్వవిద్యాలయాలలో చదువుకున్న వారు ఉత్తీర్ణులైన యువకుల సేవలను సమగ్రంగా వినియోగించుకోవలసిన అవసరం ఉంది. ఎక్కడైనా ఈ కార్పొరేషన్ ద్వారా అన్ని హంగులను అన్ని వసతులు కలిగిన సదుపాయాలను ఏర్పరచవలసిన అవసరం ఉంది. గతంలో కార్పొరేషన్, ఈ కొత్త కార్పొరేషన్ ఎమ్.డి., వైస్ ఛైర్మన్ కేవలం కార్యాలయాలకే పరిమితం అయ్యి, పదవులకే పరిమితం అయ్యి మౌలిక సదుపాయాలను ఏర్పరచడంలో నిమగ్నం కాకపోతే గతంలో జరిగిన కార్యక్రమాలే జరుగుతాయి కాబట్టి రాష్ట్రంలో, పారిశ్రామికంగా అభివృద్ధి చెందే అవకాశాలు సన్నగిల్లుతాయి. ఇతర దేశాల నుంచీ ఇతర రాష్ట్రాల నుంచీ పారిశ్రామిక వేత్తలను ఆకర్షించవలసిన అవసరం ఉంది. దాని కొరకు మంచి సదుపాయాలను సమకూర్చకలగిన సంస్థలను మనం ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. గతంలో ఉన్న సంస్థనే తిరిగి తెస్తారా? లేక ఈ కొత్త సంస్థ దీనిలో మెర్జ్ అవుతుందా? లేక రెండూ కలిసి పని చేస్తాయా?

శ్రీ కె. పార్థసారధి:- అధ్యక్షా, 2001 లో గత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఎనాక్ట్‌మెంట్ యాక్ట్ 2001 అన్న పేరుతో ఒక సంస్థను ప్రారంభించింది. దాని ముఖ్య ఉద్దేశ్యం ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ఆహ్వానించి ప్రైవేట్ భాగస్వామ్యంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులను టేకప్ చేస్తున్నాము. ఆ సంస్థ ద్వారా ఈ ప్రాజెక్టులను టేకప్ చేసి ఉన్న లొసుగులను, ఉన్న ఇబ్బందులను తొలగించి రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో పరిశ్రమలు అభివృద్ధి చెందేలా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయడం ముఖ్య ఉద్దేశ్యం. అయితే మన రాష్ట్రం ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ కానీ, ఇండస్ట్రీస్ కానీ రాపిడ్‌గా పెరుగుతున్న విషయం అందరికీ తెలిసినదే. ఈ ఈ పరిస్థితులలో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్నాటక ఇంకా వివిధ రాష్ట్రాల మధ్య పోటీ ఏర్పడి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసి ప్రైవేట్ ఇన్వెస్ట్‌మెంట్స్‌ను ఆహ్వానించే పరిస్థితులలో 2005 లో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్‌వెస్ట్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.

సా . 6 . 30

ఈ అన్నింటినీ కలిపి కాంప్రహెన్సివ్ సొల్యూషన్ కోసం ఎపి ఐఎపి కూడా ఎమెండ్‌మెంట్ ద్వారా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ రెండు స్థానాలలో వేరువేరుగా ఉండి ఇబ్బంది ఉన్న పరిస్థితిలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రిన్సిపల్

సెక్రటరీ, ఈ ఎపి ఐఐపి వైస్ ఛైర్మన్‌గా ఏర్పాటుచేయడానికి ప్రతిపాదించిన ఎమెండ్‌మెంట్ సబబుగానే ఉంది, దీనిని ఆమోదించవలసిన అవసరం ఉంది . ఇంకొక రిక్వెస్ట్ ఏమిటంటే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేసేప్పుడు అన్నిప్రాంతాలు అభివృద్ధి చెందేట్లు జాగ్రత్తలు తీసుకోవాలి . ఇందులో అసమానతలు ఉంటే ప్రాంతీయ తత్వాలు వచ్చి ఇబ్బందికరమైన పరిస్థితి వస్తుంది . ప్రస్తుతం రాయలసీమలో 20 శాతం ఇండస్ట్రియలైజేషన్ ఉంటే, ఆంధ్రలో 30 శాతం, తెలంగాణాలో 50 నుండి 55 శాతం ఉంది . అందువలన నేను చేసే సూచన జిల్లాను యూనిట్‌గా తీసుకుని చేసినపుడు ఈ సమస్య తీరడానికి అవకాశం ఉంది కాబట్టి ఆ విధంగా చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను . ప్రస్తుతం రాయలసీమ వెనుకబడి ఉంది, తెలంగాణా ముందుంది కాబట్టి అన్ని జిల్లాలను సమగ్రంగా అభివృద్ధి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ జి . కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఇది మన రాష్ట్ర అభివృద్ధికి ఏ మాత్రం ఈ డిపార్ట్‌మెంట్ ఉపయోగపడినా అని సంతోషపడవలసిన విషయం . మౌలికంగా గత 10 సంవత్సరాల నుండి మిగతా రాష్ట్రాలతో మన రాష్ట్రాన్ని కంపేర్ చేసుకుంటే, కర్ణాటక, తమిళనాడు, ఛత్తీస్‌ఘడ్, గుజరాత్, హిమాచల ప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాలలో గత 10 సంవత్సరాల నుండి తిరిగాను . ఈ మధ్యలో వచ్చిన ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పెద్ద పెద్ద యూనిట్స్ ఐ . టి తప్ప మనకు అంతగా రాలేదు .మిగిలిన అన్ని డిపార్ట్‌మెంట్స్‌లో వెనుకబడి వున్నాము . ప్రభుత్వాలు మారినపుడు విధానాలు మారవలసిన అవసరం ఉందని కోరుతున్నాను . అనేక సహజ వనరులు మన రాష్ట్రంలో వున్నా, సహజవనరులు అనేకం వున్నా కూడా మన రాష్ట్రంలో ఆటోమొబైల్ రాలేదు . కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రలలో ఉంది . మన దగ్గరకు ఎందుకు రావడంలేదు, లోపం ఎక్కడ వుందనేది డిపార్ట్‌మెంట్ ద్వారా ఆలోచన చేసి పెద్ద ప్రతిష్ఠాత్మకమైన, ఎంప్లాయిమెంట్ జనరేషన్ , రాష్ట్రానికి రెవిన్యూ వచ్చే పరిశ్రమలు మనం ఈ డిపార్ట్‌మెంట్ ద్వారా రాబట్టుకోవలసిన అవసరం ఉంది . ఆ దిశగా ప్రయత్నాలు చేయాలి . అనేక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్లు, యూనిట్లు కడుతున్నారు . రకారకాల పరిశ్రమల గురించి అసెంబ్లీలో చర్చకు వస్తున్నాయి . సమాతరంగా పాత పారిశ్రామిక వాడలలో, సిక్ ఇండస్ట్రీస్ దాదాపు 70 శాతం వరకు మూతపడి వున్నాయి . హైదరాబాద్‌లో బాలానగర్, పటాన్‌చెరువు, ఉప్పల్, కాటేదాన్, చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్స్‌లో అనేక పరిశ్రమలు మూతపడుతున్నాయి . కొత్తవి పెడుతున్నాము, పాతవి పట్టించుకోవలసిన అవసరం ఉంది . మూతపడడానికి కారణాలు, దానికి చేయవలసిన మార్పులు ప్రొడక్షన్ పరంగానా, లేక ఇంజనీరింగ్ సిస్టం ఆధునీకరించాలా అనే విషయం స్టడీ చేసి ఏ రకమైన రాయితీలు ఇవ్వాలో ఆలోచన చేయాలి . ప్రత్యేకించి ఫార్మాస్యూటికల్ పరిశ్రమల గురించి చెప్పాలంటే మన రాష్ట్రంలోని వాటిని సెకండ్ బ్రాంచ్‌గా పెట్టి, ప్రొడక్షన్ పూర్తిగా తగ్గించి ఉత్తరాంచల్, ఛత్తీస్‌ఘడ్‌లలో ఏర్పాటుచేసుకుంటున్నారు . కారణం అక్కడ ఉన్న పరిస్థితులు, రాయతీలు అనుకూలంగా వున్నాయి . ఈ విషయం ఆలోచన చేసి మన రాష్ట్రానికి రావలసిన పరిశ్రమలను పెంచడం కోసం రాయితీలు ఇచ్చి, మన రాష్ట్రానికి ఎక్కువ రెవిన్యూ రాబట్టడానికి ప్రభుత్వం ఆలోచన చేయాలి . ఇప్పుడు ఏర్పాటుచేయబోతున్న కొత్తశాఖ ద్వారా ప్రభుత్వం ఆ దిశలో అడుగు వేయాలని కోరుతున్నాను .

శ్రీమతి పి . సబితా ఇంద్రారెడ్డి : అధ్యక్షా, ఈ బిల్‌మీద మాట్లాడిన గౌరవ శాసనసభ్యులు అందరికీ ధన్యవాదాలు . ఈరోజు ప్రవేశ పెట్టిన బిల్ ఉద్దేశ్యం కొత్త శాఖను, లేక కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయడం కాదు . ఎ . పి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎనేబ్లింగ్ యాక్ట్ , 2001 నుండి రాష్ట్రంలో అమలులో ఉంది . ఈ చట్టం ద్వారా మన రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, వసతులు కల్పించడానికి, ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించడానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అథారిటీ ఏర్పాటుచేయడం జరిగింది . ఇందులో ఛైర్మన్ రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హోదాకు సమానమైన హోదా కల అధికారి, సభ్యులు 15 మందికి మించకుండా ఉంటారు . ఇంతకు ముందు గౌరవ శాసనసభ్యులు చెప్పినట్లు పెట్టుబడులను ఆకర్షించాలంటే , ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయాలంటే ప్రత్యేక శాఖ ఉంటుందనే ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రిగారు అథారిటీ కాకుండా రాష్ట్రంలో ప్రత్యేక స్థాయిలో మౌలిక వసతి కార్యకలాపాలను విస్తరించే విషయంలో రాష్ట్రప్రభుత్వం మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ 22 . 2 . 2005 న జివో ఎంఎస్ నెం . 82, జిఎఎర్ అండ్ టిఐ శాఖద్వారా ఏర్పాటుచేశారు . దానికి ప్రిన్సిపల్ సెక్రటరీ, అధికారులను క్రియేట్

చేసిన తరువాత ఆ అథారిటీ న్యాయం చేయలేకపోతుంది, పూర్తి సమయం పరిశ్రమ అభివృద్ధికి కావలసిన మౌలిక సదుపాయాల కల్పనకు కేటాయించలేక పోతున్నారు కాబట్టి, 15 మంది కంటే ఎక్కువగా సభ్యులు ఉండడానికి వీలులేదు కాబట్టి ప్రిన్సిపల్ సెక్రటరీ, , అథారిటి సభ్యులకు సంబంధించి కొన్ని సవరణలు చేశాము . ఇంతకుముందు వైస్ ఛైర్‌పర్సన్ లేరు . ఇప్పుడు వైస్ ఛైర్ పర్సన్‌గా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉంటారు . ఇప్పుడు వైస్ ఛైర్ పర్సన్ డైరెక్ట్‌గా ఎస్ . ఇ . సి స్థానంలో 15 మందికి మించకూడదుకాబట్టి అతని స్థానంలో ప్రిన్సిపల్ సెక్రటరీని, అలాగే ఎ . పి . ఐ . ఎ . సి , . ఎం.డి స్థానంలో ఇన్‌క్యాప్ ఎక్స్ అఫీషియో మెంబర్‌గా నియమించాలని నిర్ణయించడం జరిగింది . ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉంటారు . కొత్తగా ఏర్పాటుచేసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉన్నపుడు అథారిటీలో అధికారులకు అవకాశం ఇవ్వాలి . కన్సరన్ డిపార్ట్‌మెంట్ వారు ఉంటే పనిచేయడానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశ్యంతో సవరణ చేయడం జరిగింది . ఇంతకుముందు అథారిటీతో ఎందుకు చేయించడం లేదు . సెపరేట్‌గా క్రియేట్ చేయాల్సిన అవసరం ఏమిటని చాలా రకరకాల కోణాలలో, అడిగారు . చర్చ చాలా ఇంటరెస్టింగ్‌గా వుంది . రేపు ఇండస్ట్రీస్ మీద షార్ట్ డిస్కషన్ ఉంది . అందులో వివరంగా డీప్‌గా సమాధానం చెప్పడానికి అవకాశం ఉంటుంది . ఏదైతే అథారిటీ పనిచేస్తుందో అది పూర్తి సమయం అందుకు కేటాయించలేకపోతున్నందుకు దీనికి ఒక శాఖ ఉండాలని చిన్న సవరణ చేయడం జరిగింది . దీనిని గౌరవసభ్యులందరూ ఆమోదించాలని కోరుతున్నాను .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, ఈ సదర్భంగా ఒక విషయం చెప్పాలి . ఫ్యాబ్ సిటీ కి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు కేంద్రప్రభుత్వంపై వత్తిడి తెచ్చారు . దాని ప్రకారంగా , మనం పొరుగు రాష్ట్రాలు చూచినపుడు ముఖ్యంగా తమిళనాడు వారు రీజనల్ ఫీలింగ్‌తో వచ్చిన ప్రతి పరిశ్రమ పట్టుకుని పోవడానికి వత్తిడి తెస్తున్నారు . అక్కడ వున్న పలుకుబడి, ఇతర కారణాల వలన ఇటువంటి పరిస్థితి ఉంది . దయచేసి ముఖ్యమంత్రిగారు ఈ ఫ్యాబ్ సిటీ, ఇతర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ల విషయంలో ఇవి మన రాష్ట్రానికి రావడానికి చొరవ తీసుకుని, ఎప్పటికప్పుడు యాక్టివ్‌గా ఉండకపోతే నేషనల్ హైవేలతో సహా తీసుకుని పోతున్నారు . ఆ పరిస్థితిని తొలగించి పర్స్యూచేసి ఫ్యాబ్‌సిటీని తెగలిగితే మంచిదని తెలియజేస్తున్నాను .

సా.6.40

CHAIRMAN: Tomorrow you can have an opportunity. You can talk tomorrow.

(Interruptions from Sri P.Kesav)

The question is:

"That the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2005.....What do you want to clarify?

శ్రీ పి. కేశవ్ : సార్, ఈ బిల్లు పట్ల ఎవరికీ difference of opinion లేదు. స్టేట్ ఇంటరెస్టు గురించి మీరు తీసుకున్న నిర్ణయాన్ని మేము సమర్థిస్తున్నాము. మాకు కూడా తెలుసు చట్టం ఎప్పుడో వచ్చింది, అయితే ఈరోజున కేవలం అధికారులను మాత్రం పెడుతున్నారు. అయితే ఇక్కడ మంత్రిగారు రెండు విషయాలు చెపుతున్నారు. కొత్తగా ఇన్వెస్టుమెంట్లను అట్రాక్ట్ చేయడం కోసం కొత్త వ్యవస్థ పెడుతున్నాము, దాని వల్ల అధికారులు ఫుల్‌టైమ్ కాన్సన్‌ట్రేషన్ చేస్తారు అని అంటూ, మరో వైపు అదే శాఖాధికారులు అక్కడ ఉంటే, సమన్వయం బాగా ఉంటుందంటూ, మళ్లీ ఇండస్ట్రీస్ ప్రిన్సిపల్ సెక్రటరీని హెడ్‌గా పెడుతున్నాము అంటున్నారు. అంటే ఏయిమ్ అనేది ఫుల్‌ఫిల్ కాలేదు.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి : ఇండస్ట్రీస్ ప్రిన్సిపల్ సెక్రటరీ కాదు అధ్యక్షా, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రిన్సిపల్ సెక్రటరీని నియమించడం జరుగుతుంది.

CHAIRMAN: The question is:

That the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2005 be taken into consideration.

(Pause)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 and 1, Enacting Formula and Long Title**

CHAIRMAN: There are no amendments to Clauses 2 and 1, Enacting Formula and Long Title. The question is:

"That Clause 2 and 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was carried and Clauses 2 and 1, Enacting Formula and Long Title were added to the Bill.

SMT. P.SABITHA (MINISTER FOR MINES AND GEOLOGY): Sir, I beg to move:

"That the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2005 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2005 be passed."

(Pause)

The motion was carried and the Bill was passed.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow, the 16th December, 2005.

(The House adjourned at 6.42 p.m. to meet again at 8.30 a.m. on Friday, the 16th December, 2005)